
ఆంధ్రసచిత్రవార


పత్రిక

13-1-67



సంక్రాంతి సంచిక

60పైసలు


కోనలోన పెరిగినాడు గోపాలుడై - కోటలోన వెలసినాడు భూపాలుడై
సంక్రాంతి కానుక
గౌరి ప్రొడక్షన్స్ వారి
గోపాలుడు భూపాలుడు
నిర్వహణ
కె. భావనారాయణ
దర్శకత్వం
జి. విశ్వనాథం
NAVRANG

ఉత్తరాలు

క థ లు

కలంపట్టి కమ్మని కవిత్వంతో "కన్నెమనసు" కథ వ్రాసిన "కస్తూరి" గారికి కానుకగా నా ధన్యవాదాలు.

యస్. ఎ. అప్పారావు (హింజిలికట్)

* * *

30—12—66 ఆంధ్రసచిత్రవారపత్రిక లోని "కొలకలూరి" గారి "శ్రీ కిరణ్" కథ చాలా బాగున్నది.

యేసుక్రీస్తు జన్మవిధమును, క్రిస్మస్ వేడుకలను, "శ్రీ కిరణ్" జన్మవిధమును అతిచక్కగా విపులీకరించి, కథలో వింతరంగులు పులిమి, దేవుని మహిమార్ధమైన ఆశక్తిపట్ల గురి చూడవలయునన్న భావపరంపరలు కథలో సమ్మిళితం చేసి వింతల్లో వింతగావుండేలా రచించి, రచనలో సౌందర్యాన్ని మహోన్నతస్థాయికి పంపి హృదయాలను చలింపజేసి ఆనందడోలికల్లో ముంచెత్తిన "కొలకలూరి" గారికి ధన్యవాదాలు.

టి. కె. ప్రభాకర్ (సిర్‌పూర్—కాగజనగర్)

* * *

23—12—66 సంచికలో శ్రీ శ్రీరంగం రాజేశ్వరరావుగారి "చలి" కథ నాకు చాలా బాగా నచ్చింది. కాని అందులో "వెన్నెల పచ్చని నైలాన్ శాలువలాగా పరచుకుంది" అని ఒకచోట "పచ్చని వెన్నెల ఆతెల్లని కోటు మీద పడి చల్లగా విరిసింది" అని వేరొక చోట వ్రాశారు.

నేను ఇంతవరకు వెన్నెల తెల్లగా ఉంటుందను కొంటున్నాను. యిప్పుడుకూడా నా అభిప్రాయాన్ని మార్చుకోలేక పోతున్నాను. ఎందుకయినా మంచిదని కొంతమంది పెద్దవారిని అడిగానుకూడా, కాని వారు రచయిత ఏఅభిప్రాయంమీద వ్రాశారో మనం చెప్పడం కష్టమన్నారు.

అందుకోసం దయచేసి రచయితగారిని వెన్నెలకు పచ్చని రంగును ఎందుకు ఆపాదించవలసివచ్చిందో పత్రికా ముఖంగా జవాబును అందజేయగోర్తాను. యీ సందేహం తప్పక తీరుస్తారనే దృఢవిశ్వాసంతో ముగిస్తున్నాను.

కొత్తకోటరామారావు (అముదాలవలస)

* * *

"కాలుజారింది" అనే కథలోని సంఘటనలు నన్నాకర్షించాయి. నిజానికి జీవితంలో ఒకసారి కాలుజారితే ఇక జీవితమే జారిపోతుంది. "కాలుజారింది" కథలో నిజంగా అలాగే జరిగింది. ఈ నగ్నసత్యాన్ని ఒకకథగా రూపొందించి, దాన్ని నిరూపించి అకథను ప్రేక్షక లోకానికి అందజేసిన శ్రీ అరిగె రామారావు గారికి నానమస్కారములు.

సేమాని వెంకట సుబ్బారావు (అయినవిల్లి)

వ్యా సా లు

మీ ఆంధ్రపత్రిక (వారపత్రిక)ను తరచుగా చదివి ఆనందించేవాళ్లలో నేనొకదాన్ని అనిచెప్పుకోడానికి గర్వపడుతున్నాను. 25—11—66 నాటి మీ పత్రికలో ప్రతిభగల విద్యార్థులుపైకి వచ్చేందుకు గల సదవకాశాలు విషయం చెప్తూ దక్షిణ భారతానికి (ఆంధ్రప్రదేశ్, కేరళ, మైసూర్ మొ.) సంబంధించినంతవరకు డాక్టర్ డి. ఎస్. రావుగారి ఆధ్వర్యంలో ఉన్న కార్యాలయాన్ని గురించి యిచ్చిన వివరణ మావంటివారిలో కొంత ఆశను, ఉత్సాహాన్ని రేకెత్తించేశాయి. పత్రికలో చూసి తెలిసికోవచ్చుగాని మీదగ్గరనుండి తెలుసుకుంటే ఖచ్చితంగా తెలుస్తుందికదా అని రాస్తున్నాను. మాలాంటివాళ్ళు దానికి అప్లై చెయ్యాలంటే సరిగ్గా యేఅడ్రస్‌కి రాయాలో వివరాలు తెలుప గోరుతాను.

కె. రంగనాయికి (సికిందరాబాదు)

* ది రీజియనల్ ఆఫీసరు,
యు. ఎస్. ఎడ్యుకేషనల్ ఫౌండేషన్,
'పూర్ణిమ'
22, విజయరాఘవాచారి రోడ్,
మద్రాస్—17. సం.


* * *

శ్రీమతి పవని నిర్మల ప్రభావతిగారు వ్రాసిన "కుటుంబ నియంత్రణపట్ల మనదేశంలో స్త్రీలు సుముఖంగాలేరా?" అన్న వ్యాసం చదివేను. చాలా బావుంది. వారన్నట్టు కుటుంబ నియంత్రణాన్ని గూర్చి ఎంతో ప్రచారం జరుగుతోంది, అదిచాలదు. ఇంకా జరగాలి. దానికిగాను యింకా కొంత డబ్బు కేటాయించాలి.

స్టెరిలైజేషన్ గురించి కూడా బెడ్‌రెస్టు తీసుకోవాలనీ, లావెక్కి వికృతంగా తయారవుతారనీ, తరువాత బరువైన పనులు చేయగూడదనీ ఒక అపప్రథవుంది. అది అబద్ధం కాని పల్లెప్రజ అలా చెబితే ఒకపట్టాన నమ్మరు. అది చెప్పేవాళ్ళు తమ కేదో శత్రువులైనట్టు తమని అన్యాయం చెప్పినట్టుగా వుంటుంది వాళ్ళకి. వాళ్ళకి ఎంతో ఓర్పుతో, నేర్పుతో చెప్పాలి. గ్రామసేవికలు, ముఖ్య సేవికలు, తరుచు గ్రామంలోని స్త్రీలని కలుసుకొని అప్పుడప్పుడు దేశ పరిస్థితులను గురించి కుటుంబ నియంత్రణావశ్యకతని గురించి తరుచు ఉదాహరణలతో చెప్తూంటే ఎటువంటివారైనా వెంటనేకాకపోయినా కొద్ది రోజులకయినా వింటారు.

'లూప్' ప్రస్తుతం ఎక్కువగా ప్రచారంలో వుంది. కాని యిందుకు కొంతమంది డాక్టర్లే సుముఖంగా లేరంటే ఆశ్చర్యంగాలేదూ! చాలా మంది డాక్టర్లు లూప్‌కంటే స్టెరిలైజేషన్—మేలం టారు కాని ఎక్కువ ఖర్చు శ్రమలతో కూడుకున్నదికదా! లేకుంటే మాత్రలు వాడమంటారు. అవి ప్రతి రోజు వేసుకోవాలి. ప్రతిరోజు అవి తీసుకుంటే ఒకవిధంగా రోగివలె ఫీలవుతారు. పైగా మాత్రలు ఒకటి, రెండు రోజులు మర్చిపోతే ప్రయోజనం వుండదు. అదేమంత మంచిదికాదు. పైగా ఖర్చు కూడా ఎక్కువ. అందరికీ సాధ్యపడదు. అందుకని లూపే మంచిది.

ఈమధ్య యీవూళ్ళో కూడా లేడీ డాక్టర్లు వచ్చి లూప్ అమర్చారు. అంతకు ముందే కొంతమంది టవునువెళ్ళి తీసుకున్నారు. అందులో ఒక కేసు ఫెయిలయింది. వూళ్ళో అందరికీ అదే ఉదాహరణ. పైగా లూప్‌వల్ల నీరసంగా వుంటుం దనీ, జొన్నలు, సజ్జలు ఆహారంగా తీసుకుంటే


BENGAL
CHARI

ఉత్తరాలు

వేడి చేస్తుందనీ ఏవేవో అనుమానాలు, భయాలు విద్యుం చేసుకోలేకుండా వున్నామనీ, లూప్ పెట్టించుకోవడం పొరపాటనీ ఒక హరిజన స్త్రీ అనగా విన్నాను. అదంతా భ్రమనీ, దానివల్ల ఏమీ హానిలేదన్నా ఏమిటో అపనమ్మకం. డాక్టర్లు, నర్సులూ, ముఖ్యంగా గ్రామ సేవికలు, ముఖ్య సేవికలు వల్లె ప్రజలకు బాగా నచ్చ జెప్పాలి.

శ్రీమతి పవని నిర్మల ప్రభావతి గారన్నట్టుగా లూప్స్ ధరించే స్త్రీలకి కొంత ద్రవ్యం బహుమతి, అవసరమైన మందులూ, టానికులూ ఉచితంగా ఇవ్వాలి. (ఎక్కడో ద్రవ్యం, హార్లిక్స్ సీసాలు ఇచ్చారనీ, కొన్నిదగ్గర్ల ఇవ్వకుండా ఇచ్చినట్టు లెక్కవ్రాసి వారే కైంకర్యం చేశారని అన్నారు. మావూళ్లో ఏమీ ఇవ్వలేదు!) లూప్స్ ధరించే స్త్రీలనే గాకుండా అందుకు సుముఖులుగా చేసి నందుకు, ఎవరెక్కువ మంది ఒప్పిస్తారో వారికి అంటే గ్రామసేవికలు, ముఖ్యసేవికలకు కూడా బహుమతులుగానో, సర్టిఫికేట్లుగానో ఏర్పాటు చేస్తే తప్పకుండా అందరూ బాధ్యతతో గాకపోయినా పేరు కొరకైనా చేస్తారు.

జనాభా తరుగుదలని గురించి ఇంత ప్రచారం జరుగుతుంటే, ఈ కాలంలో కూడా కనీసం 4,5 గురన్నా పిల్లలు కావాలని కోరుకునే వాళ్ళున్నారంటే నమ్మగలరా! ప్రభుత్వము స్కూళ్ళు, కాలేజీలు క్రొత్తవి నిర్మించేందుకు ముందుగా జనాభా తరుగు దలని గురించి ఇంకా కృషి చెయ్యాలి. లేనిచో ఎన్ని నిర్మిస్తే, ఎంత సంపాదిస్తే మాత్రం ఏం ప్రయోజనం? ఇంకా ఎక్కువగా ప్రచారాలు సాగించాలి. ఇందుకు ప్రజలూ, ఉద్యోగులూ సహకరించాలి

ఎన్నేళ్లనుంచో నారుపోసినవాడు నీరుపొయ్యడా?' అనే అభిప్రాయంలో వున్న మన భారతదేశం ఒక్కసారిగా హఠాత్తుగా మారిపోదు. అందుకు ఎంతో కృషి, ఎంతో ఓర్పు మరెంతో నేర్పు అవసరం ఇంకా విరివిగా ప్రచారాలు సాగాలి.

రచయిత్రిగారు అవసరమైతే బెదిరించి, శిక్షార్హులుగానైనా చేయాలన్నారు. కాని మనది ప్రజాస్వామ్యదేశం. అందుకు ప్రజలు ఒప్పుకోరు. కాబట్టి శాంతము ఓర్పులో, నేర్పులోనే పని సాధించాలి. ఇందుకు ప్రజలూ, ప్రభుత్వము, ఉద్యోగులు, పత్రికలూ అన్నీ విరివిగా కృషిచేయాలి! ఇటువంటి వ్యాసాలు మీ పత్రికనుంచి ఇంకా రావాలని ఆశిస్తున్నాను.

శ్రీమతి. పి.సుహాసినిరెడ్డి (పెనగలూరు.)

న్యూఢిల్లీ లేఖ

శ్రీ కృష్ణగారు 'పవిత్రమైన గోమాతపేరుతో ఓట్లను కూడబెట్టుకుని కాంగ్రెసును పడగొట్టాలని చూస్తోంది. వీరికన్న ముఖ్యంగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీమీద పడింది' అని వ్రాశారు. ఈ పవిత్రమైన కార్యము మహాత్మాగాంధిగారి స్వాతంత్ర్య పోరాటంలో కూడ ఒక ముఖ్యపాత్ర వహించింది. స్వాతంత్ర్యము అనంతరము 1952లో దేశ వ్యాప్తంగా సంతకసేకరణోద్యము జరిపి కొన్ని కోట్ల సంతకాలతో స్వర్గీయ బాబూ రాజేంద్ర ప్రసాద్‌కు అందజేయబడింది. అప్పటినుండి ఉద్యమం జరుగుతూనేవుంది. అప్పటినుండి చాలా శాంతంగా చర్చలద్వారా జరుపుతూ వచ్చారు. లవన్ని ప్రభుత్వము పెడచెవిని పెట్టడంద్వారానే అది ఇప్పుడు తీవ్రరూపం దాల్చి పూరీ శంకరాచార్య, ప్రభుదత్త బ్రహ్మచారి వంటి మహాపురుషుల ఆమరణ నిరాహార దీక్షకు కారణముయింది. స్వాతంత్ర్యము వచ్చిన ఈ 20 సంవత్సరాల చరిత్ర పరిశీలిస్తూ ఉన్నవారికి ఈ ఉద్యమము మంచి చెడ్డలు సరిగ్గా అర్థమవుతాయి. శ్రీ కృష్ణగారు కాంగ్రెసు అభిమాని అయివుండి ఎన్నికలలో ఓట్లు పోతాయి అని భయపడితే కాంగ్రెసు ప్రభుత్వం గోవధను వెంటనే నిషేధిస్తూ శాసనం చేస్తే ఆ ఓట్లు కాంగ్రెసుకే దక్కుతాయిగా.

వక్కలంక దుర్గ, కమ్మిరెడ్డిపాలెంపోస్టు (కొత్తపేట)

గోల్డ్ ఫింగర్

....అబ్బ యెన్ని రోజులకండీ నా కోర్కెను తీర్చారు. నాకడుపు నిండిపోయింది. మీరు ప్రచురించిన జేమ్స్‌బాండ్ బొమ్మల సీరియల్ చూడగనే యెగిరి గంతేశాను. పెన్నిధి లభించినంత పరమానందంతో పుష్పములమీద పొర్లాడాను. మీ పత్రికకు పాఠకులందరిలో నేను యేకైకంగా నిలబడి జేమ్స్‌బాండ్ బొమ్మల సీరియల్స్ ప్రచురించ ప్రార్థితుడనని తెలుపుకుంటున్నాను.

కాళహస్తి శివరామయ్య (కొల్లూరు)

పాఠకులకు మనవి

ఆంధ్ర సచిత్ర వారపత్రిక పాఠకులందరికీ మా సంక్రాంతి శుభాకాంక్షలు.

'పదండి ముందుకు' రష్యా వెళ్లిన సందర్భంలో ఆ చిత్రం తోబాటు వెళ్లిన, నటీ నటులు జమున, గుమ్మడి తమ అనుభవాలను వివరిస్తూ రాసిన వ్యాసాలను ఈ సంచికలో ప్రచురిస్తున్నాము.

కొత్త శీర్షిక 'ఎందుకు' ఈ వారం ప్రారంభం అవుతున్నది.

మామూలుగానే ఈ సంవత్సరం కూడా 'సినిమా బ్యాలట్'ను నిర్వహిస్తున్నాము. పాఠకులందరూ ఉత్సాహంతో దీనిని జయప్రదం చేస్తారని ఆశిస్తున్నాము...

ఈ సంచిక ప్రచురణలో తోడ్పడిన అందరికీ మా కృతజ్ఞతలు. సం॥

ఈ సంచికలోని 38, 62 పేజీలలో ప్రారంభమయే 'మాయమ్మ వల్లా పుట్టింది', 'అడ్డంతిరిగినకథ' బొమ్మలు కొన్ని ప్రటాలలో ఒకదాని కొకటి పొరపాటున ప్రచురింపబడినవని పాఠకులు గమనించగోరుతున్నాము.... సం॥

ఆంధ్ర రచయిత్రుల సమాచార సూచిక.

ఆంధ్ర భాషలోని వివిధ శాఖలలో నేడు రచనలు కొనసాగిస్తున్న మహిళా రచయితలసంఖ్య వృద్ధి చెందడం ఆనందదాయకం. అనేక ప్రాంతాలలో ఉన్న ఈ రచయిత్రుల జీవిత సమాచారాలూ చిరునామాలూ సేకరించి ఛాయాచిత్రాలతోపాటు సూచికా గ్రంథాన్ని ప్రకటించాలని ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమివారు తీర్మానించి ఆ బాధ్యత నాకు అప్పగించారు. ఆ గ్రంథ సంకలనానికి రచయిత్రులందరూ తమ తమ జీవిత వివరాలను పంపించి తోడ్పడ ప్రార్థన. ఈ క్రింది ప్రశ్నావళిని రచయిత్రులగురించి ప్రాథమిక సమాచారం విశదం అవుతుందని భావిస్తున్నాను. అదనపు వివరాలు మరేమైనా ఉంటే వాటినికూడా పొందుపరచి తమ ఛాయా చిత్రంతోపాటు (పాస్ పోర్టు సైజ్) నాకు సిధ్యమైనంత త్వరలో పంపగోరుచున్నాను.

బె. రామలక్ష్మి
1. శివప్రకాశ్ మొదటి వీధి,
టి నగరు, మద్రాసు-17.

ప్రశ్నావళి

1. పూర్తి పేరు
2. తండ్రి పేరు (వివాహం అయితే భర్త పేరు)
3. ఇప్పటి చిరునామా
4. శాశ్వత చిరునామా
5. జన్మ స్థలము
6. జన్మ దినం
7. చదువు (సంవత్సరాలు, కళాశాలలు)
8. రచన ప్రారంభించిన వయస్సు
9. ఇతర రచనలు, రచయితల ప్రభావం
10. అభిమాన రచనలు, రచయితలు
11. ముద్రితాలు
12. అముద్రితాలు
13. రచనలు పొందిన బహుమతులు
14. అనక్తి, వినోదాలు
15. ఇతర విశేషాలు

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 13—1—'67

పరాభవ సం॥ పౌ. మాసం॥ బిద్ద తదియ

సంపుటము : 59 సంచిక : 18

స్థాపితము :
1908


ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7. తంబుచెట్టి వీధి, మద్రాసు-1

విషయానుక్రమణిక

ముఖచిత్ర రచన : కె. శేషగిరిరావు



న్యూఢిల్లీ లేఖ

శ్రీకృష్ణ

దేశవ్యవహారాలు - శ్రీమతి ఇందిరాగాంధీ

1966 వ సంవత్సరం చరిత్ర కంతటికీ చెడు సంవత్సరం. ముఖ్యంగా భారతదేశానికి చెప్పలేనంత హాని చేసింది.

1966 వ సంవత్సరం ఇద్దరు నియంతలు రంగాన్నలంకరించడంతో ప్రారంభమయింది. ఆ యిద్దరూ శ్రీయుతులు ఎన్‌క్రుమా, సుకర్ణోలు. ఎన్‌క్రుమా పూర్తిగా తెర మరుగుకు వెళ్లిపోయారు. సుకర్ణో యింకా తిప్పలు పడుతున్నారు. ఇది ప్రపంచ వ్యవహారం.

భారతదేశంలో ఈ1966వ సంవత్సరం శ్రీటి.టి. కృష్ణమాచారిని కేంద్ర మంత్రివర్గంలో నుంచి తొలగిస్తూ ఆరంభమయింది. వెనువెంటనే శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రిగారి మరణాన్ని ఆహ్వానించింది. దాంతో శ్రీమతి ఇందిరాగాంధి భారతదేశానికి ప్రప్రథమ స్త్రీ అయ్యారు. రోజులు తిరుగుతున్నాయి. ఆర్థిక ప్రతిష్టంభన, కాంగ్రెసు పార్టీలో విభిన్న ప్రవృత్తులు, భారత ప్రజాస్వామ్య జీవితంలో ఎదురవుతున్న కొత్త ఆపదలు,—దొర్లే రోజుల్ని సాఫీగా దొర్లనివ్వకుండా పట్టుకొంటున్నాయి. కాంగ్రెసువారు ఒక కొత్త విధానాన్ని అవలంబిస్తున్నారు. పరాశ్రయంతో తమతమ ఆఫీసుల్లో స్వయం రక్షణ చేసుకోవడం కోసం ప్రాకులాడుతున్నారు.

ఈ వారంలో, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి దేశంలో రాజకీయ పరంగా జరుగుతున్న ఆత్మహత్యల్ని నివారించడంలో అత్యంత విజయం పొందారు. ప్రధాన మంత్రికి, ప్రజాసమాజమైన 'అకాలీదళా'నికి చెందిన సంత్ ఫతేసింగ్‌కు మధ్య ముసుగులో గుద్దులాటతో ఈ వారం ఆరంభమయింది. సంత్‌జీకి మూడే మూడు కోరికలున్నాయి. ఆయనకు సహకార పద్ధతి పడదు. కలిసి వుండడం అంతకన్నా యిష్టం లేదు. అందుకే హర్యానాకు, తమకు వేరు వేరుగా హైకోర్టు లుండాలని; వేర్వేరు గవర్నర్లుండాలని పట్టుదల పట్టారు. సంత్‌జీ నిరాహారదీక్ష పూనక ముందే ఈ రెండు కోర్కెల్ని ప్రభుత్వం తీర్చేసింది. కొన్నిజిల్లాలు, గ్రామాలు పరాయత్తం అయిపోయాయని, వాటిని తమకు చెందేట్టు నిర్ణయించడానికి మరో పరిశీలనాసంఘం కావాలి, అన్నారు. అందుకు శ్రీమతి గాంధి వెంటనే సమ్మతించలేదు. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలూ ఒప్పుకున్నప్పుడే యిలాంటివి పరిశీలించడం జరుగుతుంది అన్నారు. ఈలోపులో లోక్‌సభ సభాపతి సర్దార్ హుకుంసింగ్‌గారు కలగజేసుకొని రెండురాష్ట్రాల ముఖ్యమంత్రుల్ని చేర్చి, పరిహద్దు నిర్ణాయక సంఘాన్ని వేసేందుకు ఒప్పించారు. సంత్‌జీ మూడో కోరిక చాల గట్టికోరిక. చండీఘర్ తమకు చెందిందే అనీ, భక్రా డామ్ తమకే కావాలన్నారు. ఈ కోరికను తీర్చడానికి ప్రధాని మంత్రే సమర్థురాలు, అని అది ఆమెకు విడచిపెట్టేశారు. ఇక్కడ చెప్పుకోతగ్గ రెండు వివరణలున్నాయి. సభాపతి హుకుంసింగ్‌గారు అకాలీదళ కార్యకర్తలకూ, ఫతేసింగ్‌గార్కీ 'చండీఘర్ పంజాబ్‌కు ఇచ్చేలా ఏర్పాటు చేస్తామ'ని హామీ యిచ్చినట్టు చెప్పబడుతున్నది. అంచేత ఫతేసింగ్ సంతృప్తిపడ్డారు. 'ఇంత నిష్పక్షపాతంగా ఇవ్వబడిన హామీకి తిరుగులేదు!' అనుకున్నరాయన.

తమకు వ్రాతపూర్వకమైన హామీలు ఇవ్వబడ్డాయని సంత్ వ్రాకుచ్చారు.

నిజమే అయితే, అది సభాపతి హుకుమ్‌సింగ్‌గారి బాధ్యత. ఆయనా సిక్కు తెగకు చెందినవాడే. పైగా పంజాబీసుబా కమిటీకి ఛైర్మన్ కూడాను. అటువంటప్పుడు పంజాబీ సుబాకుగాని, సిక్కిస్తాన్‌కుగాని ఆయన అన్యాయం ఎలా చెయ్యగల్గుతారు? బొత్తిగా బంధుప్రీతి లేనివాడు కాదాయన.

లోక్‌సభ సభాపతి రాజకీయాల్లో పాల్గొన వచ్చునా? ముఖ్యంగా స్వజాతి వివాదాల్లో తలదూర్చ వచ్చునా అనేది శాసనకర్తలు నిర్ణయించవలసిన విధి. మీ విలేఖరి ఒక విషయం మరచిపోయేడనుకోకండి, శ్రీ విఠల్‌భాయ్‌పటేల్ కేంద్ర లెజిస్లేటివ్ అసెంబ్లీకి మొట్టమొదటి సభాపతిగాఎన్నుకోబడ్డారు. ఆయన కాంగ్రెసువాది. ఆ స్థానానికి ఎన్నుకోబడిన తర్వాత 'నేను ఏ పార్టీకీ చెందినవాణ్ని కాదు' అని ప్రకటించారు. ప్రజాసేవకు అంకితమయ్యే వారి విధానం అది.

సర్దార్ హుకుంసింగ్‌గారికి ముందున్న సభాపతి ఆంధ్రులు. ఆయన కాలంలో విశాలాంధ్ర గురించి గట్టి ఆందోళన సాగుతోంది. ఆయన జోక్యం చేసుకోలేదు. పట్టుబట్టిన పొట్టి శ్రీరాములుగార్ని రక్షించడానికి పరుగెత్తుకు రాలేదు !

పటిష్ట విధానాల్ని అధోగతికి త్రొక్కడమనేది నెహ్రూగారి హయాం నుంచి ప్రారంభమైంది. కార్మిక వివాదాలను పరిష్కరించడానికి రిటయిర్డ్ హైకోర్టు జడ్జీలను నియమించడం మొట్టమొదట బ్రిటిష్‌వారి కాలంలో ప్రవేశపెట్టబడింది. అలానే నెహ్రూగారూ అనుసరించారు. రిటయిర్డ్ హైకోర్టు జడ్జీలను రాయబారులుగాను, మంత్రులుగాను ఆయన నియమించారు. ఒక సుప్రీంకోర్టు జడ్జీని రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ సంఘానికి ఛైర్మన్‌గా వుంచారు. మరో రిటయిర్డ్ ఆడిటర్ జనరల్‌ని ప్రపంచబ్యాంకుకు భారత ప్రతినిధిగా నియమించి వున్నారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాలనే న్యాయసూత్రాల విధానాన్ని అతిక్రమించడం జరుగుతున్నదనడానికి ఇవన్నీ నిదర్శనాలే. భారతదేశంలో ఒక సరికొత్త పద్ధతిని సృష్టించారు సర్దార్ హుకుమ్‌సింగ్.

సిక్కు జనసమాజానికి సహాయం చేయాలనే దృష్టితో ఇందిరాగాంధిని చాటు చేసుకున్న వారింకా వున్నారు. వీరందరూ పులితోలు కప్పుకుని చలామణి అవుతున్నారు. ఇందిరాగాంధి ప్రభుత్వంలో వున్న బలం వీరికి తెలియందేమీకాదు. సంత్‌గాని, వారి ఇతర శిష్యపుంగవులుగాని నిజంగా కాల్చుకు చచ్చిపోతారని ప్రజలు ఎప్పుడూ భ్రమపడడంలేదు! సంత్‌గారికి కూడా ఇందిరాగాంధి ప్రభుత్వంలో వున్న సత్తా తెలిసిందే. అంచేత ప్రభుత్వాన్ని ఒక్కవూపు వూపి హడలగొట్టి వూరుకున్నారు. మహాత్మాగాంధిగారు ఎలానైతే బంద్‌లకు, సమ్మెలకు, ఆందోళనలకు, నిరశనవ్రతాలకు దారి ఏర్పరచారో, అలానే శ్రీమతి గాంధి సంత్ అవలంబించిన ఆందోళనా పద్ధతికి మార్గాన్ని కట్టుదిట్టం చేసి వూరుకున్నారు. ఇవాళ చండీఘర్ అయింది. రేప్పొద్దున్న ప్రధానమంత్రి పదవే కావొచ్చు. సంత్‌జీగాని, ఆయన అనుయాయులు మరెవరైనాగాని 'శంకరాచార్యుల్ని భ్రాంత అధ్యక్షుడుగా నియమించకపోయినా, పూరీ జగద్గురువును ప్రధానమంత్రిగా చేయకపోయినా మేము కాల్చుకు చచ్చిపోతాం జాగ్రత్త' అని బెదరించడానికెంతైనా అవకాశం వుంది. సంత్‌జీ దృష్టిలో పార్లమెంటంటే అది వట్టి గృహోపకరణాలతో అలంకరింపబడ్డ ఒక గదిలాగా, ఎన్నికలంటే శుద్ధ డబ్బు దండుగు పనిలాగా వృథాశ్రమతో కూడుకొన్న దానిలాగా కనిపిస్తోంది!

పూర్వం కాశ్మీర్‌కు మధ్యవర్తిత్వం వహించేందుకు పండిట్ నెహ్రూ అంగీకరించలేదు. కొన్ని కోట్ల మందిని సంతృప్తిపరచడానికి ఒకవ్యక్తి సరిపోడని ఆయన త్రోసిపుచ్చారు. శ్రీమతి గాంధి చండీఘర్ సమస్యను పరిష్కరించడానికి పూనుకున్నారు. ఇది అటువంటిది కాదా? గ్వాలియర్‌ను ఆరుమాసాలు, ఇండోర్‌ను ఆరుమాసాలు మధ్యప్రదేశ్‌కు రాజధానిగా నియమిస్తూ నెహ్రూగారు నిర్ణయం తీసుకోలేదా? అని వాదించడానికి అవకాశం వుంది. ఆ పరిస్థితి ఇలాంటిది కాదు. అది ఒకే రాష్ట్రానికి రాజధానిని నియమించడం కోసం తీసుకున్న నిర్ణయం.

చండీఘర్ వివాదాస్పదం కావడానికి కారణం ఏమిటి? అకాలీ సిక్కులు పంజాబీ హిందువులతో ముడిపడ్డానికి ససేమిరా కాదు కూడదు అంటున్నారు. సమాజ పరంగా ఆలోచిస్తే ఇది పూర్తిగా మానవతా సమస్యకు సంబంధించిన సమస్య. మధ్యవర్తిత్వానికి, సంప్రతింపుల వరకు దారితీయకుండాను వుండవలసిన విషయం. దీనికి ఒక పరిష్కారమార్గాన్ని అవలంబించడం ద్వారా, కాశ్మీరు విషయంలో కూడా ఇటువంటిదే ఏదో జరుగుతుందని అభిజ్ఞాన వర్గాలవారు తలపోస్తున్నారు.

కాల్చుకు చచ్చిపోతాను జాగ్రత్త! అనే బెదిరింపుతో కేంద్ర ప్రభుత్వాన్ని జావజావ చేసేశారు సంత్‌జీ. ఈ పట్టిన పట్టువల్ల హర్యానాకు, సిక్కిస్తాన్‌కు విడాకులు ఇవ్వబడతాయి! ఆతర్వాత మాస్టర్ తారాసింగ్ ఆందోళన గుత్తకు తీసుకుని భారతదేశంతోనే సంబంధం త్రెంచుకోడానికి ప్రయత్నాలు చేస్తారు! అన్నివిధాలా శాంతి నెలకొనాలనేది ప్రజల కోరిక. తదనుగుణ్యంగా కాంగ్రెసు పరిపాలకులు తలలువాల్చేస్తారు? షేక్ అబ్దుల్లా ప్రతిచర్య ఏమిటో ఇంతకూ ఎవరికీ బోధపడలేదు. బహుశా ఆయన, కాశ్మీరును గనక స్వయంరాష్ట్రం చేయకపోతే కత్తితో పొడుచుకు చచ్చిపోతాను జాగ్రత్త అనడానికి సన్నద్ధమవుతూ వుండొచ్చు!

శ్రీమతి గాంధి ఇటీవల ఒక 'న్యూస్ ఏజెన్సీ'కిచ్చిన ఇంటర్వ్యూ తరచి చూడాల్సినదే... వచ్చే ఎన్నికల తర్వాత ప్రధానమంత్రిగిరీ పై ఆమె యిచ్చిన సమాధానంలో "ఇక్కడ ప్రశ్న ఏమిటే అంటే, పార్టీ ఎవర్ని కోరుకుంటుంది? ప్రజలు ఎవర్ని కోరుకుంటారు? అని. ప్రజల్లో నాకున్న పలుకుబడి నిర్వివాదాంశం" అన్నారు.

భారతదేశంలానే, ఫ్రాన్స్ కూడా వచ్చే సంవత్సరం


మానవ సమాజంలోని దుష్ట శిష్ట శక్తుల
సంఘర్షణను చిత్రించే సాంఘిక చిత్రం!
వాహినీ వారి
రంగులరాట్నం
నిర్మాత-దర్శకుడు: బి.యన్.రెడ్డి
రచన: DV.నరసరాజు. కెమెరా: రాజగోపాల్
కళ. శేఖర్. కూర్పు మణి
సంగీతం స.రాజేశ్వరరావు, గోపాలం
ఆంధ్ర సీడెడ్
విజయ రిలీజ్
తెలంగాణా
ఉషా ఫిలిమ్స్
మైసూర్
విజయ పిక్చర్స్ పర్మనెంట్

న్యూఢిల్లీ లేఖ


సిందే. ఇటువంటి పరిస్థితిలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజుకు, ఆమెకు భిన్నాభిప్రాయాలు వచ్చాయి. కాంగ్రెసు కమిటీ కూడా ఆమెను గుర్తించ లేదు. అంచేత శ్రీ మెహర్‌చంద్‌ఖన్నా విషయాన్ని, అతని అనుయాయి అయిన శ్యామ్‌నాథ్ విషయాన్ని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ నిర్ణయానికి విడిచిపెట్టేశారు. ఎలాగైతేనేం, బ్రహ్మప్రకాశ్ గ్రూప్‌ను విడదీయడంలో ఆమె కొంత విజయం పొందారు? అందులో నుంచి అయిదుగురు అభ్యర్థుల్ని మాత్రమే కాంగ్రెసు కమిటీ ఎన్నిక చేసింది!


ఇక్కడ ప్రధానమంత్రి అనే వారు భారతదేశానికి అధిపతి. దేశంలో సుఖాన్ని, శాంతిని, సంఘీభావాన్ని పెంపొందించడమనేది ప్రధానమంత్రి కర్తవ్యం. కాంగ్రెసు వారిలోనే కాదు, ప్రజల్లో కూడా ఆమె అటువంటి భావాన్ని ప్రబలజేయాలి. భిన్నత్వాన్ని, విచ్ఛిన్నతను, కాంగ్రెసులోనే చీలికల్ని చేయడం లాంటివి ప్రధానమంత్రి పదవిలో వున్న వారికి తగునా?

తెరవెనుక కొంత చరిత్ర దాగి వుంది. చీలిపోయిన ఖన్నా గ్రూపుయొక్క మూలం ఎక్కడ? పూర్వం లాలాగుల్జారిలాల్‌నందా ఒక 'కోడ్'ను సృష్టించారు.' దానిని అనుసరించి ఢిల్లీలో మునిసిపల్ కార్పొరేషన్‌ను, మెట్రోపాలిటన్ కౌన్సిల్‌ను నియమించాలని ఆయన వాదం.

కాశ్మీరీ కాందిశీకుడు మీర్ ముస్తాక్ అహ్మద్ బ్రహ్మప్రకాశ్ గ్రూపులోని వారే. వీరు పైరకమైన విధానానికి వ్యతిరేకత చూపించారు. వారు పూర్తి రాజ్యరికంగానే వుండాలన్నారు. ఖన్నా—శ్యామ్‌నాథ్ అండ్ కంపెనీ మధ్యలో చొరబడి దేశీయాంగమంత్రి గారిని సమర్థించారు. అప్పటినుంచి ఢిల్లీలోని కొన్ని వార్తాపత్రికలు వాటి వాటి బలాన్ని పుంజుకున్నాయి. పార్లమెంటు ప్రజాస్వామ్య విధానానికి ఢిల్లీ ప్రజల ఏకకంఠంగా ఇవి వ్యాప్తిలోకి వచ్చేశాయి.

ఖన్నా అండ్ కంపెనీకి గతవారం ఒక పరీక్ష ఎంటిది. లోక్‌సభ ఏడు సీట్లలో బ్రహ్మప్రకాశ్ గ్రూప్ కోసమని అయిదు సీట్లను అట్టే పెట్టేసింది కాంగ్రెస్ హైకమాండ్. అధిష్ఠాన వర్గానికి చెందిన శ్రీయుతులు ఖన్నా, శ్యామ్‌నాథ్‌గార్లను కాంగ్రెసు అధ్యక్షుని నిర్ణయానికి వదిలేశారు. ఖన్నా, శ్యామ్‌నాథ్ వర్గానికి చెందిన వారనుకున్న వారి అనుయాయుల్ని అందర్నీ తొక్కిపెట్టేశారు కదా! అప్పుడు ఖన్నా, శ్యామ్‌నాథ్‌గార్లకు ఎంతవరకు గౌరవమున్నట్లు? శ్రీ ఖన్నాగాని, లాలా శ్యామ్‌నాథ్ గాని తమ తోటివారికి స్థానం యిస్తేనేగాని, తాము నామినేషన్లని అంగీకరించమని ఒక్కమాటన్నా అన్నారా? లేదు. సమర్థించిన సాటివారి కోసం వీరిప్పుడు పట్టించుకోవడమే లేదు. పోతేపోయారులే అనుకుంటున్నారు. తమకు ఎవరూ సాయపడలేదని కేవలం కాంగ్రెసు అధ్యక్షుని ఔదార్యం మీదనే తమకు స్థానం లభించిందనీ వీరి విశ్వాసం. ఇప్పుడు 'సేవ కంటే స్వార్థం ప్రధాన'మనే నినాదం బయలుదేరుతోంది!


కొత్త సంవత్సరానికి కొత్త ఊహాలు!
నాకే మీ ఓటు!
ఎన్నికలకు ఎవరైనా పోటీ చేయొచ్చు!
పిల్లల ఆనందం కోసం కూడా
ఓటు ఇవ్వాలి!
పూర్వం చదువురాని అభ్యర్థులకు ఎన్నికల ముందు ఉచిత విద్య.
ఎన్నికల ప్రచారం రోజుల్లో ప్రజల చెవులకు బిరడాలు!
శాంతి నెలకొనాలంటే
చేతికి
లాఠీలు!
ఇప్పుడున్న సదుపాయాలకి సాయం మంత్రులకు చెంచాలతో తినిపించాలి!
ఎన్నుకోబడిన
అనుకూలమైన కుర్చీలు!
OOMMEN




బాండ్ తాను ఏదైతే వింటానని వూహించాడో సరిగ్గా అదే గోల్డ్‌ఫింగర్ సిట్టింగ్ రూంలోకి అతను అడుగుపెట్టకముందే వినిపించింది.

'నాలుగు, అయిదు లాగేశాడు. రెండు రెళ్ళతో అయిదుల్లో కెనస్టా పూర్తయింది.'

'నాలుగు పారేస్తున్నాడు. రాజులు, జాకీలు, తొమ్మిదులు ఏడులు ఒక్కొక్కటిగా ఉన్నాయి.'

'ఒక రాజుని, రాణిని బయటికి లాగాడు. రాణుల్ని కలిపాడు.'



జరుగుతున్న మోసాన్ని బాండ్ ఫోటో తీశాడు. ఆ అమ్మాయి, బైనాక్యులర్స్, 20 గజాల క్రింద పేకాటాడుతున్నవాళ్ళు—ఇదీ దృశ్యం.

'జోకర్‌తో రాజుల్ని కలపొచ్చు. ఏడు పారేస్తున్నాడు.'

మైక్రోఫోన్ ఆఫ్ అయింది.

'ఎవర్నువ్వు? ఏం కావాలి?'

'నాక్కావల్సిందేదో దొరికింది. విచారించకు. ఇప్పుడే నా పని అయిపోయింది.'



గోల్డ్‌ఫింగర్ కుతంత్రంలో ముఖ్యపాత్ర వహిస్తున్న ఆ అమ్మాయి తేరుకుంది.....

'నువ్వేం చేయబోతున్నావ్?'

'నిన్నేం చెయ్యన్లే. కాస్త గోల్డ్‌ఫింగర్ పని పట్టిస్తాను. కాస్త జరుగు చూద్దాం.'

'అతనెందుకిలా మోసం చేస్తాడు? కోటీశ్వరుడనుకుంటాను.'

'డబ్బంటే అతనికి తగని ఆపేక్ష. పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడే డబ్బు చేసుకోవాలంటాడు.....'

'ప్రతికూలించినా అనుకూలంగా మార్చుకొంటాడీవిధంగా. అతను డబ్బుకోసం ఏదైనా చేయటానికి సిద్ధం అంటాడు—కనకానికి తలవంచని వారెవరూ ఉండరు.'



ఆ యువతి అలా మాట్లాడుతుంటే బాండ్ ఆసక్తి ద్విగుణీకృతమైంది.

'అతను బంగారాన్ని అత్యధికంగా ప్రేమిస్తాడు. అందరూ నగల్ని, స్టాంప్స్‌ని, అమ్మాయిల్ని ప్రేమించినట్లే......'

'అంటే?'

'ఎప్పుడూ తనతోబాటు సూట్‌కేస్‌లో అడుగున, ప్రక్కన సన్నని రేకులరూపంలో 10 వేల డాలర్లు విలువతీసికెళ్తాడు.

'ఆట అయిపోవచ్చింది గోల్డ్‌ఫింగర్ [illegible] పడిపోతున్నాడు. నేను అతనిలో కాస్త హుషార్ని కల్గిస్తాను......'



ట్రాన్స్‌మిటర్ ఆన్‌చేసి బాండ్ మాట్లాడ్డం మొదలెట్టాడు....క్రింద 20 గజాల్లో ఉన్న గోల్డ్ ఫింగర్ వినికోడున్న హియరింగ్ ఎయిడ్‌లోకి అది ప్రసారమవుతోంది.

'నేను జేమ్స్‌బాండ్‌ని. ఆటకట్టింది. ఇక డబ్బు కట్టడమే తరువాయి'

'నీ పేకముక్కల్ని కిందపెట్టు. 50 వేల డాలర్లకి చెక్‌రాసి డూపాంట్‌కి ఇయ్యి. మోసానికి క్షమాపణ చెప్పుకో.

'నేను యిక్కడి కుతంత్రమంతా ఫోటో తీశాను—వన్నెలాడి, బైనాక్యులర్స్, మైక్రోఫోన్ వగైరా. కాబట్టి కోతివేషాలెయ్యకు. తెల్సిందా?'



'నేను రేపు న్యూయార్క్‌లో ఆరోగ్యంగా కన్పించకపోతే నీ కుతంత్రాన్ని బట్టబయలుచేసే ఫోటో ఎఫ్. బి. ఐ. కి, స్కాట్లాండ్‌యార్డ్‌కి చేరుకుంటుంది. అర్థమైందా?'

గోల్డ్‌ఫింగర్ నేరుగా బైనాక్యులర్ లెన్స్‌లోకి చూస్తున్నాడు. అతని ఎక్స్‌రే దృష్టి బాండ్ కళ్లల్లోనించి చొచ్చుకుపోతున్నది. 'బాండ్‌నే నిదంతా గుర్తుంచుకుంటాన్లే' అన్నట్లున్నాయా చూపులు.

పుండుమీద కారం చల్లటానికి పూనుకున్నాడు బాండ్.....


'చివరిమాట— నే నీవన్నెలాడిని నాతో న్యూయార్క్ ట్రిప్ తాకట్టుగా తీసికెళ్తున్నాను'

(ఇంకా ఉంది)



నా విదేశయాత్ర

జమునారమణారావు



ఎన్నో రోజులుగా విదేశాలు చూడాలనే ఆశ, ఉత్సాహం నాలో నిండివున్నవి. ఇంతకు మునుపు కార్లొవివారి ఉత్సవంలో ఏకైక భారతీయ చిత్రంగా పంపబడిన ''మీలుబొమ్మలు'' చిత్రం ప్రదర్శించబడినపుడూ, ''మాయింటి మహాలక్ష్మి'' చిత్రం జకార్తా ఉత్సవంలో పాల్గొన్నపుడూ నాకు అవకాశాలు వచ్చినా కారణాంతరాల వల్ల ఆ దేశాలకు వెళ్లలేకపోయాను.

అనుకోకుండా యింత హఠాత్తుగా యీ విదేశయానం లభిస్తుందని అనుకోలేదు. అందులో ప్రగతి చెందిన రష్యాలాంటి దేశానికి ఆ దేశపు ప్రభుత్వ ఆహ్వానంపై వెళ్లగలగడం నిజంగా అదృష్టంగానే భావించాను. కాని, అంత దూరదేశానికి ఒంటరిగా వెళ్లాలంటే మొదట్లో భయపడ్డాను. మిత్రులు, శ్రేయోభిలాషులు—మా శ్రీవారి ప్రోత్సాహంతో వెళ్లడానికే నిర్ణయించుకున్నా. ముఖ్యంగా మా శ్రీవారు నాకెంతో ధైర్యాన్ని, ఉత్సాహాన్ని కలిగించారు. ఇలా దేశాలు తిరగడం వల్ల ఎంతో విజ్ఞానాన్ని ఆర్జించవచ్చుననీ, అందులోనూ ప్రభుత్వపు అతిథిగా వెళ్లడం మళ్లీమళ్లీ లభించే అవకాశం కాదనీ, ఎన్నో విధాలుగా నన్ను ప్రోత్సహించారు.

శ్రీ కృష్ణమూర్తిగారు నిర్మించి, శ్రీ జగ్గయ్యగారు సమర్పించిన స్వాతంత్ర్య సమర చిత్రం ''పదండి ముందుకు'' మాస్కో చలన చిత్రోత్సవంలో పాల్గొనే అవకాశం వచ్చింది. ఆ చిత్రం నిడివి తగ్గించి, రష్యన్ కామెంట్రీతో ప్రదర్శించబడుతుంది. ఆ చిత్రానికి ప్రతినిధులుగా ముగ్గుర్ని ఆహ్వానించింది సోవియట్ ప్రభుత్వం. జగ్గయ్యగారు యింతకుముందు ఆదేశాన్ని చూసి వచ్చారు గనుక, శ్రీ గుమ్మడిగార్ని, డైరెక్టరు మధుసూదనరావుగార్ని, నన్నూ పంపించే యేర్పాటు చేశారు.

ఈ చలన చిత్రోత్సవంలో పాల్గొనేందుకు మాతోపాటు బొంబాయి నుంచీ, కేరళ నుంచీ మరి కొంతమంది కళాకారులూ వచ్చారు. మేమంతా డిప్యూటీ మినిస్టర్ నందినీ సత్పతి నాయకత్వాన ఒక బృందంగా బయలుదేరాము. నవంబరు 15 న ఢిల్లీలో మావార్ని వదలి కస్టమ్స్‌లోకి వెళ్లినపుడు ఒక్కసారి కళ్లలో నీళ్లు గిర్రున తిరిగాయి. ఏమిటో బాధ అనిపించింది. 'దూరదేశం వెళ్లేటపుడు అలా కళ్లనీళ్లు రావడం సహజం' అని గుమ్మడిగారన్నారు. అదొక విచిత్రమయిన అనుభూతి. అనుభవించాలే కాని మాటలతో చెప్పలేము.

మాస్కోలో యీ సీజన్‌లో ఎముకలు కొరికే చలి. మంచు పువ్వులవర్షంలా పడుతూ వుంటుంది. చలి భారినుంచి రక్షించుకోడానికి కుట్టించిన బొంత లాంటి ఓవర్‌కోటు, ఫర్ లైనింగ్‌తో కుట్టిన పెద్ద బూట్స్ ధరించి బరువుగా ఎత్తెత్తి అడుగులు వేస్తూ ఎయిర్ యిండియా ఫ్లైట్‌లోకి వెళ్తున్నాం. ఆ బూట్స్‌తో నడవడానికి కష్టంగా ఉంది నాకు. చిన్నపుడు నేను ఎప్పుడూ పాడే పాట జ్ఞాపకం వచ్చింది! 'అయ్యో, యీమిల్టరీని నేనేమనుకోందూ, నావిధి లేక చేరితిని తెలియకపుందూ, పెద్దపెద్ద బూట్సులన్నీ మొయ్యమంటారు. మేము మొయ్యలేము మొయ్యలేమయ్యో!' అనే యీనా చిన్ననాటి పాట స్ఫురణకు వచ్చి నాలో నేనే నవ్వుకుంటూ ఫ్లైట్‌లోకి అడుగు పెట్టాను.

నవంబరు 15 వ తేదీ సాయంకాలం 4 గంటలకు మేము భారత భూభాగాన్ని వదిలాం. ఎయిర్ ఇండియాలో చక్కని ట్రీట్‌మెంటు. ఏదైనా అడిగితే నెమ్మదిగా ఆన్సర్ యివ్వడం ఎంతో బాగుంది. సంధ్యాసమయానికి మనదేశపు సరిహద్దు హిమాలయాలు దాటుతున్నాం. అంతకుమునుపు తెల్లగ దూది పింజెల్లా తేలి వెళ్లే అందమైన మబ్బులు యీ ప్రాంతాన లేవు. ఆకాశం బంగారు రంగుతో కూడిన ఎరుపుదనంతో ఎంతో అందంగా ఉన్నది. అస్తమించబోతున్న సూర్యబింబం పసిడి కాంతులీనుతున్నది. ఆ కాంతులు వెండికొండలా మంచుతో కప్పబడిన హిమాలయ శిఖరాగ్రాలపై పడి ప్రతిబింబిస్తూ దృష్టిని ఆకర్షిస్తున్నవి. కిటికీ దగ్గరగా కూచున్న నాకు ఆ సౌందర్యాన్ని చూస్తూ ఉంటే మనసు పరవశించింది. అటువంటి సందర్భాల్లో నాకు ముందుగా భగవంతుడే జ్ఞాపకానికి వస్తాడు. 'భగవంతుని సృష్టి ఎంత అద్భుతం' అనిపిస్తుంది. ఈసారి నా వెంట మావారు కూడా వుంటే ఎంత బాగుండేది అనిపించింది. పూర్తిగా చీకటి పడేవరకూ కళ్లార్పకుండా చూస్తూనే వున్నా.

ఢిల్లీనుంచి మాస్కో దాదాపు 6 గంటలు ప్రయాణం. మా యీ ప్రయాణం గురించి డైరీ రాశాను కాసేపు. ఆపైన నిద్ర వచ్చేసింది. స్పీకర్‌లో అనౌన్స్‌మెంటుతో తుళ్లిపడి లేచాం. 'కొద్ది నిముషాల్లో మాస్కోలో దిగబోతున్నాం' అంటూ అరిచింది స్పీకర్. వెంటనే కోటు, ఆ పెద్ద పెద్ద బూట్స్ చేతికి గ్లౌజ, తలకు మఫ్లర్ దానిపై ఇండియాలోనే రష్యన్ ప్రతినిధి బహూకరించిన ఉలెన్ టోపీ ధరించి, భుజానికి ఎయిర్ బాగ్ తగిలించి యుద్ధానికి వెళ్లే వీరవనితలా తయారయ్యాను.

విమానం చాలావరకు కిందకు దిగి లాండ్ కావడానికి ప్రయత్నం జరిగింది. అలా పదినిముషాలు గిరగిర పైన దట్టమయిన పొగమంచులో తిరిగి తిరిగి కిందకి దిగలేక మళ్లీ పైకి ఎగిరింది. అంత మంచులో అలా, అడుగడుగున బంప్స్‌తో తిరుగుతూ వుంటే నాకు భయం వేసి దేవుణ్ణి తలచుకోవడం మొదలెట్టాను. మళ్లీ నీలాకాశంలోకి వెళ్లగానే 'మంచువల్ల దిగలేకపోయాం. లెనిన్‌గ్రాడ్ వెళ్తావుంద'ని అనౌన్స్ చేశారు. ఆ మరునటిరోజే, మాస్కోలో ఫిలిమ్ ఫెస్టివల్. అందరం కాసేపు 'వర్రీ' అయ్యాం. కాని ఏం చేస్తాం? మరొక గంటకు లెనిన్‌గ్రాడ్‌లో దిగాం. అక్కడ ఎయిర్ పోర్టు ఆఫీసర్లు మమ్మల్ని ఎంతో మర్యాదగా చూశారు. బయట అడుగు పెట్టకుండానే పాస్‌పోర్టు చెక్ చేసి, మా కూడా అయిదారుగురు వచ్చి మమ్మల్ని రెస్టారెంట్‌లోకి తీసుకెళ్లారు. నేను మంచినీళ్లు (పాలు) తెప్పించుకుని తాగాను. అక్కడ ఒకగంట పట్టింది. మళ్లీ వారు దారి చూపగా కింద లాంజ్‌లోకి వచ్చి కూచున్నాం. అలా రెండుగంటలు అక్కడే గడిపాం. డై. ''మధు'' ఎలహాలో మా మంత్రిణి మాస్కోకు ట్రంక్‌కాల్ చేసి, విషయం చెప్పాలని చూశారు. కాని, అర్ధరాత్రి... ఎవరూ లైన్‌లో చిక్కలేదు. పోనీ హూళ్లోకి వెళ్లి ఏ బస్సులోనో, రైల్లోనో మరునటి రోజైనా మాస్కో చేరాలని ప్రయత్నించాం. హూళ్లోకి వెళ్లడానికి పర్మిషన్ మాకులేదు. ఎంత ప్రయత్నించినా మాకు లండన్ యానం తప్పలేదు. 12 గంటలకు లెనిన్‌గ్రాడ్ వదిలాం.

అక్కడి నుంచి లండన్ మూడుగంటల ప్రయాణం. మేము లండన్‌లో దిగేసరికి రాత్రి $1\frac{1}{2}$ అయింది.

విచిత్రం ఏమిటంటే మూడుగంటల ప్రయాణం చేసినా, అక్కడ యింకా 1 గంటే అయింది. నాకు చాలా తమాషాగా అనిపించింది. అర్ధరాత్రి అయినా, పట్టపగలులా కన్పిస్తూ వుంది లండన్ నగరం. ఎక్కడ చూసినా మెర్క్యురీ లైట్స్, కొన్నిచోట్ల ఆరెంజి స్ట్రీట్ లైట్స్ తళతళ మెరుస్తూ, దీపాలు నేలపై పేర్చినట్లు ఎంతో అందంగా కనిపించింది లండన్ సిటీ. నాకు చిన్నప్పటి మరొక పాట జ్ఞాపకం

వచ్చింది "లండనులో మన రాణిగారున్నారు" అనేది ఆ పాటలో ఒక చరణం.

లండన్ ఎయిర్‌పోర్ట్ చాలా విశాలమైంది ఎంతో అందమైంది. ప్రతి అయిదు నిముషాలకు విమానాలు దిగడమో ఎగరడమో జరుగుతూ వుంటుంది కస్టమ్స్‌లో పాస్‌పోర్ట్స్ చూపించి అందరం లాంజ్‌లోకి వచ్చాం ఎయిర్ ఇండియా వాళ్ళు 'రేపు పదిగంటలకు ఎప్పుడు బయల్దేరేది చెప్తామ'న్నారు సామాను అక్కడే వుంచేద్దామా కూడా తీసుకెళ్దామా అని కాసేపు మీమాంసలో పడ్డాం మొత్తానికి తీసుకు వెళ్లడానికే నిర్ణయించుకున్నాం మనదేశంలో లాగా అక్కడ పోర్టర్లు ఎక్కువగా ఉండరు మాకు యిద్దరే కనిపించారు వాళ్ళు కూడా వేరే సామాను తీసుకుని ట్రాలీలతో బయటికి వెళ్ళారు ఇక, మా పెట్టెలు మేమే అక్కడే వున్న మరో ట్రాలీలో వేసుకుని బయటికి కదిలాం మా కోసం ఎయిర్ టర్మినల్ వారి బస్సు సిద్ధంగా ఉంది

ఎయిర్ ఇండియా వాళ్ళు ఏర్పాటు చేసిన 'హోటల్ ది ఎక్సెల్సియర్'లో దిగాం ఇది ఎయిర్‌పోర్టుకు చాలా దగ్గర అక్కడియన్ హోటల్ హోటల్లో అకామిడేషన్ తక్కువైనందున, ఖాళీగా వున్న నాలుగు గదుల్లో యిద్దరిద్దరుగా సర్దుకోవలసి వచ్చింది మా మినిస్టర్, నేను ఒక గదిలో వున్నాం గది చేరేసరికి మూడయింది విమానంలో బాగా పడుకున్నందున నాకు నిద్ర రాలేదు మా మినిస్టరమ్మతో చాలాసేపు కబురు చెప్పుకుంటూ పడుకున్నా. ఎప్పుడో మగత కమ్మి నిద్ర ముంచేసుకొచ్చింది.

ఆ మర్నాడు నవంబరు 16 ఉదయం ఎనిమిన్నరకు మెలకువ వచ్చింది రెడీ అయి బ్రేక్‌ఫాస్ట్‌కి కిందకి వెళ్ళేసరికి పదిన్నర అయింది ఎండ కూడా వచ్చింది కాని, అక్కడ ఎండ లేతగా, బంగారు రంగుగా, నునువెచ్చగా వుంటుంది మనదేశంలో అస్తమించే సమయంలో ఎలా వుంటుందో అలా... పదకొండు గంటలకి బ్రేక్‌ఫాస్ట్ ముగించుకొని, ఎయిర్ ఇండియా వారి పిలుపు కోసం ఒక గంటసేపు నిరీక్షిస్తూ గడిపాము రెండింటికి బయల్దేరాలని ఒకసారి ఫోన్ వచ్చింది పెట్టె, బేడా సర్దుకుందామని అందరం ఎవరి రూమ్స్‌లోకి వాళ్ళు వెళ్ళిపోతున్నాం తిరిగి ఫోన్ ఈరోజు అసలు ఫ్లైటే లేదని రోజంతా హోటల్లో బాబో లేముగా! ఒక్కొక్క గ్రూప్‌గా విడిపోయి ఊళ్ళోకి బయల్దేరాం. మేమున్న హోటల్ వూరికి చాలా దూరం. టాక్సీలో లండన్ నగరం అందాన్ని చూస్తూ వెళ్తున్నాం దారి పొడుగునా పచ్చిక బయళ్ళు, స్టీల్ ఇంగ్లీషు స్టైల్ ఇళ్ళు—మరొకచోట నాలుగంతస్తుల భవనం దానినిండా ప్రతి అంతస్తులోనూ ఎన్నో కార్లు వున్నవి మేడలెలా ఎక్కాయా అని ఆశ్చర్యపడ్డా ఆగి దగ్గరకెళ్లి చూసే అవకాశం లేకపోయింది. కాని లిఫ్ట్ మాదిరి పద్ధతి కింద గ్రౌండ్‌ఫ్లోర్‌లో వరుసగా నిలబెడితే, అవి అలాగే మేడ పైకి వెళ్ళి ఆగుతాయట!

హిందీ చిత్రాల డిస్ట్రిబ్యూటర్ ఒకరు— నేను నటించిన "హమ్‌రాహీ" డిసెంబరు 4 న మార్నింగ్ షో వేస్తామని, దాని ప్రివ్యూకు నన్ను టెయిడ్ కమ్మని ఆహ్వానించారు ఆయనకు అభినందనాలు తెలియజేసి, చూడవలసిన ఫ్రెండ్స్‌ని చూసి ఒంటి గంటకు ఇండియన్ ఎంబసీలో ఏర్పాటు చేసిన లంచ్‌కి వెళ్ళాం లంచ్ ముగించుకొని తిరిగి ఆక్స్‌ఫర్డ్ స్ట్రీట్‌లోని డిపార్ట్‌మెంటల్ స్టోర్‌కి బయల్దేరాం

అప్పటికే అక్కడ సూర్యుడు అస్తమించబోతున్నాడు ఆదేశంలో పదిగంటలకు బయటికి వచ్చిన సూర్యభగవానుడు ఎక్కడ వుదయించాడో అక్కడే కదలకుండా వుండి, తిరిగి అక్కడే అస్తమిస్తాడు ఎండ కూడా బంగారు రంగులో, నునువెచ్చదనంతో వుంటుంది అదంతా మాకు చూడ్డానికి చాలా వింతగాను, సరదాగాను వుంది

లండన్‌లో చాలా బిజీగా, రిచ్‌గా కనిపించే స్ట్రీట్ ఆక్స్‌ఫర్డ్ స్ట్రీట్ క్రిస్మస్ డెకరేషన్‌తో డిపార్ట్‌మెంటల్ స్టోర్ అంతా కన్నుల పండువగా వుంది గ్లాస్ షో కేసులో వుండే ఆ బొమ్మల అందాలు వాటి దుస్తుల అందాలు చెప్పనలవికాదు నాకు కావల్సింది దీని సిద్ధంతా కనువాలపించింది స్టోర్‌లో గొంతుకి వస్తున్నంటూ లేదు రెండుగంటలసేపు, అక్కడ ఫస్ట్‌ఫ్లోర్‌లో వున్న సామాన్లు చూడ్డానికే పట్టింది ఆరింటికి మూసివేశారు మహాప్రవాహం లాంటి ఆ జనం మధ్య నుంచి ఎలాగో బయటపడి ఏడు గంటలకి హోటల్ చేరాం తిరిగి తిరిగి బాగా అలిసివున్నామేమో, ఒకటే ఆకలి! ఏడున్నరకి భోజనం పెట్టారుగా! కడుపులో పేగులు అరుస్తుంటే అలాగే మంచం మీద పడుకున్నా అంతే, నిద్రాదేవి ఆకలిని మాయం చేసింది. అప్పటికే మా ప్రయాణం మరునటిరోజుకి ఫిక్స్ అయింది

ఆ మర్నాడు అయిదింటికంతా రెడీ అయి, ఎనిమిదింటికి ఎయిర్ పోర్టు చేరాం. ఫార్మాలిటీస్ అన్నీ ముగించుకుని పదిన్నరకు విమానం ఎక్కాము (ఎయిర్ ఇండియా) సాయంత్రం నాలుగింటికి మాస్కో చేరాం

(ఇంకా వుంది)



ట్రఫాల్గర్ స్క్వేర్—లండన్‌లో గుమ్మడి, జమున, శ్రీమతి రవీంద్రనాథ రెడ్డి.

భరతఖండంలో సంక్రాంతి సూర్యుడు

[సంక్రాంతి ఒకానొక వ్యక్తి మహోత్తమ స్వామీ వ్యక్తిత్వం. ఋగ్వేద కాలపువారు ఉత్తర ప్రాంతాలనుంచి, అక్కడి చలికి, మంచుకి తట్టుకోలేక భారత వర్షానికి, నేటి మధ్య ప్రాచ్యానికి వలసవచ్చి, వారి విషయాలు స్మరిస్తున్నట్లు ఈ వ్యాసంలో కల్పించబడింది]

"సామన్వనా, ఎంత హాయిగా వుందోయ్, ఏ దేశం! చల్లని యమున నీరు! చల్లని తియ్యని మంచి నీరు! ఎంత ఆనందంగా వుందోయ్! ఈదేశం పేరేమిటంట!"

"ఇంద్రద్యుమ్న భాల్లవేయా, చాల గొప్ప దేశమిది! దీనిని—హిమవాన్ని చేరదాక కనిపించే ఈ ప్రాంతం ప్రాంతా—భారత వర్షమంటారట. మనం వచ్చిన ప్రాంతం భరత ఖండమట. అంత చలీ లేదు, అంత ఎండా లేదు ఎంత బాగుందోయ్!"

"ఎన్ని గవ్యూతులు వచ్చామో! ఉదీచ్య ప్రాంతాల నుంచి తరలివస్తున్నాము: ఎన్ని అవాంతరాలు! ఎన్ని దారుణాలు! దారిలో బడలికతో అస్వస్థతకి శరమాన మయింది. బడబ, సులభ రుగ్నులయ్యారు. మంచు గుమ్మరింపూ వాతం తీవ్రంగా కొట్టింది. వారిని తీసుకుని, మోసుకొని వద్దామన్నా అవకాశంలేదు. తిరిగి చూచే వేళకు మంచు తెరలుతెరలుగా పడిపోయింది. వారిని గుర్తుపట్టలేక పోయాము. వారు హిమసంహతితో కూరుకుపోయారు. వారికి ఉత్తమ లోకాలు కలుగునీ."

"మరచాను, బాల్లవేయా. మన గుంపుతోపాటు వచ్చిన సత్యయజ్ఞ పౌలుషి ఎక్కడ? ఏమయ్యాడో? కహపహో, బులాపహో పెండ్లాడాలని మహా తాపత్రయ పడేవాడు."

"విన్నాను. వారేమో వేదాధ్యయనం చేసి, యావజ్జీవం బ్రహ్మచారిణులుగా వుందామనుకున్నారు. వారు ఒకమారు పౌరోహితుని ఆశ్రమానికి వస్తే, సత్యయజ్ఞ పౌలుషి అతనితోను చెప్పించాడు, వారికి పెండ్లాడవలసిందని. వారు తమ పంతం వదలమన్నారు. వారేమయ్యారో!"

"నా మిత్రుడు జనశార్కరాధ్యక్షుడు కూడా కనబడలేదోయ్! పాపం!"

"మన ప్రాణాలు దక్కితే చాలునని, జోరే హిమానీ సంహతి కన్నా వేగంగా గవ్యూతులు గవ్యూతులు పరుగెత్తుకుంటూ వచ్చాము. మనం మనుష్యులమా? పక్కవారి నన్నా పలుకరించక పరుగెత్తాము."

"ప్రాణాలు అన్నింటి కన్నా తీపికాదూ! వారందరినీ స్మరిస్తూ, ఇప్పుడు ఈ ఉత్తరాయణ పుణ్యకాలంలో, పరావతి (యుఫ్రెటిస్) శరావతి(టిగ్రిస్) నదులలో సూర్యుని గురించి అర్ఘ్యం వదలుదాము—ఉత్తమ లోకాల కోసం."

"ఓ! అలాగే. పరావతి, శరావతి అంటేనే ఒళ్ళు పులకిస్తుందోయ్! ఏమి నదులు, ఏమి నదులు. ఎలా వచ్చాయి ఈ పేర్లు?"

"మా తాత ఉపమన్యువు కథలు చెప్పేవారు—ఆయనకు ఆయన తాత ముత్తాతలు చెప్పేవారట. పరత్ అంటే ఏదో—ఇక్కడున్న ఆదిమవాసుల భాషలో నీరట. శరావతి—అంటే, బాణంలాగ వేగంగా వెళ్ళేదని, దానికి శరావతి అని పేరు పెట్టారట. ఇవి రెండు అమృతనదులు సుమా! ఈ రెండు నదుల మధ్యప్రాంతం పురత్ నదీజలాలతో తడుపబడడం వల్ల, తత్సంబంధంవల్ల పరత్‌వర్షం, పరత్ ఖండం, అయి తర్వాత క్రమంగా భరత్‌ఖండం భారత్ వర్షం అని మారిపోయాయట." ఈపురవత్ ప్రాంతవాసులే పౌరవులట. ఆ పౌరవులలో ఒకడు భరతుడు.

"ఏమైతేనేం. ఇక్కడ రకరకాల కాలాలు, మంచి మంచి పంటలు, పండ్లు, ఎంత బాగుందోయ్! నా చిన్ననాటి కాలం తలచుకుంటే నాకు భయం వేస్తుంది. ఎంతో కాలం, రాత్రి, తర్వాత పెద్ద వెలుగు—ఉషస్సు."


"ఏమిటి నీవు అనడం? ఉషస్సు సౌందర్యం ఇక్కడ ఏదీ? మేడిపండు రంగులో వుంటుంది విస్తర ప్రాంతమంతా. ఆ వెలుగులో ప్రపంచమంతా స్వర్ణమయంగా, రూపాంతరం చెందినట్లుగా కనిపించేది: ఆ అందం ఇక్కడేదీ?"

"అందం అందం అంటావు. ఆరునెలలు చీకటితో చలిలో చచ్చేవారమే. మృగాల చర్మాలు, దేవదారు వృక్షవల్కలాలు కప్పుకొన్నా చలి తగ్గేది కాదే! ఒకరిలో ఒకరు కూరుకుపోయినా, శీత బాధ పోయేదికాదే! ఇక్కడ ఆదిత్య భగవానుడు ఎంత మంచివాడు? ఏ కాలమూ మనను విడనాడడు. ఇంకా ప్రాచ్యపు పోతే (ప్రాచ్, ప్రాసీ, పారశీక్, పర్షియాకు పోతే) మహానది, సముద్రంతో పోటీపడే నది వుందట. దాని పేరు సింధు అంటారట. వెళ్దామా?"

"ఇంద్రద్యుమ్న భాల్లవేయా, ఎందుకంత తొందర పడతావు. సూర్యుడు నేడు మకరరాశి సమీపిస్తున్నట్లు నక్షత్రమండలం చూడగా తెలిసింది. చలి తగ్గుతూ వుంది. ప్రకృతిలో రాగరేఖలు పొటమరించాయి. పురావతి శరావతులలో జలక మాడి, సూర్యునికి అర్ఘ్యమిచ్చి, మన గోక్షీరాలతో యవలు వండి నివేదన చేద్దాం. సూర్యుని ధ్యానం చేద్దాం. అదిగో సూర్యభగవానుడు—

"ఆ సత్యేన రజసా
వర్తమానో నివేశయన్
అమృతం మర్త్యం చ
హిరణ్యయేన సవితా రథేన
ఆ దేవో యాతి
భువనాని పశ్యన్."

—రామచంద్ర



కలు డాక్యుమెంటరీ యితర 'సైంటిఫిక్' చిత్రాలు! (షార్ట్ ఫిలిమ్స్).

సంవత్సరానికి యీ రిపబ్లిక్‌కు యింత మొత్తమని చిత్రపరిశ్రమకు ప్రభుత్వం డబ్బును కేటాయిస్తుంది. ఆ 'బడ్జెట్'తో ఎన్ని చిత్రాలను నిర్మించాలో, ఏ చిత్రానికి ఎంత మొత్తాన్ని ఖర్చుపెట్టాలో ఏ యితివృత్తానికి ఏ దర్శకుని నియమించాలో యీ కమిటీ నిర్ణయిస్తుంది దర్శకుని నిర్ణయం జరిగిన తరువాత అతని అభిప్రాయాలను తీసుకొని, సినేరియో రచయితను, నటీనటులను ఎన్నికచేస్తారు. దాని ప్రకారం ఆసంవత్సరానికి వారు ఆ 'షెడ్యూలు'ను పూర్తి చేయాలన్న మాట! అయితే యిందులో యీ పరిశ్రమకు కేటాయింపబడిన సొమ్మును, తిరిగి ప్రభుత్వానికి అప్పచెప్పటం యీ కమిటీ కనీస బాధ్యత. ఎక్కువ రాబట్టగలిగితే అభినందనలూ, బహుమానాలూ, పారితోషికాలూ. ఇంకా ఆదర్శమైనదీ, అంతర్జాతీయ ఖ్యాతిని తెచ్చే చిత్రమయితే బిరుదులూ, సన్మానాలూ కూడ లభిస్తాయి. లేదూ ఒకవేళ చిత్రం ప్రజాదరణ పొందక, బాక్సాఫీసు వద్ద ఫెయిల్ అయినా వారు అట్టే బాధపడవలసిన పనిలేదు— అంతమాత్రం చేత వారి మనుగడకు ప్రమాదంలేదు గాబట్టి!

ప్రతి రిపబ్లిక్‌కూ స్టూడియోలు వున్నాయి. ఇందులో కథా చిత్రాలు నిర్మించేవి వేరు! డాక్యుమెంటరీలు యితర సైంటిఫిక్ చిత్రాలు నిర్మించేవి వేరు!!

ఇప్పుడిప్పుడే యితర దేశాల వారితో కో-ప్రొడక్షన్స్ కూడ మొదలు పెడుతున్నారు. జకోస్లోవేకియా, యుగోస్లావియా, ఇటలీ, జపాన్ దేశాలు యిందులో వున్నాయి. ఈ సంవత్సరమే ఇంగ్లండుతో కూడ కలసి చిత్రాలను నిర్మించే అవకాశాలను చర్చిస్తున్నారట! దాని కొరకు ఒక ప్రతినిధివర్గం త్వరలో మాస్కో రాబోతూందని మాకు చెప్పారు—

ప్రభుత్వం చేత నడపబడుతూ వుంది గదా అని విపరీతమైన నిబంధనలతోనూ, నిర్బంధాలతోనూ వాళ్ళ కళ పద్ధతిలో చిత్రాలను నిర్మిస్తున్నారనుకోవటం కూడ యదార్థంగాదు! వారూ సమకాలీన రచయితల కథలను, చారిత్రకాలనూ, జానపద గాథలనూ, సంగీతమూ, నృత్యమూ ప్రధాన యితివృత్తంగా తీసుకొని కొన్నిటినీ యిలా అనేక రకమైన అభిరుచులకూ, అభిలాషలకూ అనుగుణంగా చిత్రాలను నిర్మిస్తున్నారు.

మాస్కోలో పత్రికా రచయితలతో మన ప్రతినిధివర్గం జరిపిన గోష్ఠిలో యీ విషయాలన్నీ, అంటే మన పరిశ్రమకూ, వారి పరిశ్రమకూ వున్న తేడాలనూ, స్థితిగతులనూ వివరంగా చర్చించటం జరిగింది. కేవలం లాంఛనప్రాయంగా ఒకరినొకరు అభినందించుకోవటం లేకుండా విస్పష్టంగా ఒకరి అభిప్రాయాలు ఒకరం తెలుసుకున్నాం. ఈ విధానాలలో మీకు నచ్చిన విధానమేది? అని ఒక విలేఖరి సూటిగా ప్రశ్నించాడు—"సినిమా పరిశ్రమను జాతీయం చేయటం మా దేశంలో చాలమందికి నచ్చని విషయం" అని మా సమాధానం.

"ఎందువల్ల?"—అని మరో ప్రశ్న—"దాని వ్యక్తిత్వం, సృజనాత్మక స్వరూపం చచ్చిపోతుందిగాబట్టి" మా సమాధానం—"అంటే?" —"అంటే—ఇది ఈ విధంగా వుండాలి—ఈ పద్ధతిలో వీరు యీ కళారూపాలనూ ప్రదర్శించాలి, యీ సిద్ధాంతాలను పాటించాలి అనీ శాసించే హక్కు ప్రభుత్వానికి వస్తుంది గనుక"—

"మా ప్రభుత్వం ఆవిధంగా శాసించటంలేదే! నిర్మాతలకూ, దర్శకులకూ, కళాకారులకూ పూర్తి స్వేచ్ఛ యీయబడుతూ వుంది కాకపోతే మీదేశంలో సెన్సారుబోర్డు చేసే పనినే, అంటే అసభ్యకరమైన, అవినీతికరమైన, దేశక్షేమానికి ప్రమాదకరమైన, జాతిజీవనానికి భంగకరమైన విషయాలు, దృశ్యాలూ లేకుండా చూడటం వరకే మా ప్రభుత్వం చూస్తుంది."

"ఆమాత్రమే అయితే, కళాకారులకు స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు వుంటే, వారి భావాలను స్వేచ్ఛగా ప్రకటించుకునే అవకాశం వారికుంటే మీ విధానం ఉత్తమమైన దన్ననికి ఏమాత్రం సందేహం లేద"ని మేమందరం దాదాపు ఏకాభిప్రాయంగా,



మాస్కో పత్రికావిలేఖరుల గోష్ఠిలో ప్రశ్నలకు సమాధానాలిస్తున్న దృశ్యం

చెప్పాం. ఆధునిక యుగంలో ప్రజాజీవితంపైన సినిమా ప్రభావం ఎంత వుందో, దాని స్థానం ఎంత బలమైనదో రష్యా గుర్తించినంతగా ఏ యితర దేశమూ గుర్తించలేదంటే అతిశయోక్తి కాదు. కాలేజీలలోనూ, విశ్వవిద్యాలయాలలోనూ, 'సినిమాటోగ్రఫీని' ప్రత్యేక అభిమాన విషయంగా బోధిస్తున్నారు. ఇందులో సాంకేతికశాఖలే గాకుండా (సౌండ్, ఫొటోగ్రఫీ) సినేరియో రచన, దర్శకత్వం వగైరాలలో కూడ వేరువేరుగా శిక్షణ నిస్తున్నారు.

ఇక్కడ మనకు ఆశ్చర్యం కలిగించే ఒక అనుభవాన్ని చెపుతాను. మేము 'కీవ్' పట్టణం వెళ్ళినప్పుడు, అక్కడ ఒక 'పయనీర్ సెంటర్' చూశాం. (6 మొదలు 16 సంవత్సరాల లోపు బాలబాలికలకు అభిమాన విషయాలను బోధించే కేంద్రాలు) అందులో ఒక చిన్న స్టూడియో, థియేటరు కూడ వున్నాయి. ఆ స్టూడియోలో చిత్రాలను నిర్మిస్తున్నారు.

కథారచయితలు, కెమెరామెన్‌లు, దర్శకులూ, యితర సాంకేతిక నిపుణులూ నటీనటులు కూడ 16 సంవత్సరాల లోపు బాలబాలికలే! వారిచేత నిర్మింపబడిన ఒక చిత్రాన్ని మేము అక్కడి థియేటరులో చూశాం. 'వసుధైక కుటుంబం' మానవులంతా ఒకే కుటుంబం' అనే నీతిని తీసుకొని ఒక షార్టు ఫిలిమ్‌ను తీశారు. అది చూచి, దాన్ని నిర్మించినది 10, 12 సంవత్సరాల బాలబాలికలు అనే యదార్థం స్మృతికి రాగానే మేము ఆశ్చర్యంతోనూ, ఆనందంతోనూ వుక్కిరిబిక్కిరి అయ్యాం.

విచిత్రమైన ఈ చిత్రపరిశ్రమకు చెందిన కళాకారులుగా మేము గర్వంతో ఉప్పొంగిపోయిన ఒక సంఘటన చెప్పి యీ వ్యాసాన్ని ముగిస్తాను.

అధికార సమావేశాలు కాకుండా మేము మన తెలుగు విద్యార్థులతో కలసి అనధికారి హోదాతో బస్సులలోనూ, మెట్రో (అండర్‌గ్రౌండ్ రైల్వే) లోనూ పట్టణాలు చుట్టివచ్చాం. ఆ సందర్భంలో మమ్ము చూచిన మామూలు రష్యన్ ప్రజలు, "మీది పండిట్జీ దేశమా" అని అడిగి "రాజకపూర్, కులాసా వున్నారా? వారు కూడ మీతో పాటు వచ్చారా?" అని అడిగినవారు అనేకమంది. మన పూజ్యనాయకులు పండిట్జీ, శాస్త్రీజీల తరువాత వారికి బాగా పరిచయమైన పేరు రాజకపూర్! రాజకపూర్ నిర్మించిన ఆవారా, జాగ్తేరహో మొదలైన చిత్రాలు కొన్ని వందల కాపీలు వారి అన్ని ప్రాంతీయ భాషలలోకి డబ్ చేసి విడుదల చేశారు!

మన ఆచార వ్యవహారాలు మన సెంటిమెంట్సు, మన సంగీత సాంప్రదాయాలూ, మన నృత్యవిశేషాలూ వారు మొదటిసారిగా తెలుసుకున్నది యీ చిత్రాల ద్వారానే!

ఒక సినిమా నటుడు, మన ప్రియతమ నాయకుల తరువాత యింత గౌరవాన్ని, ఆదరాభిమానాలనూ పొందగలగటం సినిమాపరిశ్రమకు చెందిన వారందరికీ ఆనందదాయకం! గర్వకారణం!! ●



అడ్వకేటు రంగనాయకులు గారి ఆఫీసుకు ప్రతి ఆదివారం శలవు. ఎందుకనో మరి ఈ ఆదివారం ఆయన ఆఫీసు గది తలుపులు తెరచి ఉన్నాయి. అదీ సాయంత్రం ఆరుగంటల వేళ. జూనియర్ అడ్వకేటు హరనాథబాబు ఒక కేసుకు సంబంధించిన కాగితాలు, 'కేస్‌లా'లు తిరగేస్తున్నాడు. మధ్య మధ్యలో ఏదో పెన్సిలుతో గుర్తులు పెట్టుకుంటు న్నాడు.

సరిగా అదేసమయంలో ఆ ఆఫీసు గదిపైన బాల్కనీలో నిలబడి రంగనాయకులు గారి కూతురు ప్రసూన రోడ్డు మీద పోతున్న అందమైన అబ్బాయిలకు 'మార్కులు' వేస్తోంది. ఆ అమ్మాయికి ఏమీ తోచనప్పుడు చేసే పని అదే. ఎంతసేపు చూసినా ముప్ఫై అయిదు మార్కులు దాటిన వాడెవడూ కనబడలేదు. చివరకు విసుగొచ్చింది. 'వెంకట్రావు నయినా రమ్మన్నాను కాదివాళ' అనుకుంది. ఏం చెయ్యాలా అని చెంపకు చెయ్యిజేర్చి అలా ఆకాశంలోకి చూసింది.

ప్రొద్దుటి నుంచి వినువీధిలో విచ్చలవిడిగా విహరించిన దినకరుడు అలసిపోయి ఉన్నాడేమో జారి లోతు తెలియని లోయల్లో పడిపొయ్యాడు. ఆ అగ్ని గోళం పడ్డచోట ఆకాశమే అంటుకున్నదో భూమే తగలబడుతున్నదో పశ్చిమాన అంతటా ఎర్రని మంటలు లేస్తున్నాయి. ప్రకృతి కంతటికీ ఈ వార్త చెప్పాలని గాలి తెరలు తెరలుగా నాలుగు చెరగులకూ పరుగులు పెడుతోంది. ఆవింత చూడాలని తెల్లని మబ్బులు గుంపులు గుంపులుగా ముందుకు పోతున్నాయి.

అప్పుడా అమ్మాయికి స్ఫురించింది టాంక్‌బండ్ మీద నిలబడితే ఆ దృశ్యాన్ని 'సినిమా స్కోప్'లో చూడొచ్చని.

రంగనాయకులుగారు చేపట్టిన ప్రతికేసుకూ, 'అప్పీలు' తప్పదుగాని, ప్రసూన తల్పెట్టుకున్న పనికి మాత్రం ఇంటా, బయటా 'అప్పీలు' లేదు. కారు తాళం చెవులు తీసుకుని, ఎత్తు మడమల జోడును టకటక లాడిస్తూ చకచక మెట్లు దిగి వరండాలోకి వచ్చింది. ఎంత వూపుగా వచ్చిందో, అంత స్థాణువులా నిలబడింది.

ఎదురుగా ఆఫీసు గదిలో హరనాథ బాబు తల వంచుకొని చదువుకుంటున్నాడు. శలవు రోజు పని చెయ్యటం, అతని మతానికి విరుద్ధం.

"వ్హాట్, ఇవాళ ఆదివారమేనా, అయితే ఇతను హరనాథ బాబేనా.." అని అనుకుంటూ మెట్లు ముందుకు వెళ్లి చిన్నగా దగ్గింది. తలెత్తి ఏమిటన్నట్లు చూశాడు. అతనలా తీక్షణంగా చూస్తుంటే ఆ అమ్మాయికి ఏం మాట్లాడాలో తోచలేదు.

"ఏం చేస్తున్నారు."

"చదువుకుంటున్నాను."

"ఇవాళ ఆదివారంగా."

"అవును."

"ఇరవైనాలుగు గంటలూ ఇలా పుస్తకాల మధ్య మగ్గిపోవటానికి మీకు విసుగ్గా ఉండదూ."

"ఉండదు."

'ఓ యబ్బ, పెద్ద లాయరు. తనతో గూడా పోర్సులో మాట్లాడినట్లే.' అనుకుంది.

ఆమె ఎంత చొరవ తీసుకుంటే, అతనంత బెట్టు చేస్తాడు. ఆమె ఎంత దగ్గర కొస్తే అతనంత దూరంగా తొలుగుతాడు. తనంటే గిట్టదేమో నన్న అనుమానం కలిగి చాలాసార్లు, చాలా రకాలుగా అడిగింది. అనేకరకాల సమాధానాలు చెప్పేవాడు. ఇష్టం ఉందిగాని, అలా చెప్ప గానికి మాత్రం ఇష్టంలేదని గ్రహించింది. హాయిగా చెట్టాపట్టా లేసుకుని తిరగ వల్సిన టైం నంతా ఈ 'గీర్వాణం' తోనే పాడు చేస్తున్నాడని ప్రసూన విసుక్కునేది. తను విసుక్కుంటే, అతను కసిరి కొడతాడని ఆమెకు బాగా తెల్సు.

"నేనేమో షికారు వెళ్దామని బయల్దేరాను. తీరా బయల్దేరాక కారు తాళం చెవులు తీసుకుంటుంటే నాన్నగారు చెప్పారు ఇంకొక అరగంటలో ఆయన మారేడ్‌పల్లి వెళ్ళాలని. నేను మానుకుందాం అనుకున్నానుగాని, నాన్నగారే అన్నారు 'హరనాధబాబు డ్రాప్ చేసి వస్తాడులే వెళ్ళ' అని." మనిషంతా మెలికలు తిరిగిపోతూ, చీరచెంగు చిటికిన వేలికి చుట్టుకుంటూ, కళ్ళ కొసల నుంచి కొంటెగా చూస్తూ అంది.

"క్షమించండి. చాలా ముఖ్యమైన కేసు ఇది. పూర్తయ్యాకగాని ఎక్కడికీ కదలను."

వచ్చి అతని పక్కన నిలబడి మారాం చేస్తున్న పిల్లాడికి జాబిల్లిని చూపిస్తూ, ముద్ద కలిపి పెడుతున్న ముద్దరాలిలా చూపుడు వేలు ముందుకు చూపి "అదుగో, అటు చూడండి, ఒకసారి" అంది.

అతను కిటికీలో నుంచి బయటకు చూశాడు. పశ్చిమాన ఎర్రని మంటలు, దక్షిణాన తెల్లని మబ్బులూ అతనికీ అందంగానే కనబడ్డయి. అంతలో పవనుడు వాళ్ళకా సంగతి చెప్పాలని హడావుడిగా వచ్చి, వెనక్కిపోవటంలో ప్రసూన పైటనులాగి హరనాధ బాబు మొహాన ముసుగు వేశాడు.

పైట సర్దుకుంటూ ప్రసూన సిగ్గుపడితే, జరిగిన దాన్ని తల్చుకుని హరనాధబాబు సిగ్గుపడ్డాడు.

'రారా..ప్లీజ్" ప్రసూన అంటే అంటనట్లుగా మునివేళ్ళతో చుబుకాన్ని పట్టుకుని తన వైపు తిప్పుకోబోయింది.

బుసకొట్టే పాములా, షాక్ కొట్టిన మనిషిలా చర్రుమని లేచాడు. ప్రసూన ముందు చిన్నబోయింది తర్వాత మళ్ళీ కోపాన్ని అణుచుకోవటంలో మునిగిపోయింది. అతను కిటికీ చువ్వలకు చెప్తున్నాడు.

"మనం చదువుకున్న వాళ్ళం. మంచీ, చెడూ తెల్సినవాళ్ళం. నిగ్రహం లేకుండా, గాలివాటుకు కొట్టుకుపోయే మనుష్యుల్లా మనమూ ఎందుకు నడుచుకోవాలి? కావాలంటే పెళ్ళి చేసుకుందాం. అంతవరకు మనం పవిత్రంగానే ఉండాలి."

ఈ ఉపన్యాసాలు చాలాసార్లు వింది. విని విని విసుగెత్తింది. చిరాగ్గా వెళ్ళిపోయింది. 'ఛీ, ఏం మనిషి ఇతను. ఎంతసేపూ ఆ అర్ధంలేని వాగుడే. నీతీ, నిజాయితీ ఇంకెవరికీ లేనట్లవాట. చూస్తాను, ఈయన నీతి, నిజాయితీ ఎన్నాళ్ళు సాగిస్తాడో..' పెదవిని మునిపంటితో కరుక్కుంటూ, కారు నడుపుకు పోయింది.

రాత్రి తొమ్మిదింటికి హరనాధబాబు ఇంటికి చేరాడు. అనూరాధ కొత్తగా విడుదలైన సినిమాలోని పాట ఏదో గొంతెత్తి పాడుతున్నది. పాటలో లీనమైపోయింది. సినిమాలో విన్నప్పటి కన్నా అనూరాధ పాడుతుంటేనే ఎంతో బావుంది. అనూరాధ నోటి నుంచి వినవచ్చే ప్రతి పలుకులో, ప్రతి ఆలాపనలో మళ్ళీ మళ్ళీ వినాలనిపించే శ్రావ్యం ఏదో ఉంది.

పాట పూర్తికాగానే చప్పట్లు వినిపించి తలెత్తి చూసింది, అన్నయ్య!

"సుపర్బ్. అయామ్ ప్రౌడ్ ఆఫ్‌యు" అంటూ పొగిడాడు చేతిలోని ప్యాకెటు టేబులు మీద పెడుతూ.

"ఇవేమిటి" అంటూ ప్యాకెటు విప్పదీసింది. దర్జీవాడి కిస్తానని వారంరోజుల క్రిందట తీసుకు వెళ్ళిన బట్టలు.

"కుట్టలేదా?"

"లేదు మొన్ననే ఇస్తానన్నాడు. మొన్నాలేదు. నిన్నాలేదు. ఇవాళ తప్పకుండా ఇస్తానన్నాడు. ఆదివారమైనా షాపు తెరిచే ఉంది. కానీ కట్ట విప్పలేదు. పట్టు కొచ్చేశాను."

"బావుంది. ఇంకొకడికిస్తే, వాడు మాత్రం ఇంకో వారం ఉంచుకోడూ, అదేమయింది."

"అందుకోసం కాదు. ఇవ్వలేకపోతే ముందు చెప్పాలి. అంతేగాని, ఏదో ఒకటి చెప్పి అవతలికి పంపించేటటువంటి పని చెయ్యటం నాకు నచ్చలేదు" అన్నాడు తుండుగుడ్డ భుజాన వేసుకుని బాత్‌రూం లోకి వెడుతూ.

"నీ సిద్ధాంతాల వెర్రి వదిలితేగాని, నువు బాగుపడవు." అనుకుంటూ వంటింట్లోకి వెళ్ళింది.

అడ్వకేటు రంగనాయకులు గారికి పేరుకు పాతికేళ్ళ నుంచి ప్రాక్టీసు ఉన్నా, కోర్టులో కాదుగదా కూరల కొట్టులోనయినా ఆయన గట్టిగా మాట్లాడగా విన్నవాళ్ళు లేరు. అందువల్ల ఆయన సంపాదన గూడా అంతంత మాత్రంగానే ఉండేది. అయినా, ఆయన కాలక్షేపం కోసమేగాని, లక్షలు ఆర్జించాలని కాదు బల్ల కట్టింది.

నాలుగేళ్ళ క్రిందట ఒకరోజు రంగనాయకులు గారు అలవాటు ప్రకారం ఆఫీసులో కునికిపాట్లు పడుతున్న సమయంలో హరనాధబాబు ఆయన దగ్గరకు వచ్చాడు. వచ్చి ఆయన దగ్గర జూనియర్‌గా చేరుతానన్నాడు. రంగనాయకులు గారు ఉన్నమాట చెప్పేశారు.

"నాయనా, నాకే ఏమీ పని లేకుండా ఉంది. కునికిపాట్లు పడటం తప్ప నా దగ్గర నువు నేర్చుకునేదేముంటుందీ" అని.

అప్పటికీ అతను వెళ్ళిపోలేదు. తనే ఏవో రెండు కేసులు తెచ్చుకున్నాడు. వాటిలో తన ప్రతిభ చూపాడు. సునిశితమైన విజ్ఞానం, చక్కని వాగ్ధాటి అతని సొమ్ము. న్యాయసూత్రాలను తన కనుకూలంగా తిప్పి చెప్పటంలో మంచి దిట్ట. అతను కేసు నడిపే తీరుకు జెగజెట్టీల్లాంటి లాయర్లు శభాష్ అన్నారు. జడ్జీలు 'భేష్' అనుకున్నారు.

క్రమంగా రంగనాయకులు గారి ఆఫీసులో కాగితాల కట్టలు వాటంతట అవే హనుమంతుని తోకలాగా పెరగటం మొదలు పెట్టినయి. వాటితో పాటే హరనాధబాబు ఖ్యాతీ పెరుగుతూ వచ్చింది.

ఖ్యాతితో పాటు మిత్రులూ, శత్రువులూ గూడా పెరిగారు. 'షో' ఎక్కువని ఒకరంటే, చాదస్తం ఎక్కువని ఇంకొకరన్నారు. 'ప్రిన్సిపుల్డ్' అని కొంత మంది అభిప్రాయపడితే, డబ్బా కొట్టుకుంటాడని మరి కొంతమంది అనుకున్నారు.

హరనాధబాబు దేన్నీ లెక్కచెయ్యలేదు. 'చెడు అనేది నా దగ్గరలేదు. అందుకు నా మనసే నాకు సాక్షి.' అని తనకు తనే చెప్పుకునేవాడు.

ఒకసారి గుంటూరు నుంచి ఎవరో 'పార్టీ' వచ్చాడు. గ్రామంలోని తగాదాలలో మాటలు పెరిగి కొట్లాటకు దిగారు. అవతల పార్టీవాడు చచ్చాడు. కానీ వీడికున్న అంగ, అర్ధబలానికి భయపడి వ్యతిరేకంగా ఎవరూ సాక్ష్యం చెప్పలేదు. 'బెనిఫిట్ ఆఫ్ డౌట్'తో క్రింద కోర్టులో తప్పించుకున్నాడు. 'ఫీజ్' ఎంతయినా సరే ఇస్తాను, కేసు గెలిపించ'మన్నాడు.

రికార్డు దూరంగా తోసేస్తూ "నీ బలంతో, బలగంతో ఇప్పటికే ఎంతో అమానుషం జరిపించావు, నీ తరఫున వాదించి న్యాయం నోరుమూయిస్తే నాకు మనశ్శాంతి ఉండదు. నీ డబ్బుకు ఆశ పడేవాళ్ళు అనేక మంది ఉన్నారు. వాళ్ళ దగ్గరికి ఫో" అన్నాడు.

అతను చెప్పినదాంట్లో ఒక్కముక్క గూడా ఆ పార్టీకి అర్ధం కాలేదు. కానీ ఫో మ్మంటుంటే చేసేది లేక వెళ్ళిపోయినాడు.

అలా వాళ్ళను పంపించాక అతనికా పూట పని చెయ్య బుద్ధికాలేదు. మర్నాడు చూసుకోవల్సిన విషయాలు గూడా ఏమీ లేవు. గుమాస్తా వెంకట్రావుకు ఆఫీసు చూసుకోమని చెప్పి ఇంటికి వెళ్ళాడు. ఎవరో ఇద్దరు యువకులు ముందు గదిలో కూర్చుని ఉన్నారు. అనూరాధ పరిచయం చేసింది.

"వీరు మూర్తిగారు. వాణి ఆర్కెస్ట్రా వైస్ ప్రెసిడెంటు. ఆయన నరసింహారావు శ్రకటరీ."

పరిచయం పూర్తయ్యాక ఆ కుర్రాళ్ళిద్దరూ ఆ సంస్థ యొక్క ఆశలు, ఆశయాల్ని గురించి ఆగకుండా అరగంట దాకా చెప్పారు. ఇలాంటి సంఘాల పేరు పెట్టుకుని ఎవత్తెనో తీసుకొచ్చి దాని చుట్టూ మూగి నానాపాట్లూ పడటం తప్పితే వీళ్ళు సాధించేదేమీ ఉండదు. వాళ్ళ మాటలు, చేష్టలు చూస్తున్న కొద్దీ హరనాధబాబుకు అరికాలి మంట నెత్తికెక్కుతున్నది. విసుగు పుట్టి లేవబోతుండగా ఒక ఆహ్వాన పత్రిక అందిస్తూ అన్నారు.

"ఎల్లుండి మా ప్రోగ్రాం ఉంది. అనూరాధ గారు పాడతారు.."

"ఎవర్ని అడిగి అచ్చు వేశారు ఈ ఆహ్వానాలు?"

"ఇదివరలో ఆమెను అడిగాం. ఒప్పుకున్నారు."

"ఏడిశారు. నోరు మూసుకొని అవతలికి పొండి. మళ్ళీ ఇటువైపు చూశారంటే చావగొడతాను. రాస్కెల్సు. ఎవరనుకున్నార్రా అది, నా చెల్లెలు. ఇంకా ఇక్కడే ఏగలడ్డారేం? పొండి అవతలికి.."

ఆ కుర్రాళ్ళిద్దరూ తెల్లమొహాలు వేసుకుని వెళ్ళిపొయ్యారు. అనూరాధ గూడా విస్తుపోయింది.

"నీకు ఎన్నిసార్లు చెప్పాను, ఇలా సంఘాలు, సభలు అంటూ అడ్డమైన వాళ్ళతో తిరగొద్దని."

"అన్నయ్యా, నేనొకటి అడుగుతాను. సమస్ఫూర్తిగా సమాధానం చెప్పు. నీకున్న పాండిత్యంతో నీవు డబ్బూ, కీర్తి గడిస్తున్నావు. నాకూ సంగీతంలో పాండిత్యం ఉంది. నేను డబ్బు కోసంకాదు, కేవలం పేరు కోసం పాడదామనుకుంటున్నాను. ఒప్పుకోవు ఎందుకని?"

"దానికి కారణం నా దృష్టిలోనుంచి ఆలోచిస్తేనే తప్ప అర్ధంకాదు. నా కంటిలోని పాపలా ఎంతో

అపురూపంగా నిన్ను చూసుకుంటున్నాను. ఎక్కడో ఒంటి స్తంభం మేడలో నీవు కమ్మగా పాడుతుంటే తన్మయత్వంతో నీ భర్త నీముందు వాలిపోవాలి. మీరు అలా హాయిగా, ఆనందంగా ఒకరికొకరు చూసుకుని ప్రపంచాన్నే మర్చిపోవాలి. నిన్ను యదార్థంగా అలా చూసే రోజు ఎప్పుడొస్తుందాని తహతహలాడి పోతున్నాను. నేను ఎంత పట్టుదల గల మనిషినో నీకు తెల్సుగా. ఎప్పటికైనా సరే నీకు ఆ స్థితిలో ఉన్న సంబంధం తెస్తాను.. అంతేకాని నువ్వు ఈ వెధవలతో ఊరుకు తిరుగుతూ, పాటలు పాడుతూ, నాటకాలు వేస్తూ.. ప్చ్.. ఊహూ, నిన్ను అలా వూహించుకోవటానికే నా మనసొప్పుకోవటంలేదు.'' చెల్లెల్ని దగ్గరకు తీసుకుని ఆప్యాయంగా తల నిమురుతూ ఉండిపోయ్యాడు. అనూరాధకు ఏదో అసంతృప్తిగా ఉంది గాని, ఏమీ మాట్లాడలేకపోయింది.

రంగనాయకులుగారి దగ్గర పదేళ్ళ నుంచి గుమాస్తాగా పని చేస్తున్నాడు వెంకట్రావు. కావటానికి గుమాస్తాయే అయినా వెంకట్రావుకు రంగనాయకులు గారింట్లో ఉన్న స్థానం వేరు. సావిత్రమ్మగారికి గాని, ప్రసూనకు గాని ఓ సలహా కావల్సి వచ్చినా, సహాయం కావల్సి వచ్చినా వెంకట్రావును అడగకుండా ఉండలేరు. అలాంటి అవకాశాల్ని ఎంత తెలివిగా వినియోగించుకోవచ్చో, ఎవరైనా వెంకట్రావు దగ్గర నేర్చుకోవచ్చు.

హరనాథబాబు జూనియర్‌గా చేరాక, ఆఫీసు పని గూడా పెరిగింది. పార్టీలు ఎప్పుడు రావల్సిందీ, ఎప్పుడు పోవల్సిందీ, ఏ కాగితానికి ఎంత వసూలు చెయ్యాల్సిందీ అతనే చూసుకునేవాడు. ఒకమాట చెప్పినా, ఒక పని చెప్పినా దాని వెనకాల వెంకట్రావు ప్రభావం ఏదో ఉంటూనే ఉంటుంది. పార్టీల ద్వారా ఈ సంగతి తెల్సినప్పుడు హరనాథబాబు ఒకటిరెండు సార్లు మందలించాడుగాని, అతనికి చీమ కుట్టినట్లుగా గూడా లేదు.

ఇంతవరకెన్నడూ లేనిది రంగనాయకులుగారు హరనాథబాబును, అనూరాధను పండగకి తమ ఇంటికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఆఫీసు గదిదాటి రంగనాయకులుగారింట్లోకి ప్రవేశించటం హరనాథబాబుకు అదే ప్రథమం. తోటి న్యాయవాది, పైడు మిక్కిలి ఉభయులకు సన్నిహితుడూ అయిన నారాయణరావు గారు గూడా ఆ పూట రంగనాయకులుగారి అతిథిగా వచ్చారు.

విందు అయిన తర్వాత తాంబూలాలు నములుతూ పిచ్చాపాటీ మొదలుపెట్టారు. కాసేపటికి నారాయణరావు గారు సంభాషణను పెళ్లిళ్ల మీదకు తిప్పారు. చివరకు అసలు విషయం కాస్త బయట పడేసారు.

“చూడు హరనాథబాబూ, రంగనాయకులి గారి కుటుంబాన్ని గురించి నేను నీకేమీ చెప్పనవసరంలేదు. ఒక్కగానొక్క పిల్ల. ఈ భవంతి, స్వగ్రామంలోని పొలం వారి తదనంతరం అంతా అమ్మాయికే చెందేవే. ఇహ అమ్మాయంటావా, రోజూ నీ కళ్లముందు తిరుగుతూనే ఉంది..'' అని ఫెళ్ళున నవ్వేశారు.

పక్కగదిలో సావిత్రమ్మ, ప్రసూన, అనూరాధ మౌనంగా వింటున్నారు. హరనాథబాబు విని మౌనంగా ఉన్నాడు.

“వూ.. ఏమంటావు మరి.”

“ఇప్పుడు నా పెళ్లికేం తొందరొచ్చిందండీ.” అంతకన్నా ఏమనాలో ఆ నిముషంలో తోచలేదు.

“ఏ వయసులో జరగవల్సిన ముచ్చట ఆ వయసులో జరగాలయ్యా, మీ పెద్దవాళ్లకీ అదృష్టం లేకపోయిందిగాని, ఉంటే ఇన్నాళ్ళూరుకునే వాళ్లా...' ఏమీ అనుకోకు. తెలియక అడుగుతున్నాను. నీకు ముఖ్యమైన వాళ్లెవరైనా ఉన్నారా?''

‘‘ఉండటానికి ఉన్నారు. రేణుకా ఫిలింస్ అనే పేరుతో సినిమాలు తీస్తున్న సుందర్రామయ్యగారు మా మేనమామే.’

నారాయణరావు అందుకున్నారు ‘‘అవును సుందర్రామయ్య గారంటే పెద్ద పేరు. నేను మద్రాసు వెళ్లినప్పుడు స్టూడియో చూద్దామని వెళ్లాను. ఆయన అక్కడే ఉన్నారు. అంత పేరూ ప్రఖ్యాతి గడించినా గూడా మనిషికి గర్వం లేదయ్యా. మహానుభావుడు..”

ఆ స్తోత్రం అలా సాగిపొయ్యేదేగాని హరనాథబాబు అడ్డుపడ్డాడు. ‘‘కానీ ఆయనంటే నాకు పడదు. నా సంగతి మీకు తెల్సుగా. ఆయన పద్ధతులు, వేషాలు నాకు నచ్చవు. నా వూహ తెల్సినప్పటి నుంచి ఆ గుమ్మం తొక్కలేదు.''

నారాయణరావుగారు తన పొరపాటు తెల్సుకున్నారు. ‘ఆ, ఏం మనిషి లెద్దురూ. నేను ఆ కాసేపట్లోనే కనిపెట్టేశాను. ఉండవల్సిన అవలక్షణాలన్నీ ఉన్నాయి. సినిమాల్లోకి దిగాక ఏముంది? ఒక తాగుడేనా, ముండలేనా... అదీ ఒక బ్రతుకేనా? పోనివ్వండి మనకెందుకు. అయినా మేమంతా నీ వాళ్లం కాదుటయ్యా? నువు ‘వూ’ అను.''

“నన్ను ఆలోచించుకో నివ్వండి.”

“మహారాజుగా, నువు, అమ్మాయి ఆలోచించుకుని ఒక నిర్ణయానికి రండి. వీలైనంత తొందర్లో లగ్నం పెట్టించేద్దాం. ఆ కాస్త అడ్డూ తీరిపోయిందంటే అంతా కల్సి ఇక్కడే ఉండొచ్చు...”


ఆరాత్రి హరనాథబాబు ఆలోచించాడు. మామయ్య లక్షల మీద వ్యాపారం చెయ్యవచ్చు. ఆయన కూతురు రేణుక అందాల భరిణ కావచ్చు. ఆ గారాలపట్టిని తనకు కట్టబెట్టాలని ఆయనకుంటే ఉండనూ వచ్చు. ఎన్ని ఉంటే ఏం లాభం? మామయ్యకు లేని వ్యసనాలు లేవు. ఈ జన్మకు తను ఆయన్ని మన్నించలేడు.


ప్రసూనకు అందం ఉంది. ఆస్తి ఉంది. నాటి వెనకాల తలచుకోవల్సిన చరిత్ర ఏదీలేదు. తనకీ మనువు చాలు. మామయ్య ముఖాన కొట్టినట్లు ఉండటానికి ఈ అవకాశం చాలు.

హరనాథబాబు ‘సరే’ నన్నాక మిగిలిన పనులన్నీ చకచక జరిగిపోయినయి. సంతిరిగి వచ్చేటప్పటికల్లా రంగనాయకులు గారింట్లో మేళాలు మ్రోగినయి. నగరంలోని పెద్దలంతా షామియానాలోని సోఫాల్లో కూర్చుని కూల్‌డ్రింకులు తాగుతూ హరనాథబాబును ఆకాశానికెత్తేశారు.

సరిగా లగ్నం వేళకు సుందర్రామయ్యగారు సకుటుంబంగా దిగనే దిగారు. అనూరాధ ఎదురు వెళ్లి ఆప్యాయంగా ఆహ్వానించిందిగాని, హరనాథబాబుకు ఆ తీరిక లేకపోయింది. లగ్నం అయిన తర్వాత గూడా నలుగురు హైకోర్టు జడ్జీలతో మాట్లాడుతూ ఉండిపొయ్యాడు.

పెళ్ళంతా పూర్తయ్యేలోపల బంధువుల బల





కంఠం మీద అనూరాధ రెండు పాటలు పాడింది. ఆ రెండు పాటలతో అక్కడి వారంతటి ప్రశంసలు పొందింది.

వచ్చినప్పటినుంచి తప్పించుకు తిరుగుతున్న హరనాథ బాబును సాయంత్రం నిలేసింది రేణుక.

“ఏం బావా, పలకరించను గూడాలేదు. మీ అవిర్ణ్ణి మానుకుని గర్వమా!”

ఆమాట అన్నాక లాంఛనంగా మేనమామ పక్కన కూర్చుని వాళ్ళతో ప్రశ్నలు వేశాడు. ఆయన న్యాయశాయాన్ని కుతుపుతూ వచ్చారు.

ఆ పూటనే మంత్రరామయ్యగారు వెళ్ళమని బయుల్దేరితే, బయట దాకా వచ్చి సాగనంపాడు హరనాథబాబు.

మరో పదిరోజులు గడిచాక ఒకరోజు హైకోర్టులో పని ముగించుకుని బయల్దేరుతుండగా జడ్జి రామ్మూర్తిగారు హరనాథబాబు కోసం కబురు పెట్టారు. కారులో ఆయన ఇంటికి తీసుకు వెళ్ళారు.

రెండుమూడు ఎకరాల విస్తీర్ణంగల తోట, మధ్యలో విశాలమైన మేడ ఉంది. ఇద్దరు పని మనుష్యులు తప్ప తోటలోగాని, మేడలోగాని మనుష్యులు ఉన్న అలికిడే లేదు.

తేనీరు తాగాక, సిగరెట్టు వెలిగించి రామ్మూర్తి గారు చెప్పారు. “మొన్న మారేజిలో మీ సిస్టర్ని చూశాను. ఆ అమ్మాయి పందిట్లో కళకళలాడుతూ తిరుగుతుంటే నాకెంతో ముచ్చటేసింది. రెండు పాటలు గూడా పాడింది. ఆ పాటలు ఇంకా నాచెవులక్కి వినిపిస్తూనే ఉన్నాయి. ఈ ఇల్లు చూశావుగా. మ్యూజియంలో ఉంది. ఎన్ని ఉన్నా, ఈ ఇల్లు పాడుబడ్డ ఇల్లులా అనిపిస్తుంది. ఒక్కోసారి ఈ నిశ్శబ్దాన్ని భరించలేననిపిస్తుంది.”

ముందుకు వంగి సిగరెట్ మసి ‘ట్రే’లో విదుపుతూ రెండుక్షణాలు ఆగి మళ్ళీ మొదలెట్టారు.

“మొన్న మీ చెల్లెల్ని చూసినప్పటి నుంచీ నాకళ్ళ ముందు ఆ అమ్మాయే మెదులుతోంది. ఆమె ఈ ఇంట్లో మసులుతున్నట్లు, మేడ మీద గదిలో వీణ వాయిస్తున్నట్లు పదేపదే అన్పిస్తుంది. ఎందుకో నా మనసలా పరుగెడుతోంది. ఊహలు అలా సాగుతున్నాయి.”

రామ్మూర్తిగారు లేచి పక్కగదిలోకి వెళ్ళారు. హరనాథబాబు మనసులో వ్యక్తావ్యక్తమైన భావాలేవో ఉత్తుంగ తరంగాల్లా లేచి పడుతున్నాయి. అనూరాధ మీద ఆయనకు అలాంటి ఊహలు రావటం, వచ్చినా అంతటితో సరిపెట్టుకోక తనను పిల్చి నిర్భయంగా చెప్పటం అతనికి నమ్మతగ్గవిగా కనబడలేదు. రామ్మూర్తిగారి రూపం ఎన్నడూ చూడని కర్కశత్వంతో అతని కళ్ళ ముందు కదిలింది. ఆయన మీద ఉన్న గౌరవం పునాదులతో సహా చలించసాగింది.

రామ్మూర్తిగారు ఒక ఫోటో తెచ్చి చేతికిచ్చారు. ఆ ఫోటోలో అతను దొరబాబులా ఉన్నాడు. పాతికేళ్ళు ఉంటాయి అనిపించినా, ముఖంలో లేతదనం పోలేదు.

“మావాడు. రిసెర్చి చేస్తున్నాడు. వారంరోజుల్లో సెలవులకి ఇంటికి వస్తాడు. వాడు గుమ్మంలో కారు దిగేటప్పటికి, ఈ సారి అమ్మాయి స్వాగతం చెప్పాలి. మేడ మీదకు తీసుకుపోయి, వాడికి కావల్సిన ఏర్పాట్లన్నీ అమ్మాయే చూస్తూ, వాడి జీవితానికీ, ఈ ఇంటికి ఓ నిండుదనం తీసుకురావాలి. ఈ పదిరోజుల నుంచి నాకిలాంటి ఆలోచనలే వస్తున్నాయి. మీ ఉద్దేశ్యం కనుక్కుందామనే పిలిపించాను.”

హరనాథబాబుకు కృతజ్ఞత ఎలా చెప్పాలో తెలియక తికమక పడ్డాడు. ఫోటోను ఆయనకిస్తూ రెండుచేతులూ పట్టుకున్నాడు.

“ఇది మా అదృష్టం. ఇది మీ ఔదార్యం.” అంటూ మాటలు దొరక్క తడబడ్డాడు అడ్వకేటు హరనాథ బాబు.

అనూరాధ జడ్జి రామ్మూర్తిగారి కోడలు!

కలగనటానికి గూడా అర్హతలేని సంగతి కళ్ళ ముందు జరగబోతోంది. ఆయన దగ్గర శలవు తీసుకుని బయటపడ్డాక, అతనికేదో గొప్ప విజయం సాధించినట్లు, అదంతా లోకానికి చాటాలన్నట్లు, అందుకు గాలిలో ఎగిరిపోవాలన్నట్లు అనిపించింది.

టాక్సీలో కూర్చుని రంగనాయకులుగారి ఇంటి అడ్రసు చెప్పాడు. రంగనాయకులు గారికి, సావిత్రమ్మ గారికి, ప్రసూనకి చెప్పాలి. చెప్తే నమ్ముతారా? నమ్ముతారుగాని, తెరిచిన నోరు మూసుకోవటం మర్చిపోతారు. అనూరాధంటే ఏమనుకున్నారు మరి. అది తన చెల్లెలు.


ఇంతటి వార్త దాని చెవిని పడెయ్యకుండా పోవటం అనుకుని టాక్సీని చిక్కడపల్లి పోనివ్వమని చెప్పాడు.

చిక్కడపల్లి మెయిన్‌రోడ్డు మీదకు వచ్చాక టాక్సీవాడు అడిగాడు.

“ఎటు పోవాలి సార్.”

“ఎడమ వైపు, ఆ రెండో ఇంటి ముందు ఆపు.”

గేటు తీసుకుని పెద్ద పెద్ద అంగలతో లోపలికి వెళ్ళాడు. తాళంవేసి ఉంది. ‘అనూరాధ గూడా



అక్కడే ఉందన్నమాట. తిన్నగా అటే వెళ్తే బావుం డేది' అనుకుంటూ వెనుదిరిగాడు. పక్కవాటా లోని వాళ్ల పిల్లవాడు 'అక్కయ్య ఇమ్మంది' అంటూ తాళం చెవి, కవరు అందించాడు. జేబులో కుక్కుకుని వచ్చి టాక్సీలో కూర్చున్నాడు.

పెద్ద బరువు దించుకున్నట్లుగా వెనక్కివాలి నిట్టూర్చాడు. పెళ్లి సంగతి విని సిగ్గుపడుతుంది అనూరాధ. గర్వంగా నవ్వుకున్నాడు.

ముహం తుడుచుకోవటానికి జేబుగుడ్డ కోసం తడుముకున్నాడు. కవరు తగిలింది. ఇందాక ఆ కుర్ర వాడు ఇచ్చాడు. 'ఏమిటిది' అనుకుంటూ తెరిచాడు.

"అన్నయ్యా, నువు నన్ను క్షమించవని తెల్సు. అయినా భవిష్యత్తు మీద అపారమైన నమ్మకం పెట్టుకుని వెళ్తున్నాను. మామయ్య తర్వాత పిక్చ ర్‌లో చాన్సు ఇస్తాను రమ్మన్నాడు. ముందుముందు నేనేమైపోతానో నన్న భయంలేదు. కానీ నీ నమ్మ కాన్ని వమ్ముచేసి, మన అనుబంధాన్ని తెంచుకుని పోతున్నా నన్న బెంగ మాత్రం నన్ను క్రుంగదీస్తోంది. ఎప్పుడైనా నా మీద మనసుపోతే మామయ్య పేర ఒకకార్డు వ్రాయి—అనూరాధ."

చ్రరున ఆ కాగితాన్ని ముక్కలు ముక్కలుగా చించి గాల్లోకి విసిరేశాడు. తీరిపోయింది. దానికీ తనకూ ఋణం తీరిపోయింది. పాటలు పాడి, వేషాలు వేసి అడ్డమైన వెధవలతో తిరిగే అల్పురాలు తన చెల్లెలెలా అవుతుంది? పతనానికి సిద్ధపడి మొదటి మెట్టు జారింది. ఎక్కడపడిపోతుందో ఎవరికితెల్సు?

పుట్టినప్పటి నుంచి ఒక్కరోజు గూడా దాన్ని విడిచి ఉండలేదు. అది కనపడకపోతే తనెంతగా విల విల్లాడిపోతాడో తెల్సు. తెల్సీ, లెక్క చెయ్యకుండా వెళ్లిపోయింది.

'అనూరాధ ఇకలేదు. చచ్చిపోయింది' తల్చుకున్న కొద్దీ కోపం కన్నా ఎక్కువగా దుఃఖం రాసాగింది. కళ్లలో గిర్రున నీళ్లు తిరిగినయి. జేబు గుడ్డతో ముహాన్ని తుడుచుకుని, కళ్లు అద్దుకున్నాడు.

టాక్సీ ఆగింది. డబ్బులు ఇవ్వకుండానే లోపలికి పరుగెత్తాడు. రెండేసి మెట్లు ఒకసారి గెంతుతూ, మేడ మీదకు చేరాడు. ప్రసూన గది తలుపులు దగ్గరగా వేసి ఉన్నాయి. లోపల ప్రసూన ఎవరితోనో అంటున్నది.

"అప్పుడేదో ఉద్రేకంలో తప్పు చేశాం. నిజానికి అప్పుడది తప్పని గూడా అనిపించలేదు. ఏదో సాహసం చేస్తున్నాం అనిపించింది. కానీ ఇప్పుడు దాన్ని తల్చు కోవటానికే భయంగా ఉంది"

"ఈ పదిరోజుల్లో పతివ్రతవై పోయావన్న మాట." అది వెంకట్రావు గొంతు.

"ఏమైనా అను. కానీ ఈ సంగతి ఆయనకు తెలియనివ్వకు, వెంకట్రావు, ప్లీజ్."

అనాలోచితంగా తలుపు సందులో నుంచి చూసి. ఆ దృశ్యం కలిగించిన 'షాక్' కు కొయ్యబారిపొయ్యాడు. చివరకు ఇలాంటి కూపంలోనా పడ్డాడు తను?

మంచీ, చెడూ చెరొక వైపున చేరి, మందరగిరి పర్వతాన్ని కవ్వంగా చేసి అతని మస్తిష్కాన్ని మథించ సాగినయి. ఆ ఉద్వేగానికి తట్టుకోలేక, తప్పటడుగులు వేస్తున్న పిల్లాడిలా, తేలిపోతున్న కాళ్లను నేల మీద ఈడ్చుకుంటూ, మెట్లు దిగి వెళ్లిపోయినాడు.

అనూరాధ, హరినాథబాబు అంత హఠాత్తుగా ఎందుకు అదృశ్యమైపోయినారో, ఎవరికీ అర్థం కాలేదు. ●

సీరియల్

రామశాస్త్రి

వి.ఎస్. సుక్తాంకర్

2

(జరిగిన కథ: రామశాస్త్రి అబద్ధం చెప్పి దక్షిణ పుచ్చుకోవటానికి నిరాకరించటం వల్ల అతని మామ హాబట్ అలిగి మేనల్లుడినీ, చెల్లెలు రాధాబాయినీ వదిలి వెళ్ళిపోతాడు. ఆ తర్వాత రామశాస్త్రి జాగీర్దార్ గారి ఇంట్లో చదువు నేర్చుకుంటూ ఆయన కొడుకు అన్నాసాహెబ్ దురహంకారాన్ని సహించలేక, చదువు చెప్పే పండితుడి వద్ద దెబ్బలు తిని, జాన్‌బా సహాయంతో ఊరు వదిలి వెళ్ళిపోతాడు.)

జాన్‌బా, రామశాస్త్రి సతారా చేరుకున్నారు. జాన్‌బా చెప్పిన కథ విన్న అనగల్ షావుకారికి రామ్ శాస్త్రి మీద జాలివేసింది. అతన్ని షాగిర్ద్'గా ఇంట్లో కుదుర్చుకున్నాడు. (షాగిర్ద్ అంటే ఇంటి పనులు చేసే బ్రాహ్మణ పిల్లవాడు.) రామ్‌కి చదువు రాదు కాబట్టి ఇంతకన్నా మంచి పని దొరకలేదు.

ఒకవారం గడిచింది. రాధాబాయి జరిగినదంతా తెలుసుకుని కొడుకుని చూడటానికని సతారా వచ్చింది. పసిపిల్లవాడు చేస్తున్న బండ చాకిరీ చూసేసరికి ఆమెకి కన్నీరు ఆగలేదు.

"బాబూ నీకిదేం కర్మ!" అని గుండె కి హత్తుకుంది. నీ తండ్రి గొప్ప పండితుడు. నువ్వేమో ఇలా వెట్టి చాకిరీ చేసి బతకాలా." అని బోరుమంది.

తల్లి మాటలు విన్న రామ్‌కి కూడా ఏడుపు ఆగలేదు. వెక్కివెక్కి ఏడవడం ప్రారంభించాడు. తన మాటలు అతని పసిమనసుని గాయపర్చాయని గ్రహించిన రాధాబాయి అతన్ని సముదాయించి తను చేసి తీసుకువచ్చిన మిఠాయి ఆప్యాయంగా తినిపించింది.

"అమ్మా నాకు షావుకారుగారు సంవత్సరానికి మూడు రూపాయల జీతం ఇస్తానన్నారు తెలుసా?" అన్నాడు రామ్ గర్వంగా కొంతసేపటి తర్వాత. 'ఈ ఏడాది పూర్తి కానీ, నీకు ఆ జీతాన్నంతా ఇచ్చేస్తాను."

కొడుకు అమాయకపు మాటలకి రాధాబాయి దుఃఖం మళ్ళీ పెల్లుబికింది. అతని చిన్న హృదయంలో దాగి వున్న ప్రేమ ఆమెని కదల్చివేసింది. ఎలాగో కన్నీటిని దాచుకుని అతని దగ్గర సెలవు తీసుకుంది. రామ్‌కి కూడా దుఃఖం ఆగలేదు. తన అశ్రువులతో ఆమె పాదాలని తడిపి వేశాడు.

రాధాబాయి వెళ్ళిపోయిన తర్వాత కూడా ఆమె మాటలు అతని చెవిలో ఇంకా మోగుతూనే ఉన్నాయి. "నీ తండ్రేమో గొప్పపండితుడు.. నువ్వేమో ఇలా వెట్టి చాకిరీ చేసి బతకాలా..."

* * *

పదిసంవత్సరాలు గడిచి పోయాయి. రామ్ ఇప్పుడు పద్దెనిమిదేళ్ళ యువకుడు. దేహం బాగా పెరిగిందికానీ అతని బుద్ధి మాత్రం సరైన పోషణలేక అనగల్ షావుకారు ఇంట్లో ప్రవేశించినప్పుడు ఏస్థితిలో ఉందో అదే స్థితిలో ఉంది. ఈ లోటుని కొంత దాకా తీర్చేందుకా అన్నట్లు అతని మంచితనం, నిజాయితీ తన చుట్టూ వాళ్ళందరినీ ఆకర్షించటమేకాక అతనికి మంచి పేరుని కూడా సంపాదించి పెట్టాయి. రాధాబాయికి కొడుకు ఏటా పంపే జీతం కన్నా అతని మీద అందరికీ ఉన్న సదభిప్రాయమే ఎక్కువగా సంతోషం కలిగించేది.

ప్రతిదినం షావుకారుగారు ఇంటికిరాగానే ఆయన కాళ్ళ మీద నీరు పోసి వాటిని తుడవటం రామ్ పనులలో ఒకటి.

ఆరోజు రామ్ చెంబు, తువ్వాలతో సిద్ధంగా నుంచుని ఉన్నాడు. షావుకారుగారు గుడికి వెళ్ళి తిరిగి రావాలి.

ఇంతలో ఆయన పల్లకీ రానే వచ్చింది. ఇంటి ముందు పరివారంతా వినమ్రంగా లేచి నుంచున్నారు. ఇంటి లోపల సందడి తగ్గిపోయింది. సాలెలో గుర్రాలు తమ యజమాని పల్లకీలో వెళ్ళటం వల్ల తమని అవమానపరచాడా అన్నట్లు, సకిలించాయి. పంజరంలో చిలక "అయ్యగారూ దయ చెయ్యండి! అయ్యగారూ దయ చెయ్యండి!" అని స్వాగతం పలకటం మొదలు పెట్టింది.

కిటికీలోంచి బయటికి తొంగిచూస్తున్న షావుకారుగారి పడుచు పెళ్ళాము తన భర్త ధరించిన పట్టు లేపాగాలో ఆనాడు మరింత అందంగా కనిపిస్తున్నాడనుకుని మురిసిపోయింది.

రామ్ చెంబుతో, తుండుగుడ్డతో హడావుడిగా ముందుకి వెళ్ళాడు.

అదే సమయంలో షావుకారు రాకకోసం అక్కడే కాచుకుని ఉన్న ఒక నగలవర్తకుడు కూడా ఆయనని సమీపించి, నమస్కారాలు చేసి తను తెచ్చిన ఆభరణాలని ఒకసారి తిలకించమని వేడుకున్నాడు. షావుకారుని అతను చూపించిన చెవి దుద్దు ఒకటి బాగా ఆకర్షించింది. దాన్ని జాగ్రత్తగా పరిశీలించాడు. ఆయన చేతిలో మెరిసిపోతున్న ఆ నగ చుట్టుపక్కల వాళ్ళందరినీ కూడా ఆకర్షించింది. 'ఏమి పనితనం— ఎంత కాంతి — ఎంత చక్కటి ముత్యాలు' అనే మాటలు అన్నిమూలల నుంచి వినిపించాయి. యజమాని కాళ్ళ మీద నీరు పోస్తున్న రామ్‌కు నయనం ఈ అందమయిన ఆభరణాన్ని ఒకసారి చూడాలనిపించింది. కళ్ళు పైకి తిప్పటంతో కాళ్ళ మీద పడవలసిన నీరు కొంత నేల మీదకి ఒలికింది. షావుకారు గారికి కోపం వచ్చింది. రామ్‌ని నోటికి వచ్చినట్లు తిట్టాడు. అంతటితో ఊరుకోక, "ఏమి విడ్డూరం! నౌకరు పనిచేసే షాగిర్ద్‌కి నగల మీద మోజా! చదువురాని మొద్దువి నీ బతుక్కి ముత్యాల చెవి దుద్దు కూడానా? దీన్ని పెట్టుకోటానికి సివాజీ మహాపండితుడయిన బ్రాహ్మణుడు కాని నీలాంటి షాగిర్ద్ కాదు తెలిసిందా?" అని ఎత్తిపొడిచాడు.

మర్నాడు ఉదయం రామ్ చిన్నమాటతో యజమాని ముందు ప్రత్యక్షమయ్యాడు. ఆయనకి అతివినయంగా వంగి నమస్కారం చేసి తనకి ఉద్యోగం నుంచి సెలవు ఇప్పించమని కోరాడు. తన సేవకులందరిలోకీ రామ్‌శాస్త్రి అత్యుత్తముడని అనగల్ షావుకారుకి తెలుసు. "ఈ చిన్నదానికే ఇంత అలిగితే ఎట్లా?" అని మందలించి పనిలోనే ఉండిపొమ్మన్నాడు.

"అయ్యా, నిన్న మీరు కోప్పడినందుకు అలిగి పోవటం లేదు. ఇన్ని సంవత్సరాలు పోషించిన మీ మేలు ఎన్నటికీ మరువలేను కాని నాకు ఇప్పుడు చదువుకోవాలని ఉంది! ఈ విశాల ప్రపంచంలో వెతికితే చదువు చెప్పేవారు కనిపించకపోరనే ధైర్యం నాకు ఉంది. నా జీవితం ధారపోసి అయినాసరే చదువుకుంటాను." అన్నాడు రామ్‌శాస్త్రి.

ఇంతలో అక్కడ పోగయిన వారు రామ్‌ని, నీకింత సాహసం తగదని వారించపోయారు. ఈ ముదురు వయసులో చదువేమిటన్నారు. రామ్ అందరి మాటలు విని సవినయంగా తన నిశ్చయం మార్చుకోలేనని తెలిపి షావుకారు వద్ద సెలవు పుచ్చుకున్నాడు.

పద్దెనిమిదేళ్ళప్పుడు, చదువుకోని రామ్‌శాస్త్రిలో మళ్ళీ విద్య మీద అభిలాష కలిగింది. ఈ అభిలాష సామాన్యమయినది కాదు. ఉజ్వలమయిన అగ్ని వంటిది. ఆ అగ్ని కాంతిలోనే తను అన్వేషించే కొత్త మార్గాల వెంబడి ప్రయాణం చేసి తన లక్ష్యం సాధించాలనే దృఢనిశ్చయానికి వచ్చాడు అతను. ఈ మార్గంలో ఎదురయ్యే కష్టాలని తలచుకుని అతను భయపడలేదు.

షాగిర్ద్ రామ్ విద్యాన్వేషకుడుగా మారిపోయాడు. ఆకాశంలో అతి దూరంగా మెరిసిపోతూ కనిపించే సరస్వతీదేవి ఆ రూపమే అతని ఆశావధి అయిపోయింది.

పెందరాళే పాటు రామ్‌శాస్త్రి నిర్విరామంగా

తీరినదాక సాగించాడు. అతనికి తోడులేదు. చేతిలో చిల్లిగవ్వలేదు. సరయిన ఆహారం లేదు. అతనికి ఉన్న దల్లా దృఢసంకల్పం, తల్లి తన దృఢసంకల్పాన్ని పూర్తిగా మెచ్చుకుంటుందనే విశ్వాసం. ఒకరోజు ఉదయం పవిత్ర కాశీ నగరాన్ని చేరుకున్నాడు గంగా నదీతీరం మీద కూర్చుని అలసట తీర్చుకుంటున్న అతను తన కళ్ల ఎదుట కనిపించిన దృశ్యం చూసి పడిన కష్టాలన్నీ మర్చిపోయాడు. తన లక్ష్యసిద్ధికి మరింత దగ్గర అయ్యాడనుకున్నాడు, సంతృప్తితో. ఈ సంతృప్తి ఎంతకాలమో నిలవలేదు. తనకన్నా చిన్న వారయిన బాలురు కొందరు నదిలో నుంచుని శ్లోకాలు వల్లించటం విన్నాడు తనకీ చదువుకీ ఇంకా ఎంతదూరం ఉంది, అనిపించింది తను పాండిత్యం సంపాదించాలంటే మాటలా? ఎన్ని సంవత్సరాల కృషి కావాలి.'

ఒక చిన్నపిల్లవాడు స్నానం ముగించి వళ్లు తుడుచుకుంటూ ఇలా గంగానదీ స్తుతి ప్రారంభించాడు.

"రుణంకారకారీ, హరిపాద రజాపహారీ॥" వెంటనే వీళ్లలో ఉన్న మరొక అబ్బాయి శ్లోకాన్ని ఇలా పూర్తి చేశాడు.

"గాంగం వారి మనోహారి మురారి చరణచ్యుతం త్రిపురారి శిరశ్చారి పాపహారి పునాతుమామ్" .... ఇతర బాలురు కూడా శ్లోకాలు చదివారు.

"సకల కలుష గంగే స్వర్గసోపాన సంగే
తరళతర తరంగే దేవి గంగే ప్రసీద॥"


ఈ స్తోత్రపఠనం రామ్ అంతరాళాన్ని కదిలించి వేసింది. "గంగామ తల్లీ!" అని గద్గదంగా అన్నాడు. చెక్కిళ్ల వెంబడి కన్నీరు కారిపోగా. "పవిత్రగంగా నదీ! బ్రాహ్మణ జన్మ ఎత్తి ఇంత వయస్సు వచ్చి నప్పటికీ నీ స్తుతి పలికే అర్హత నాకు లేకపోయింది కదా! తల్లీ నన్ను క్షమించు! నేను అక్షరం ముక్క రాని మొగిద్దెని. కాని నా హృదయం నీకు తెలుసు. ఇదిగో నీకు సాష్టాంగ నమస్కారం చేస్తున్నాను. గంగాదేవి, నా తల్లి నన్ను కన్నది, పాలు ఇచ్చింది, ఈ దేహాన్ని పోషించింది. నా బుద్ధిని పోషించలేక పోయింది కాని అది ఆమె లోపంకాదు ఆమె దారిద్ర్యమే దానికి కారణం.. నిర్జీవంగా ఉన్న నాబుద్ధికి మళ్లీ ప్రాణం పొయ్యగలిగింది ఒక్క విద్య మాత్రమే! అందుకనే ఆమె నన్ను నీ పాదాల దగ్గర వదేస్తుంది! నువ్వు మాత్రం నా తల్లికావా? నన్ను కరుణించమ్మా! విద్య ప్రసాదించు.. నేను దానికి తగకపోయినా నీ దయకి పాత్రురాలయిన నా తల్లి కోసమయినా విద్య ప్రసాదించు!"

స్నానాలు ముగించిన బాలురు ఇతని దీన స్వరూపాన్ని గమనించారు. అతని చుట్టూ మూగి అతని సంగతంతా అడిగి తెలుసుకున్నారు. రామశాస్త్రి పరిస్థితి వారికి జాలి కలిగించింది. "నువ్వేం బాధ పడకు. మా పాఠశాలకి వచ్చి అన్నీ నేర్చుకుందువు గాని!" అన్నారు. "నువ్విక్కడ దిక్కులేని అనాధ బాలుడివని ఎందుకనుకోవాలి? మహారాష్ట్ర దేశం మాత్రం భరత ఖండంలోది కాదా? మేమంతా మీ తమ్ముళ్లం కదూ? రా బాబూ, మా పాఠశాలకి రా! మా గురువుగారు నీకు తప్పకుండా శరణు ఇస్తాడు. నీకు విద్య, భోజనం, నివాసం అన్నీ ఆయనే ఏర్పాటు చేస్తాడు!"

రామ్ సంభ్రమాశ్చర్యాలకి అంతులేదు. తనూ స్నానం ముగించి తక్కిన పిల్లవాండ్రతో పాఠశాలకి వెళ్లిపోయాడు (సశేషం)



అలసటా? నాకులేదు!







జైపుచేయటం అలసట కలిగించవచ్చు. కాని ఓవోమాల్ట్ ఒక కప్పు తాగితే రోజంతా జైపుచేసినా అలసట అనేది ఉండదు. రోజల్లా శ్రమపడి పనిచేసి సాయింత్రం ఇంటికి చేరేసరికి ఒక కప్పు కమ్మని ఓవోమాల్ట్ నాకోసం సిద్ధంగా వుంటుంది. సాయంకాలం సరదాగా గడపటానికి కావలసిన శక్తినీ ఉత్సాహాన్నీ అది నాకు సమకూరుస్తుంది.

నిజం, గ్రానులర్ ఓవోమాల్ట్ పరిపూర్ణమైన ఆహారపానీయం. విటమిన్లు, అప్పటమైన పాలు, బార్లీ మాల్ట్ ఎక్స్ట్రాక్టు, కోకోలతో నిండివున్నట్టిది. తేలికగా జీర్ణమవుతుంది. పగలల్లాపడిన శ్రమ తర్వాత రాత్రి హాయిగా నిద్రపట్టి, ఆరోగ్యంగా ఉండేందుకు ఉపకరిస్తుంది.

ఓవోమాల్ట్

తయారు చేయువారు:
పుడ్స్ ఫాట్స్ & ఫర్టిలైజర్స్ లిమిటెడ్,
తాడేపల్లిగూడెం, ఆంధ్రప్రదేశ్.
విక్రయాల విభాగం: 115-బి, నేతాజీ సుభాష్‌చంద్రబోస్ రోడ్డు, మద్రాసు-1.

దినదినానికీ పెరుగుతున్న ధరలతోపాటు అలంకరణ సామగ్రిని కొనటం అధికం అవుతోందన్న విషయం వాస్తవమా?

రోజురోజుకీ ధరలు పెరిగిపోతున్నప్పటికీ అలంకరణ వస్తువుల—ఖరీదయిన వస్త్రాలూ, స్నో, పౌడర్ వగైరా కొనటం మాత్రం తగ్గిపోగా అధికం అవుతోందన్న అభిప్రాయం సరైనదే.

స్త్రీకి మొదట్నుంచీ అలంకరణ పైనే మోజు. ఆనాటి ప్రబంధ నాయికలైనాసరే, ఈనాటి కాలేజీ యువతులైనాసరే తమ అందాన్ని ఎన్నివిధాల మెరుగులు దిద్దుకోగలరో అన్నివిధాల ఆచరిస్తున్నారు. ఇందులో ఈ కాలంలో అందరికీ ఈ అలంకరణ అంటే మోజు హెచ్చుగా వున్నట్లు కన్పడుతోంది.

ఈమధ్య అందాల పోటీలకి మరీ ప్రాధాన్యత ఇస్తున్నారు. దీనికి తోడుగా పత్రికలవాళ్ళు కూడా అలంకరణ వస్తువుల ప్రకటనలు చాలా వేస్తున్నారు. "సినీతారల్లాంటి సౌందర్యానికి" మా సబ్బునే వాడండి అని, "చాలారోజులాయి పెళ్ళి అవక వుండిపోయిన ఫలానా అమ్మాయి మా పౌడరు వాడగానే ముఖవర్చస్సు ఎక్కువయినందున వెంటనే పెళ్ళి కుదిరింది" నీ, మొదలైన ప్రకటనలు చాలా వుంటున్నాయి. సినిమా చూడని ఆడవాళ్ళు చాలా కొద్దిమంది వున్నారు. సినీతార లాంటి అందం వస్తుందన్న భ్రమవల్లనో, లేక, తమ చర్మపు రంగు తెల్లబడుతుందన్న భ్రమవల్లనో, అవి నిజంకావు అని తెలిసినవారిని కూడా ఆకర్షిస్తాయి.

ఇదేగాక వివిధ రకాలైన అలంకరణల పని ప్రత్యేకంగా స్త్రీ కని ప్రత్యేకంగా స్థలాల్ని కేటాయిస్తున్నాయి. వీటన్నింటి మూలంగాను ఇది నలుగురిలో బాగా వ్యాప్తి చెంది అలంకరణ సామగ్రుని అందరూ కొంటున్నారు.

ఈ కాలపు ఆడవాళ్ళు బయటికి వెళ్ళి చదువో, ఉద్యోగమో చూసుకుంటున్నారు. ప్రొద్దున్న వెళ్ళి సాయంత్రంగానీ రారు. రోజంతా పరిశుభ్రంగా ఉండాలి అంటేనూ, బయటికి వెళ్ళేప్పుడు మానె వేసుకుంటూ ముఖం ఉడకకుండా ఉండాలి అన్నానూ, పౌడర్లూ, స్నోలూ తప్పనిసరి అవుతున్నాయి. ఎండలో తిరిగినందువల్ల ముఖం నల్లబడకుండా వుండటానికి పర్మానికి ప్రత్యేక లోషన్లున్నాయి.


బొట్టు, కాటుక యింటిలో చేసుకోవాలంటే ప్రయత్నం చెయ్యాలి. బజార్లో మంచివి దొరుకుతున్నాయి. బొట్లు, చాందు వివిధ రంగుల్లో దొరుకుతున్నాయి. చీరకు తగ్గ రంగుబొట్టు చక్కగా టూత్‌పేస్టుల్లాంటి ట్యూబుల్లో దొరుకుతోంది అతి సులభంగా అన్నిచోట్లా దొరుకుతున్నాయి కనుకనే అందరూ కొనుక్కుంటున్నారు.


ఇక వస్త్రాల సంగతా? రోజూ బయటికి వెళ్ళి పని చూసుకోవలసిన ఆడవారికి వున్న చీరెలు మంచివిగా వుండాలి. నూలు చీరెలు అయితే వాటికి గంజీ పెట్టి ఆరేసి ఇస్త్రీ చేసుకోవాలి. అంత శ్రమపడితేనే గాని బట్టలు అందంగా వుండవు. వీటన్నింటికీ తీరికలేక పోలే కాస్త వెల ఎక్కువయినా ఫర్వాలేదని టెరిలీనూ, పట్టుచీరెలు కొనుక్కుంటారు ఈ కాలంలో, రు. 25 నుంచీ రకరకాలైన సిల్కుబట్టలున్నాయి కదా!

మగవారైనా అంతే నూలు షర్టు అయితే చాకలాడి మీద ఆధారపడాలి. అందుకే టెరిలీను మీద టెరీకాట్ మీదా వారికి మోజు ఎక్కువ. ఇంట్లో ఉతికి ఆరవేసుకోవచ్చు. ఇస్త్రీ పని తప్పుతుంది.

ఈ కారణాలవల్లే వెల ఎక్కువయినా అవి ధరైనా వాటిపై వ్యామోహం ప్రతివారికీ ఉండి వాటిని కొనేటట్లు చేస్తోంది.

ఈ ఆధునిక యుగంలో ప్రతివారికీ "అందం దేముడిచ్చింది" అని తెల్సు. కాని ఎవర్ని వారు ఆకర్షణీయంగా చేసుకోవటం తమ చేతుల్లోనే ఉందన్న అభిప్రాయం బాగా నాటుకుంది. భారతీయ స్త్రీ "ప్రపంచ అందాలరాణి" గా ఎన్నికైన తర్వాత మిగిలిన వారికి అందంలోనూ, అలంకరణలోనూ శ్రద్ధ వ్యామోహం ఇంకా పెరిగే అవకాశం ఏర్పడ్డాయి. అందుకే వెలలు పెరిగినా ఈ వ్యామోహం వల్ల స్నో, పౌడర్, ఖరీదైన వస్త్రాలు కొనడం ప్రజలు మానడంలేదు. ●




అందరి సొగసు గలిగించే-పదార్థం జి 11 హెక్సాక్లోరోఫీన్
మరియు దాని తాజా సువాసనయేగాకుండా
సింథాల్‌కు ఎంతో ప్రత్యేకతను
సమకూర్చింది ఏది ?
తక్కువ ఖర్చు!
సింథాల్ చాలా కాలం నిలవుంటుంది, ఎందుకనగా అది విశిష్టంగా నిర్మించబడింది. అందరి మితమైన శ్రేమ అది దాని కరిగిపోకుండా నిరోధిస్తుంది.
CINTHOL
సింథాల్ దుర్గంధ నిరోధకమైన దివ్యమగు సబ్బు. జి-11 (హెక్సాక్లోరోఫీన్) మురికి మరియు చెమట వల్ల ఉద్భవించే క్రిములను నిర్మూలిస్తుంది. శరీర దుర్గంధమును తొలగిస్తుంది.
CINTHOL
గల సింథాల్ సబ్బును మరియు సింథాల్ టాయిలెట్ పౌడర్‌ను వాడండి.
జి-11, ఎల్. గివాడా ఎల్. పి. ఎస్. ఎ. వారి ట్రేడ్ మార్కు
INTERPUBLIC C S-J TEL

ఆరోగ్యము - హెక్సాక్లోరోఫిన్

వ్యోమగాములు సాధించిన అంతరిక్షయానం ప్రముఖ శీర్షికల్లో మెరిసినట్టుగానే, సృష్టినంతా నుగ్గునుగ్గు చేయగల అణుశక్తి, సమరానికి కాకుండా శాంతి ప్రయోజనాలకు వినియోగించేదిగా చేయడానికి ఏర్పరచుకున్న సమావేశమూ ముఖ్యశీర్షికల్లో అలంకరింపబడింది! తరతరాలుగా అభివృద్ధి నొందుతున్న విజ్ఞానాభ్యుదయానికి, శాంతి సౌభాగ్యానికి ఇవి నిదర్శనాలు.

శక్తిని రక్తిగా సాధించే పరిశోధనలకన్నిటికీ గుర్తింపు లభిస్తూనే వుంది. వైజ్ఞానికయుగం—శాంతిభద్రతల్తో, సౌభ్రాతృత్వంతో సాగిపోవడానికి అభ్యుదయ పథంలో వేసే మెట్లన్నీ సువర్ణమయాలే.

ఒక్కపాదం ముందుకు వేయడం కోసం పడిన శ్రమ, కష్టనష్టాలు అన్నీ ఆ ముందుకు వెళ్లడంలో నమసిపోతాయి. సూక్ష్మజీవులైన రోగక్రిముల వినాశం కోసం నిత్యం పోరాటం జరుగుతూనే వుంది.

కంటికి కనిపించని, సూక్ష్మదర్శిని అవధులకు కూడా అందని ఈసూక్ష్మాతి సూక్ష్మజీవులు భయంకరమైన వ్యాధులకు కారణాలవుతుంటాయి. రెండవ ప్రపంచయుద్ధ సమయంలో ఒక జర్మన్ శాస్త్రవేత్త హానికరమైన వీటిని గురించి ఎంతో పరిశోధన జరిపారు. ఆయన పేరు డా. విలియమ్ గంప్. రోగక్రిముల పరిశోధనలో ఆరితేరిన మరో శాస్త్రవేత్త ఈయనకు తోడుగా వున్నారు. ఆయన పేరు ఎ. ఆర్. వేడ్. డా. గంప్ చేసిన నిరంతర పరిశోధనా కృషి ఫలితం హెక్సాక్లోరోఫిన్.

హెక్సాక్లోరోఫిన్ పరిశోధనాత్పూర్వం అప్పుడున్న క్రిమిసంహార కౌషధాలు (ఏంటిసెప్టిక్) అసంపూర్ణమైన ఫలితాల నిస్తుండేవి. పైగా విషపూరితాగాను, చర్మాన్ని చిరచిర్తెంచేవిగాను వుంటుండేవి. అంతేకాకుండా ఆయా పదార్థాల్ని సబ్బులతోగాని ఇవితర ద్రవాల్తోగాని మిశ్రమం చేసినప్పుడు వాటి శక్తినీ గుణాన్ని కూడా కోల్పోవడం జరుగుతూ వుండేది.అంచేత పరిశుభ్రమైన అలవాట్లుండే వాళ్లకి ఈ అవకాశం లభించేదికాదు.

ఏ సబ్బుతోనైనాసరే చేతులు కడుక్కున్నపుడు నురగ ద్వారాను, కడిగిన నీటివల్ల చాలా సూక్ష్మజీవులు పోతాయి. కాని, శరీరం మీద యింకా ఎన్నో క్రిములు దిగబడి వుంటాయి. మామూలుగా శరీరాని కంటుకుని వుండే సూక్ష్మజీవుల్ని క్రిమిసంహార కౌషధాల ద్వారా నిర్మూలించవచ్చునని శాస్త్రకారులు ఒప్పుకున్నారు.

హెక్సాక్లోరోఫిన్ సంవత్సరాలకొద్దీ పరిశీలింపబడిన ద్రవ్యం. దాని మీద ఎన్నో పరీక్షలు జరిపారు. అయినా దాని స్వభావం ఇసుమంతా కూడా చెడలేదు. అంచేత దీనిని క్రిమిసంహారానికి వజ్రాయుధమన్నారు.

హెక్సాక్లోరోఫిన్ ఉపయోగించడం వల్ల చెడుపు ఏమాత్రమూ లేదు. సంతృప్తికరంగా పని చేస్తుంది. పసిపాపల మృదుల శరీరానికిది మెరుగులు దిద్దుతుంది. శరీరారోగ్యానికి భంగం కలిగించే క్రిముల్ని సంహరించడమే కాకుండా ఆ క్రిముల నామరూపాలు లేకుండా తుడిచిపెట్టి సౌకుమార్యంగా వుంచుతుంది.

స్త్రీలు హెక్సాక్లోరోఫిన్ వినియోగంవల్ల సత్ఫలితాల్ని బాగా గ్రహించారు అనడానికి నిదర్శనం వాళ్ళు వాడుతున్న సబ్బులే. పసివాళ్ల శరీరం క్రిముల్ని ఉసిగొల్పుతుంది. అటువంటప్పుడు హెక్సాక్లోరోఫిన్ ఎదుర్కొని శరీరం బిరుసెక్కడం, వొరయడం లాంటి లక్షణాల్ని తరిమివేస్తుంది. ఈ రకం సబ్బు వాడినప్పుడు చర్మం చిమచిమ లాడదు, మరి ఏ విధంగాను చెరుపు చేయదు.

శస్త్రచికిత్సకు ముందు క్రిమిసంహారానికి తీసుకునే జాగ్రత్త ఇదివరలో పదినిమిషాలకు మించి వుండేది. ఇప్పుడలా కాదు. మూడు నిమిషాల్లో ఆయత్తం చేసేస్తున్నారు.అందుకు కారణం హెక్సాక్లోరోఫిన్ శక్తిసామర్థ్యాలు. చికిత్సకు ఉపయోగించే శస్త్రాల్ని పరిశుభ్రంగా వుంచడానికి కూడా ఈ ఔషధం పని చేస్తుంది.

ఎన్నో చర్మరోగాల కిది సంజీవి! మొటిమలు, పుళ్ళు, పొక్కులు, దెబ్బలు, నీరొడు కాయలు లాంటి సాధారణ చర్మరోగాలు హెక్సాక్లోరోఫిన్ వాడకంవల్ల మటుమాయమైపోతాయి. చెమటకాయలు, దద్దుర్లు, చర్మం బిరుసెక్కడం, పగలడం వంటివి సోకనే సోకవు.

వ్యక్తిగతంగా ఇంత సేవ చేసి, శరీరాన్ని ఆరోగ్యంగావుంచగల హెక్సాక్లోరోఫిన్ విలువ వాడిన వాళ్లకే తెలుస్తుంది. వ్యక్తి ఆరోగ్యంగా వున్నప్పుడే అతన్ని అనుసరిస్తూన్న ప్రపంచమూ పురోగతిలో వుంటుంది. ఆ... వ్యోమగాముల ప్రసక్తి ముందొచ్చింది కదూ...? అవును. వారు అంతరిక్షంలో సాహసయాత్ర చేసి రెండువారాలకు ముందు హెక్సాక్లోరోఫిన్‌తో శుద్ధి చేయబడతారు!...

(గోద్రెజ్ సోప్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో)

ఈ క్రింది చిత్రాలన్నీ కొన్ని సినిమాలకు పేరులు.
ప్రతి సినిమాకు చివరి మూడు అక్షరాలు ఒకటే...ప్రయత్నించండి!



1. దొంగ రాముడు
2. బండ రాముడు
3. అగ్గిరాముడు
4. పిడుగు రాముడు
5. శభాష్ రాముడు



—డామ్ మొరేస్

డామ్ మొరేస్‌కూడా గోవానుంచి వచ్చినవ్యక్తి. ఆధునిక ఆంగ్లకవులలో పేరుపొందినవాడు సుప్రసిద్ధ పత్రికా సంపాదకుడు శ్రీ ఫ్రాంక్‌మొరేస్ పుత్రుడు ప్రస్తుతం ఇంగ్లండ్‌లో ఉంటున్నాడు. ఈ 'వ్యాసం' తెలుగు పత్రికలలో ఆంధ్ర సచిత్ర వారపత్రికకి ప్రత్యేకం మిస్ రీటా ఫారియాకి ప్రపంచ సౌందర్యం పోటీలో మొదటి స్థానం లభించింది ఈ పోటీ నిర్వాహకులు ఆమెకి వివిధ ప్రాంతాలలో పర్యటనలు ఏర్పాటు చేశారు వాటిలో వియత్‌నామ్ ఒకటి మిస్ ఫారియా వియత్‌నామ్ 'వెళ్లరాదని ఇక్కడ మనదేశంలో కొందరు అలజడి చెయ్యటం ప్రారంభించారు. అది వారి అభిప్రాయం. కాని ప్రభుత్వంలో కొందరు కూడా కొంచెం కంగారుపడి ప్రకటనలు చేశారు కేవలం కొన్ని వాణిజ్య సంస్థలు ఏర్పాటు చేసిన పోటీలో నెగ్గిన ఒక అమ్మాయి విషయమయి ఇంత వ్యాకులం ఎందుకో అర్థంకాదు ఇటీవలే శ్రీ కృపలానీ ఫార్మోసావెళ్ళి వచ్చినట్లు వినికిడి అలాగే కొందరు రాజకీయ నాయకులు చైనా దురాక్రమణాన్ని ఖండించకపోగా భారతదేశానిదే తప్పు అన్నట్లు మాట్లాడుతూ వచ్చారు ఉత్తర వియత్‌నామ్ మన విదేశ విధానంలో ఏవిధంగానూ మనకి అనుకూలంగాలేదన్న సంగతి అందరికీ తెలిసినదే ఇటీవల ఒక సుప్రసిద్ధ భారతీయ క్రీడాకారుడు దక్షిణ ఆఫ్రికావారితో ఆడినప్పుడు కొందరికి సహజంగా, న్యాయంగా నచ్చలేదు—వీటన్నిటికీ అల్లరి చెయ్యనివాళ్ళు కేవలం రీటాఫారియానిమాత్రం దూషించటం ఆశ్చర్యకరంగానే వుంటుంది! (ఇటీవల సిరియామీద అయిక్యరాజ్య సమితిలో భారతదేశం గెలిచినప్పుడు మన 'మిత్రులు' అని చెప్పుకునేవారు చాలామంది మనకి ఎదురుగానే వోటువేశారు. అప్పుడూ 'దేశ గౌరవం' గురించి ఎక్కువమంది కల్పించుకున్నట్లు కనిపించదు)

ఈ 'విదేశ విధాన సిద్ధాంతాల వివాదాల' సందర్భంలో డామ్ మొరేస్ వ్యాసం గంభీరంగా, మెదడుకి మేత కల్పించేట్లు ఉండాలనిమాత్రం ఎదురు చూడవద్దని పాఠకులకి మనవి!

పాండ్స్ నిర్వహించిన పోటీల్లో ఎన్నికయిన
1966 ప్రపంచసుందరి కుమారి రీటా ఫారియా.

ప్రపంచసుందరిని కలుసుకోవటంకన్నా దుర్లభ కామానిని కలవటమే తేలిక అనిపించింది ఈ పోటీ నడిపిన 'మెక్కా డాన్సింగ్ లిమిటెడ్' వారిని అడిగితే ఎప్పుడూ—'హెయిర్ డ్రెస్సర్స్ దగ్గరుంది, లేదా 'స్లో అనే హోటల్ వరసమీద వెళ్ళింది' అని చెప్పేవారు. ఏలాగయితేనేమి, ఒకచిన్న హోటల్ గదిలో తన మంచంమీద కూర్చునివున్న సమయంలో ఇంటర్వ్యూ సంపాదించాను గదిని విచారంగా కనిపించే పూలతో అలంకరించారు, ఎందుకో. నేలమీద 'మెక్కా' యువకుడొకడు సాలోచనగా 'స్కెచ్' పత్రిక చదువుతూ కూర్చున్నాడు.

రీటా ఫారియా నిజంగా అందకత్తె బంగారు దేహచ్ఛాయ, పొడుగాటి పక్కాకులు (ఇంత పొడుగుని నిజంవి అని సాధారణంగా నమ్మటం కష్టంకాని ఇవి మాత్రం కృత్రిమమువి అనిపించలేదు) కవాలికే మల్టి దుప్పటిలాగ చీర ఎన్నో లోపాలని దాచగలదు. కాని 'ప్రపంచసుందరి' తన చీరని చక్కగా కట్టుకుంది అత్యధికంగా విద్యుద్దీపాలతో మెరుస్తున్న ఆ గదిలో ఆమె వంటరిగా మిగిలిపోయిన సీతా కోక చిలుకలాగా కనిపించింది


నా వైపూ, 'మెక్కా' మనిషివైపూ నవ్వులు పలకబోస్తూ సుకుమారమయిన ఒక చేత్తో తరుచు మోగుతున్న టెలిఫోన్ని గమనిస్తూ తననిగురించి చెప్పుకుంది వాళ్లది ఒక పాత (అంటే గౌరవమయిన) గోవా కుటుంబం చాలాకాలంగా బొంబాయిలోనే స్థిరపడిపోయారు తను రోమన్ కేథలిక్స్ కాన్వెంట్లో చదువుకుంది వయసు 23 ప్రపంచ సుందరులలో మెడికల్ స్టూడెంట్గా ఉన్న గౌరవం ఆమె ఒకర్తికే దక్కింది.

"వచ్చేవారం ఇంటికి వెళ్ళిపోతున్నా" అంది నన్ను, చక్కటి గొంతుకతో "విదేశాలు వెళ్లటం ఇదే మొదటిసారి ఇక్కడ సరదాగానే ఉందికాని లండన్లో స్థిరపడిపోవటం నా కిష్టంలేదు. నా దేశానికి సేవ చెయ్యాలనివుంది. అక్కడే ఉండిపోవాలనివుంది ఈ పువ్వులు —" ఒక అలమార మీద ప్రమాదకరంగా జారిపోయి పడటానికి సిద్ధంగా ఉన్న ఒక వాడిన పూలగుత్తివైపు చేతిని నాజూకుగా ఆడించి— "మా దేశం జాతీయవర్ణాలలో తెప్పించాలనుకున్నాగాని ఈ కాలంలో పసుపురంగువి దొరకవుట. ."

ఆవిడ జాతీయాభిమానం నాకు గొప్పగా కనిపించింది ఎందుకు వైద్యవృత్తిని ఎన్నుకున్నారని అడిగాను

"చిన్నప్పుడు అంతబలంగా ఉండేదాన్నికాదు" అంది, ఆరోగ్యంగా నవ్వుతూ "అతి నాజూగ్గా ఉండేదాన్ని బాధ అంటే నాకు ఎంతో భయం, బాధను ఇండియాలో ఎందరో బాధపడుతున్నారు మీకు తెలుసునా? వీలయినంత సహాయం చెయ్యాలనుకున్నాను అందుకనే డాక్టర్ కావాలని నిశ్చయించుకున్నాను ఈ బిరుదు రాకపోయినా ఏప్రిల్లో పరీక్షలు పాసయితేనే నాకు సంతృప్తి వచ్చింది బాగానేవుంది కాని పరీక్షలమీదే నా ధ్యానంతా"

తను ఈ పోటీలో 'తమాషాకి' పాల్గొందిట ఈ తమాషా కూడా బాగా నచ్చిందని నవ్వింది తన చెల్లెలు, కాబోయే భర్త—బెంగాల్లో టీ పెరుగుబడిచేస్తూ, సెలవుమీద బొంబాయికి వచ్చినప్పుడు— దేశంలోని పోటీ ప్రారంభం అవుతోన్నదిట. ఇద్దరూ సరదాగా పోటీలో చేరమని ఏడి



మిస్ ఏంజెల్ ఫేస్ ట్రాఫీ

పించారుట. "మిస్ వరల్డ్ ఏమిటి, మిస్ బొంబాయి కూడా అవుతాననుకోలేదు!"

ఈ పోటీకేమయినా ప్రాముఖ్యత ఉందను కుంటారా అని అడిగాను 'మెక్కా' మనిషి భోమలు చిట్లించాడు. "ఉంది", అంది రీటా. "51 దేశాలవాళ్లు తమ తమ దేశాలలోని అందగత్తెలని ఎన్నుకున్నారు. వారందరిలో నేను అందగత్తెనన్నారు. పెద్ద గౌరవమేకదా కాని—నాకంటే అందమయిన ఆడపిల్లలు లేరనుకుంటా" అంటూ కళ్లని రెపరెపలాడించింది.

మొదట్లో 'మెక్కా' ఏర్పాటుచేసే పంబరాలలో పాల్గొనకుండా ఇంటికివచ్చేసి పరీక్షలు రాద్దామనుకుందికాని నిర్ణయం మార్చుకుంది. "నా పరీక్షలే అన్నిటికన్నా ముఖ్యంకాని వాటిని వాయిదా వేస్తాను. అక్కడ విదేశ మారకం ఇబ్బందులు వున్నాయి కాబట్టి విదేశాలు వెళ్లటం కష్టం. ఇదే నాకు మంచి అవకాశం. ఇలా నా దేశానికి సేవ కూడా చెయ్యగలనేమో!" ఎలా సేవ చేస్తారని అడగ్గా కొంచెం తికమకపడింది ఇంతలో ఒక వెయిటర్ ఒక పళ్లెంమీద ఒక ఉత్తరం తీసుకు వచ్చి—అతి వినయంగా—సమర్పించాడు. "చూశారా నన్ను టెలివిషన్ మీద చూసినవాళ్ళు నాకు వెయ్యి రూపాయలపైగా భారతదేశంలో దానంగా ఇవ్వమని పంపించారు ఇలా చేస్తాను సేవ!" అంది రీటా సవాలు చేస్తున్నట్లుగా.

(88వ పేజీ చూడండి)



బెంగుళూర్లో నిర్వహింపబడిన 'మిస్ ఏంజెల్ ఫేస్' పోటీలో మిస్ ఏంజెల్ ఫేస్ ప్రథమ ద్వితీయ పొందినవారు పాండ్స్ మార్కెటింగ్ మేనేజర్ శ్రీ జన్ పెరియిరా, (ఎడమ) పాండ్స్ జనరల్ మేనేజర్ శ్రీమతి (కుడి)



అంతస్తులు అభిమానాలు

ఉన్నవ విజయలక్ష్మి

జరిగిన కథ

స్కూలు ఫైనలు పరీక్షలకు ఇన్విజిలేటర్‌గా వచ్చిన సారథి, పరీక్ష రాస్తున్న ఇందిరను ఆకర్షించాడు. ఫలితంగా వాళ్ళిద్దరికీ పెళ్ళయింది. కొద్ది కాలంలోనే మగపిల్లాడు జన్మించాడు. ఇందిర ప్రయివేటుగా చదివి బియ్యే పాసయింది. ఇంకా పైకి చదివేందుకు సారథి ప్రోత్సహించాడు. మరో అమ్మాయి కూడా కల్గింది. సారథి తలనొప్పి జ్వరంగా మారి అతన్ని హతం చేసింది. భవిష్యత్తు నాలోచించుకున్న ఇందిర ఉద్యోగం చేయడానికి నిశ్చయించుకుంది. ఒక గరల్స్‌స్కూల్లో టీచరుగా చేరింది. ఇంటిదగ్గర పరిస్థితులు వచ్చక, స్వర్ణ సహాయంతో హైద్రాబాద్‌లో ఉద్యోగం చేయడానికి నిశ్చయించుకొంది.

7

చివరికెలాగైతేనేం ఇంటిల్లిపాదీ ప్రయాణానికి అంగీకరించారు. అక్కడ ఇల్లు అదీ చూసి పెట్టమని స్వర్ణకి వ్రాసి, ప్రయాణ సన్నాహంలో పడింది ఇందిర.

ఆ సమయంలోనే అనుకోకుండా లలిత పెళ్ళి నిశ్చయమయింది. ఏడాది క్రితం చూసిన సంబంధమే అది అప్పట్లో రెండు పక్షాలవారూ ఏవేవో వంకలు పెట్టుకుని అక్కర్లేదనుకున్నారు. ఈ ఏడాది లోనూ పిల్లల వలన వాళ్ళో సవ్వండు పైసంబంధాలు చూసుకుని వాటి ముందు ఇదే మెరుగు అని ఎవరికి వాళ్ళకే అనిపించి, ఆ మధ్యవర్తిని పిలిచి ముహూర్తం పెట్టించేశారు.

అందరూ ఆ పెళ్ళి సందడిలో వుండగా లీలవాళ్ళ పరీక్షా ఫలితాలు వచ్చాయి. రోజూ అందరి కంటె ముందు పేపరు అందుకుని ఆత్రంగా చూసుకునే లీల ఆవాళ కూడా చూసి, పేపరు ఇల్లు మీద గిరాటేసి వెళ్ళి ఏడుస్తూ పడుకుంది. అది చూసిన సూర్యం సంగతి గ్రహించుకుని అయినా సంశయ నివృత్తి కోసం [illegible]

చెప్తే విన్నావూ? ఒక్కసారైనా శ్రద్ధగా చదవకుండా గంతులేశావు? ఇప్పుడేడుస్తే మాత్రం ఏం లాభం.'' అన్నాడు, పరీక్ష ఫెయిలవడం అంటే ఏమిటో తనకి తెలియనట్లు దాంతో లీల ఏడుపు మరీ ఎక్కువయింది. చివరికి అందరూ వచ్చి కాస్సేపు బతిమాలి ఓదార్చారు.

'నిన్ను నాతో తీసుకువెడుతున్నాగా. బాగా, పాఠాలు చెప్పి వచ్చేఏడు ప్యాసు చేయించే బాధ్యత నాది.'' అని ఇందిర ధైర్యం చెప్పేంతరువాత కళ్ళు తుడుచుకుని లేచి కూర్చుంది లీల.

లలిత పెళ్ళి అవగానే, తండ్రిని సహాయం తీసుకుని, పిల్లల్నీ లీలనీ వెంటపెట్టుకుని హైదరాబాదు ప్రయాణం అయింది ఇందిర. "అర్థంలేని అభిమానంతో, పౌరుషంతో అయిన వాళ్ళందరికీ దూరముగా వచ్చేస్తున్నాను. ఇక్కడ జీవితం ఎలా వుంటుందో భవిష్యత్తు ఎలా వుంటుందో? ధైర్యంచేసి వచ్చినందుకు కాస్త బాగుపడితే సంతోషించే వారు నలుగురే వుంటారు. ఇంకో విధంగా జరిగితే హేళన చేసే వారు దెప్పేవారు పదిమంది వుంటారు—ఏం జరగబోతోందో...'' ఆలోచనలతోనే రాత్రంతా గడిపిన ఇందిర, తెల్లవారి స్టేషనులో నవ్వుతూ భర్త ప్రక్కన నిలబడిన స్వర్ణని చూడగానే, ఆ భయాలు అనుమానాలు అన్నీ తీరిపోయినట్లయి సంతోషంగా రైలు దిగింది.....

ఇందిర పెదవుల మీద చిత్రమైన చిరునవ్వు మెరిసింది. ఆ గతం అంతా గుర్తు తెచ్చుకుంటూంటే ఒక్కోసారి సిగ్గుతో అవమానంతో మనస్సు కుంచించుకుపోయి నిజంగా నేనేనా ఆ మాటన్నది, ఆ పని చేసింది నేనేనా అనిపిస్తుంది. మరోసారి తన ప్రయోజకత్వానికి గర్వంతో వెన్నువిరుచుకుని తిరగాలనిపిస్తుంది.

ఈ హైదరాబాదు ప్రయాణం మాత్రం తన జీవితంలో మరువలేని మలుపుని సృష్టించింది. ఇక్కడికి వచ్చినందుకు తనేనాడు పశ్చాత్తాపపడలేదు. తీరుబడిగా ఆలోచించుకుంటూ తన ప్రవర్తనకి తనే సిగ్గుపడేంత సంకుచితంగా తనేనాడూ ప్రవర్తించలేదు. [illegible]

నుంచి అనే అనిపించుకుంది. ఒక్కోసారి ఆలోచిస్తుంటే మన ప్రవర్తన వెనక మన సంస్కారం ఒక్కటే నిలిచి వుండదని, చుట్టూ వున్న మనుష్యుల వాళ్ళ ప్రవర్తన వాళ్ళ సంస్కారం మనల్ని కూడ ఒక్కోసారి కొన్ని మెట్లు కిందికి దిగిపోయేలా చేస్తాయని అనిపిస్తుంది—ఈ విస్తృతమయిన పరిధిలో విభిన్న మనస్తత్వాలు కల వ్యక్తులతో పరిచయం అయినా, అదృష్టవశాత్తూ తనకి బాగా దగ్గరికి వచ్చిన వాళ్ళందరూ ఉన్నతాశయాలు కలవారే, విశాల దృక్పథం కలవారే వాళ్ళ సాంగత్యంలో తన వ్యక్తిత్వానికి ఇంకా మెరుగులు దిద్దుకుంది. ఎదురు చూడని ఎన్నింటినో సాధించింది. ఎన్ని చేసినా, ఇదంతా దైవానుగ్రహం అనే విషయాన్ని తానే నాడూ విస్మరించదు.

"ఏమిటమ్మా. ఇవాళ మాకు అన్నం పెట్టవా?'' అంటూ వచ్చిన పద్మ మాటలకి,

"రండి మరి. నా ఆలస్యం ఏంలేదు.'' అని లేచింది.

* * *

ఆదివారం మధ్యాహ్నం అంతా వరండాలో కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు. పిల్లలిద్దరితో రిక్షా దిగుతున్న అరుణని చూసి నవ్వుతూ లేచి ఎదురు వెళ్ళింది ఇందిర.

"ఎప్పుడొచ్చావు. పెళ్ళివారు కాబోలు.'' అంటూ, ముద్దుగా పాపని చేతులలోకి తీసుకుంది.

"ప్రొద్దుటే వచ్చాను. మళ్ళీ వీలవుతుందో కాదో నని, కాస్సేపు కూర్చుని కబుర్లు చెప్పి మరీ వెళ్ళవచ్చునని ఇవాళే ఇక్కడికి పిలుపుకి బయలుదేరాను.' బాబు చేయి పట్టుకుని, ఇందిరతో పాటు లోపలికి వచ్చి శుభలేఖ తీసి ఇచ్చింది.

"వచ్చే ఆదివారం అన్నమాట. పోనీలే. రెండూ ఒక్కనాడే కుదిరాయి.'' అంది ఇందిర కార్డుచూస్తూ.

"మీరంతా తప్పకుండా రావాలి మరి.''

"నా మాటకేం. అమ్మాయి వస్తుందిలే—అయితే ఇంక అందరి బాధ్యత తీరిపోయినట్లే, మీ అమ్మగారు నిశ్చింతగా వుండొచ్చు.''

"ఆవిడా అదే అనుకుంటుంది.''

పెద్ద వాళ్ళిద్దరూ కూర్చుని కబుర్లలో పడగానే గిరి పద్మ లోపలికి వెళ్ళిపోతూ, అరుణ ప్రక్కన కూర్చున్న బాబుని ఇందిర ఒళ్ళో కూర్చున్న పాపని కూడ పిలిచారు. ఆదివరకు చూసిన గుర్తు కాస్త వుండటం వల్ల బాబు వెంటనే లేచాడు. పాప మాత్రం మొదట కాస్త బెట్టు చేసింది కాని,

"అక్కా పిలుస్తోంది వెళ్ళమ్మా'' అని వాళ్ళమ్మ చెప్పటంవల్ల, బిస్కట్లు పెడతామని గిరి పద్మ ఆశ పెట్టటం చేత మెత్తబడిపోయి ఇందిర ఒడిలోంచి క్రిందకి దిగింది.

"ఎక్కువగా పెట్టేయకే. జబ్బు చేస్తుంది.'' అరుణ పద్మని హెచ్చరించిందే కాని

"మా దగ్గరికి వచ్చేశాక మా ఇష్టం. కావాలిస్తే యింటికి వెళ్ళాక ముందు తీసుకో.'' అని నవ్వుతూ సమాధానం చెప్పి పాపని ముద్దు పెట్టుకుంటూ లోపలికి తీసుకుపోయింది పద్మ.

"గిరి బిజినెస్ బాగా సాగుతుందా?'' అంది [illegible]

"...బహారేయ్—ఎమ్. ఎస్. సి., వ్యాపారమసవాడు ఉద్యోగం చూసుకోక వ్యాపారంలో దిగుతామంటూంటే మా వాళ్లంతా అన్నారు. వాడికి ఉద్యోగం ఇష్టంలేదు. రఘు వాళ్ల నాన్నగారు వున్నారనే ధైర్యం వున్నా, ఏమో ఎలా వుంటుందోనని కాస్త బెదురుగానే వుండేది నాకున్నూడ. ఇంక ఇప్పుడు భయంలేదు. బాగా స్థిరపడిపోయినట్లే. కారు కూడా కొంటానంటున్నాడు."

"ఇంకేం. హాయిగా అబ్బాయి సంపాదన తింటూ, కూర్చోవచ్చు మీరు."

"అప్పుడే బరువంతా వాడి మీద పెట్టేయమంటావా? ఇంకా నా బాధ్యతలు కూడ వున్నాయి. అమ్మాయి పెళ్లి చెయ్యాలి. ఇంటి అప్పు తీర్చాలి అవన్నీ వాడు చెయ్యొచ్చనుకో. అయినా ఓ పనికి అలవాటుపడిన వాళ్లం వూరికే కూర్చోలేం అసలు" అంది ఇందిర.

"నాకూ అలాగే అనిపిస్తుంది కాని మా అత్తగారికి భయపడి యింట్లోనే వుంటున్నా."

ఇందిర నవ్వి, "ఇప్పుడంటే జ్ఞాపకం వచ్చింది మీ వాళ్లకి కట్నం పుద్దేశ్యంలేనట్లేనా మరి." అంది

"ఏమిటోనండి వాళ్లంతా ఒకటే మాట ఇంక ఇప్పుడది అన్నేసి, హౌసింగ్ బోర్డులో రెండు ఇళ్లకి అప్లై చేస్తామంటున్నారు. వాళ్లిష్టం మరి."

జేబుల నిండా బిస్కట్లు కుక్కుకుంటూ బాబు పాప ఇవతలకి వచ్చేశారు.

అది చూసి అరుణ నవ్వుతూ, "వచ్చిన పని అయిపోయిందా, ఇంక వెళ్దాం." అని

"బోలెడు పనులున్నాయి వెళ్తాను మరి." అంటూ లేచింది.

"నయమే. కబుర్లలో పడి కాఫీ అయినా ఇవ్వలేదు రా లోపలికి. ఆట్టే ఆలస్యం చెయ్యనులే" అని లేచింది ఇందిర.

కాఫీ అయ్యాక పిల్లల్ని తీసుకుని వెళ్లిపోయింది అరుణ.......

స్కూల్లో జేరిన మొదటిరోజే అరుణతో పరిచయం అయింది ఇందిరకి అరుణ కూడ ఇందిరలాగే కొత్తగా జేరిన టీచర్. సహజంగా కలుసుకున్నప్పటి విశేషం ఏమో, మొదట్లోనే ఒకరంటే ఒకరికి సదభిప్రాయం ఏర్పడింది ఇద్దరూ స్నేహితులయారు.

అరుణా వాళ్ల నాన్న ఓ మామూలు గుమాస్తా పిల్లలకి ఇవ్వగలిగే ఆస్తి ఏమీ లేదు కనక తనకు చేతనయినంతవరకూ వాళ్లని చదివించడానికే ఆయన నిశ్చయించుకున్నాడు. అరుణ చాల తెలివైనది. స్కాలర్‌షిప్‌తో చదివి బి. ఏ., ప్యాసయింది. ఎం. ఏ కి వెళ్లాలని ఆ అమ్మాయి కోరిక. తల్లితండ్రి అభ్యంతరం పెట్టలేదు. కాని, పరిస్థితులు అనుకోకుండా హఠాత్తుగా తలక్రిందులయాయి తిరిగుతున్న తండ్రి పక్షవాతంతో మంచం ఎక్కాడు. ఆయన అన్నిసంవత్సరాలూ చేసిన పనికి, యజమానులు దయతలచి కొంత డబ్బు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. నెల నెల వచ్చే ఆదాయం ఆగిపోయింది. తండ్రికి వైద్యం జరగాలి. ఇల్లు గడవాలి. చదువుకుంటున్న చెల్లెళ్లూ తమ్ముళ్లూ ఆలోచించింది







అంతస్తులు - అభిమానాలు

వున్నారు. కనీసం ఒక్క తమ్ముడైనా చేతికి అందే దాకా ఆ బాధ్యత అంతా తనదే అవి, అందరిలోకీ పెద్దదయిన అరుణ ఆ భారాన్ని తీసుకుంది. తను ఆ స్కూలు ఫోర్త్ స్టూడెంటు. అందువల్ల పరిస్థితులు అన్నీ చెప్పగానే వెంటనే వుద్యోగం వచ్చేలా చూసింది హెడ్‌మిస్ట్రెస్.

"నేను అనుకున్నది సాధించ లేకపోతే మనస్సు ఎలాగో వుంటుంది. ప్రైవేటుగానయినా సరే ఎమ్. ఏ., చదివి తీరతాను. అప్పుడు హాయిగా లెక్చ రర్‌గా వెళ్లిపోవచ్చు. మీరు కూడా చదవండి." అంది అరుణ ఓరోజు.

"నీకు ఉత్సాహమూ, అవకాశమూ వున్నాయి చదువుకో. నాకు చదువు మీద ఆసక్తి ఏనాడో చచ్చి పోయింది. చెప్పానుగా, వారు అలా ప్రోత్సహించి, దగ్గర కూర్చో పెట్టుకుని చెప్తే, నేను చదువుకో పోయినా ప్యాసయిపోయాను. ఇంక ఇప్పుడు చదివినా అర్థం చేసుకునే శక్తి లేదు. ఈ వున్నదాంతోనే తృప్తి పడతాను."

"నాకు వుత్సాహం వుందా? ఒక్కసారి మా యింటికి వచ్చి చూస్తే తెలుస్తుంది మీకు. అయినా ఏం చేస్తాం. పరిస్థితులకి తలవంచాలి. ఈ చదువు ధోరణికోనయినా వాటినన్నింటిని కాస్సేపు మరిచి పోడానికి ప్రయత్నించాలి. మీ అబ్బాయిని పెద్ద చదువు చదివించాలన్నా, అమ్మాయికి మంచి సం బంధం తీసుకురావాలన్నా డబ్బు కావాలి. ఈ జీతంలో మీరేం మిగల్చగలరు. ఇది తప్ప వెనక ఆధారం ఏమీ లేదని చెప్పారు. మీరు కష్టపడి చదివి పెద్ద ఉద్యోగం సంపాదించుకుంటేనే పిల్లలకేదైనా చేయగలుగు తారు. వాళ్ల కోసమయినా మీరు శ్రమపడి చదవాలి." అంటూ ఒప్పించింది.

స్కూల్లో పొద్దుటి నుంచి గొంతు చించుకుని అలిసిపోయి వచ్చేసరికి టీ, కాఫీ గ్లాసు అందించేది. పిల్లలతో కాస్సేపు సరదాగా కబుర్లు చెప్పటం, మళ్లీ వంట, టీలకి పాఠాలు చెప్పటం వీటితో అసలు చదువు కోడానికే టైము వుండేదికాదు ఇందిరకి. ఏ కాస్త యినా వ్యవధి దొరికితే పాత సంగతులు తలుచుకుని బాధపడటంతోనే సరిపోయేది. ఇందిర వాలకం కనిపెట్టిన అరుణ ఓ నాడు మళ్లీ హెచ్చరించింది.

"మీరిలా అంటే మొండిచెట్టుల్లా వుంటే లాభం లేదు. కాస్త గట్టి ప్రయత్నం చెయ్యాలి. పోనీ ఓ పని చేద్దాం. శలవు రోజులు, అదివారాలు నేను మీయింటి కి వస్తాను. కలిసి చదువుకుందాం. అనాళ చదివిన వాటి మీద నోట్సు ప్రిపేర్ చేసి తరువాత వారం కంపేర్ చేసుకుందాం. మీరు అశ్రద్ధ చేస్తే నేను వూరుకోను." అంది అరుణ కోపం అభినయిస్తూ.

స్వంత చెల్లెలి కంటె ఎక్కువ చనువు అయి పోయిన అరుణ కళ్లల్లోకి చూసి అభిమానంగా నవ్వింది ఇందిర.

ఇద్దరూ తెలివైన వాళ్లు కావటంచేత, ఒకరి మీద ఒకరికి నిజమైన అభిమానము, రెండువాళ్లు బాగుపడాలనే పట్టుదల వుండటం చేత అలా కలిసి చదువుకోడం వాళ్లకెంతో ఉపకరించింది.

* * *

కాలేజీలో ఓ లెక్చరర్ పోస్టు ఖాళీ వచ్చిందని తెలిసింది. కలిసి చదువుకున్న ఇద్దరికీ ఆ వుద్యోగం అవసరం వుంది. ఇద్దరూ అప్లై చేసినా ఒకరికే వస్తుంది. ఎంత స్నేహం వున్నా రానివాళ్ల మనస్సు నొచ్చుకోటం సహజం. అందుకే,

"అరుణా, నువ్వు అప్లై చెయ్యి. ఈసారేదైనా వేకెన్సీ వచ్చినప్పుడు నేను ప్రయత్నిస్తాను." అంది ఇందిర.

"ఒదేమిటి, మనిద్దరిలోనే ఎవరికో ఒకరికి వస్తుందన్న గ్యారంటీ ఏముంది. మరో మూడో వ్యక్తికి రావచ్చు. ఫరవాలేదు. ఎవరికి వచ్చినా రెండవ వాళ్లం బాధపడడం. ఇద్దరం ప్రయత్నిద్దాం. అప్పుడు దాన్ని ఇంకొకరు తన్నుకుపోయే ఛాన్సెస్ తక్కువ వుంటాయి." అంది అరుణ.

"నీకు తెలియదుగా మనం మానవ మాత్రులం.. ఎంత చదువూ సంస్కారమూ వున్నా ప్రతిమనిషి లోను అనేకరకాల అసూయా ద్వేషాలు పొంచి వుంటాయి. సమయం చూసుకుని అవి తల ఎత్తుతాయి. మనిద్దరి మధ్యా ఎలాంటి భేదాలు రావటం నా కిష్టంలేదు. లేకపోయినా నా పిల్లలింకా చిన్న వాళ్ళు. మీ వాళ్ళు అందరూ పెద్దచదువులకి అందు కుంటున్నారు. మీ కుటుంబం పెద్దది. ఈ వుద్యోగం నా కంటే నీకే ఎక్కువ అవసరం. అప్లై చెయ్యి. మా స్వర్ణ మామగారికి ఎవరైనా తెలుసునేమో కనుక్కుందాం. ఈసారి నేను అప్లై చేస్తాలే." అని బలవంతం చేసి పెట్టించింది.

అనఫీయల్‌గా స్వర్ణ ద్వారా సమాచారం అందు కున్న ఇందిర ఆర్డర్ రాకముందే అరుణా వాళ్ల యిల్లు వెతుక్కుంటూ వెళ్లి అభినందించింది.

"ఎన్నిసార్లు పిలిచినా ఎక్కడికీ రాని మీరు ఇలా హఠాత్తుగారావటం చూస్తూనే అనుకున్నాను, ఏదో విశేషం వుందని ఆయినా ఇందులో నా ప్రయోజ కత్వం ఏంలేదు. ఇది మీరు ధారాదత్తం చేసిన అదృష్టం." అంది అరుణ ఇందిర రెండు చేతులూ పట్టుకుని.

"అమ్మాయి ఎప్పుడూ మీ గురించే చెప్తుం టుంది. ఇంట్లో బాధలు నా ఏడవు పిటిలో గుండె చెదిరిపోయిన తను మీ కథ విని ఎంతో ధైర్యంగా బ్రతకటం నేర్చుకున్నానని అంటుంది." అంది అరుణ తల్లి.

"నాకు నిజంగా ఒక్కోసారి పిచ్చి ఎత్తిపోయే దనుకోండి మా గొడవలతో..." అరుణ మాట పూర్తి కాకుండానే, "నా ధైర్యాన్నే మెచ్చుకోవాలి. నన్ను కూర్చోపెట్టి చదివించింది నువ్వుకాదూ." అంది ఇందిర.

ఇందిరని లోపల గదిలోకి తీసుకువెళ్లి తండ్రిని పరిచయం చేసింది-అరుణ.

"మీ మేలు ఎప్పటికీ మరిచిపోలేమమ్మా." అన్నారు. ఆయన కుష్కించిపోయిన మొహంలోకి కొత్త కాంతి వచ్చింది.

"మీరు పెద్దవారు. అంతమాట అనకండి." అంది ఇందిర ఎలాగో అయిపోతూ.

"నిజమే. నా కూతురులాంటి దానివి. నిన్ను ఆశీర్వదిస్తున్నాను. భగవంతుడు నిన్నూ నీ పిల్లల్నీ చల్లగా చూస్తాడు." అన్నాడు.

అనిర్వచనీయమైన అనుభూతితో ఆయన కళ్ళు ఇందిర కళ్ళు కూడ చమర్చాయి.

కాసేపు కూర్చుని అందరి దగ్గర శలవు తీసుకుని ఇంటికి వచ్చేసింది ఇందిర.

అనుకోకుండానే తరువాత సంవత్సరం మరో అవకాశం వచ్చింది. ఆ లెక్చరర్ భర్తకి ఢిల్లీలో పెద్ద వుద్యోగం వచ్చి, ఆవిడ అతనితో వెళ్లిపోతూ ఇది రిజైన్ చేసింది.

స్వర్ణ మామగారు తనకి చేస్తున్న సహాయానికి నిండు మనస్సుతో మరోసారి కృతజ్ఞత తెలుపుకుంది ఇందిర.

"అసలు ఆవిడ వెళ్తుందని మేం ఎవరం అనుకో లేదు మొదట. మీ కోసమే వెళ్లినట్లుగా వుంది." అంది అరుణ సంబరపడుతూ.

జీవితం, వూహించిన కంటె, ఆశించిన కంటె సంతోషంగా తృప్తిగా గడిచిపోతోంది. ఈ వూరితో ఉద్యోగంలో చేరిన మొదటిరోజునే ఇందిరలో ఒక లాంటి ఆత్మస్థైర్యము కలిగి, ఇది నా వూరు. ఇది నా యిల్లు అనే భావం కలిగి తల్లితండ్రి అంతా పరాయి వారన్నట్లు అనిపించసాగింది. ఏ ఏడాదికో రెండేళ్లకో అక్కడికి వెళ్లి నా పరాయి చోటికి వెళ్లి నట్లు ముళ్ల మీద వున్నట్లు అనిపించి ఎప్పుడు వెళ్లిపోదామా అన్నట్లుండేది.

"ప్రతి శలవలకి వస్తానని చెప్పి బయలుదేరావు. రావడమే తగ్గించేశావు. వచ్చినప్పుడైనా రెండు నెలలు వుండకపోతే ఎలా. శలవలున్నా అలా తొందరపడతా వేం." అనేది కామేశ్వరమ్మగారు.

పిల్లలు కూడ అంతే. ఓ నాలుగురోజులు సరదాగా ఆడుకుని ఇంక, "మనింటి కెప్పుడు వెళ్లిపోదాం, ఎప్పుడు వెళ్లిపోదాం." అని మొదలుపెట్టేవారు.

"మన యిల్లు. ఎలాగయితేనేం సంపాదించారు. ఆ రెండు గదులు అద్దెకొంపని విడిచి వుండలేనట్లు, దాని కోసం మొహం వాచిపోయినట్లు పరుగులు పెడు తున్నారు. శుభ్రమైన యిల్లు కట్టుకుంటే అసలు నేం కనిపించమేమో." అన్నాడు ఓసారి చంద్రం హాస్యం. అవహేళనమిళాయించి.

"రెండుగదులయినా మా యిల్లే ఎంతో బాగుం టుంది. ఈ వూరేం బాగుందని. ఉడకపోసి చచ్చిపో తున్నా పెట్టుకోడానికి ఫాను లేదు. హాయిగా నీళ్ళు పోసుకుందామంటే కుళాయిలులేవు." అన్నాడు గిరి.

"మీరు మళ్లీ వచ్చేసరికి మా వూరికి కూడ కరెంటూ, కుళాయిలూ వస్తాయిలేరా." అంది కామేశ్వరమ్మగారు మనవడి ఖబుర్లకి మురిసిపోతూ.

"అలాగయితే అప్పుడు చాల రోజులుంటాలే." అని సమాధానం చెప్పాడు మనవడు.

"మన్వేంవుండి ఉద్ధరించక్కరేదు. వో ఇరవై రోజులలో కృష్ణుడు వస్తాడు. నాడిక్కడేవుండి చదువుకుంటాడు చక్కగా." అన్నాడు సూర్యం.

రెండు మైళ్ళ దూరంలో వున్న స్కూలుకి రోజూ— వెళ్ళిరావటం కష్టం అవుతోందని, వాడిని అక్కడే వుంచుకుని చదువు చెప్పిస్తే బాగుంటుం దని వ్రాసింది సావిత్రి. నిరభ్యంతరంగా పంపించ మని సమాధానం వ్రాశారు వైకుంఠంగారు. ఆ విషయమే చెప్పాడు సూర్యం.

"ఉండనీ. మధ్యనాకేం." అని అక్కడ్నించి వెళ్ళిపోయాడు గిరి.

అన్నగారి మాటలకి చిత్రంగా నవ్వుకుంది ఇందిర.

"పైనాళ్ళ అందరి బాధ్యత మాకు తీరిపో యింది. అందరిలోకి చిన్నవాడని కాస్త ముద్దు చేస్తే వాడు మరీ లొంగకుండా గాలికి తిరుగు తున్నాడు. ప్రతిక్లాసు మూడేసి సారు ఫేలవు తూంటే హాస్టల్‌లోపెట్టి కాలేజీలో చదివించే శక్తి కూడ లేదు నాకిప్పుడు. వీడిని దగ్గర పెట్టు కుని కాస్త దారిలోకి తీసుకురా." అన్నారు వైకుంఠం గారు వోసారి ఇందిరతో.


సరేనని వెంటపెట్టుకు వచ్చింది. కొత్తవూరు, స్నేహితు లెవరూ వుండరు. ఇంట్లోనే వుండి బుద్ధిగా చదువుకుంటాడు అనుకుంది. కాని చిత్ర ముగా నాలుగు రోజులు గడిచేసరికి, ఇన్ని సంవత్స రాల నించి వుంటున్న గిరిని మించిన స్నేహితులని పోగేసుకుని మహాపట్నం అంతా హాయిగా తిరిగే యటం మొదలు పెట్టాడు. వాడి అల్లరి వేషాలు, వేళాపాళా లేకుండా ఇంటికి రావటం, గట్టిగా కేకలేస్తే తననే ఎదిరించటం వీటితో బెదిరిపోయి, ఇన్నాళ్లనించీ కష్టపడి సంపాదించుకున్న మంచి పేరు వీడి ధర్మమా అని పోగొట్టుకోవలసి వస్తుం దేమోననే భయంతో, ఇంక నావల్ల కాదు, వెళ్ళి పొమ్మని చెప్పేసింది ఇందిర వో రోజు.

"నేను వెళ్లను. ఏం చేస్తావ్." అంటాడేమోనని భయపడింది కాని, వాడు ఏకళనున్నాడో,

"నువ్వు చెప్పేదేమిటి, నేనే పోదామను కుంటు న్నాను." అని వో సాయంత్రం రైలు ఎక్కేశాడు.


"శనివిరగడ అయింది." అని హాయిగా వూపిరి పీల్చుకుంది. కాని వాడు వెళ్ళి అక్కడ ఏంచెప్పాడో, ఖర్చు ఎక్కువయి పోతుందనే భయంతో ఇందిర వాడిని పంపించేసిందనే అర్థం వచ్చేలా అన్నగారు వ్రాసిన ఉత్తరం మళ్లీ ఆమె మనస్సు నొచ్చుకునేలా చేసింది.

(సశేషం)



తేక గుర్తింపు

పాలడుగు వెంకటేశ్వరరావు



"ఏరా పుల్లయ్యా! ఎప్పుడొచ్చావు? మీఅమ్మెలా వుంది?" కామందుల ఇంటి ప్రక్కన కూర్చుని కన్నీరు కారుస్తున్న పాలేరు పుల్లయ్యను, ప్రక్కింటి పేరమ్మ పలకరించారు. ఆవిడను చూస్తూనే—

"ఇంకెక్కడమ్మ, అమ్మగారో—మా యమ్మను మట్టిలో కలిపొచ్చేస్తాను" అంటూ భోరున ఏడ్చాడు.

"ఊరుకోరా. ఊరుకో. అంతా ఏదో నాటికి అక్కడికి పోవలసిన వాళ్ళమే. కాస్త యెనకాముందూ అంతే!" ఓదార్చింది పేరమ్మగారు.

పుల్లయ్యకు ఏడుపు ఆగలేదు. గట్టిగా ఏడుస్తుంటే, అది విని తన కామందురాలు వెంకాయమ్మ గారితో సహా ఇరుగుపొరుగు కూడ పోగయ్యారు.

పుల్లయ్యను చూడగానే వెంకాయమ్మగారు కంగారుగా దగ్గర కెళ్ళి—

"అదేంటి? ఏడుస్తున్నాడే? వీళ్ళమ్మెలా గుందంట? ఎప్పుడొచ్చాడప్పా?" తోటికోడలు పేరమ్మ గార్ని అడిగింది. కామందురాలు గారి మాటలు విన్న పుల్లయ్య ఇంకా పెద్దగా ఏడ్చాడు.

"చచ్చిపోయిందంట. పాపం!"

"ఆ. పాపం. వూరుకోరా పుల్లయ్యా! వూరుకో. ఎంత ఏడిస్తే మాత్రం చచ్చింది తిరిగొస్తాదా యేమన్నానా? ఏవకు. చూసావా అప్పా, ఎలా చిక్కిపోయాడో! వెళ్ళి నెలైంది. ఎలాగున్నాడో, ఏమైపోయాడో అని మేం కంగారు పడుతున్నాము."

"ఎప్పుడొచ్చాడు?" పుల్లయ్యను ఓదారుస్తూనే అడిగింది.

"ఏమోనే! నేనిలా వచ్చేసరికి ఇక్కడ కూకునేడుస్తున్నాడు."

"పుల్లయ్యా! లెగిసిరా అన్నం తిందుగాని, ఎప్పుడు తిన్నావో యేమో" అంది కామందురాలు.

"పెద్దమ్మగారూ మాయమ్మ..." ముఖానికి గుడ్డ కప్పుకుని గోడకు చేరబడి మళ్ళా గొల్లుమన్నాడు. పిల్లల్ని కన్న కామందురాలి కడుపులో దెబ్బపెట్టి కలిపినట్లు కనుకొనల్లో నీరు తిరిగాయి.

"పోనీలేరా! వయసుదిగానా—ముసలి పండు. దాని కోసం ఇంత యిద్దై పోతావెందుకు? లెగు అన్నం పెడతాను." కళ్ళు ఒత్తుకుంటు అంది వెంకాయమ్మ గారు.

అంతా తలో ఓదార్పు పలికి పుల్లయ్యను ఓదార్చారు.

కామందురాలు అన్నం మూకుడులో పెట్టి దగ్గర కూర్చుంది. నెల నుండి ఏం తిన్నాడో ఏమో—కడుపు తీరా తింటున్నాడు.

"పెద్దమ్మగారూ! సిన్నమ్మగారేరి?" తింటూనే అడిగాడు వెంకాయమ్మగారి కోడలు గౌరి గురించి.

గౌరి వెంకాయమ్మగారి ఏకైక పుత్రుడు వెంకట్రావు భార్య. ఆమెను చిన్నమ్మగారని పిలుస్తాడు పుల్లయ్య.

"ఇంట్లో వుందిరా పురుడొచ్చింది."

"పురుడొచ్చిందాండి! ఏం పిల్లండమ్మగారూ!?" తింటం మానేసి ఆనందపడిపోతూ అడిగాడు.

"ఆడపిల్ల. నీకింకా తెలీదా?"

"తెలవదండి. సిన్నమ్మగారూ, పాపమ్మగారూ బాగన్నారాండి?"

"ఆ. బాగున్నారు. ఇంకొంచెం అన్నం వడ్డించనా?"

"ఒద్దండి. మజ్జిగెయ్యండి."

కామందురాలు మజ్జిగ పోస్తూంటే—

"పాపమ్మగారి దెవరి పోలికండి! సిన్నమ్మగారిదా? సిన్నయ్య గారిదాండి?"

"వాళ్ళ దెవరిదీకాదు. నాది" మురిసిపోతూ అంది.

"నాకు సూపించ రంటండి?" ఆశగ కామందురాలి ముఖంలోకి చూసాడు.

"చూపిస్తాను. తినేసిరా" అని పాత్రలు తీసుకుని లోనకు వెళ్ళింది.

"పుల్లయ్య రెండు జాగ్రుల్లో అన్నమంతా జార్రేసి, మూకుడు కడిగి సాల్లో పెట్టి పెరటి వేపుకు ప్రత్యక్షమయ్యాడు. పెరట్లో జామిచెట్టు క్రింద కూర్చుని ప్రొద్దుటి ఎండలో తల వార్చుకుంటున్న గౌరిని చూసి పరమ సంతోషంతో పలకరించాడు. "సిన్నమ్మగారూ!" అని. గౌరి వెనక్కి తిరిగి చూచి—

"ఎప్పుడొచ్చావురా? పాపం, మీ అమ్మ చచ్చిపోయినందుకు బెంగ పెట్టుకునా అలా చిక్కిపోయావు?" కరుణ ఉట్టిపడేటట్లు అంది గౌరి.

"అంతా నా రాత సిన్నమ్మగారూ! నేను ఎళ్ళిన మూడురోజులకు సచ్చిపోయింది" పుల్లయ్య మాట పూర్తి గాకుండానే, పాపను పొత్తిళ్ళలో పెట్టి తీసికొస్తూ—

"అది కాదురా మీ అమ్మ, ఇదిగో" అంది, కామందురాలు. ఆ మాటకు పుల్లయ్య ఉలిక్కిపడ్డాడు. కామందురాలి చేతుల్లోని పాపను చూస్తుంటే వాడి కళ్ళు అశ్రుపూరితా లయ్యాయి ఆనందంతో.

"పెద్దమ్మగారూ! పాపమ్మగా రెప్పుడు పుట్టారండి?" కళ్ళు ఒత్తుకుంటు అడిగాడు.

"నువ్వెళ్ళిన మూడోరోజున—ఆదివారం."

"ఆ రోజునే మా అమ్మపోయింది."

"అ. అక్కడ చచ్చిపోయి, ఇక్కడ పుట్టిందిరా మీ అమ్మ!" నవ్వుతూ మనుమరాల్ని ముద్దుపెట్టు కుంటు అంది కామందురాలు. నాయనమ్మ ముద్దుకు తట్టుకోలేక "కేర్" మంది పాప.

"అయ్యో! ఏడుస్తున్నారండీ" కంగారు పడ్డాడు పుల్లయ్య.

"కొంచెం పాలియ్యమ్మా, గౌరీ!" అంటు పాపను గౌరికి అందించింది.

"అమ్మగారూ! సినబాబు గారెక్కడి కెళ్లారు?"

"పొలం వెళ్లారు. పెదబాబుగారు నీ గురించి కలవరిం చేస్తున్నారు. కర్రి ఆవు నువ్వెళ్ళినప్పట్నుంచీ పాలివ్వటం మానేసింది. గేది తన్నేస్తుంది. రంగడు సుబ్బణ్ని గడ్డేస్తుంటే పొడి చేసింది. పాపం వాడు. ఆ పోటుతో రెండురోజులు లెగలేదు. పెయ్యదూడ బెంగెట్టుకున్నట్టుంది. చిక్కిపోయింది. వెళ్ళి కాస్త ఆ దూడల్ని చూడు" వాడు వెళ్ళినప్పటి నుండీ దూడ లేవిధంగా అయ్యింది చెప్పింది కామందురాలు.

"నాకు బాగా అలవాటైపోయాయండి. నాగ డొత్తున్నాడాండి?" వారి చిన్నపాలేరు గురించి అడిగాడు.

"ఆ చవట వచ్చినా ఒకటే రాకపోయినా ఒకటే. పాల బాగు చేస్తున్నట్లున్నాడు, వెళ్ళి చూడు."

పుల్లయ్య గౌరి ఒళ్లో వున్న పాపను ఒకసారి చూచి సంతోషంగా వెళ్ళిపోయాడు.

పుల్లయ్య రామయ్యగారి పెద్దపాలేరు. సుమారు ముప్పైఅయిదు సంవత్సరాలుంటాయి. పొట్టి మనిషి. సొట్టముక్కు, తుట్ట పెదవులు, చీకిరి కళ్లు. అష్టవంకర్లూ వాడిలోనే వున్నాయి. ఒక్క తల్లి తప్ప 'నా' అనే వారెవరూలేరు. సర్కారు పుంతలో మూడాకుల గుడిసెలో వుంటున్న తల్లిని మట్టిచేసి, ఆ పాకను దాని ఖర్మానికి దాన్ని వదిలేసి చేతులు దులుపుకుని, ఆ వూరికే తనకూ శాశ్వతంగా సంబంధం తెంపుకుని వచ్చేశాడ. ఇక వాడి జీవితం రామయ్యగారి పంచనే గడిపెయ్యాలని వాడి నిశ్చయం.

వాడు రామయ్య గారింటికి పాలేరు తనం వచ్చి నప్పటి నుండి మంచి లాభాలు కలిగాయని వారి నమ్మకం. వాడ వచ్చేటప్పటికి నాలుగెకరాల భూమి, ఇంకో నాలుగెకరాల కౌవులుదీ—ఒక ఆవు, ఒక గేదె, ఒక గిత్తల జత వుండేవి. వాడు వచ్చిన ఎదు సంవత్సరాల్లోను నాలుగెకరాలల్లా పుట్టినేలై, పొలనిండా పశువులు, ముగ్గురు పాలేర్లు ఇంకా భూమి కొనాలనే ప్రయత్నాలు. అందుకే వాడంటే అందరికీ అంతులేని అభిమానం.

వాడు ఏ పని చేసినా తన సొంత పనిలానే చేస్తాడు. కామందుల ఇంట్లో వాడికి ఏ లోటూ లేదు. 'తొరలో ఎవత్తెనన్నా చూచి పీడిక్కట్టు బెట్టెయ్యా'లంటుంటారు రామయ్యగారు. వెంకటావు ఒక్కడే సంతానం రామయ్యగార్కి. అతనికి పుల్లయ్యంటే చాల ఇష్టం. వెంకటావు బి. ఎ. వరకు చదివి పట్టభద్రుడు గాకపోయినా, ఉద్యోగం చేస్తూ ఒకరి చేతి క్రింద సబార్డినేట్‌గా వుండటం అతనికి ఇష్టం లేక నవీన సాంద్ర వ్యవసాయ పద్ధతులతో వ్యవసాయం చేస్తూ తండ్రికి అండగ నిల్చి మంచి లాభాలు తీస్తున్నాడు. వారికి నాగన్న అనే పన్నెండేళ్ల కుర్రాడు కూడ పాలేరు తనం వున్నాడు. పుల్లయ్య, సుబ్బన్న పొలం పనులు చూస్తుంటే, నాగడి పశువుల్ని మేపు తాడు.

ఒకరోజు ఆన కోకుండ పుల్లయ్యక కబురొచ్చింది. తల్లికి ప్రమాదంగా వుందని. కంటికి కడివెడు నీళ్ళతో కామందురాలికి చెప్పాడు తల్లి గురించి. ఆవిడ రామయ్యగారితో చెప్పింది. రామయ్యగారు ఓ పాతిక రూపాయిలిచ్చి, తల్లికి వంచి మందు తీయించి తొరగ బాగు చేయించి పదిరోజుల్లో తిరిగొచ్చెయ్యమనీ, ఇంకా డబ్బు కావలిస్తే కబురు చేయమనీ చెప్పి పంపాడు.

పుల్లయ్య వెళ్ళిన తర్వాత అక్కడేం జరిగిందో ఎవరికీ తెలీదు. ఇంకా వస్తాడని చూస్తుంటే నెల తిరిగిపోయింది. ఏమైపోయాడో అని కంగారు పడ్డారు రామయ్యగారు. ఎంతకీ రాకపోయేసరికి నాలుగైదు రోజుల్లో ఎవర్నన్నా పుల్లయ్య వూరికి పంపాలను కుంటున్నారు. అంతలోనే వచ్చేశాడు.

ఒక్కనెలలేడు పుల్లయ్య వారింట్లో. ఆ ఇంట్లో ఎంతో మార్పొచ్చినట్లనిపించింది వాడికి. గౌరి ప్రసవించింది. కర్రి ఆవుతో సహా పశువులన్నీ చిక్కిపోయినట్లు కనిపించాయి వాడికి. వూరే ఏదో మారినట్లనిపించిందీ నెలలోనూ.

సాల్లో కెళ్ళి పశువుల్ని చూసుకున్నాడు. సరిగ్గా మేపలేదని నాగన్ని తిట్టాడు. ప్రతి పశువు దగ్గరకు వెళ్ళి ఆప్యాయంగా చెయ్యేసి తాకాడు. కోడెదూడ మోరెత్తుకుని వీపు కురిగితే ఒక్కటి చరిచి గంగడోలు గోకాడు. వెనక నుండి కర్రావు గడ్డి నాకింది. పెయ్యదూడ చూచి "అంబా" అని అరిచింది. పెద్దగేదె తల ఆడిస్తూ చెవ్వులు తప తపా కొట్టింది. వాడి మాట విని గిత్తలు, ఎడ్లు అలవలో తినే తిండి మానేసి చెవ్వులు రిక్కించి మోరలెత్తి చూసాయి. అన్నిటిని చూసి మళ్ళా కాస్త కాస్త గడ్డేసి పాల అరుగు మీద కూర్చుని చుట్ట వెలిగించుకోబోతున్న పుల్లయ్యకు ఇంట్లో నుంచి పాప ఏడుపు సన్నగ వినిపించింది. నోట్లో పెట్టుకున్న చుట్ట, చేతులోని పుల్ల అగ్గిపెట్టి అలాగే వుండిపోయాయి. తన్మయత్వంలో పాప ఏడుపు వింటున్న వాడికి కామందురాలన్న మాటలు గుర్తుకొచ్చాయి. "అదికాదురా నీయమ్మ—అక్కడ చచ్చిపోయి ఇక్కడ పుట్టింది.. ఇదిగో!" పుల్లయ్య ముఖంలో ఆనందం చిందులు వేసింది.

అవును. వాడు వెళ్ళిన తర్వాత తల్లి రెండురోజుల వరకు స్పృహలేకుండా వుంది. ఒక వైద్యుణ్ణి పిలిచి ఇరవై రూపాయలిచ్చి మందు తీయించాడు. మూడోరోజు కళ్ళు తెరచి తన ముద్దుల కొడుకుని చూచుకుంది. ఆ కుక్కి మంచంలో తన ప్రక్కన కూర్చోబెట్టుకుని ప్రేమగ వాడి ఒళ్ళంత నిమిరింది. "అమ్మా! అమ్మా!!" అని పలకరించాడు ఆనందంతో, "ఊఁ" అంది అతికష్టంగ. ఆ ముసలి తల్లి ఎండిన కళ్ళ నుండి ఎక్కడివో రెండు కన్నీటి బొట్లు బలవంతంగా బైటికొచ్చాయి! అవి ఆనందాశ్రువులుగానేమో నాకర్థం గాదు. కాకిపిల్ల కాకికి ముద్దు అన్నట్లు— వికృత రూపుడు పుల్లయ్య ఆ తల్లికి ఎంతో ముద్దు. చెప్పలేనంత ప్రేమ. ఈని పుల్లల్లా తేలిపోయే చేతులతో వాడ్ని హృదయానికి హత్తుకుంది. ఎండిపోయిన పెదాలతో వాడి బుగ్గల మీద ఎన్నోముద్దులు పెట్టుకుని—

"బా—బా—! పు ల్లి—" పూర్తిగా అనలేకపోయింది.

"ఏందమ్మా" ముఖంలో ముఖం పెట్టి అడిగాడు.

ఆరిపోయే ముందు అధిక కాంతితో వెలుగుతూంది దీపం.

నిశ్చలంగా వాడి ముఖంలోకే చూస్తూ ఆ ముసలి గాజు కళ్ళు శాశ్వతంగా మూసుకుపోయాయి.

అదే రోజున ఇక్కడ గౌరి ప్రసవించింది. ఆడపిల్ల పుట్టింది. తన తల్లే ఈ పిల్ల రూపంలో ఎందుకు పుట్టగూడదు? కామందురాలు గారన్నట్లు తనను విడలేక అక్కడ చచ్చిపోయిన అమ్మ ఇక్కడ తన చిన కామందురాలుగారి కడుపున పుట్టిందేమో! ఎందుకు పుట్టగూడదు? చచ్చి నీ కడుపున పుడతా నంటారుగా ముసలోళ్ళు—

ఏంటేంటో ఆలోచించుకుంటున్న పుల్లయ్య నోట్లో చుట్ట ఎప్పుడు జారి కింద పడిపోయిందో వాడికి తెలీదు. అమ్మ జ్ఞాపకం వస్తే కళ్ళు చెమ్మగిల్లాయ్. అంతలో నాగడొచ్చి "ఒరే పుల్లయ్యా!" అని పిలిచాడు. ఆ పిలుపుతో ఉలిక్కిపడి అగ్గిపుల్ల గీచి నోటి దగ్గర పెట్టుకుంటుంటే "చుట్ట లేకుండ పెదాలంటించుకుంటూ వేం(టా?" అని వెగటబిరి నవ్వాడు నాగడు.

పుల్లయ్య సిగ్గుపడిపోయాడు. క్రిందపడ్డ చుట్ట తీసుకుంటు—"అరి దీని తస్సాదియ్యా! కిందడి పోనాదిరా" అంటూ సొల్లుతో నగం తడిసి పోయిన దాన్నే మళ్ళా నోట్లో పెట్టుకుని అంటించుకుని గబగబా నాలుగ్గువ్వులు లాగి "నాగన్నా! నువ్వు తొరగా దూడల్ని బాడవలోకి తోలుకుపో, నేను కొత్తపంపులో కెళ్తున్నాను. యెదవ సరిగ్గ మేపకుండ అటినన్నిటి పాడుసేసావు." అంటు కర్ర చేతపట్టుకుని లేచాడు.

"సెల్లెహె! నాకంటే మేపేవోడెవడో" అంటు కర్ర సహాయంతో కోతిలా ఎగిరి దూకాడు దూడల మధ్యకు నాగడు. తుండు గుడ్డ దులుపుకుని భుజాన వేసుకుని సణుక్కుంటు సాగిపోయాడు పుల్లయ్య.

* * *

పుల్లయ్య ప్రాణం పాప మీద నిల్పుకున్నాడు. పాపను చూస్తుంటే వాడికి ఏదో చెప్పలేని సంతోషం. అమెను చూస్తూ తనను తానే మర్చిపోతాడు. ముచ్చటగా మూడునెలలు గడిపిన తర్వాత నుండి మొదలుపెట్టాడు పాపను ఎత్తుకోటం. తీరిక దొరికి నప్పుడల్లా పాపను ఎత్తుకుని ఆడించటం, వాడు ఆడటం, పాటలు పాడి నిద్రపుచ్చటం. పాప ఏడ్చిందంటే వాడి ప్రాణం గిలగిల లాడిపోతాది. ఏ పని చేస్తున్నా పాప ఏడ్పు విన్నాడంటే అది ఎంత ముఖ్యమైన పనైనా మానేసి నాగస్వరం విన్న నాగుపాములా పరుగున వెళ్లి ఎత్తుకుని పాటలు పాడి క్షణంలో వూరుకోబెట్టాడు. వాడి గార్ధభగానంలో ఏం మాధుర్యముందో గాని పాప కూడ వాడి మాటవిన్నా, పాట విన్నా ఏడుపు మాని ఆలకిస్తుంది. కిలకిల నవ్వి ఆడుకుంటుంది.

ఒకనాటి అర్ధరాత్రి పాప గట్టిగ ఏడుస్తూంది. లేగదూడ అరిచిన అరుపుతో సాల్లో నిద్రపోతున్న పుల్లయ్యకు మెలకు వొచ్చింది. పరుగున వెళ్లాడు.

ఎవరూ లేపిన అలికిడి లేదు. అంతా గాఢనిద్రలో వున్నారు.

"సిన్నమ్మగారూ! సిన్నమ్మగారూ!! పాపమ్మగా రేడుత్తున్నారండి" తలుపు తట్టాడు. అయినా లేవ లేదు. పాప ఇంకా గట్టిగ ఏడుస్తుంది.

"సిన్నమ్మగారూ! సిన్నమ్మగారూ!" అని పిలుస్తూ తలుపు గట్టిగ బాదాడు. కొంతసేపటికి వెంకట్రావు "ఏంట్రా?" అన్నాడు లోనుండే.

"పాపమ్మగా రేడుత్తున్నారండి, సిన్నమ్మగార్ని లేపండి—" అన్నాడు.

"అర్ధరాత్రప్పుడు నువ్వొచ్చి చిన్నమ్మగార్ని లేపి చెప్పాలా? వెళ్ళవతలకు" చాలా కటువుగ అన్నాడు వెంకట్రావు.

పుల్లయకు ప్రాణం చివుక్కుమంది. అవమానంతో మనసు కృంగిపోయింది. కళ్ళంట నీళ్ళు తిరిగాయి. పాప ఏడుపు వింటుంటే మనసు విలవిలలాడుతుంది. పాకలోకి పోయి పడుకుని గట్టిగ చెవులు మూసుకున్నాడు. పాప తెల్లవార్లూ ఏడుస్తూనే వుంది. వాడికా రాత్రి నిద్రే రాలేదు.

కాలచక్రంలో పన్నెండు నెలలు తిరిగిపోయాయి. పాపకు సంవత్సరం నిండింది. బుల్లిబుల్లి అడుగులు వేస్తూ, మెల్లమెల్లగ మాటలు చెప్పుతూంది. పుల్లయ్యకు పాప తప్ప ఈ లోకంలో మరోటి కనిపించటం లేదు. మూడో నెల నిండినప్పటి నుండే తన చేతులతో నలిపేస్తున్నాడు. పాప తన కామందుల బిడ్డ కాదనీ, తన తల్లే మళ్ళా పుట్టిందనీ వాడి నమ్మకం. "అమ్మా!" అని నోరారా పిల్చుకుంటాడు. అందరితోను, ఆఖరికి రామయ్యగారితోను, వెంకట్రావుతోను "మాయమ్మే మళ్ళా నాకోసం మీ ఇంటిలో పుట్టింద"నే వాడు. వాడి వెర్రి మాటలకు నవ్వుకునే

పాపాయమ్మ మళ్ళా పుట్టింది

వారు. పాపకు రామయ్యగారి పేరు కలసి వచ్చేటట్లు "రమణి" అని నామకరణం చేస్తే, పుల్లయ్య తన తల్లి పేరు "సుబ్బమ్మ"ను "సుబ్బాయమ్మ"గ మార్చి పాపను పిల్చుకుని పరమ సంతోషపడిపోతుంటాడు. రమణి కూడ వాడి దగ్గర వున్నంతగ తల్లిదండ్రుల వద్ద, తాత నాయనమ్మల వద్ద కూడ వుండదు. వాడెక్కడికి వెళ్ళిన ఆమెను భుజాన వేసుకునిపోతాడు. దూరంగ తీసుకు వెళ్ళొద్దని ఎంతమంది చెప్పినా వినడు. వాడు క్షణం కనపడకపోతే కలవరించేస్తుంది. అంత యిదిగ అలవాటు చేసుకున్నాడు తన దగ్గర.

అమ్మలక్కలు పుల్లయ్యను కొడుకు అని పిలవటం నేర్పారు రమణికి. ఎవరైన సరదాకు "అమ్మా! పుల్లయ్య నీకేమవుతాడే?" అని అడిగితే, వెంటనే "కొడుకు" అని ముద్దుగ అంటుంది. ఆమాట విన్న పుల్లయ్య వొళ్ళు మరచిపోతాడు. పుల్లయ్య అని పిలువటానికి "పుల్ల" అంటుంది. ఆ ముద్దు మాటలన్నీ విని పుల్లయ్య మురిసిపోతూ "నాయమ్మే!! నాయమ్మే!!" అంటు ఎత్తుకుని ఎగిరి గంతులేస్తాడు.

అలవాటు ప్రకారం ఒకరోజున పాపను తీసుకుని ఇంటికి దగ్గర్లో వున్న పొలం తీసికెళ్ళి, పాల దగ్గర దించి ఏదో పని చేసుకుంటున్నాడు. రమణి కొబ్బరి పుచ్చులు ఏరుకుని ఆడుకుంటుంది. ఆడుకుంటు కెవ్వుమని ఏడవటం మొదలెట్టింది. పరుగున వెళ్ళి చూసాడు. కాలు పట్టుకుని రక్తం కారేటట్లు కరిచింది కండచీమ. వాడికి ఏడుపే వచ్చింది. పాపనెత్తుకుని తన కోపం కొద్దీ ఆ చీమను కాలితో గట్టిగ రాచి నలి చేసాడు. ఎన్ని చేసినా రమణి ఏడుపు

మానలేదు. రామయ్యగారు వచ్చి తిట్టారు. వెంకట్రావు కస్సుబుస్సు మన్నాడు. ఏడుస్తున్న పిల్లను భయపడుతునే ఇంటికి తీసికెళ్ళాడు.

అత్తాకోడళ్ళు కోప్పడ్డారు. అందరి ముందు నేరస్థుడిలా నిలబడ్డాడు పుల్లయ్య. "పాముగాని కరిచిందేమో చూడండి" అన్నారమ్మలక్కలు. చీమే కుట్టింది బాబో అని ప్రమాణకంచేసి మొర పెట్టుకున్నా ఎవర వినలేదు. ఆరోజు మొదలు పాపను పొలం తీసికెళ్ళటం రద్దుచేసారు.


ఎంతో కాలం తర్వాత మళ్ళా చూచినట్లు పొలాన్నుండి వస్తూనే, చెమటవల్ల ఉప్పుతేరిన ఆ ఒంటితోనే ఎత్తేసుకుంటాడు రమణిని. చుట్ట కాల్చిన ఆ కంపు నోటితోనే ఎన్నో ముద్దులు పెట్టుకుంటాడు. వాడి సర్దాతీరి తిరిగి ఇంట్లోకి పంపిన తర్వాత స్నానం చేయిస్తేనేగాని, పాపకు అంటుకున్న వాడి చెమట, చుట్ట కంపులు ఎవరూ భరించలేరు. అయినా వాడి పిచ్చిప్రేమను కాదని, పాపను ముట్టుకోవద్దని ఇంట్లో ఎవ్వరూ చెప్పలేకపోయేవారు. ఒకవేళ చెప్పినా వారి మాటకు విలువ ఉండదు. వాడ్ని చూస్తూనే రమణి ఎంతమంది అడ్డు చేసిన ఆగకుండ చేతులు చాచుకు వెళ్ళి చంక ఎక్కేస్తుంది. అది కనిపెట్టిన పుల్లయ్య కాస్త సుభ్రంగ వుండటానికి ప్రయత్నిస్తుంటాడు. రోజూ స్నానం చేస్తాడు ఆ రాగి జుట్టుకు నూనె రాస్తాడు. నెలల తరబడి కూడ మార్చని ఆనిక్కరూ, బనీనూ వారంవారం మార్చేస్తున్నాడు. ఈ మార్పంత పాపను ఎత్తుకోటం కోసం.

ఒకరోజు సాయంత్రం నాల్గ్గంటలకు పాప కనపడటం లేదని గొడవచేశారు. వూరంతా వెతికారు. పుల్లయ్య కూడా తీసి కెళ్ళాడనుకోటానికి వాడు తెల్లవారు జామునే లేచి మెరక పొలాన్ని కలుపు, తీయించటానికి వెళ్ళిపోయాడు. పదిగంటలకు వెంకట్రావు సైకిలు మీద వాడికి భోజనం పట్టుకెళ్ళాడు. రామయ్యగారు కోర్టు పని మీద తాలూకా ఆఫీసుకు వెళ్ళారు.

రమణి కనబడకపోయేసరికి అత్తాకోడళ్ళకు సగం ప్రాణాలు పోయాయి. చుట్టుప్రక్కల చెట్లు పుట్లు, నూతులు గోతులు, బావులు కాలవలు వెతికారు. కనిపించలేదు. వెంటనే వెంకట్రావుకి కబురు చేసారు. ఆ కబురు విన్న పుల్లయ్యకు ఒక్కసారిగా గుండె ఆగినట్లైంది. పంటచేలో నుండే పరుగు పెట్టాడు ఇంటికి. నిమిషాల మీద ఇల్లు చేరుకున్న వెంకట్రావు ఇంట్లో వాళ్ళ అజాగ్రత్తకు కోప్పడి తనూ వెతకటం మొదలెట్టాడు. అర్ధగంటలో పుల్లయ్య చేరుకున్నాడు. కామందురాళ్ళు ఇద్దరూ గోలపెట్టి ఏడుస్తున్నారు. వాడికీ దుఃఖం ఆగింది కాదు.

కళ్ళనీళ్ళు తిరిగే పుల్లయ్యకు ఏదో గుర్తుకొచ్చి, పాపను వాడి కూడ తరుచుగ తీసికెళ్ళే దగ్గర తోటలోకి పరుగుపెట్టాడు. తోటలోకి అడుగుపెడుతూనే "పాపమ్మగారూ! అమ్మా! ఓ పాపమ్మగారూ!" అని పిలుస్తూ పాల దగ్గరకు వెళ్ళాడు.

పాల్లో గడ్డిలో నిశ్చలంగ పడి వుంది పాప. చూచి ఉలిక్కిపడ్డాడు. ఒళ్ళు కంపించింది. కళ్ళు బైర్లు. గ్రమ్మాయ్. ఏంటో భయం—భూమి తలక్రిందు లౌతున్నట్లనిపించింది. కాళ్ళు తేలిపోతున్నాయి



"మా వంటచెరకు ఖర్చు తగ్గింది మీకు తెలుసా! లీకోకి కృతజ్ఞతలు"



FDS NLC 713 TCA

మాయమ్మ మళ్లా పుట్టింది

పాప ఇకలేదు వాడికి అన్న ఆలోచనతో "పాపమ్మగారూ!—నాయమ్మా"—కళ్ళు మూసుకుని భోరున ఏడుస్తూ నిలువలేక పడిపోయాడు. పాప ఒంటిమీద వస్తువుల కోసం ఎవరో ఇంత దారుణానికి ఒడిగట్టి వుంటారు. ఆ తల్లిపోతే ఈ తల్లి వుందనుకున్నాడు. ఈ తల్లి కూడ పోతే ఇక ఏ తల్లిని చూసి మురిసిపోతాడు. పాపలేంది తను బ్రతికేం చచ్చేం—అనుకుంటు ఏడుస్తున్నాడు.

"పుల్లా! పుల్లా!!" రమణి మెల్లగ లేచి వచ్చి వాడ్ని పట్టుకుంది. ఆ పిలుపుకి, ఆ స్పర్శకి ఉలిక్కిపడ్డాడు. తేరిపారి నిజమా, కలా అన్నట్లు చూసాడు.

"పుల్లా! ఏలుతున్నాయే అమ్మ కొట్టిందా?"

తన ఇంద్రియాలనే నమ్మలేకపోయాడు వాడు. అంతులేని ఆనందంతో లేచి —"పాపమ్మగారూ! నాయమ్మా! నాతల్లీ." అంటూ అమాంతం ఎత్తుకుని గుండెలకు అదుముకుని ఎన్ని ముద్దులు పెట్టుకున్నాడో వాడికే తెలీదు. కీడెంచినందుకు విచారించాడు. పరమ సంతోషంతో ఇంటికి పరుగుతీసిన వాడికి బహుమతిగ అంతా తిట్లే యిచ్చారు.

వెంకాయమ్మగారు అందుకుని ఆనందభాష్పాలు రాలుస్తూ ముద్దుల వర్షం కురిపించింది. గౌరి తీసుకుని హృదయానికి హత్తుకుంటూ లోనకు తీసుకుపోయింది.

"ఎక్కడుందిరా?" మనసు కుదుట పర్చుకుని అడిగాడు వెంకట్రావు.

"పాలాన్న సాల్లో గడ్డితో పడుకుని నిద్రపోతున్నారు" అన్నాడు పుల్లయ్య.

"నీకూడ పొలం తీసికెళ్లొద్దని మేం చెప్పితే విన్నావట్రా? ప్రొద్దుట్నుంచీ నీ కోసం కలవరించేసింది. అక్కడే వుంటావని వెళ్లినట్లుంది. అయ్యో! కాలవ నిండా నీరు కూడ వుంది. ఏ కాలుజారితే యేముంది! ఎంత గణ్ణం తప్పింది! ఒరేయ్ ఈ రోజు మొదలుకుని నువ్వు పిల్లని చేరదియ్యకు. ఎన్ని కళ్ళతో అయినా మేం కాపలా కాయగలం?" చాల కోపంగా అంది కామందురాలు.

'ఇప్పుడు వాణ్ణంటే యేం లాభం. అసలు పాలేరు దగ్గర అంత అలవాటు చేయటమేంటి? పిల్లని మీకు బరువై వాడికి వదిలిపెట్టారు. ఈ వెధవ అమ్మ బొమ్మా అంటు అస్తమానం చంకనేసుకుని తిప్పుతున్నాడు. మరోసారి వీడి దగ్గర పిల్లను చూసానంటే మీ మర్యాద దక్కదు" కోపంగా అన్నాడు వెంకట్రావు.

"వీడున్నంతకాలం అది వెళ్ళటం మానదు, వీడు చేరదీయటమూ మానడు. అందుకే వీడ్ని పాలేరు తనం మాన్పించెయ్యండి. ఏ గొడవా ఉండదు" అన్నారు వెంకాయమ్మగారు.

పుల్లయ్య మతిపోయినట్లు చూస్తు నిలబడిపోయాడు.

ఆరాత్రి రామయ్యగారికి అన్ని చెప్పి, పుల్లయ్యను మాన్పించేయటం గురించి ఆలోచించారు. వాణ్ణి మాన్పించటానికి ఆయనకు ఎంతమాత్రం ఇష్టం లేదు. అందుకే వాడికి పాలాన్న ముకాం ఏర్పాటు చేసారు.

ఎట్టి పరిస్థితిలోను రమణి పుల్లయ్య కంటు

బడటానికి నీల్లేదు. ఆ బ్రతుకే భారం అనిపించింది వాడికి. తన తల్లే తనను విడలేక పాపగ పుట్టిందని భావిస్తున్న పుల్లయ్య, పాపకు దూరంగా అతికష్టంగా రోజులు గడుపుతున్నాడు. వాడితో మునుపు వున్న ఉత్సాహము, ఆనందము నశించి జీవచ్ఛవంలా వుంటు న్నాడు.

పుల్లయ్య కోసం కలవరించేస్తుంది రమణి. అస్తమానం "పుల్ల కావాలి" అని ఏడుస్తుంది. బెంగ పెట్టుకుని చిక్కి సగమై పోయింది. ఆరోగ్యం చెడిపోయి జ్వరం వచ్చింది. ఆ జ్వరంలో స్రామగన్నుగ పడి వుండి కూడ "పుల్లా" అని కలవరిస్తుంది. నవ్వుతుంది, ఏడుస్తుంది. పుల్లయ్యకు చెప్పాడు నాగడు. పాలాన్నుండొచ్చి పాప నొక్కసారి చూపించ మని బ్రతిమాడాడందర్నీ, తీవ్రమైన జ్వరంలో వున్న రమణిని తీసుకొచ్చి చూపారు.

కన్నీరు తుడుచుకుంటూ—"అమ్మా!" అన్నాడు.

స్రామగన్నుగ వున్న పాప ఆ పిలుపు విని ఉలిక్కి పడి అందర్నీ పరికించి చూచింది.

"అమ్మా!" అన్నాడు ఆనందంగ.

"పుల్లా" అంటూ చేతులు చాచి వాడి మీది కురికింది. కామందురాలి చేతుల్లో పాపను అందు కున్నాడు. వాడి భుజం మీద పండుకుని గట్టిగ పట్టు కుంది మళ్ళా వెళ్ళిపోతాడన్న భయంతో కాబోలు. ఆరాత్రంత వాడి భుజమ్మీదే నిద్రపోయింది. తెల్లారే సరికి జ్వరం కొంచెం తగ్గింది. పూర్తిగా తగ్గేవరకు వాడ్ని ఇంటి వద్దనే వుండమన్నా రందరు. వాడి ఆటపాటలతో రెండురోజుల్లో పూర్తిగ తగ్గిపోయింది.

పాపకీ పుల్లయ్యకీ ఈ అవినాభావ సంబంధం ఏమిటో అర్థం గావటంలేదు. వాడు అంటున్నట్లు "అక్కడ చనిపోయిన వాడి తల్లి ఆత్మ వచ్చి వాడ్ని వీడలేక గౌరి గర్భంలో వున్న పాపలో ప్రవేశించిం దేమిటి!?" అన్నారు అంతా. త్వరలో వాడ్ని ఆవూరు నుండి పొమ్మనకపోతే పిల్ల వారికి దక్కేటట్లు లేదు.

ఇల్లు మారిస్తే ఎట్లా వుంటుందోనని పాపను తీసుకుని పుట్టింటికి వెళ్ళింది గౌరి. వారం తిరక్కుం డానే తీవ్రమైన జ్వరంలో "పుల్లా! పుల్లా!" అని కలవరిస్తున్న పిల్లను తీసుకు వచ్చేసింది. ఆమె జ్వరానికి పుల్లయ్యే మందని అందరికీ తెల్సు. గౌరి వస్తూనే పుల్లయ్య భుజాన వేసింది పాపని. సాయంత్రం వరకు ఆడించి నిద్రపోతున్న పిల్లను కామందురాలికిచ్చి ఎక్కడికో వెళ్ళిపోయాడు.

ఒకగంట తర్వాత పాప మెడలో గొలుసు లేదని గొడవ చేసింది గౌరి. పుల్లయ్య రమణిని ఆడించిన చోట్లన్నీ లైట్లు వేసుకుని వెతికారు. దొరకలేదు. పుల్లయ్యను పిల్చారు. వాడు సాయంత్రం పాపను ఇచ్చేసి ఎక్కడికో వెళ్ళి, ఇంకా రాలేదన్నారు. 'అయితే ఇది వాడి పనే' అని ఏకగ్రీవంగా అన్నారందరు. వాడి మీద అందరికీ కోపం వచ్చింది. వెంకట్రావు కోపం పరిదులు దాటి కారాలు, మిరియాలు నూరుతున్నాడు.

రాత్రి ఎనిమిది గంటలకు మెల్లగ వచ్చాడు. వాడి కోసమే ఎదురు చూస్తున్న వెంకట్రావు—

"పుల్లయ్యా! పాప మెళ్ళోగొలుసు చూసావా?" చాలా కోపంగా అన్నాడు. పుల్లయ్య ఆశ్చర్యపోయాడు.

"అసలు పాపమ్మగారి మెళ్ళో గొల్సు లేదు చిన బాబూ"

"నిజం చెప్పు తీసి ఎక్కడ పెట్టావు?" ఉరిమి నట్లుంది కంఠం.

"తల్లి తోడు బాబూ! నేను గొలుస్చూళ్ళేదు." కంగారుగా అన్నాడు.

"చూళ్ళేదూ?" ఒళ్ళు తెలిని కోపంలో వాడి చెంప మీద బలం ద్దీ కొట్టాడు.

రామయ్యగారు గాని, వెంకాయమ్మగారు గాని అడ్డుకోలేదు.

"చెప్పు తీసేంజేసావ్?" మళ్ళా హుంకరించాడు వెంకట్రావు.

"నన్ను నంపెయ్యండి చినబాబూ. నాకా గొలు స్సంగత్తెలీదు. అమ్మమెళ్ళో గొల్సు తీసే దొంగను కాదు." ఏడుస్తూనే అన్నాడు.

"నీ నీతులకేం లేరాచెప్పు. ఏం చేసావా గొల్సు?"

"నేను తియ్యలేదు."

"అయితే అప్పుడు పోయి ఇప్పుడొచ్చావు. ఇంత సేపు ఎక్కడికి పోయావ్?"

"అమ్మ మందు కోసం డాట్టరుగా రుపుడే వచ్చారు" వెక్కివెక్కి ఏడుస్తూనే నిక్కరు జేబులో నుండి మందు పొట్లాలు తీసి అరుగు మీద పెట్టాడు.

"ఇదో వంక. నిన్ను ఇలా వదిలితేకాదు. ఒరే నాగా లైటు తీసుకో. వీణ్ణి పోలీసు స్టేషన్లో అప్పగిస్తే వాళ్ళే తేలుస్తారు." నాగడితో అన్నాడు. నాగడు ఒక్క ఉరుకున లేచాడు.

"పోలీస్టేషనూ వద్దు ఏమీ వద్దు. బాబూ! నువ్వు ఇంట్లో కెళ్ళిపో నేను తెల్సుకుంట ను" కొడు కుతో అంది వెంకాయమ్మగారు. వెంకట్రావు తన గదిలోకి వెళ్ళాడు. పుల్లయ్య కామందురాలి దగ్గరకు వెళ్ళి—

"పెద్దమ్మగారో నేనా గొల్సు తియ్యలేదు" దుఃఖం పెల్లుబికింది.


"పోనీలేరా. మా పొమ్మైతే వుంటుంది, మాది కాకపోతే పోద్ది." ఆమె మాటల్లోని అర్థాన్ని గ్రహిం చాడు.

"ఆ మందులు పాపమ్మగారికి పాలతో ఎయ్య మన్నారు." అని చెప్పి వెనక్కి తిరిగాడు.

"మళ్ళా ఎక్కడికిరా. అన్నం తినెళ్ళు" అంది కామందురాలు.

"ఒద్దండమ్మా" అంటూ పాల దగ్గరకు వెళ్ళి పోయాడు.

పూరంతా మాటు మణిగింది. రామయ్యగారు అరుగు మీద పడక్కుర్చీలో కూర్చుని చుట్ట కాల్చుకుంటున్నారు. పుల్లయ్య మెల్లిగా ఆయన దగ్గరకి వెళ్ళి—



"పెదబాబుగారూ" అన్నాడు.

"ఏరా పుల్లయ్యా?" అన్నారు.

"నాకు సెలవిప్పిచ్చండి."

"ఏంట్రంటున్నావు?"

"సెలవిత్తే ఎల్లిపోతాను."

"ఎక్కడికి?"

"ఏమో బాబూ. ఎలా గొచ్చానో అలాగే యెల్లి పోతాను."

"ఎందుకనీ? చినబాబు అలా చేసాడనేనా?"

"కాదండి. అప్పుడెవరైన అలాగే సేత్తారు."

"మరెందు కెళ్ళిపోతా నంటున్నావు?"

"ఏమో తెలవదండి. ఎల్లిపోవాలనుంది."

"పాపను, మమ్మల్ని విడిచి పోతావా?" పుల్లయ్య మాట్లాడలేదు.

"పోయి పడుకో. పిచ్చాలోచనలు ఆలోచించకు." అన్నారు రామయ్యగారు.

"బాబుగారూ! మీ పాదాలు పట్టి సెప్తుతున్నాను గొల్సు నేను తియ్యలేదు." కామందు పాదాలు తాకి వెనక్కితిరిగి పాల దగ్గరకు వెళ్ళిపోయాడు. వాడి ప్రవర్తనకు చలించారాయన.

వాడి మీద రామయ్యగార్కి అనుమానంలేదు. ఐదు సంవత్సరాలుగా వాడి మంచితనం ఆయనకు తెల్సు. వందలిచ్చి ఎరువులు తెమ్మనీ, పన్నులు కట్టి రమ్మని చెప్పినప్పుడు ఒక్కపైసా కూడ తేడా రాకుండా లెక్కలు చెప్పాడు.ఆగొల్సు వందో, ఏభయ్యో వుంటుంది. అది తీసేసుకున్నాడంటే ఆయనకు నమ్మకంలేదు. అందులోనూ వాడు వచ్చినప్పటి నుండి రామయ్యగార్కి ఎనలేని లాభాలు కలిగాయని ఆయన నమ్మకం. వాడు వెళ్ళిపోతే ఏం నష్టాలు కలుగుతాయో, పాప వాడి కోసం బెంగ పెట్టుకుని ఏమైపోతుందో అన్న భయాలతో, వాడు వెళ్లిపోతానన్నా ఆయన అంగీకరించలేదు. ఆ రాత్రంత వాడి గురించే ఆలో చించారు.

తెల్లవారు జామున నిద్దట్లోనే "పుల్లా" అంటూ కెవ్వుమంది రమణి. ఎంత వూరుకోబెట్టిన వూరుకో లేదు. రామయ్యగారు పుల్లయ్యను తీసుకు రావ టానికి పాల దగ్గరకు వెళ్ళి పక్కపై వాడు లేకపోటం చూసి తెల్లబోయారు. వార్ని విడిచిపోయాడని తెల్సు కుని నవనాడులు కృంగిపోయి అక్కడే కూర్చుండి పోయారు రామయ్యగారు.

తెల్లవారేసరికి గౌరి తమ్ముడు సైకిలు మీద వచ్చాడు. ఏమీ తోచక పాల దగ్గరే కూర్చుండి పోయిన రామయ్యగారు చూచి—

"ఇంత ప్రొద్దున్నే వచ్చావేం? అంతా బాగు న్నారా?" అని అడిగారు.

"పాప కెలా వుందో చూచి రమ్మనీ మా అక్క అక్కడ మర్చిపోయి వచ్చిన పాప గొల్సు ఇచ్చి రమ్మనీ మా అమ్మ పంపిందండి." అన్నాడు.

రామయ్యగార్కి తల తిరిగిపోయింది.

"ఆ గొల్సట్టు కెళ్ళి మీ బావ మొఖాన్నేసికొట్టు" కోపంగా అంటూ లేచి, కర్ర చేతపట్టుకుని అనాలో చనగా అటెటో వెళ్తున్నారు. గౌరి తమ్ముడు ఆ గొల్సు పట్టుకుని బావ దగ్గరకు వెళ్ళాడు.

ఊళ్ళో వారంత "పాపం పుల్లయ్యెళ్ళి పోయాడు—" అనుకున్నారు. ●

ఎందుకు

* హిందీ, తెలుగు, తమిళ చిత్రాల హాస్యనటులు అందరూ కలిసి ఎందుకు ఒక (హాస్య) చిత్రాన్ని నిర్మించకూడదు?

డి. ఎస్. రావు,
గూడూరు.



జ: జాతీయ భాషాసమస్య తీరిన తర్వాత అడగండి.

* * *

* మీరు 'ఎందుకు' లో నా ప్రశ్నలన్నిటికీ సమాధానా లిస్తారని నేనెందుకు అనుకోవాలి? కాని మీరు ఏ ప్రశ్నకి జవాబు యివ్వరో నాకెందుకు తెలియటం లేదో నా కర్థం కావటంలేదు. అయితే మీరు, ఎందుకు ("") ప్రశ్నలకి జవాబులిస్తూ ఎందుకింత బెడద తెచ్చి పెట్టుకుంటున్నారో అని నా కెందుకో జాలి. ఎందుకు మరి?

ఆర్. గాయత్రీదేవి,
మద్రాసు.

జ: మీ ప్రశ్నలో నేను తేనెలో పడ్డ ఈగలా గిలాగిలా కొట్టుకుంటున్నాను. కొంచెం తేరుకో నివ్వండి!

* * *

* నాకో చిన్న అనుమానం! సినిమాలో ప్రేమ సన్నివేశాలలో కథనాయిక కళ్ళు క్లోజప్పులో చూపిస్తారెందుకండీ?

కుమారి ఎ. జనసీదేవి.
తిరుపతి.



జ. అంతవరకూ అయితే సెన్సార్ ఇబ్బంది ఉండదు కాబట్టి!

* * *

* హీరో, హీరోయిన్‌ల పరిచయం ప్రేమ — నిత జీవితంలో ఏర్పడని విధంగా చూపిస్తూ నేచురాలిటీని హత్య చేస్తారెందుకండీ, నిర్మాతలు?

సుంకర భాస్కరరావు,
అనకాపల్లి.



జ: కేవలం 'నేచురాలిటీ' కావాలనుకుంటే సినిమాకు వెళ్లటం



పద్మనాభం

సాధ్యమైనంతవరకు ఒకే ప్రశ్నను రాయుండి....

వీలైనంతవరకూ ప్రశ్నలను పోస్టు కార్డుమీద రాయండి.....

ఉత్తరాలు రాసేవారు తమ పేరు చిరునామా తెలుగు లిపిలోనే స్పష్టంగా రాయాలి. సం॥

ఎందుకు; నిత్య జీవితంలోనే చూడవచ్చుగా! డబ్బుయిచ్చి చూసేటప్పుడు 'అన్రియలిటీ' నుంచి మనకు కావలసినంత నేచురాలిటీనిలాక్కొని ఆనందించటమే.

* * *

* డబ్బు నెవరు కనిపెట్టారండీ?


ఎస్. పి. బాబు, (హైదరాబాదు.)

జ: నేను మాత్రం కనిపెట్టలేదు! కొంపదీసి మీరు కనిపెట్టారా! ఇంట్లో ఉండక్కర్లేదు!

* * *

* సినిమా తారలు రాజకీయాలలో దిగితే ఏమవుతుంది?

ధనంజయపాత్రో (బరంపురం.)



జ: బురిదవుతుంది!

* * *

* ఒక సుప్రసిద్ధ హాస్యనటుగు మీ సందేహాలను తీరుస్తా అని చదవగానే మీరే అయి ఉంటారను

కున్నాను. ఎందుకు?

వి. వి. ఎల్. నరసింహారావు,
ఏలూరు.

జ: ఎందుకంటే ... నాపైన మీకు చెప్పలేనంత అభిమానం ఉన్నందుకు!

* * *

* నమస్తే అన్నయ్యా! జీవితమంటే ఏమిటో అందరి కన్నా హాస్యగానికే ఎక్కువ తెలుస్తుందంటారు. అది ఏమిటో చెప్పండి?

ఎం. జనార్దన్
హైదరాబాద్.

జ: జీతం చాలకపోయినా ఏడవక, నవ్వుతూ నవ్వించటమే జీవితం!

* * *

* కల అంటే ఏమిటి? అది నిద్రలోనే ఎందుకొస్తుంది? అది వచ్చేముందు సినిమాల్లో రింగు రింగులుగా చూపిస్తారెందుకు?

కె. రమణారావు,
సోంపేట.



జ: 'కల' అంటే 'కల'! రంగు రంగులుగా చూపించకపోతే మీరు నిద్రపోయి యింకొక కథ అని అనుకుంటారని!


* * *

* డబ్బింగు పిక్చర్ ఎక్కువ రోజులు ప్రదర్శించబడవని, దానిమీద ఏమీ డబ్బు రాదని తెలుసు కదా! అటువంటప్పుడు అలాంటి పిక్చర్స్ తీయటంలో వాళ్ళ అభిప్రాయం ఏమిటి?

కుమారి బి. సరస్వతీబాయి,
గుంటూరు.

* మహాశయా! మన చిత్రాల్లో ప్రతిసారీ పతాక సన్నివేశంలో హీరో విలన్‌ని ఓడించటం పరిపాటి అయిపోయింది. అలా కాకుండా విలన్ హీరోని చితకతన్ని, హీరోయిన్‌ని చేపట్టినట్లు ఒక చిత్రంలోనూ చిత్రీకరించరెందుకు?

ఎం. జగదీశ్వరబాబు,
హైదరాబాదు.



జ: నాకు నవ్వు ఆగడంలేదు... కొంచెం ఉండండి ...ఇంతవరకూ శృంగార రసచిత్రాలు హాస్యరస చిత్రాలు వచ్చాయి. మీరు కొత్తగా 'క్రూరరస' చిత్రాన్ని కనిపెట్టారు!! ఇకమీదట రాజనాల డిమాండ్ పెరుగుతుంది.

జ: డబ్బింగ్ పిక్చర్‌కి డబ్బు రాదని ఎవరన్నారూంట! సర్వర్ సుందరం దంచలేదాంట!!

* * *

* ఆంధ్రదేశంలో నాకు తెలిసిన ప్రతి పత్రికకి నా సందేహాలు రాసి పంపారు. నా పేరు పత్రికలో పడితే చూడాలని నాకెందుకో ఒక ఆశ. కానీ నా ఆశ తీరలేదు. ఎందుకండీ?

కె. పి. ప్రభాకరరావు,
రేపల్లెవాడ.

జ: 'ఎందుకు' వచ్చిన తర్వాత తీరిందిగా! ఇప్పుడు ఆరోగ్యమేనా?

ఎందుకు?

* హాస్యమునకు కారణము నటుడా? అవయవాల కదలికా? ఉచ్చరించేవాక్కా?

ఎల్. మోహనరావు,
కాళహస్తి.

జ: ప్రతినరమూ, ప్రతిమాటా దొర్లినప్పుడే మీరు నవ్వలేక కుర్చీలమీద దొర్లుతారు!

* * *

* హలో! సుప్రసిద్ధ హాస్యనటుడు గారూ! మీరు సుప్రసిద్ధ హాస్యనటులే అయ్యారు ఎందుకు?

డి. మురళీధరరావు, (డోన్.)


జ: నేను హీరో, విలన్ వేస్తే మీరూ నవ్వుతారు కాబట్టి!

* * *

* స్త్రీ ఎప్పుడూ పురుషుడికి బానిసగా ఉండాలని కోరుతాడు పురుషుడు. ఎందుకు?

'రాణి'
జబల్‌పూర్.

జ: ప్రేమ వరదలై గట్లు తెగి ప్రవహించేటప్పుడు కావలసిందే!....



...సరిగమ పదనిస...'బానిస!'


* * *

* నారద మహర్షి ఋషికదా? మరి ఋషులకి గడ్డాలు, మీసాలు ఉంటాయి కదా! నారద మహర్షి గారికి, గడ్డం, మీసాలు లేవెందుకు?


ఎం. శౌరి,
చిలకలూరిపేట.




ఆయన కేమన్నా పెళ్ళామా! బిడ్డలా! తంటాలనూరి బ్రహ్మచారి! సంసార లంపటాలే ఉంటే నాసామి రంగా మోకాళ్ల వరకూ గడ్డం పెరిగి ఉండేది!!



ఔషధం సేవించక ముందు



ఔషధం సేవించిన తరువాత



జీవన్ టోన్

గవర్నమెంటు

రిజిష్టరు నం. 218726

TRADE MARK

ట్రేడ్ మార్కు

పత్రికలలో ప్రకటనచేసిన ఔషధాలను సేవించి, ఫలితాలను పొందనివారు అనేకులున్నారు. కాని జీవన్ టోన్‌ను కొనుక్కొని దానిని ఉపయోగించి ప్రయోజనంపొందరు. జీవన్ టోన్ కేవలం వనస్పతి కొవ్వునుంచి తయారు చేయబడింది. జంతువుల కొవ్వు చేరుటవల్లనే ఇంతా అనుమానపడువంటి గుణ్యాలకు కారణం అని కొందరు అనుకోవటం పొరపాటు.

జీవన్ టోన్ గుణములు

ఎంత మంచి ఆహారంతిన్నా, ఎముకల పోగువలె, బలహీనంగా ఉండేవారు కొంతమంది ఉన్నారు. అట్టివారికి జీవన్ టోన్ మంచి బలాన్ని, లావును, బరువును ఇస్తుంది ఆకలిలేని వారికి మంచి జీర్ణశక్తి నిస్తుంది ఇది బలహీనత, కాళ్ళు చేతులు తేలిపోవుట, తల తిరుగుడు, రక్తహీనతలను పోగొట్టి పరిపూర్ణమైన దేహారోగ్యాన్ని, తృప్తిని ఇస్తుంది. శరీరం ఎరుపుచాయ పొందటానికి జీవన టోన్‌తో వ్యాయామాలు సిసికొనండి ఆరోగ్యవంతులకు కూడా జీవన్ టోన్ మంచిది.

జీవన్ టోన్ తీసుకొన్నప్పుడు మీరు కొంత శరీరవ్యాయామం చెయ్యటం అవసరం. లేకపోతే మీ శరీరం అనవసరంగా లావెక్కుతుంది. కావలసిన బరువు, బలిష్ఠత చేరినవెంటనే జీవన్ టోన్ సేవించటం నిలపటం మంచిది గుండె జబ్బులు గలవారు జీవన్ టోన్ తీసుకొనటం మంచిదికాదు. అట్టివారు జీవన్ టోన్ తినుకుంటే మేము బాధ్యులంకాము. స్త్రీలు బహిష్టుకాలంలో తీసుకొనగూడదు. ఇతర వివరాలు మందుతో పంపబడతాయి.

వెల: 450 గ్రాములు రు. 10/— (పోస్టుచార్జీలు రు. 3/—.)

స్కిన్ లీమ్స్

యవ్వన సౌందర్యం కలిగియుండటం వరప్రసాదం. స్కిన్ లీమ్స్ మీ చర్మాన్ని, మొటిమలు, పొటకపు మచ్చలు, వివర్ణత, కోతలు, శోభినుంచి కాపాడుతుంది స్కిన్ లీమ్స్ ముఖమండలి మడ్డి తొలగించిన తరువాత వాడవలెను. మీరు వివాహముగాని, పెండ్లినుగాని వాడవచ్చును. స్కిన్ లీమ్స్ ఒక కోర్సు రు. 12/—.

Dr. VASAN,

JOTHI HOSPITAL

P. B. No 1413, 24, VENKATANARAYANA ROAD, T. NAGAR, MADRAS-17.

సుప్రభాతం

(సీరియల్)

రంగధామ్

జరిగిన కథ

సత్యమూర్తి, ప్రకాశం చిన్ననాటి స్నేహితులు. కాలాకాలానికి అనుకోకుండా కలిశారు. సత్యమూర్తి చెల్లెలు కళ్యాణి ఎక్కడికో వెళ్ళిపోయింది. అతను తల్లిని తీసుకుని రామవరానికి మకాం మార్చి ప్రకాశం షుగర్ ఫ్యాక్టరీలో అకౌంటెంటుగా చేరాడు. ఆ చుట్టుప్రక్కల ప్రకాశానికి ఎక్కువ పరపతి వున్నట్టు గ్రహించాడు సత్యమూర్తి. ప్రకాశం, రామదాసుకు సంబంధించిన (డ తెలియని ఒక అమ్మాయికోసం వెదుకుతున్నాడు. ఆ అమ్మాయిని వశపరచుకుంటే కావలసినంత ఆస్తి దక్కుతుంది. దామోదరమూ అందుకే ప్రయత్నిస్తున్నాడు. దామోదరం భానుమతి దగ్గరకొచ్చాడు.

11

అనంతరావుగారు దామోదరానికి భానుమతిని పరిచయం చేసారు. "ఈమే మీరడిగిన భానుమతి. చాలా తెలివిగల పిల్ల." అని భానుమతితో, "ఈయన దామోదరంగారని నా స్నేహితులు. చాలా పలుకుబడి కల వ్యక్తి. నిన్ను చూడాలని కాలేజికి వచ్చారు. నీవు లేవనీ, ఇంటికివెళ్ళిపోయావనీ తెలిసిందిట. ఏంచేద్దామా? అని ఆలోచిస్తూంటే, నేను అలా వస్తూ పలకరించి, ఆయన వచ్చిన కారణం తెలుసుకున్నాను. వెంటనే నా యింట్లో ఉండొచ్చని, నిన్నుని పిల్చుకువచ్చాను" అన్నారు. భానుమతి దామోదరానికి నమస్కారం చేసింది. మొహంలో ప్రేమాభిమానాలు ఉట్టిపడేట్లు ఆమెవైపు చూస్తూ దామోదరం, "నిన్ను చూడాలని చాలా కాలంనుంచి అనుకుంటున్నానమ్మా. ఇన్నాళ్లకు చూడగలిగాను. రామదాసు నా ప్రాణ స్నేహితుడు"

భానుమతి మొహంలో ఆశ్చర్యానందాలు ఒక్కసారిగా వెలిగాయి. "బాబాయి మీకు తెలుసా? ఆయన ఇప్పు డెక్కడ వున్నారు? ఎలావున్నారు. మేమంతా ఆయనకోసం చాలా ఆత్రుతగా నిరీక్షిస్తున్నాం. మీ రాయనను ఎప్పుడు కలుసుకున్నారు" అని ఆత్రుతగా అడిగింది.

దామోదరం ఒక నిముషం మౌనంగా వూరుకున్నాడు. తరువాత మెల్లగా, "నేను అతన్ని కలుసుకుని మూడేళ్లకుపైగా అయింది. అతని గురించి కొన్ని వివరాలు సేకరించడానికి ప్రయత్నిస్తున్నాను. అత నొకసారి నాతో నీ గురించి చెప్పాడు. అందువలన నిన్ను కలుసుకొని నీతో మాట్లాడాలనుకుంటూ వచ్చాను" అన్నాడు భానుమతి కేసి చూస్తూ.

ఆమె ఈ జవాబు విని చాలా అసంతృప్తి చెందింది. "అయితే ఆయన ఇప్పు డెక్కడున్నారో మీకు తెలియదా?" అని అడిగింది.

"ఊహూ. రేపు ప్రొద్దున్న ఒక మిత్రుడు మెయిలులో ఇక్కడికి వస్తున్నాడు. అతనిద్వారా రామదాసు గురించి చాలా వివరాలు తెలుస్తాయి" అన్నాడు దామోదరం, భానుమతిని పరీక్షిస్తూ.

"అయితే నాకా వివరాలు తెలియచెయ్యగలరా?"

"అలాగే. రేపంతా నేను 'బిజీ'గా వుంటాను. మళ్లీ సాయంకాలం మెయిల్లో వెళ్ళిపోతున్నాను. మెయిలు టైముకి ఒక అరగంట ముందుగా నువ్వు స్టేషనుకు వస్తే మాట్లాడుదాం."

"తప్పకుండా వస్తాను" అంది భానుమతి.

దామోదరం భానుమతిని నిశితంగా పరిశీలిస్తూ తనలో 'చాలా తెలివిగల పిల్ల' అనుకున్నాడు. ఇంతలో ఉమ, లోపలినుండి వచ్చిన కాఫీని అందరికీ 'సర్వ్' చేసింది. కాఫీ త్రాగుతున్నంతసేపూ భానుమతి మొహంలో, దామోదరాన్ని తనబాబాయి గురించి అడగాలనే ఆత్రుతా, మళ్లీ తన ఆత్రుతను పూర్తిగా వ్యక్తం చెయ్యడానికి సంకోచమూ, ఎదుటి వ్యక్తి ఏమనుకుంటాడో అనే భయం వ్యక్తమౌతున్నాయి. దామోదరం తనకూ రామదాసుకీ గల పరిచయం గురించి అనంతరావుగారితో చెప్పసాగాడు. "ఆయనా నేనూ ప్రాణస్నేహితులం. అలాటిది ఈమధ్య మా యిద్దరికీ కొంత ఎడబాటు కల్గింది. ఆయన కెంతసేపూ తిరగడం అంటే చాలా సరదా. ఉత్తర హిందూస్థానం అంతా తెగ తిరిగాడు......" భానుమతి మనసు బాబాయి స్మృతితో ఆర్ద్రమైపోయింది. ఎన్ని దేశాలు తిరిగినా, బాబాయి తన నెప్పుడు మర్చిపోలేదు. నిరంతరం తన మంచి చెడ్డల్ని కనుక్కుంటూనే వుండేవారు. ఇప్పటికీ నెల నెలా తనకు మనియార్డర్లు వస్తూనేవున్నాయి.

"నే ననేకసార్లు చెప్పాను. నువ్వు ఎందుకు తిరుగుతావు. ఇక్కడ హాయిగా కూర్చుని వుండక. నువ్వు చాలా విపరీతమైన మనిషివి. నిన్నెవరూ అర్థం చేసుకోలేరు. నా దగ్గరవుండు, నీకేలోటూ రాదు" అని చెప్పేవాణ్ణికాని అతనికి తిరగండే తోచేదికాదు. బొంబాయి, కలకత్తా, ఢిల్లీలలో అతనికి స్నేహితులూ వున్నారు. విరోధులూ ఉన్నారు" అని దామోదరం చెప్తూంటే అనంతరావుగారు శాంతంగా వింటూ భానుమతిని గమనిస్తూనే వున్నారు. ఆమె మనసులోని ఏవేవో అవ్యక్తభావాలు మొహం అనే తెరమీద గబ గబా ప్రదర్శింపబడుతున్నాయి. బాబాయి గురించి ఎంతసేపు చెప్పినా ఆమె వినడానికి సిద్ధంగావుంది.

కొంచెంసేపు మాట్లాడాక దామోదరం, "నే వెళ్తొస్తానమ్మా అని భానుమతితో చెప్పి అనంతరావుగారివద్ద సెలవు తీసుకుని వెళ్లిపోయాడు. ఆయన వెళ్లిపోయాక రమా, పద్మినీ, ఉమలు భానుమతిచుట్టూ చేరి, "మీ బాబాయి ఎవరు? మా కెప్పుడూ చెప్పావుకాదేం?" అని అడిగారు. దాని కామె; "ఇంతవరకూ మీకు చెప్పే అవకాశం కలుగలేదు. నేనంటే ఆయనకు చాలా ఇష్టం. మునుపు తరుచుగా వచ్చి నన్ను చూస్తూండేవారు. మూడేళ్లకుపైగా అయింది. ఎక్కడున్నారో తెలియదు. అసలు నా చదువు సాగడం ఆయన ప్రోద్బలం వలననే. మా నాన్నగారికి నన్ను చదివించే శక్తి లేదని ఆయనకు తెలుసు. అందువలన ప్రతి నెలా, వందరూపాయలకు తక్కువకాకుండా పంపుతున్నారు."

"అయితే ఆయన ఎక్కడున్నారో నీకు తెలుస్తూనే ఉంటుంది" అంది పద్మిని. తక్కిన వారంతా నిశ్చలంగా ఆమెవైపు చూశారు.

"అదే విచిత్రం. మనియార్డరేమో రామవరం అనే వూరునుంచి ఆయన స్నేహితు లెవరో పంపుతున్నట్లుంటుంది. వివరాలేమీ వుండవు. బాబాయి తన స్నేహితులకు పంపి నా కందజెయ్యమంటున్నట్టుంది."

"రామవరమా! ప్రకాశంగారి వూరు కదూ?" అంది రమ.

"రామవరంలోనే సత్యమూర్తిగారుద్యోగంచేస్తున్నారు" అంది ఉమ. భానుమతి వారివైపు చూసింది.

అనంతరావుగారు మెల్లగా, "దామోదరం ఉండేది రామవరంలోనే" అన్నారు ఆలోచిస్తూ.

"అలాగా, అయితే తప్పక ఆయనకీ విషయం తెలిసివుంటుంది" అంది భానుమతి ఆత్రుతగా.

"కావచ్చు" అని వూరుకున్నారు అనంతరావుగారు.

భానుమతి మనసు ఏదో ఉత్సాహంతో నిండిపోయింది. బాబాయి విషయాలు తను తెలుసుకోవాలని ఎంతకాలంనుండో అనుకుంటోంది. ఆయన స్నేహితులతో పరిచయమైంది కాబట్టి తన కోరిక ఫలిస్తుందని ఆశ కలిగింది.

అప్పటికే చాలా కాలాతీతమవడంవల్ల రమా, పద్మినీ, భానుమతులు ముగ్గురూ ఇంటికి వెళ్తామని బయల్దేరారు. అనంతరావుగారు మర్నాడు ప్రొద్దున్న కాలేజీకి వెళ్లేముందు, తన నొకసారి కలియమని భానుమతితో చెప్పారు. ఆమె సరేనంది. ఇళ్లకువెళ్తూంటే, దారిలో, రమ, ప్రకాశంగురించి తక్కిన వారిద్దరితోను పొగిడి చెప్ప నారంభించింది. అతనికి ఎంత డబ్బుందో, ఎంత పలుకుబడివుందో మినిష్టర్లు సైతం అతనిమాటకు ఎలా విలువనిస్తారో వర్ణించింది. భానుమతి అదే మొదటిసారిగా ప్రకాశం పేరు వినడం. రమ చెప్పిన విషయాల్నిబట్టి ప్రకాశం అంటే ఒక విశిష్టవ్యక్తి అనే అభిప్రాయం ఆమెలో కలిగింది.

మర్నాడు కాలేజీకి వెళ్లేముందు అనంతరావుగారిని కలుసుకోవడానికి వెళ్లింది భానుమతి. ఆయన, సాయంకాలం భానుమతి స్టేషనుకు వెళ్ళినప్పుడు ఒక్కర్తే వెళ్లవద్దనీ, ఎవరినైనా తోడు తీసుకువెళ్లమనీ చెప్పారు. "నిన్న ఇంకా తక్కిన వాళ్లముందు చెప్పడం సమంజసం కాదని వూరుకున్నాను కాని దామోదరం చాలా దుర్మార్గుడు. అతని కుయుక్తులు చాలా శక్తివంతమైనవి. ప్రకాశానికి ఇతనెంతచెప్తే అంత. వాళ్లకు డబ్బూ, పలుకుబడీ, అధికారం అన్నీ ఉన్నాయి. అసలు అతను నీకోసం రావడంలో ఏదో అంతర్యం వుంది. కాబట్టి నీ జాగ్రత్తలో నువ్వుండటం మంచిది" అన్నా రాయన. భానుమతి ఆశ్చర్యపోయింది.

"అరే! నాకా విషయం తెలిస్తే అసలా ఆయనను కలుసుకుం అని అనక పోదునే" అంది, నొచ్చుకుంటూ.

అనంతరావుగారు, "అలాగ వాళ్లని తప్పించు

కుని లాభంలేదు. మనకు అనేక విధాల చిక్కులు తెచ్చిపెట్టగలరు. వాళ్లతో మంచిగా వుంటూనే వాళ్లకు దూరంగా వుండాలి. ఏది ఏమైనా సాయంకాలం ఆయన ఏం చెప్పినా నువ్వు విని, వెంటనే నమ్మక, ఆయనతో మాత్రం నమ్మినట్లు ప్రవర్తించు. నిన్ను ఏదైనా చెయ్యమని చెప్తే, వెంటనే ఒప్పుకోక కొంత వ్యవధినికోరు. ఈ రెండు విషయాలూ జ్ఞాపకం వుంచుకో." అన్నారు.

"అలాగే". అంది భానుమతి.

"అయితే మరి తోడుగా ఎవరిని తీసుకు వెళ్తావు?" అని ఆయనా, భానుమతీ ఆలోచిస్తూ వుంటే, ఉమ వచ్చి, "సాయంకాలం నాకు స్టేషనుకు వెళ్లవలసిన పనుంది." అంది భానుమతితో.

"ఇకనేం. మీరిద్దరూ వెళ్లండి." అన్నారు ఆయన.

భానుమతి సరేనంది. ఉమ, సాయంకాలం కాలేజీ నుండి వచ్చేటప్పుడు తనవద్దకువస్తే, భానుమతీ, తనూ కారులో స్టేషనుకు వెళ్దామంది. తరువాత అనంతరావుగారూ, భానుమతీ కాలేజీకి వెళ్లిపోయారు.

రైలుస్టేషనులో ఎంత కలకలం వుంటుందో, అంత ప్రశాంతత కూడా కోరిన వారికి లభిస్తుంది. ఎందుకంటే ఒకరికొకరు సంబంధంలేని వ్యక్తులనేకమంది తమ ప్రయాణపు త్వరత తప్ప మరే విషయమూ పట్టకుండా హడావుడిగా వుంటారు కాబట్టి, ఇద్దరు ఏమి మాట్లాడుకునేదీ మూడో వ్యక్తికి వినే అవసరం వుండదు. పైగా చుట్టూ వున్న ప్రయాణీకుల రొదలో ఎంతో శ్రద్ధతో వినేవాడికి తప్ప, మరొకరు ఏం మాట్లాడుతున్నారో అంతగా వినబడదు. వాల్తేరు స్టేషను ప్లాటుఫారం, మెయిలు మరొక గంటకు వస్తుందనగా ప్రయాణీకులతో నిండిపోతుంది. దేశంలో ఏ జనకూడలిలో చూసినా జనంతో క్రిక్కిరిసి పోతున్నాయి. కాఫీ హోటళ్లలో ఎప్పుడు చూసినా జనమే! సినిమా హాలులు ఎన్ని కట్టినా అవి నిండిపోతూ హాలు ముందర క్యూలు సాధారణ దృశ్యమైపోయింది. రైళ్లనిండా జనమే, ప్లాటుఫారాల నిండా జనమే. పెరిగిపోతున్న దేశపు జనాభా సమస్య నానాటికీ తీవ్రరూపం దాలుస్తోంది. ప్లాటుఫారంపై తెల్ల లుంగీ, తెల్ల చొక్కా వేసుకుని పెద్ద పొట్టని మెల్లగా ఈడుస్తున్న దేహంతో వల్లని దామోదరం, ఇటూ అటూ పచారు చేస్తున్నాడు. భానుమతిలో తనొక మాతనోత్సాహం రేకెత్తించాననే తృప్తి అతనికి చాలా మనశ్శాంతిని ఇచ్చింది. ఆమెను క్రమంగా దారిలోకి తెచ్చి, తనంటే విపరీతమైన భక్తి శ్రద్ధలు కలిగేట్టు చెయ్యాలని ఆలోచిస్తున్నాడు.


భానుమతి ఒక్కర్తే వస్తుందని ఆశించిన దామోదరానికి, ఆమెతో ఉమ కూడా రావడం కొద్దిగా ఆశా భంగాన్ని కలిగించింది గాని, ఉమ, భానుమతినీ దామోదరాన్నీ మాట్లాడుతూ వుండమనీ, తనకు వేరే పనివుందని వెళ్లి లేడీస్ వెయిటింగు రూములో కూచుంది. దామోదరం అందుకు చాల సంతోషించాడు. భానుమతి ఆత్రుతతో "మీ స్నేహితుడెవరో వస్తాడన్నారే, ఆయన వచ్చారా?" అని అడిగింది, దామోదరాన్ని, పరస్పరం పలకరింపులుకాగానే. దామోదరం మెల్లిగా తలాచుతూ "ఆ!" అని ప్లాటుఫారం చివరి దాకా నడవసాగాడు. అతనితో భానుమతి కూడా నడవసాగింది.

"నేనొక చిన్నకథ చెప్పదల్చుకున్నానమ్మా. వింటావా?"

"చెప్పండి."

మెల్లిగా దామోదరం ప్రారంభించాడు. భానుమతికి రైలు స్టేషన్‌లోని పక్కపట్టాలమీద రైలు పెట్టెలూ, దూరంగా వున్న నీళ్ల ట్యాంకూ, షెడ్డులోంచి వచ్చే ఇంజనూ, చుట్టూ తిరుగుతున్న ప్రయాణీకులూ అంతా మాయమై, ఆయన కథలోని పాత్రలే ప్రత్యక్షం కాసాగాయి.

"ఇది చాలా కాలం క్రింద జరిగిన సంగతి. రామ



పతంలో ఒక పెద్ద జమీందార్ల కుటుంబం వుంది. ఆ జమిందారు చండశాసనుడు. ఆయన కొక కూతురూ, కొడుకూ వుండేవారు. ఆ జమిందారుకి కూతురంటే ప్రాణం. ఆమెకు సంగీతం అంటే చాలా యిష్టం. సుమారు ఆమెకు పద్నాలుగేళ్ళ వయసులో ఆ వూరికి ఒక సంగీత విద్వాంసుడు రావడం జరిగింది. జమీందారు, కూతురుయొక్క ముద్దు తీర్చడానికి ఈ విద్వాంసుణ్ణి తన ఇంట్లో వుంచుకుని, ఆమెకు సంగీతం చెప్పించ నారంభించాడు. ఆ విద్వాంసుడికి ఆ రోజుల్లో ఒక వ్యక్తితో గాఢమైన స్నేహం ఏర్పడింది. అతనికి కొందరు శత్రువులు కూడా వుండేవారు. జమీందారుగారి అమ్మాయి ఈ సంగీతం మాస్టార్ని ప్రేమించింది.

రెండు మూడేళ్లు జరిగాక, ఒకనాడు హఠాత్తుగా ఇద్దరూ పరస్పరం ప్రేమించుకుని, వివాహం చేసుకోవాలని నిశ్చయించి ఆ వూరు వదలి చాలా దూరదేశం వెళ్లిపోయారు, ఒక మిత్రుడి సహాయంతో. ఇది జరిగి ఒక పాతికేళ్లయి వుంటుంది." అన్నాడు. అని ఒక నిముషం ఆగాడు.

బాబాయి విషయం చెప్తానని, ఏదో ఒక కథ ప్రారంభించాడేమా? అని కొద్దిగా ఆశ్చర్యపోయినా, భానుమతికి ఈ కథ బాబాయి కథే కావచ్చునని తోచింది. ఆమె ఒకసారి స్టేషనంతా పరికించింది.

దామోదరం మళ్లీ మొదలెట్టాడు. "ఆ తరువాత వాళ్లిద్దరికీ ఒక ఆడపిల్ల పుట్టింది. ఆ పిల్లకు ఏడాది తిరక్కుండానే తల్లి చనిపోయింది. ఆ చంటిపిల్లను పెంచడానికి తండ్రి ఒక్కడూ అవస్థ పడుతూంటే, ఒక ప్రక్కింటి పిల్లలు లేని దంపతులు ఆ పిల్లను తాము పెంచుతామని తీసుకున్నారు. పిల్లను వాళ్లకిచ్చి తను దేశమంతా తిరుగుతూండేవాడు. ఆ పిల్ల పెరిగి పెద్దదైంది. తల్లి తండ్రులు తనకు తనను పెంచుతున్న వాళ్లేననుకుంది. అసలు తనను కన్న తండ్రిని ఏదో వాళ్లకు పరిచితుడనుకుంది. ఆమెను పెంచిన వాళ్లు బీద వాళ్లు. వాళ్లు ఆమెకు చదువు చెప్పించలేరనీ, వివాహం చెయ్యలేరనీ అతనికి తెలుసు. అందువల్ల ఒక మిత్రునిద్వారా ఆమెకు డబ్బుకు ఏలోటూ లేకుండామా, ఆమె వివాహ విషయమూ ఏర్పాటు

ని, అతను మూడేళ్ళక్రితం చనిపోయాడు."

"ఆ!" అని అరిచింది భానుమతి, ప్లాటు ఫారం చివరనున్నని.

"అవును. మీ బాబాయే నిన్ను కన్న తండ్రి! అతను చనిపోయి మూడేళ్లయింది. ఈ విచార వార్త నీ కందించడం ఇష్టంలేక ఇన్నాళ్లూ నీ కంట పడలేదు. ఇప్పుడు ఒక ముఖ్య విషయం గురించి కావలిసి వచ్చింది."

భానుమతి మొహానికి చేతులు కప్పుకుని ఏడ్చేసింది. ఆమె మనసులో ఒకేసారి ఆశ్చర్యమూ, దుఃఖము కలిగాయి. "విచారించకమ్మా. అతనికి గుండెనొప్పివచ్చి, హఠాత్తుగా పోయాడు" అన్నాడు దామోదరం. ఆ దృశ్యాన్ని దూరంగా నిల్చుని చూస్తున్న ఉమ, గబగబ వచ్చి భానుమతిని పట్టుకుని ఖంగారుగా, "ఏం? ఏమైంది? ఏం జరిగిందండీ ?" అని దామోదరా న్నడిగింది. "ఆమెకొక విచారకరమైన వార్త చెప్పాను" అన్నాడు దామోదరం.

మనసులో ఉవ్వెత్తుగా పొంగివస్తున్న దుఃఖాన్ని తనలోనే అణిచేసుకుంటూ, అది రైల్వే ప్లాటుఫారమనీ, తనక్కడ నలుగురి ఎదుటా విచారం ప్రదర్శించకూడదనే స్పృహ ఉమను చూడగానే కలిగి, మౌనంగా తల వంచుకుని నిల్చుంది భానుమతి.

ఉమ మాత్రం "అరెరె! పోనీ ఆ విషయం మరోకసారి చెప్పలేకపోయారా?" అని భానుమతితో "ఉందామా, వెళ్లిపోదామా?" అని అడిగింది, ఖంగారుగా. భానుమతి ఏమీ అనలేదు. దామోదరం, "ఆమెకు మరొక ముఖ్య విషయంచెప్పాలి." అన్నాడు. భానుమతి, తన విచారం తనలోనే అణిచేసుకుంటున్నదని గ్రహించిన ఉమ, "సరే మాట్లాడుతూండండి. నేను కాఫీ తీసుకొస్తా" నంటూ వెళ్లింది.

సుప్రభాతం

"అతను నా ప్రియమిత్రుడు. తన ఆఖరి క్షణాలలో నా దగ్గర నీ గురించి రెండు వాగ్దానాలు తీసుకున్నాడు. అతనికి మొదటినుండీ నిన్ను మా అబ్బాయి కిచ్చి వివాహం చెయ్యాలనీ, నిన్ను బి. ఏ. దాకా చదివించాలనీ వుండేది. అతను చనిపోతూ కూడా, ఈ రెండు జరిపిస్తానని నేను మాట ఇచ్చాకే ప్రాణం విడిచాడు."

మెయిలు ప్లాటుఫారం మీదకు వచ్చింది. జనం ఇటూ అటూ తిరుగుతున్నారు. ఉమ, కాఫీ ఒక బోయ్‌చేత పట్టించుకు వస్తోంది. "మీతండ్రి కోరిక నెరవేర్చడంలో నువ్వు కూడా సహకరిస్తావను కుంటున్నాను" అన్నాడు దామోదరం.

భానుమతికి అనంతరావుగారి మాటలు జ్ఞాపక మొచ్చాయి. "నన్ను ఆలోచించుకోనివ్వండి." అంది.

"సరే. మరొక పదిహేను రోజుల తర్వాత మళ్లీ కలుసుకుందాం." అన్నాడు. ఉమ, భానుమతి దగ్గరికి వచ్చి, "కాఫీ తీసుకో." అని, భానుమతికి ఒక కప్పూ, దామోదరానికి ఒక కప్పూ ఇచ్చి తనొక కప్పు తీసుకుంది. మెయిలులో నుండి దిగేవాళ్ల సందడి తగ్గిపోయింది. మెయిలు ప్రయాణీకులు ప్లాటుఫారంమీద పచారు చేస్తున్నారు. దామోదరం, భానుమతి చాలా విచారంగా వుందని గ్రహించి, "మీ రింటికి వెళ్లండి. మళ్లీ అనంతరావు గారింట్లో కలుద్దాం." అన్నాడు. ఉమ, బరువు తీరినట్లు సంతోషించి భానుమతితో "పద! వెళ్దాం" అంది, ఇద్దరూ దామోదరం దగ్గర సెలవు తీసుకుని. గబ గబ స్టేషను బయటికి వచ్చారు.

డ్రైవరు వీళ్లను చూసి కారు వీళ్ల వద్దకు తీసుకువచ్చాడు. ఇద్దరూ కారులో ఎక్కి కూచు న్నారు, వెనుకసీటులో. కారు స్టార్టయింది. భానుమతి స్పృహ కోల్పోయి, ఉమ ఒడిలో వాలిపోయింది. కారు శరవేగంతో పరిగెత్తింది. ఉమ భానుమతిని పట్టుకుని వుంది, ఇంటికి వెళ్లేదాకా.


*   *   *

మరొక పది రోజుల తరువాత ఒకనాటి సాయంకాలం అనంతరావుగారింట్లో ఆయనా, ఆయన స్నేహితులూ కాలేజీ లెక్చరర్సూ అయిన రామ అయ్యంగార్, జగన్నాధరావుగార్లు మాట్లాడు కుంటూ కూచున్నారు. రామయ్యంగార్ ఏభై ఏళ్ల సన్నని నల్లని వ్యక్తి. ఆయనలో చురుకుదనం, నిశితంగా ఆలోచించే శక్తి కన్పిస్తూంటుంది. జగన్నాధరావు, పొట్టిగా, నల్లగా, కొద్దిగా చైనా వాళ్ల ముఖ కవళికలు కల మనిషి. ఆయన హిస్టరీ లెక్చరరు. వాళ్లు ముగ్గురూ ఆ రోజు ప్రొద్దున్నే ఆత్మహత్యా ప్రయత్నంలో విఫలమైన ఒక కాలేజీ విద్యార్థి గురించి మాట్లాడుకుంటూ క్రమంగా జీవితం గురించిన ఒక దీర్ఘ చర్చలోకి దిగారు.

"మానవ జీవితం అంటే అనంతంలో ఒక ప్రయాణం వంటిది. దీనికొక అర్థంగాని, పరమార్థంగాని వుందని నేను అనుకోను." అన్నారు రామయ్యంగార్, తన దళసరి అద్దాల కళ్లజోడు లోంచి పెద్ద కళ్లతో చూస్తూ.

"అలా అంటే నేనొప్పుకోను. వైజ్ఞానికంగా చూస్తే జీవితంలో, పరిణామ మనేది ఒక ముఖ్య సూత్రంగా కన్పిస్తుంది. మీరన్నదే నిజమైతే ప్రపంచంలో చెట్లూ చేమలూ, పశుపక్ష్య కీట కాదులూ, స్త్రీ పురుషులూ మొదలైన వైవిధ్యం, ప్రకృతిలో మూలశక్తులూ, ఖనిజాలూ, సముద్రాలూ, సరస్సులూ, ఎడారులు మొదలైన విచిత్రాలూ ఎందుకున్నాయో తెలియదు. ఇవన్నీ ఏ అనంతశక్తియొక్క స్వరూపాలో, తరిచి చూచిన కొద్దీ సృష్టిలో కన్పించే ఒక అద్భుతమైన 'ఆర్డర్' ఎలా ఏర్పడిందో మన కనూహ్యం. ఇంత గొప్ప విషయాన్ని ఆకళింపు చేసుకోగల, మానవ జీవితానికి అర్థం లేదని ఎలా అనగలం?" అన్నారు అనంతరావుగారు, సీరియస్‌గా ముఖంపెట్టి.

జగన్నాధరావుగారు మెల్లిగా ఆలోచిస్తూ, "ఏమోనండీ, మీ వైజ్ఞానికుల సంగతి నాకు తెలియదుగాని, చరిత్ర ప్రారంభమైన దగ్గరనుండీ మానవ జీవితంలో నాకు కన్పించేదల్లా పగా ద్వేషం, ప్రేమా, అసూయా అనే శక్తులకులోనై మానవులు ఉచ్ఛస్థితినుండి పతనమవడం మళ్లీ ఎలాగో ఉచ్ఛస్థితికి రావడం మళ్లీ పతనమవడం, ఇదే విధంగా చరిత్ర మళ్లీ మళ్లీ జరుగుతూండడం కన్పిస్తుంది. వ్యక్తిగత జీవితంలో కూడా ఇవే ప్రాధాన్యత వహిస్తాయి. పాపం ఆ విద్యార్థి ఒక ముస్లిమ్



అమ్మాయిని ప్రేమించాడు. కాని అతను హిందువుడు. వారి ప్రేమ విఫలమవక తప్పలేదు. అది భరించలేక అతను ఆత్మహత్యకు ఒడిగట్టాడు. ఇది ఒక తీవ్రమైన కాంక్ష. అప్పుడప్పుడు నాకనిపిస్తూంటుంది. మానవులంతా ఏదో ఒక బలీయమైన శక్తిచేత తరుమబడుతూవుంటారు. ఆ శక్తి పైకి ఒక ప్రగాఢమైన కాంక్షగా కన్పిస్తుంది. దానివలననే యుద్ధాలు చేస్తారు. రాజ్యాలు స్థాపిస్తారు. ప్రేమిస్తారు. దొంగతనాలూ, ఖూనీలూ చేస్తారు. వీటన్నిటికీ మనం ఏవేవో కారణాలు చెప్పుకుంటాం. కానీ అసలు కారణం నా ఉద్దేశంలో, మానవుడు విధి చేతుల్లో కీలుబొమ్మై ఈ పనులన్నీ చేస్తూంటాడని, విధి నెదుర్కొనగల శక్తి మానవుడిలో వుందని నేననుకోను. అలావున్ననాడు ఈ మారణ హోమాలకు స్వస్తి చెప్పి, సుఖ శాంతుల్ని స్థాపించుకుని సఖ్యతతో మానవజాతి మెలగ గలదు'' అన్నాడు.

''మా సైంటిస్టులు చేస్తున్న పని అదేగా! వాళ్లు విధి నెదురిస్తున్నారో లేదో నేను చెప్పలేను. కాని, మానవుడిలో ప్రజ్వలితమవుతుండే కాంక్షను దుష్టశక్తిగా రూపొందనీయక, అది ప్రకృతిని జయించడానికి ఉపయోగిస్తున్నారు. ప్రకృతిని జయిస్తున్న మానవుడు తనని జయించలేకపోతున్నాడు, పశ్చిమ దేశాల్లో! కాని ప్రాచ్య దేశాల్లో మానవుడిక్కి, తనను తాను జయించడమే ప్రథమ పాఠమైంది. తనని తానుజయించి ప్రకృతిని జయించిన మానవుడు ఈ పరిణామ క్రియలో ఒక ఉన్నత స్థాయినందుకొనగలుగుతాడనేది నిర్వివాదాంశం'' అన్నారు అనంతరావుగారు.

''అసలు నాగరికత లనేది మానవుడి పురోభివృద్ధికి సూచనైతే, ఇప్పటికి ఎన్ని రకాల నాగరికతలు ఉచ్ఛదశను చెంది, పతనంకాలేదు. రోమను, గ్రీకు, ఈజిప్ష్రియన్ నాగరికతలు ఎలా పతనమయ్యాయి! మనదేశంలో ఎంత అభ్యున్నతి నుండి పతనం కలిగింది! ఇప్పటి ఈ వైజ్ఞానికయుగం కూడా పతనమై తీరుతుందనే నా నమ్మకం. మీకు పరిణామంలో నమ్మకం వుందిగాని, చరిత్రను చూస్తే, మానవజాతి పరిణామమంతా, ఉచ్ఛస్థితికి వెళ్తూండడం మళ్లీ అధఃపతనమౌతూండడమే కన్పిస్తుంది. ఎప్పటికైనా మానవుడు అత్యున్నతస్థాయి నందుతాడనీ, ఇక ఆ నాగరికతకు పతనం వుండదనీ నేను నమ్మను'' అన్నాడు జగన్నాథరావు.

ఒకవిధంగా, మీరు చెప్పిన దానిలో కొంత నిజం ఉందని ఒప్పుకోవాలి. ఒకప్పుడు భారతదేశ నాగరికత చాలా ఉత్కృష్టమ స్థాయికి వెళ్లింది. మళ్లీ మన జాతి పతనమైందంటే కారణం ఏమిటి? జీవితం చాలా విచిత్రమైనది. ఒకవైపు ఉచ్ఛస్థితికి వెళ్లడానికి కావలసిన అవకాశాలు కన్పిస్తూనే, మానవుణ్ని పతనానికిలాగే ప్రకృతిశక్తులకు మానవుణ్ని లొంగదీసేస్తుంది. ఇది మనలోని లోపమా? ప్రకృతిలోని లోపమా? అన్న సందేహం వస్తుంది. వెలుగు నీడలలా మంచి చెడ్డలు ఒకదాని నొకటి అంటిపెట్టుకొని వుంటాయి. ఆటంబాంబు నిచ్చిన విజ్ఞానమే అణుశక్తినీ మానవజాతికి ప్రసాదించింది. కాని ఏది ఏదో తెలుసుకోవడం కష్టం. తెలుసుకోగానే మానవుడు ఉచ్ఛస్థితికి వెళ్లగలుగుతాడు'' అన్నారు అనంతరావుగారు.

''మంచిని చెడు ఒక తెరలా ఆవరిస్తే, చెడుని మంచి తన నీడలా ఉపయోగించుకుంటుంది. మహాభారతంలో శకుని పాత్ర చాలా విశిష్టమైనది. దుర్యోధనుడిమీద అతను పగ దీర్చుకోవడం, జీవితంలో మనకందని ఒకసత్యాన్ని తెలుపుతుంది. దుర్యోధనుడు చెడ్డవాడని, భారతం మామూలుగా చదివేవారనుకుంటారు. కాని దుర్యోధనుడు చెడ్డవాడని అనడానికి వీలులేదు. పట్టి అసూయాపరుడూ, అభిమానధనుడూ అని చెప్పచ్చుగాని, పైకి కన్పించేంత చెడ్డవాడుకాదు. అసలు దుర్మార్గమంతా శకునిది. మాయాజూదం ద్వారా అన్నదమ్ముల మధ్య విరోధాగ్నిని ప్రజ్వరింపజేసి, ఆ అగ్నిలో దుర్యోధనుడు నూర్గురు తమ్ముళ్లతో సహా ఇంధనంలా మాడిపోయేట్లు చెయ్యడం, శకుని కుయుక్తికి ప్రయోజనం. శ్రీకృష్ణపరమాత్మ,దుర్యోధనుడి అమాయకత్వం అనేక సమయాలలో బైట పెడ్తూనేవున్నాడు'' అన్నాడు రామయ్యంగారు.

జగన్నాథరావు, ''అసలు మంచితనానికి అర్థం ఏమిటో బోధపడదు. ధర్మరాజు, మంచితనంకోసం అంత చేతకాని వాడిలా ఎందుకు ప్రవర్తించాలా ? అని నా సందేహం'' అన్నాడు.

''భారతందాకా ఎందుకు? మన స్వాతంత్ర్య పోరాటాన్ని ఉదాహరణగా తీసుకుందాం. ఇది మన కళ్లెదుట జరిగిందికదా. మహాత్మాగాంధీ, అహింసకు ప్రాధాన్యత ఎందుకిచ్చారో చాలామందికి తెలియదు. బ్రిటిష్‌వాళ్లతో పోరాడితేనే గాని స్వాతంత్ర్యంరాదని నమ్మినవాళ్లకు, అహింసద్వారా, సత్యాగ్రహం ద్వారా స్వాతంత్ర్యం లభించిందంటే ఆశ్చర్యంగా ఉంటుంది. కాని పైకి పట్టి చేతకానితనంలా కన్పించే అహింసలో, వ్యక్తియొక్క త్యాగం, ధైర్యం, చేరినప్పుడు అద్భుతమైన శక్తిలా మారే గుణంవుంది. ధర్మరాజు మంచితనం గూడాఅంతే'' అన్నారు అనంతరావుగారు.


''అది నిజమే. జీవితం అర్థంలేనిదిలా కన్పించినా, జీవితానికీ, సృష్టియొక్క మూలతత్వమైన భగవత్తత్వానికీ ఏదో సంబంధం వుందనిపిస్తుంది'' అన్నారు రామయ్యంగారు.

''ఆ సంబంధం తెలియకే చరిత్ర ఇలా చర్విత చర్వణం అవుతోంది కాబోలు'' అన్నారు జగన్నాథరావుగారు.


''అది తెలుస్తే అసలు మోక్షమే లభిస్తుందనీ, చావు పుట్టుక లుండవనీ మన ఋషులు చెప్పారు'' అని అనంతరావుగారు నన్నారు. తరువాత వారి ముగ్గురు ధోరణి వేదంతంలోకి మారింది. కొంత సేపు వేదాంతచర్చ జరిగాక, జగన్నాథరావుగారూ, రామయ్యంగారు వెళ్ళిపోయారు.

అనంతరావుగారు చాలాసేపు ఒక్కరూ ఆలోచిస్తూ కూచున్నారు. మంచేదో, చెడేదో, నిజమేదో, అబద్ధమేదో తెలుసుకోవడం చాలా కష్టం అనుకున్నారు.

(సశేషం)



సత్తు రూపాయి



— ఎ. విశ్వేశ్వరరావు

వీధి స్తంభం వెలుగులో పరీక్షగా చూశాడు సుబ్బారావు. "సత్తురూపాయి." అయ్యరుహోటల్లో కాఫీ తాగినప్పుడు తన దగ్గరికి వచ్చి ఉండాలి ఇది. ఎలాగైనా దాన్ని మార్చాలనిపించింది అతనికి. ఎవరికి మటుకు వుంటుంది? దాన్ని తన దగ్గర వుంచు కోవాలి!

దూరంగా ఐందరు మిఠాయి దుకాణం కనిపించింది. దుకాణం చుట్టూ జనం విరగబడుతున్నారు. నెమ్మదిగా గుంపులో జొరబడి చేతిని ముందుకు చాచాడు. కొట్టువాడు హడావుడిగా అరుస్తున్నాడు, డబ్బులు గళ్లాలోకి విసురుతున్నాడు. ఇచ్చిన డబ్బు కూడవన్నా చూడటంలేదు. "పావలా పకోడి." అరిచాడు సుబ్బారావు. చేతిలో రూపాయి బిళ్ల పట్టుకు ఎవరితోనో మాట్లాడుతున్నాడు కొట్టువాడు. సుబ్బారావుకి భయం వేసింది. వాడు చేతిలో రూపాయిని చూస్తుంటా డేమోనని. అందరూ తననే చూస్తున్నట్టుగా వుంది.

"ఎవరిదండీ ఈ రూపాయి?" కొట్టువాడు ప్రశ్నించాడు. "నాదే.." ఏదో చెప్పబోయాడు సుబ్బారావు నాలిక తడుపుకుని. "పావలా పకోడీలు కదూ అడిగారు?" చటుక్కున డబ్బు లోపల వేసుకున్నాడు. సుబ్బారావు గుండె కుదుటపడింది. మూడ్పావలా, పకోడీలు తీసుకుని హుషారుగా, పడకలాటి నడుకు పెట్టాడు.

* * *

మల్లెపూల కొట్టు దగ్గరికి వచ్చేసరికి, పూలు తీసుకోవాలని గుర్తుకొచ్చింది సదానందానికి. కుడి చేతిలోని స్వీట్సు పాకెట్ని ఎడమ చేతిలోకి మార్చి, జేబులో చెయ్యిపెట్టి రూపాయి కాసు బయటికి తీశాడు. ఆ రూపాయ వింతగా అనిపించింది సదానందానికి. బయటకు తీసి లాంతరు వెలుగులో పరీక్షించాడు. సత్తురూపాయ. ఒళ్లు మండింది సదానందానికి. అసలే నెల చివరిరోజులు. కరువులో అధిక మాసం. "సరే! ఏంచేస్తాం! అంతా ఖర్మ." తన అజాగ్రత్తని 'కార్మ' సిద్ధాంతంతో సరిపెట్టు కున్నాడు.

"ఎవరిచ్చివుంటారూ? ఇంకెవరూ? అమిఠాయి కొట్టువాడే!" మళ్లీ వెళ్లి ఇచ్చి వద్దామనిపించింది సదానందానికి. దూరం గుర్తుకొచ్చేసరికి, నీరసం ముంచుకొచ్చింది. 'పోనీ రేపు వెళుదాం అని సరిపెట్టు కోబోయాడు. "అదేమిటి సార్! మా దగ్గర అసలు సత్తురూపాయలు వుండనే వుండవు." అంటే వాడు?" అది జేబులో బరువుగా అనిపించసాగింది సదానందానికి. ఏమయినాసరే మార్చాలనిపించింది.

నెమ్మదిగా పూలకొట్టు దగ్గరికి నడిచాడు సదానందం. 'ఎలాగయ్యా మూర?' పూలదండలని చూచి అడిగాడు సదానందం.

"మూర పావలా." కొంచెం తల బిరుసుగానే వుంది సమాధానం.

"రెండు మూరలివ్వు." బెరుగ్గా అడిగాడు సదానందం.

రూపాయ అతని చేతిలో పెట్టాడు. అంతే! "ఇదేం రూపాయయ్యవ్ తీసుకో, తీసుకో?" తిరిగి తన చేతిలోనే పెట్టేశాడు.

"ఈ రూపాయకేమోయ్? విక్షేపం లాటిది?" ఎంత వద్దనుకున్నా అతని మొహం రంగులుమారాయి. జేబులో అదృష్టవశాత్తు రెండు పావలాలు వున్నాయి. "పోన్లే! ఇవి తీసుకో!"

దీపం వెలుగులో ఆ పావలా బిళ్లల్ని శల్యపరీక్ష చేస్తుంటే, వాడిని మింగేద్దామనిపించింది సదానందానికి.

మల్లెపూల దండ తీసుకుని నడచి వచ్చేసరికి, వెనకాల నవ్వులు వినిపించాయి. ఆ కొట్టువాడు ప్రక్కవాడితో అంటున్నాడు. "ఆడి వాలకం ఇందాకట్నుంచి చూస్తూనే వున్నా! దొంగ యవ్వారంగాడని ముందే అనుకున్నాలే!" మళ్లీ నవ్వు. సదానందం తరువ ఏతున్నట్టుగా పరిగెత్తాడు.

సదానందానికి ఇంకోసారి ప్రయత్నం చేయాలని పించింది ఇంకెవరితోనైనా. రిక్షా మాట్లాడుతున్నప్పటికి ఒక ఆలోచన మెదిలింది అతని మనస్సులో. "రిక్షా వాడికిచ్చేస్తేసరి! వాళ్లెక్కడైనా మార్చేసుకుంటారు. వాళ్లకి ఇటువంటివి అలవాటేగా."

"ఏయ్ రిక్షా! వస్తావా?"

"ఎక్కడికి బాబూ?"

"నల్లపాడు చెరువు దగ్గరకి."

"చెరువు దగ్గర ఎక్కడండీ?"

ఇంటికి తీసుకెళితే, తాను రాత్రి ఇచ్చిన రూపాయి సత్తుదని తెలిస్తే, పొద్దున్నే మళ్లీ తయారవుతాడు వీడు.

"చెరువు దగ్గరే దిగిపోతా! లోపలికి పోనక్కర్లేదులే."

"అర్ధరూపా యిప్పించండి."

ఇంకోసారైతే బేరమాడే వాడే! మరి తన అవసరం. ఏమైనాసరే, ఆ రూపాయ మార్చాలి.

"పద! పోనీ!."

పావలా బేరానికి, అర్ధరూపాయ వస్తోందని మస్తానుకి చాలా ఉత్సాహంగా వుంది. జోరునపోతున్నాడు. "ఇవాళ పుల్లిగాడి హోటల్లో బాగా తినవచ్చు, వాడు కూరలూ అవీ ఎంత రుచిగా చేస్తాడనీ?" నోరు వూరిపోతోంది మస్తానుకి.

రిక్షాలో కూర్చున్న సదానందం ఆలోచనలు వేరే విధంగా వున్నాయి. రిక్షా దిగంగానే వాడికి రూపాయ ఇస్తాడు. వాడు అది సత్తుదని కనిపెడితే? వాడి కివ్వటానికి తన దగ్గర ఇంక డబ్బులు లేవే? ఇంటి దగ్గరైనా వుంటాయని నమ్మకంలేదు. గుండె గుబేలుమంది సదానందానికి.

రిక్షా మెయిన్ రోడ్డు దిగి మలుపు తిరిగింది. సదానందానికి చెమట పోస్తోంది. ఏడుకొండలవాడి దయ అనుకున్నాడు సదానందం.

"దిగండి బాబూ" అన్నాడు మస్తాను.

రిక్షా దిగాడు సదానందం.

నెమ్మదిగా రూపాయి మస్తాను చేతిలో పెట్టాడు. మాట్లాడకుండా జేబులో వేసుకున్నాడు. అర్ధరూపాయి చేతిలో పెట్టాడు.

* * *

రిక్షా నడిపిస్తున్నాడు మస్తాను. ఆనందంగా వున్నప్పుడు అట్లా చేయడం వాడి కలవాటు. పుల్లిగాడి హోటల్లో భోజనం గురించి ఊహించుకుంటున్నాడు మస్తాను.

"పుల్లయ్యా! భోజనం పెట్టు!" కేక వేశాడు. "అరువులు లేవురా!" ప్రతిమాటుకున్న ధోరణితో అన్నాడు పుల్లి.

నిర్లక్ష్యంగా రూపాయ బిళ్ల విసిరేశాడు బల్లమీదకి మస్తాను.

"ఇదిగో! నిన్నటికీ, ఇవాల్టికీని."

కిసుక్కున నవ్వేడు పుల్లి. "ఎక్కడిదిరా నీకిది?"

"ఏం?" తెల్లబోయాడు మస్తాను. "నన్నేరా నీవు మోసం చేసేది?"

చేతిలోకి తీసుకున్నాడా రూపాయిని మస్తాను. అతనికి దుఃఖం వచ్చింది. రూపాయ నష్టం. వర్షించిన

విస్తరి ముందు నుంచి లేచి వచ్చాడు మస్తాను.

"ఫరవాలేదులే! ఇవాళ్టికి తిను." జాలి ధ్వనించింది పుల్లి కంఠంలో.

"ఏం ఫరవాలేదు." గంభీరంగా అని బయలుదేరాడు మస్తాను.

మనసు కుతకుత లాడింది మస్తానుకి. నెమ్మదిగా సత్రం అరుగు మీద చేరాడు. బిచ్చగాళ్ళు, రోజు సంపాదనంతా ఎంచుకుంటున్నారు. గొంగగుడ్డోడు మనవడితో ఏదో మాట్లాడుతున్నాడు. వాడు గొంగి గుడ్డాడని అందరికే తెలిసినా, తెలిసిన వాళ్ళ దగ్గరే వాడింకా నటిస్తాడు.

చటుక్కున ఒక ఆలోచన తట్టింది మస్తానుకి. గుడ్డోడు 90 నయాపైసలిచ్చి రూపాయలు కూడ బెడతాడని. వాడి మనసులో పాపం, పుణ్యం రాలేదు. ఎలాగైనా రూపాయ మార్చాలి అంతే."

"తాతా? పైసలిస్తావేటి? రూపాయిస్తా."

"ఎవరదీ! మస్తానా! నీ కెందుకురా పైసలు." నవ్వాడు గుడ్డితాత.

"సరేలే తీసుకో! ఒరే చిన్నోడా! మస్తానుకి పైసలివ్వరా!"

రూపాయి కాసు చేతిలో పెట్టాడు మస్తాను. పెట మీద మోదించి చూశాడు తాత. బొడ్లో దోపుకున్నాడు.

* * *

బజారులో నడుస్తున్నారు తాత, మనవడు. పేవ్‌మెంటు దగ్గర కొట్టు దగ్గర ఆగారు. తాతకి చిన్నప్పట్నుంచో అమూలాలన వేలాడుతున్న ఎర్రలాగూ మనవడికి కొనిపెట్టాలని వుంది. ఇదిగో! ఇవాళ్టికి పైసలు పోగయ్యాయి.

"బాబూ! ఆమూలాని ఎర్రలాగూ ఎంతండి?"

"మూడుంబావలా!" తేరిపార చూచాడు.

"ఒరేయ్! నీవు గుడ్డివాడవైతే, ఆ లాగు ఎలా కనపడిందిరా?" వాడు ఆశ్చర్యపోయాడు.



"ఏదో! పొట్ట కోసం బాబూ"

"ఇదిగో చిన్నోడా? డబ్బు లివ్వరా?"

లాగూ తీసుకున్నాడు "చిన్నాడు." వాడి మొహములో ఆనందం వెల్లివిరుస్తోంది.

"ఏయ్! చెల్లని రూపాయిస్తావేంరా!" గర్జించాడు కొట్టువాడు.

"చెల్లని రూపాయా!" చేతిలోకి తీసుకుని పరీక్షగా చూచాడు. అంతా అర్థమయింది వాడికి.

కొట్టువాడు లాక్కున్నాడు లాగూని వాడి చేతిలోంచి. చిన్నబోయింది చిన్నాడి మొహం.

తాత పెదాల మీద చిరునవ్వు వెలిసింది. "ఒరేయ్ చిన్నోడా! సత్రానికి పోరా! నేవస్తాలే."

గబగబా నడుస్తున్నాడు తాత బజారులోంచి. సందులు, గొందులు తిరిగి ఒక షాపు ముందు చేరాడు. "ధనుర్దాసూ!" కేకేశాడు తాత. ఇదిగో వస్తున్నా.


మంతనాలు జరిగాయి. ముసలాడి చేతిలో ఏదో వేస్తూ, ముసలాడు ఇంటి ముఖం పట్టాడు.

ఈ కథలో రూపాయ బిళ్ల చాలా చేతులు మారింది. దీనివల్ల ఎందరో కష్టాలు, మానసిక వ్యధ పొందారు. ఏది ఏమైనా, సుబ్బారావు మిఠాయి కొట్టు వైపు వెళ్లడం లేదు. సదానందం మళ్ళా వాడి దగ్గర పువ్వులు కొంటే ఒట్టు. గుడ్డితనం, తెలిసిన వాళ్ళ దగ్గర నటించటం మంచిది కాదని తెలుసుకున్నాడు గుడ్డివాడు. మస్తాను సత్రపు ఛాయలకే వెళ్లడం మానుకున్నాడు. కాని, ఆ రూపాయ మటుకు, అలాగే వుంది. ధనుర్దాసు దగ్గరకే చివరికి చేరిందంటే....

మధ్యాహ్నం బజార్నుంచి వచ్చి, సొరుగులాడేసరికి అయ్యరు కళ్లు జిగేలుమన్నాయి. భూమి గుండ్రంగా వుందని అతనికి అప్పుడే తెలిసింది. ఏళ్ల తరబడి, తను మార్పులేకుండా వున్న రూపాయ, నిన్న సుబ్బారావు చేతిలోకి పంపబడిన రూపాయ, ఇరవైనాల్గు గంటలలో తిరిగి తన దగ్గరకే చేరింది. ఆ 'సంవత్సరం' మీద పొట్టు అతనికి బాగా గుర్తు. అదే, ఆరూపాయే.

బిత్తరపోవడం తప్ప, ఏం చేయలేకపోయాడు అయ్యరు.

కాని! వాడికేం తెలుసు? తన దగ్గర పని చేస్తున్న ధనుర్దాసు, సత్తు బిళ్లల్ని చవగ్గా కొని, తన క్యాష్ బాక్సులోని బిళ్లలతో మారుస్తాడని, అప్పుడప్పుడూ తను క్యాష్ అప్పచెప్పినప్పుడు?



కమ్యూనిస్టుదేశాలలో కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్

(గత సంచిక తరువాయి)

ఆర్. వెంకట్రామన్

"షోనేఫెల్డ్!" తూర్పుబెర్లిన్ విమానాశ్రయానికి ఇది క్రొత్తపేరు. కామరాజ్ రష్యానుంచి బయలుదేరి తూర్పుజర్మనీలోవున్న ఈవిమానాశ్రయంలో దిగారు. తూర్పుజర్మనీ నేషనల్ అసెంబ్లీ అధ్యక్షుడు డాక్టర్ ఎరిక్ చాఫ్స్, విదేశాంగశాఖ సహాయమంత్రి శ్రీ స్టిపి, భారతదేశంలో తూర్పుజర్మనీ వాణిజ్య ప్రతినిధి హెర్బర్ట్ ఫిషర్ మొదలయిన నాయకులు కామరాజ్ కు విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు.

మేము విమానం నుంచి దిగీదిగగానే పెద్దగా వాన ప్రారంభమయింది. కాని ఆహ్వాన సంఘాధ్యక్షుడు ఆ వానను లెక్కచేయక, ఆహ్వానోపన్యాసం పూర్తిగా చదివి ముగించారు. చాల పట్టుదల కలవారు జర్మనీ వారనే పేరుంది. ఆ పట్టుదలను ఆ ఆహ్వాన సంఘాధ్యక్షుడు నిరూపించి చూపారా?

హిట్లరు తమ శరణు పొందడానికి ముందు మిత్రరాజ్యాలు ఒక ఒప్పందం చేసుకున్నాయి. దాని ప్రకారం బ్రిటిష్, అమెరికా, రష్యా సైన్యాల ఆక్రమణలో వున్న భాగాలని, మూడు భాగాలుగా విడదీశారు. 1945 లో జరిగిన యాల్టా మహాసభలో ఫ్రాన్సు కూడా ఈ విధంగా జర్మనీని ఆక్రమించుకొనే దేశాలతో ఒకటిగా చేర్చుకొనబడింది.

హిట్లరు వోడిపోయిన ఐదు సంవత్సరాలతర్వాత, బ్రిటిష్, అమెరికా, ఫ్రాన్సు ఆక్రమించుకున్న మూడుభాగాలు ఒక్కటిగా చేర్చబడి పశ్చిమజర్మనీగా రూపొందింది. సోవియట్ సైన్యాల ఆక్రమణలో వున్న జర్మనీభాగం తూర్పు జర్మనీగా రూపొందింది.

1954 లో తూర్పు జర్మనీ తను స్వతంత్ర దేశమని ప్రకటించుకుని, ఇతర దేశాలతో సరాసరి సంబంధ బాంధవ్యాలు పెట్టుకొనగల అధికారం పొందింది. బెర్లిన్ నగరంలోను ఒక భాగం తూర్పు జర్మనీలోను, మరొకభాగం పశ్చిమ జర్మనీలోను చేరిపోయాయి. అందువల్ల ప్రస్తుతం పశ్చిమ జర్మనీ తూర్పుజర్మనీ జర్మనీకి వారసమైన దేశాలమని చెప్పుకుంటున్నాయి.

1954 లో పశ్చిమ జర్మనీ 'నాటో' కూటంలో చేరింది. తర్వాత మరుసటి సంవత్సరం సోషలిస్టు దేశాలన్నీ ఒక్క కూటంగాచేరి, 'వార్సాఒప్పందం' అనే సైనిక ఒప్పందం చేసుకున్నాయి. దీనిలో తూర్పు జర్మనీకి స్థానం ఏర్పడింది.

ఈవిధంగా, తూర్పు పడమర జర్మనీల మధ్య విరోధం తీవ్రంగా పెరుగుతూ వచ్చింది. తూర్పు పశ్చిమ బెర్లినుల మధ్య రాకపోకలు నిరాఘాటంగా వున్నప్పుడు, తూర్పు జర్మనీ నుంచి, పశ్చిమ జర్మనీకి 40 లక్షల జనం వలస వెళ్లారని అంటున్నారు. దీనివల్ల తూర్పు జర్మనీలో జనసంఖ్య తగ్గి, నిపుణులయిన కార్మికులు మరీ తగ్గిపోయారు. ఈవిధంగ ప్రజలు పశ్చిమ జర్మనీకి వలసపోవడం నివారించడానికి తూర్పు జర్మనీ పెద్ద గోడకట్టి, అనుమతి లేకుండా దానిని దాటివచ్చేవారిని కాల్చివేయసాగింది. ఈ "బెర్లిన్‌గోడ" ఏర్పడిన తర్వాత తూర్పుజర్మనీ నుంచి పశ్చిమ జర్మనీకి వలస వెళ్లడానికి వసతి లేకపోయింది. తూర్పు జర్మనీలో వున్న నిపుణులయిన కార్మికులు అక్కడే స్థిరపడిపోయే పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల పరిశ్రమలు త్వరగా పెరిగి పరిశ్రమరంగంలో విశేషాభివృద్ధి కలిగింది.

తూర్పు జర్మనీని విదేశాలు చాలామట్టుకు గుర్తించలేదు. తూర్పు జర్మనీని గుర్తించిన దేశాలతో తన సంబంధ బాంధవ్యాలు తెంచుకుంటానని పశ్చిమ జర్మనీ ప్రకటించింది. దీనికి "హాల్‌స్టీన్ డాక్ట్రిన్" (హాల్‌స్టీన్ విధానం) అనిపేరు.

అయితే, ఆ సమయంలోను, పశ్చిమ జర్మనీ తూర్పుజర్మనీతో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తూనే వుంది.


కామరాజ్ తూర్పు జర్మనీకి వెళ్తున్నారని తెలియగానే, పశ్చిమజర్మనీలో ఆందోళన హెచ్చింది. కామరాజ్ అక్కడికి వెళ్లరాదనే మాటలు గూడా జరిగాయి కాని, కామరాజ్ వాటిని ఎంతమాత్రమూ లక్ష్యపెట్టలేదు. తాము తూర్పు జర్మనీ ఆహ్వానాన్ని అంగీకరించినట్లు స్పష్టంగా తెలియజేశారు.

భారత ప్రభుత్వం తూర్పు జర్మనీని గుర్తించలేదు. ఉభయదేశాల మధ్య రాయబారుల నియామకమూ జరుగలేదు. అయితే ఇది ప్రభుత్వ స్థాయిలోని పరిస్థితే కాని, ఆచరణలో మట్టుకు ఉభయదేశాలమధ్య వాణిజ్య ప్రతినిధుల మూలంగా ప్రత్యక్ష సంబంధం ఏర్పడేవుంది న్యూఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసు— ఈ నాలుగు నగరాలలోను తూర్పుజర్మనీ వాణిజ్య ప్రతినిధుల కార్యాలయాల మూలంగా భారతదేశంతో సంబంధం పెట్టుకున్నది. తూర్పు జర్మనీ వాణిజ్య ప్రతినిధి డాక్టర్ హెర్బర్ట్‌ఫిషర్ హిట్లర్ కాలంలో జర్మనీ విడచి పరుగెత్తివచ్చి భారతదేశంలో గాంధిజీ వద్ద సేవాగ్రాంలో పెక్కేళ్లు గడపినట్టివారు, మేము తూర్పు జర్మనీలో వివిధ ప్రాంతాలకు వెళ్ళినప్పుడు, మావెంట వచ్చి, మాకు చాల సహాయం చేశారు.

కామరాజ్, నేను తూర్పు జర్మనీ చేరిన రోజు సాయంకాలం మొట్టమొదటి పనిగా బెర్లిన్ నగరంలో తిరిగివచ్చాము. నగరంలోని పెక్కు భాగాలలో యుద్ధంవల్ల కలిగిన నష్టాలు ఇంకా కనిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాలలో పునర్నిర్మాణం లేక శిధిలాలు అలాగే వున్నాయి. కొత్తగా నిర్మించబడిన భాగాలు కొన్నిటిని చూచాము. వాటిని నూతన పద్ధతిలో నిర్మించారు.

"ప్రీఫ్యాబ్రికేటెడ్ హౌసింగ్" పద్ధతిలో కట్టిన ఒక యింటికి వెళ్లాము. దానిలో కాపురమున్నవారు ఒక కసాయి దుకాణం యజమాని. ఆయన వసించిన భాగంలో రెండు గదులున్నాయి. ఒక భారత నాయకుడు అనిరీక్షితంగా తనయింటికి వచ్చినందుకు ఆయన ఎంతో పుత్సాహం చూపారు. ఆయన రాబడి, జీవిత పరిస్థితి, మొదలయినవాటిని అడిగి వివరంగా తెలుసుకున్నారు కామరాజ్.

తూర్పు జర్మనీలో నానాటి [illegible]



పరిశ్రమలమంత్రి శ్రీమతి నాశ్‌తో కామరాజ్

దున కామరాజ్ తొలిసారిగా తమ కాలువను కప్పు కున్నారు.

బెర్లిన్ నగరంలో కైజర్ చక్రవర్తి ఏ ప్రాసాదం నుంచి ప్రథమ ప్రపంచ సంగ్రామం ప్రకటించాడో ఆ ప్రాసాదంనుంచే సోషలిస్టు విప్లవ ప్రకటన చేయబడిందని ఆ ప్రాంతం మాకు చూపారు. ఆరాత్రి నేషనల్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు కామరాజ్ కు విందుచేసి సత్కరించారు.

ఆగష్టు 1 వ తేన మేము సోషలిస్ట్ యునైటెడ్ ఫ్రంట్ ముఖ్యనిర్వాహకులైన ఆల్‌బర్ట్ మార్టిన్, హెర్మన్ మేటర్న్‌లను సోషలిస్టు యునైటెడ్ ఫ్రంట్ కార్యాలయంలో కలుసుకున్నాము. ఆరోజు జరిగిన చర్చలలో తూర్పు జర్మనీ నాయకులు తమకు పశ్చిమజర్మనీ విషయంలో వున్న భయం తెలియ జేశారు. తాము పశ్చిమజర్మనీతో శాంతియుత సహ జీవితం నెరపడానికి ఇష్టం ప్రకటించారు. పోలెండ్‌లో కొంతభాగం, జెకోస్లావియాలో కొంతభాగం పశ్చిమ జర్మనీలో చేర్చాలని పశ్చిమజర్మనీ నాయకులు చేసే ప్రచారాన్ని తూర్పుజర్మనీ నాయకులు ప్రస్తావించి, ఇలాటి ప్రచారాల వల్ల, వాదాల వల్ల ప్రపంచశాంతికే భంగం ఏర్పడుతుందని అన్నారు. ''తూర్పుజర్మనీ, పశ్చిమజర్మనీ అనే రెండు దేశాలు, విడివిడిగా వుండ డాన్ని ప్రపంచం గుర్తించక తప్పదు. ఇదే వాస్తవ పరిస్థితి'' అనికూడా వారన్నారు.

తూర్పుజర్మనీ పెక్కు రంగాలలో చాల పురోభి వృద్ధి సాధించిందని, ఇప్పటి లెక్కలను బట్టి పరిశ్రమ రంగంలో యూరోపు దేశాలలో తమ దేశంది ఐదవ స్థానమని తూర్పుజర్మనీ నాయకులన్నారు.

''మా దేశంలో ఇనుము లేదు. ఇనుము విశేషంగా పశ్చిమజర్మనీలో వుంది. అయినప్పటికీ, కఠిన పరిశ్రమ మూలంగా పోలెండ్‌నుంచి నేలబొగ్గును, సోవియట్ రష్యానుంచి ముడిఇనుమును తెచ్చి పెద్దయంత్రా గారాలు నెలకొల్పాము.'' అని వారు చాల గొప్ప చెప్పు కున్నారు.

''1945 వ సంవత్సరం మాకు అతిక్లిష్టమయిన పరీక్షా కాలం. అప్పుడు మేము ఫాసిస్టులను మాత్రమే ఎదిరించాము. పెట్టుబడిదారులను, పెట్టుబడి దారీ తత్వాన్ని మేము ఎదిరించలేదు. మేము అనుసరిస్తున్న సోషలిజానికి, ఇతర దేశాలు అనుసరించే సోషలిజానికి చాల వ్యత్యాసం వుంది. మా దేశంలో భూస్వామ్యం గరిష్ఠ ప్రమాణం 250 యకరాలు. యుగోస్లావి యాలో 15 యకరాలు మాత్రమే. మా దేశంలో ఇంకా ప్రైవేటు వ్యాపారం సాగుతున్నది. మేము ప్రైవేటు వ్యాపారాన్ని రద్దు చేయలేదు. అందువల్ల ఆర్థిక విషయంలో మాకూ, ఇతర సోషలిస్టు దేశా లకూ మార్పు వుందనడం స్పష్టం. ఇక్కడ సోషలిస్టు సమాజ వ్యవస్థను స్థాపించాలని కోరేవారు పూర్వం ఏ పార్టీలో వున్నాసరే, ధనవంతులు, కార్మికులు, వ్యాపారస్థులు అయినాసరే, ప్రస్తుతం అందరం ఒక్క సమష్టి సంఘంగానే వున్నాము.


''మా దేశంలో ఇప్పుడు ఐదు రాజకీయపక్షా లున్నాయి. వాటిలో దక్షిణపక్షం మొదలుకొని వామ పక్షం వరకు వివిధ స్థాయిసంఘాలున్నాయి. ఈ ఐదు పార్టీలను కలసికట్టుగా వుంచడమే మా నేషనల్ ఫ్రంట్. ఈ ఫ్రంట్ ఫాసిజానికి ఎదిరి. ఈ ఐదు రాజకీయ పక్షాలు అన్నివిషయాలకు సంబంధించిన సమస్యలను వివరంగా చర్చించి నిర్ణయాలు చేస్తుంది. ఈ నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా జరుగుతున్నాయి. మేము ఐక్యరాజ్యసమితి సభ్యులుగా చేరి విశ్వశాంతికి పాటుపడాలని వాంఛిస్తున్నాము. దానికోసం ఐక్య రాజ్యసమితికి దరఖాస్తులు కూడా పెట్టుకున్నాము'' అని వారు అన్నారు.

కామరాజ్ వీరికి సమాధానంగా మాట్లాడినప్పుడు ''మీ దేశంలో ఐదు పార్టీలు ఐకమత్యంతో ప్రభు త్వం నిర్వహించడం మాకు ఆశ్చర్యం కలిగిస్తున్నది. అందులోను వివిధ విధానాలు, సిద్ధాంతాలు వున్న పక్షాలు ఈవిధంగా ఒక్కటిగా పనిచేయడం అరుదు'' అని అన్నారు.

''ఈ విధంగా మేము ఐకమత్యంతో వుండడానికి కారణం మా దేశం చుట్టుపట్టున వున్న పరిస్థితే. మేమందరం ఈ విధంగా ఒక్కటిగా వుండకపోతే మా తూర్పుజర్మనీకే ఆపద రావచ్చు. ఇది ప్రత్యేక దేశంగా వుండడమే సందేహాస్పదమవుతుంది.'' అని తూర్పుజర్మనీ నాయకులు సమాధాన మిచ్చారు.

కామరాజ్ వారి వివరణకు కృతజ్ఞత తెలుపుతూ, భారతదేశానికి, తూర్పుజర్మనీకి గల సత్సంబంధాలు ఇంకనూ అభివృద్ధిపొందాలని ఈఉభయదేశాల మధ్యన వున్న రాజకీయ స్థాయి ఎలాటిదో ఇటీవల భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, రష్యా ప్రధాని శ్రీ కోసిగిన్ చేసిన సంయుక్త ప్రకటనలో స్పష్టమయిం దని అన్నారు. పరిశ్రమరంగంలో తూర్పుజర్మనీ సాధించిన ప్రగతిని కామరాజ్ ప్రస్తావించి, భారతీయులకు తూర్పుజర్మనీ వారు ఇస్తున్న శిక్షణకు ప్రశంసించారు.

తూర్పుజర్మనీ ఉపప్రధాని డాక్టర్ కెర్‌హార్ట్ వైస్‌ను ఆరోజు మంత్రిమండలి కార్యాలయంలో కలుసుకుని సంభాషించారు కామరాజ్. డాక్టర్ వైస్ భారతదేశానికి రెండుమార్లు వచ్చారు. ఒకసారి చెన్నపట్టణానికి కూడా వచ్చారు. ఉపప్రధాని కావడానికి ముందు ఆయన విదేశ వాణిజ్యశాఖామంత్రిగా వున్నారు. ఆ హోదాలో ఆయనకు భారతదేశంతోను, ఆరబ్ రిపబ్లిక్‌తోను, యుగోస్లావియాతోను, ఇతర దేశాలతోను మంచి పరిచయం వుంది. వర్తక వాణి జ్యాల మూలంగానే దేశాల మధ్య సత్సంబంధాలు బలపడుతాయని ఆయన విశ్వాసం. దానితోను ముఖ్యంగా ''ఒకదేశం నుంచి ఎంత మేర దిగుమతి చేసుకుంటామో, అంత మేర ఎగుమతి చేయాలి. ఒక దేశం మరొక దేశానికి చెల్లించవలసిన డబ్బులో అప్పు పడగూడదు. ఆ పరిస్థితి ఏర్పడినప్పుడే ప్రపంచ దేశాలలో వర్తకం పెరుగుతుంది.'' అని ఆయన వివ రించారు. భారతదేశం పరిశ్రమలలో అభివృద్ధి చెంద డానికి తాము అన్నివిధాల తోడ్పడుతామని ఆయన అన్నారు.



ఆరోజు సాయంకాలం 'దిన్' అనే గ్రామంలో వుండే ఒక సమష్టి వ్యవసాయక్షేత్రానికి వెళ్లాము. క్షేత్రద్వారంలో పిల్లలు పూలగుత్తులతో మాకు స్వాగతమిచ్చారు. ఐదు వేల యకరాల ఆ క్షేత్రంలో 300 మంది పని చేస్తారు.

ఆ క్షేత్రం వల్ల నిరుడు దాదాపు రెండులక్షల ఎనభై వేల రూపాయలు లాభం వచ్చినట్టు నిర్వా హకులు తెలిపారు. ఆ క్షేత్రంలో వున్న వారంతా కార్మికులే. యజమానులు ఎవరూ లేరు.

కామరాజ్ ఆ వ్యవసాయ క్షేత్రంలోని మహిళ లతో సంభాషించారు. తమకు నెలకు 900 రూపా యలు జీతమని, తాము స్థానిక హైస్కూలు చదువు ముగించామని, అవివాహితలైన స్త్రీలకు ప్రత్యేక మైన హాస్టలు సౌకర్యాలున్నాయని ఆ మహిళలు తెలిపారు.

ఆ సమష్టి వ్యవసాయక్షేత్రంలోని హాస్టలులో ఆ రాత్రి కామరాజ్ భోజనం చేశారు. మేము ఉద యం చూచిన మహిళలు గూడ అక్కడ కాకతాళీ యంగా కనిపించారు.

తూర్పుజర్మనీలోని కర్మాగారాలన్నిటినీ చూడా లనుకున్నారు కామరాజ్. కాని, తగినంత వ్యవధి లేనందువల్ల అది కుదరలేదు. అయినా అక్కడే తయారు చేసిన ఒక చిన్నమోటారును చూచాము. దాని బాడీకి ఇనుప రేకులకు మారు ప్లాస్టిక్ రేకులు వాడారు. అంత అందమైన ఆ కారు వెల రు.2500 మాత్రమేనని, పశ్చిమజర్మనీలో ఇది ఏడువేల రూపా యలని వారు తెలిపారు. మేము ఆ కారు చుట్టూ తిరిగి తిరిగి చూచాము. మనం పదిహేను సంవత్స రాలుగా చిన్న కార్లను వుత్పత్తి చేయడం గురించి అనుకుంటూనే వుండడం జ్ఞాపకం వచ్చింది. విజ్ఞాన శాస్త్ర సౌకర్యాలు, సాంకేతిక శాస్త్ర సౌకర్యాలు తక్కువగా వున్న తూర్పుజర్మనీలో ఇంత మేలయిన కారు తయారు చేయడం ప్రశంసించవలసిన విషయం.

తూర్పుజర్మనీలో వున్న భారతీయ విద్యార్థులు కామరాజ్ కు సత్కారం జరిపారు. దానిలో భారతీయ విద్యార్థులు, పరిశ్రమ చర్యల కోసం వచ్చిన భారతీ యులు, తూర్పుజర్మనీలో పని చేసే భారతీయులు పాల్గొన్నారు. తూర్పుజర్మనీలో దాదాపు 100 మంది భారతీయులను కలుసుకొనడం ఎంతో హాయి కలిగించింది. వారంతా జర్మన్ భాషను చక్కగా నేర్చుకొని, వారితో ఎంతో కలిసిమెలిసి వ్యవహరిస్తు న్నారు. తమిళ భాష నేర్చుకుంటున్న జర్మన్ విద్యా ర్థినిని ఒకరిని కూడా చూచాము. ఆమె మాతో తమిళం చాల సరళంగా మాట్లాడింది.

భారతీయ విద్యార్థులకూ, తూర్పుజర్మనీ విద్యా ర్థులకూ శుభాకాంక్షలు తెలిపి, కామరాజ్ తూర్పు జర్మనీ నుంచి బయలుదేరారు.

తర్వాత మేము వెళ్లిన నగరం జెకోస్లోవాకియా రాజధాని అయిన ప్రాగ్ నగరం.

(సశేషం)

—అనువాదం తి. రా.

(ఆనందవికటన్ సౌజన్యంతో)



నవ వధువుగా కుడిపాదం యెత్తి గుమ్మంలో కాలుపెట్టిన వసంత ఎదురుగా గోడమీద శాంత లైఫ్ సైజు బస్ట్ ఫోటో చూసి ఆశ్చర్యంతో తెల్ల పోయింది.

శాంత! శాంతేనా! మళ్లీ నిశితంగా చూసింది.

శాంతే! వధువుగా నిండు అలంకరణతో ఉండటం మూలాన త్వరగా గుర్తుపట్టలేక పోయింది.

శాంత వదలివెళ్లిన స్థానాన్నా తను పొందిందీ!?

అయోమయంగా, నివ్వెరపాటుతో చూస్తున్న వసంత, అందరూ తనవంకే చూడడం గమనించి తలదించుకుంది.

చుట్టూ అందరి మొగాలు దుఃఖంతో మ్లాన మయ్యాయి. వసంత భర్త శివరాం మొదటి భార్య గుర్తువచ్చి కాబోలు, నల్లబడిన మొహంతో, తల త్రిప్పుకుని గిరుక్కున తిరిగి గదిలోకి వెళ్ళిపోయాడు. మామగారు దీర్ఘంగా నిట్టూర్చి లోపలికి వెళ్ళి పోయారు. అత్తగారు కోడలిని తలుచుకుని కళ్లొత్తు కుంది. మరదులు, ఆడబడుచులు వసంత మొగం లోకి చూసి తలలు దించుకున్నారు.

అందరిమధ్య, ఏం చేయాలో తోచని స్థితిలో క్రొత్తగా, బిడియంగా నలువైపులా చూసి తల దించుకుంది వసంత. తనేదో తప్పు చేసినట్లు అని పించింది వసంతకి. అందరి ఆ స్థితికి కారణం తనే అన్నట్టు సిగ్గుతో కృంగిపోతున్న వసంతని..... వసంత అక్కయ్య కమల చేయిపట్టుకు గదిలోకి నడిపించుకు వెళ్ళింది.

ఏమిటిది? క్రొత్తగా గుమ్మంలో కాలుమోపిన పెళ్లికూతుర్ని యిదేనా ఆహ్వానించే విధానం? ఎంత రెండో పెళ్ళి అయినా కాస్త ఆదరణ, సంతోషం లేకపోగా యీ ఏడుపులేమిటి? తనేదో నేరం చేసి నట్లు చూస్తారేమిటి అందరూ? వసంత హృదయం అవమానంతో కృంగిపోయింది. అసలు పెళ్లయినా అదోలా జరిగింది! ఏ ముద్దుముచ్చట లేనిపెళ్ళి! గుళ్లో దేముడి ఎదుట పుస్తెకట్టి, వెంటనే యిక్కడికి తీసుకువచ్చారు! యింతే తనకి రాసిపెట్టిఉంది.... వసంత కుమిలి సాగింది ఆలో చించిన కొద్దీ.

వసంత మనోభావాలు పసిగట్టి కమల వోదా ర్పుగా అంది "బాధపడకమ్మ, వసూ! రెండోపెళ్లి అంటే యింతే! మొదటి సారిలాగ ఆడంబరాలు అవీ వుండవు! ఎలాగో సర్దుకోవాలి! మనం అను కుని లాభంలేదు.! నాలుగు రోజులుపోతే వాళ్లే సర్దుకుంటారు."

వసంత దిగులుగా కళ్ళు తుడుచుకుంది.

వంటావిడ కాఫీ తెచ్చియిచ్చి, వసంత మొహం లోకి గుచ్చి గుచ్చి చూసింది. అన్ని కోణాలనించి పరిశీలించి చూసింది. "ప్చ్... శాంతమ్మ... ..మహాతల్లి... శాంతమ్మపోయాక యీ యింటి కళే పోయింది. చినబాబు మొగంలో ఆనాటినించి నవ్వేలేదు... మళ్లీ ఎప్పటికి మారతాడో చిన బాబు." ముసలిది కళ్ళు తుడుచుకుంటూ అంది.

ఎవరెవరో, ఒక్కొక్కళ్లు, పనివాళ్లు సయితం గదిలోకి తొంగి చూస్తున్నారు కుతూహలంగా. ఆ చూపులు తూట్లలా గుచ్చుకోసాగాయి వసంతకి.

బాత్‌రూములోకి బట్టలు పట

వెడుతున్న వసంతకి నూతిదగ్గర

వినిపించాయి. "శాంతమ్మగారు

సుందెవాకు యింట్లో... కూసంత వాయి తక్కువ అయినా ఆ యమ్మ కళ యాయమ్మ కెక్కడుంది!... ఎంత దొడ్డ మనసా అమ్మది.... శాంతమ్మగోరంటే పెదబాబుగారి కాడనించి ఎంతగురి! ఆ యమ్మ చేతిమీదనే అన్ని జరగాలి!.... అందరి తల్లో నాలికలా మెలిగేది ఆ యమ్మ, ఎవరిని ఎల్లా మానుకోవాలో అట్టా మానేది..... యింక యీ కొత్త కోడలమ్మ యెలాగుంటదో''!..........

స్నానం చేస్తున్నంతసేపూ వసంత కళ్లలో నీరు తిరుగుతూనే వుంది. ఛ... బొత్తిగా యింత అనాదరణా! యింత అనాదరణ, అవమానం జరుగుతుందని తెలిస్తే తను చచ్చినా యీ పెళ్ళి చేసుకోక పోయుండును!... పెళ్ళికాక వుండినాసరే,... యింతకీ యింకోరిని అనడం ఎందుకు!? తన అదృష్టం యిలావుంది!

ఎంత బ్రతుకు బ్రతికింది! తన అందం... చదువు అన్నీ.... యీ శాంత ముందు పనికి రాకుండా పోయాయి! తనని శాంతతోనా పోల్చి వీళ్ల హీనం చేస్తున్నారు!.... యింకెవరితోనైనా అయితే తనింక బాధపడకపోను! ఎక్కడ తను?!. .. ఎక్కడ శాంత!.. కాని యిప్పుడు వీళ్లందరికీ దృష్టిలో ఎక్కడ శాంత?..... ఎక్కడ తను!

పరిస్థితులు యిలా మారిపోతాయని ఎన్నడైనా అనుకుందా? తన తండ్రే బ్రతుకుంటే!... యిలా జరిగేదా? ఎంత దర్జాగా పెరిగింది. చిన్నప్పటి నించి, ఏది కావాలంటే అది వెంటనే నిమిషాల మీద అమర్చే తండ్రి ఎంత అపురూపంగా పెంచారు! అన్నింటిలోనూ తన పంతమే చెల్లేది! పెద్ద ఉద్యోగంలో ఉండే తండ్రి, ధనం, హోదా, అందం, చదువు.... అన్నికలసి చిన్నప్పటినించి తనలో అహంకారం పెంచాయి. ఏమయిపోయింది ఆ అహంకారం అంతా!... తండ్రితోనే పోయాయి అన్నీ. ఉద్యోగం చేస్తున్నంత కాలం హోదాలకి, దర్జాలకి, పిల్లల ముద్దు ముచ్చట్లకి విచ్చలవిడిగా ఖర్చుపెట్టి, దమ్మిడి వెనకేయకుండా, హఠాత్తుగా కుటుంబాన్ని నడి సముద్రంలో వదిలి కన్నుమూస్తే, ప్రావిడెంట్‌ఫండు తప్ప ఏ ఆధారం లేని తల్లి మేనమామ యింటికి చేరింది తమందరితోటి. మేనమామ సహాయంతో, పెళ్లికెదిగి కూర్చున్న కూతుర్ల నిద్దరినీ ఒక యింటి వాళ్లని చేయడానికి నానా తంటాలుపడి అక్కయ్యని అతి ప్రయత్నము మీద ఒక యింటిదాన్ని చేయ గలిగింది. తరువాత.... తన వివాహానికి ఎన్నో పాట్లుపడి, పాతికేళ్లు వచ్చిన తనకి ఆఖరికి యీ సంబంధం కుదిర్చింది.... రెండో వివాహం అయినా, వయసు ముప్ఫైకి మించలేదని, ఉద్యోగస్తుడు, ఆస్తిపరుడు అని నిశ్చయించారు. ఒక్క రెండోపెళ్లి అన్నలోటు తప్ప యింకేలోటు లేదని తనూ ఒప్పుకుంది!... కాని యిలా... తనని యింత అనాదరణ చేస్తారని, తన అందం.... అంతా యిలా శాంతతో పోల్చి, హీనం చేస్తారని తెలుసుంటే..... అసలు యీ సంబంధం శాంత భర్త అని తెలుసుంటే......!?

శాంత తనకి తెలుసని వీళ్లకి తెలిస్తే.... వీళ్ల గొప్ప కబుర్లు..... యీ పొగడ్తలు అన్ని ఏమవుతాయో!!......

* * *

ఆ రాత్రి.... మొదటి రాత్రి.... దడదడలాడే హృదయంతో, తడబడే అడుగులతో, గదిలోకి అడుగుపెట్టిన వసంతకి మంచంమీద తలక్రింద రెండు చేతులు పెట్టుకుని వెల్లకిలా పడుకుని తదేకంగా ఎదురుగా గోడమీద శాంత ఫోటో చూస్తున్న భర్తని చూడగానే మనసు కలుక్కుమంది. సిగ్గు, సంకోచాలతో ఎంతసేపు అలా నిలబడ్డా, ఆమె ఉనికే పట్టకుండా, ఏ ఆత్రుతా, ఏ ఉత్సుకతా లేకుండా నిస్తేజంగా, తదేకంగా అలా ఆలోచిస్తూ పడుకున్న శివరాంని చూస్తుంటే వసంత హృదయం కోపంతో, అవమానంతో మండింది.

అతని దృష్టిని మరల్చడానికి చిన్నగా దగ్గింది. గాజులు చప్పుడుచేసినా కూడ తన రాకనే గుర్తించనంత పరధ్యానానికి వసంత ఒళ్లు దహించింది. ఎంత నిర్లక్ష్యం! ఎంత నిరాదరణ! అంత యిష్టం లేనపుడు, అంత ఆ భార్యని మరవలేని మనిషి మళ్లీ పెళ్లి ఎందుకు చేసుకోవాలి, తన గొంతు ఎందుకు కోయాలి!.....

ఏదో ఆవేశంతో చరచర మంచం దగ్గరికి వెళ్లింది, ఏం అనాలో తోచనిస్థితిలో,.... శివరాం శాంతఫోటోనించి చూపు మరల్చి.... వసంతవైపు ఏ భావమూ వ్యక్తంకాని ఒక్క చూపు చూశాడు. ఒకసారి వసంతవైపు, ఇంకోసారి శాంత ఫోటో వైపు మార్చి మార్చి చూశాడు. మనసుకి నచ్చచెప్పుకుంటున్నట్టు ఒక్కక్షణం కళ్లు మూసుకున్నాడు. భర్త మొహంలోని హావ భావాలు పరికిస్తున్న వసంత మొహం ఎర్రబడ సాగింది. ఆఖరికి కళ్లు తెరచి తనవైపే చూస్తున్న వసంతని ''కూర్చో వసంతా, అలా నిలబడ్డావేం?'' అన్నాడు శివరాం. అప్పటికయినా తనని గుర్తుకు తెచ్చుకున్నందుకు సంతోషిస్తూ ఒక వారగా కూర్చుంది వసంత సిగ్గుతో.

నెమ్మదిగా నిట్టూర్చి, శాంత ఫోటో చూపిస్తూ ''ఆ ఫోటో ఎవరిదో తెలుసుగా ?'' అడిగాడు శివరాం.

మౌనంగా తలూపింది వసంత.

''శాంత!..... శాంతకి అపుడే మూరేళ్ళు నిండి నన్నొదిలి వెళ్లిపోయింది.... శాంతలేనిలోటు తీర్చ గలవని నమ్ముతున్నాను వసంతా!.... శాంత!... నిజంగా పేరుకి తగ్గట్టే వుండేది!.... అందరి కోరిక వల్ల నిన్ను పెళ్లి చేసుకున్నాను, శాంతలేనిలోటు నీవు భర్తీ చేయాలి వసంతా, ... నా నమ్మిక, నా ఆశలు విలబెడ్తావు గదూ వసంతా!'' తడి అయిన కళ్లతో చెప్తున్న భర్తని చూసి ఒక్క క్షణం వసంత మనసు ఆర్ద్రమయింది.... కాని యిక్కడా శాంతేనా?.... ఇక్కడా, ఇప్పుడూ శాంత పొగడ్తేనా?... అనుక్షణం శాంత! శాంత స్మరణే! యింక తన ఉనికి గుర్తించే దెప్పుడు?.. మొదటి రోజునే యిలావుంటే!?.... వసంత మొహంలో భావాలు అర్థంచేసికొన్నట్టు.... శివరాం యింకేం మాటలు పెంచకుండా దగ్గిరకి తీసుకున్నాడు వసంతని.

* * *

వసంత వచ్చి రెండు నెలలయింది. ఆ రెండు నెలలలోనూ ఆ యింటిలో అందరికి శాంత అంటే ఎంత ప్రేమాభిమానాలో, ఎంతటి గురో స్వయంగా తెలుసుకుంది. పనివాళ్లద్వారా, యింటిలో వాళ్ల మాటలు బట్టి, అనేక విషయాలు గ్రహించింది. మామగారు, అత్తగారు, ఆడపడుచులు, మరదులు అంతా ఏదోవిధంగా ఎప్పుడో ఒకప్పుడు రోజులో ఒక్కసారైనా తలుచుకోకుండా వుండరు శాంతని!

ఉదయం లేచి కాఫీ, టిఫిన్లనించి, వంట పురమాయింపులు, ఒక్కొక్క టైముకి వచ్చే భర్త, మామగారు, మరుదురలు, ఆడపడుచులు భోజనాలు దగ్గిరుండి చూడడం, ఎవరి గదుల్లో వారికి బట్టలు సర్ది, ప్రక్కలు సర్ది, పుస్తకాలు సర్ది, ఎవరి బట్టలు మాసాయో చూసి, ఎవరి బటన్సు వూడాయో చూసి కుట్టడం, వేళ వేళలకి స్కూళ్లకి, కాలేజీలకి, ఆఫీసులకి దగ్గిరుండి అన్నీ చూసి పంపడం, పనివాళ్లని సమర్ధించుకోవడం అన్నీ స్వయంగా చూసేదిట శాంత! ఎవరికైనా అనారోగ్యం చేస్తే కన్నతల్లికంటే ఎక్కువగా రాత్రింబగళ్లు దగ్గిరుండి సేవ చేసేదిట. ఉదయం లేచింది మొదలు అందరి అన్ని అవసరాలు చూస్తూ వూపిరి సలపని పనిలో మునిగివున్నా, ఏనాడూ ఆమె మొహాన్న విసుగుగాని, అలసటగాని కనిపించక చిరునవ్వుతో కలకల లాడేదిట.

ప్రొద్దున్నే లేచింది మొదలు 'అమ్మా, శాంతా కాఫీ అయిందా?' అన్న మామగారి ప్రశ్న వో వంక, 'పూలు కోశావామ్మా శాంతా' దేముడి గదిలోంచి అత్తగారికేక వో ప్రక్క 'నా టూత్ బ్రష్ ఏది వదినా, కనపడ్డం లేదు' అన్న చిన్న మరిది కేకలు, 'చూడు వదినా, స్నానానికి నీళ్లు తోడడం లేదు రాముడు' అంటూ చిన్న ఆడబడుచు ఫిర్యాదు.. 'వదినా, నాలుగింటికి లేపుతానని లేపలేదేం?' కాలేజి చదువు చదివే ఆడబడుచు అభియోగం ''ఏమండోయ్ వదినగారు, దంత ధావనం అయింది, యిప్పుడైనా కాస్త కాఫీ పోస్తారా?' చదువు పూర్తయి, ఉద్యోగాన్వేషణలో ఉన్న మరది బెడ్ కాఫీ యీయడం లేదని చేసే నిష్ఠూర్యం... 'అందరికీ అన్నీ అమర్చాకగాని నేను జ్ఞాపకం రానుగాబోలు' ఎనిమిది గంటలకి నిద్రలేచే భర్తగారి అలక... వోప్రక్క పాలవాడు, ఇంకోప్రక్క కూరల మనిషి కేకలు, పనిమనిషి పిలుపులు, వంట చెప్పమంటూ వంటావిడ సణుగుడు, అన్నీ చక్కబెడ్తూ, మళ్లీ పదకొండు గంటలకల్లా కాలేజీలకి, ఆఫీసులకి క్యారీయర్లు సర్ది పంపడం, మళ్లీ సాయంత్రం నాలుగింటికి కాఫీ ఫలహారాలు సిద్ధం చేయడం రాత్రి వంట పురమాయింపులు, కాసేపు చిన్న ఆడపడుచు, మరదిచేత చదివించడం, రాత్రి భోజనాలు... ఇలాంటి విధి విరామం లేని నిత్యకృత్యాలు నేర్పుతో సమర్థించుకుంటూ బాధ్యతతో నిర్వహించి, అందరి అభిమానానికి పాత్రురాలయిన శాంత ప్రతిపనికీ, ప్రతిక్షణం అందరి హృదయాలలో మెదులుతూంది యిప్పటికీ!.... కాపురం చేసిన రెండేళ్లలో అందరికి యింత ప్రీతిపాత్రురాలైన, అందరిని మెప్పించిన శాంతని, అందరూ మరచి తనని గుర్తించాలంటే ఏం చేయాలి?— వసంతని వేధించే సమస్య అది.

శాంతతో సమాన స్థాయికి తనెప్పటికి చేరుకోగలదు? అసలు చేరగలదా? వసంతని అలజడిగలిగించే అనుమానం అది. శాంత లేందే ఇదివరకు జరగని పనులు, ఇప్పుడు శాంత స్థానాన్నే వసంత వున్నా ఆమె అవసరం లేకుండానే వాటంతట అవే

జరిగిపోతున్నాయి!.... ఉదయం లేచింది మొదలు అందరూ ఎవరి పనులు వారు ఆమె ఉనికే గుర్తించకుండా చేసుకోవడం వసంతకి బాధ అనిపించింది.

ఎదురుగా ఉన్న మామగారు వసంతని అడగకుండా భార్యనో, కూతుర్నో కాఫీ అడుగుతారు, అత్తగారు స్వయంగానే పూలు కోసుకుంటుంది, ఇంటి విషయాలు, బజారు పనులు చెప్పడం అన్నీ అత్తగారే స్వయంగా చూసుకుంటూంది. ఆడపడుచులు వాళ్లంతట వాళ్లు చనువుగా మాట్లాడరు. వసంత ఏదైనా అడిగితే తప్ప మాట్లాడరు. పెద్దమరది అసలు వసంతవున్న ఛాయలకే రాడు. ఆఖరికి చిన్న మరిదికూడ. శాంతచేత నీళ్లు పోయించుకు, బట్టలు తొడిగించుకునే ఆ మరదికూడ వసంత పిలిచినా సిగ్గుపడి పారిపోతాడు. ఇలాంటి వాతావరణంలో తనంతట తానుగా ఏం చేయాలో కూడ తోచేదిగాదు వసంతకి. ఎంత సేపటికి ఆమెనొక గెస్టుగా చూస్తున్నారు తప్ప, యింటిలో మనిషిగా ఎవరూ గుర్తించకపోవడం వసంతకి అవమానం అనిపించింది. ఎన్నాళ్లో సహించలేకపోయింది ఆ బాధ. ఒకరోజు శివరాంతో మనసులో బాధ వెళ్లగక్కింది.

“బావుంది, నీ అంతట నీవు కల్పించుకుని చేయాలిగాని, క్రొత్తగావచ్చిన దానివి, నీతో ఏం చెపుతారు, ఎవరుమాత్రం?” అన్నాడు. భర్త కూడ వాళ్లనే సమర్థించడంతో కోపం ముంచుకువచ్చింది వసంతకి.

“ఏంచేస్తాను, నా అంతటనేను, వన్నందరూ వెలేసినట్లు దూరంగావుంచి, మాట్లాడినా మాట్లాడకపోతే, ఏం చేయాలో నాకేం తెలుస్తుంది?”


“శాంత చెప్పేనే చేసేదా? వచ్చిన మొదటిరోజునే యింటి బాధ్యత అంతా చేతిలోకి తీసుకుంది!”

విపరీతాలు

...యింకేం మాట్లాడుతుంది వసంత... ఎంత గురి, శాంతంటే!!

మర్నాడు వసంత తనంతతానుగా చొరవగా ముందుగలే కాఫీ కలిపి మామగారికి తీసికెళ్లియిచ్చింది. ఆయన ఒకసారి కళ్లెత్తి వసంతవైపు చూసి, మౌనంగా గ్లాసు అందుకున్నారు.... ఆ వెంటనే అత్తగారుని పిలిచి ఏదో చెప్పారు. ఆవిడ కాఫీగ్లాసు వెనక్కితెచ్చి “మీ మామగారికి అంత స్ట్రాంగ్ కాఫీ పడదు, పంచదార కూడ అంత వేసుకోరు, నీకు తెలీదు, నేను కలిపిస్తాలే” అంది. వసంతకి చెంపకొట్టినట్లయింది. ఎంతో శ్రద్ధగా మెప్పుకోసం స్ట్రాంగ్ కాఫీ తీసి కెళ్లియిస్తే యిలా అయిందేమిటి?!...

మళ్లీ వెంటనే దులిపేసుకుని లేచి ఉత్సాహం తెచ్చుకుని పూలసజ్జ పట్టుకుని పూలుకోసి తీసుకొచ్చింది. కోసితెచ్చిన పూలు చూసి అత్తగారు, “అయ్యో, స్నానం చేయకుండానే పూలన్నీ కోసేసావా?” అదోలా నిష్ఠూరంగా అంది ఆవిడ... శాంత అందరికంటె ముందుగాలేచి స్నానం చేసే మిగతాపనులు చేసేదన్న విషయం గుర్తుకొచ్చింది వసంతకి. అప్పాటు పూలు లేకుండానే అత్తగారు పూజ చేసుకుంటూంటే సిగ్గుతో చితికిపోయింది వసంత. ‘అయినా పూజకి కూడ మడేమిటి, మరీను’ మనసులోనే కోపంగా అనుకుంది వసంత. నీళ్లు పోసుకుంటున్న చిన్నమరది దగ్గరకి వెళ్లి ‘నేను నీవు రుద్దనా నానూ’ అంటూ చనువుగా అడిగితే, వాను సిగ్గుతో మెలికలు తిరిగి, నీళ్లు పోసుకోకుండానే లోపలికి పరిగెత్తి వెళ్ళిపోయాడు. వసంత వస్తున్న ఏడుపాపుకుని అణచుకుంది.



జడ విప్పుకుంటూ అక్కగారిని జడవేయమని అడుగుతున్న చిన్న ఆడబడుచుని జడ వేస్తానంటూ పిలిస్తే, ఆ పిల్ల మొహమాటపడి వద్దు వద్దు అంటున్నా బలవంతంగా వేసింది వసంత..... “అక్కయ్యా, జడ కొంచెం వేయవూ... ఆవిడ ఆ క్రొత్త వదిన, చూడు పక్కపాపిటి తీసి నా మొహమే మార్చేసింది, కాయో, మళ్లీవేయవూ” అంటూ నెమ్మదిగా చెప్పి అక్కగారి చేత మళ్లీ జడవేయించుకున్న ఆ పిల్లని చూడగానే వసంత మనసు అవమానంతో దహించుకుపోయింది.

ఏమిటి పీళ్ల ఉద్దేశం?... ఆ శాంతపాటి పనులు తనకి చేతకావనా?.... ఆ శాంత పాటి తెలివితేటలు తనకి లేవనా? ఎంత తనంతటతానుగా కల్పించుకుని ఏపని చేయబోయినా ‘నీకు తెలీదులే,’ ‘నీకు ఎందుకులే?’ ‘నేను చేసుకుంటాన్లే’, ‘వద్దులే’ అనడం తప్ప, తనని ఏ పని చేయనీయకుండా ఏమి చెప్పకుండా, పరాయిదానిలా, వెలేసినట్లు చూడడం వసంతకి భరించడం శక్యంకాని బాధగా తయారయింది.

“ఏంచేసి శాంత అందరి మనసులని యింతగా బంధించింది? ఏంచేసి అందరిని ఆకట్టుకుంది? ఏంచేసి యింత అభిమాన పాత్రురాలైంది. తనలో లేనిది శాంతలో ఏముంది? తనకంటె శాంత ఎందులో ఎక్కువ?... శాంతలో వున్నది తనలో ఏం లేదు? శాంతా!?.... శాంతా, ఎందుకు నన్నిలా చిత్రహింస పెట్టిస్తున్నావు? ఎందుకు నన్నిలా అవమానించ చేస్తున్నావు? ఎందుకు నన్నిలా లేని నట్లు అందరి దూరం చేస్తున్నావు? నేన నీకేం చేశాను ...నన్నింత కుమిలి దుఃఖపెడుతున్నావు?”

— ఆ రోజు జ్వరంతోవున్న వసంతకి ‘మమ ఎవరికీ అక్కరలేదు, తనని అంటరాని నిర్లక్ష్యం చేస్తున్నారు, అప్పటికీ శాంత స్థానాన్ని పొందలేదు’ అన్న భావం ఆమెని నిలువునా కాల్చసాగింది. ఆవేశంతో, కోపంతో, ఆ పరిణామాలకి కారణభూతురాలైన శాంతని, చచ్చి కూడా సాధిస్తున్న శాంతని మనసులోనే శపించుకోసాగింది వసంత. ఆ ఆవేశపు క్షణాలలోనే చటుక్కున గుర్తువచ్చింది వసంతకి.

శాంత!... సాధిస్తోంది! చిన్ననాడు చేసిన తన దోషాలకి శిక్షిస్తోంది!..... తన ఆనాటి నిర్దయకి, క్రూరత్వానికి, తన అహంకారానికి శిక్ష వేసింది. శాంత!... అవును, అంతే... అంతే కావాలి తనకి శాంతవేసిన యీ శిక్ష సరి అయినదే! సౌమ్యురాలు సహృదయురాలైన శాంతని కావాలని హింసించిన, దుఃఖపెట్టిన పాపం వూరికే పోతూందా? అందుకే యిప్పుడనుభవిస్తూంది!—

శాంతని మొదటిసారి ఘస్తుఫారంలో అడుగుపెట్టి చూసిన వసంతకి మొదటి చూపులోనే శాంత అంటే చులకన భావం, నిర్లక్ష్యం ఏర్పడింది. నల్లగా, పొట్టిగా, పీలగా, వెలిసిన పరికిణీ, వెలిగిన జాకట్టు, పీక్కుపోతున్న మొహం, గట్టిగా ఊలుముక్కపెట్టి వేసిన జడతో కనిపించిన శాంతంటే అదోరకం చులకనభావం కలిగింది. తెల్లగా, బొద్దుగా, ఖరీదయిన ఫేషన్ బుల్ సిల్కు గౌనుతో, రెండు జడలతో, ఖరీదయిన బూట్సు, సాక్సుతో, క్లాసులోకెల్లా తనలో ఏదో ఆధిక్యత కనిపించి గర్వపడింది వసంత. తండ్రి

పెద్ద ఆఫీసరు. అందం, ధనం, హోదా, తెలివి తేటలు యివన్నీ ఆమెలో మొదటినించి అహంకారానికి తావిచ్చాయి. ఆ అహంకారంతోనే, ఆ గర్వంతోనే వసంత శాంతని హీనంగా చూసింది. క్లాసులో మొదటిరోజు యింకెక్కడా చోటులేక శాంత ప్రక్కన కూర్చున్న వసంతని శాంత ఎంతో ఆసక్తిగా, కుతూహలంగా ఆమెవంకా, ఆమె ఖరీదయిన దుస్తులవంకా చూస్తూ, చనువుగా పేరు అడిగి, స్నేహం కలుపుకోబోతే, నిర్లక్ష్యంగా వసంత జవాబివ్వలేదు. అదేం పట్టించుకోకుండానే శాంత ఆ రోజంతా వసంత వెంట తిరుగుతూ ఏవేవో స్కూలు సంగతులు చెపుతూనే వుంది. క్లాసులో ఆలస్యంగా చేరిన వసంతకు అడగకుండానే, జరిగిన పాఠాల నోట్సులు అవీ యిచ్చి, పూసుకు తిరుగుతున్న శాంతని, తన స్నేహంకోసం ప్రాకులాడే శాంతని చూస్తే వసంతకి మరింత నిర్లక్ష్యం పెరిగింది.

ఆ రోజునించి ఏదోవిధంగా స్నేహం కలపుకోడానికి తెగ ప్రయత్నించి, వెంట తిరిగే శాంతని చూస్తే వసంతకి మరింత ఏడిపించ బుద్ధివేసి, వెంటబడే శాంతని కసిరికొట్టేది. అయినా కూడ నొచ్చుకునేదిగాదు, విసుక్కునేదిగాదు శాంత. వసంతతో మాట్లాడడమే మహాభాగ్యం అన్నట్లు ఉండేది శాంతకి.

వసంత యింటికి నాలుగిళ్ళ అవతల వుండేది శాంతవాళ్ళిల్లు. శాంత తండ్రి ప్లీడరు. పెద్ద సంపాదన లేకపోయినా ఏదో గుట్టుగా సంసారం గడుపుకునే మధ్యతరగతి సంసారులు. ఉదయం స్కూలుకి వెళ్ళేముందు అరగంట ముందుగా శాంత వసంత కోసం యింటికి వచ్చి కాచుకు కూర్చునేది. అది చూడనట్లుగా కావాలని మరింత ఆలస్యంచేస్తూ, చివరికి శాంతని పిలవకుండానే స్కూలుకి వెళ్ళిపోయే వసంత వెంట పడుతూ పరిగెత్తేది శాంత. సాయంత్రం స్కూలు విడిచిన వెంటనే అంతే. పిలిచి వెంటబడ్డ శాంతని వదిలి ముందుగా పరిగెట్టి వెళ్ళిపోయేది వసంత. పాపం శాంత యింటినించి ఏవో ఫలహారాలు చాటుగా పొట్లం కట్టి తెచ్చి ఆప్యాయంగా, వసంతకిస్తే, తినాలని వున్నా, 'ఛీ, యిలాంటివి మేం తినం' అంటూ విసిరి పారేసేది వసంత. శాంత ఎంతో చిన్నబుచ్చుకునేది. శాంత ఎదురుగా ఏవేవో తెచ్చుకుని తింటూ ఆశగా చూసే శాంతకి యీయకుండా ఏడిపించేది వసంత. యింట్లోవున్న జామిచెట్టు ఎక్కి శాంత క్రిందనించి చూస్తుండగా మంచి మంచి కాయలన్నీ కొరికి పారేసేది. ఒకటీయమని జాలిగా బ్రతిమిలాడే శాంతకి యిస్తాను యిస్తానంటూనే అన్నికొరికిపారేసి చెట్టుదిగి పోయేది. యింట్లో గ్రామఫోను రికార్డులు వింటూ శాంత వచ్చి ఆశ్చర్యంగా, ఆసక్తిగా చూస్తూంటే ఆపేసేది, శాంత రికార్డులు వేయమని బ్రతిమిలాడినా వినకుండా.

క్లాసులో మాస్టరు ప్రశ్నలకి శాంత జవాబియ్యలేకపోతే వసంత హేళనగా నవ్వేది. శాంత చూడకుండా పుస్తకాలు తీసి డ్రాయింగుల మీద బొమ్మల మీద యింకు జల్లి, పిచ్చి గీతలు పెట్టి, పేజీలు చింపేసి, శాంత ఏడుస్తూంటే ఏం ఎరగనట్లు నవ్వేది. క్లాసు పిల్లలందరూ యించుమించు వసంత పక్షమే. అందర్నీ కలిపి కట్టుకట్టి శాంతని ఏడిపించడం, శాంతని వెలేసినట్లు ఎవరినీ శాంతతో చేరనీయకపోవడం, అందరితో ఏదో శాంతమీద చెపుతూ ఉడికించి ఏడిపించడం అవన్నీ వసంతకి సరదాలు. జాలిగొలిపేలా చూసే శాంత చూపు చూస్తూంటే వసంతలో ఏదో పిశాచి మనస్తత్వం తొంగిచూసి యింకా యింకా ఏడిపించ బుద్ధి వేసేది! ఎంతచేసినా, ఎంత ఏడిపించినా ఒక్కనాడూ కోపగించుకోకుండా, ఎంతో సహృదయంతో, నవ్వుతూ మంచిగా వుండడానికే ప్రయత్నించేది శాంత. కోపమనేదే ఎరగదేమో ననిపించేది. పెద్ద అయ్యాక, పెద్దక్లాసులలోకి వెళ్ళాక కాస్త అలాంటి అల్లరి, ఏడిపించడం అవీ తగ్గినా శాంతపట్ల చులకనభావం, నిర్లక్ష్యం అలాగే వుండిపోయేయి వసంతకి. శాంతకూడ వసంతని యింకా అలాగే అభిమానించడమూ మానలేదు.

స్కూలు ఫైనలు అయిన ఆ వేసంగిలోనే శాంతకి పెళ్ళి కుదిరింది. శాంత స్వయంగా శుభలేఖ తీసుకొచ్చి, ఎంతో ఆప్యాయంగా ఆహ్వానిస్తే వసంత చూడనైనా చూడకుండా శుభలేఖ నిర్లక్ష్యంగా పడేసింది. పెళ్ళి నాలుగిళ్ళ అవతల అవుతున్నా వసంత పెళ్ళికి వెళ్ళలేదు. 'శాంత నల్లనిదైతేనేం, అదృష్టవంతురాలు, మంచి సంబంధం దొరికింది' అని అందరూ అనుకుంటున్నా వసంత ఏ ఆసక్తి చూపలేదు తెలుసుకోడానికి.

అత్తవారింటికి వెళ్ళేముందు తనేవచ్చి, పెళ్ళికి రానందుకు ఎంతో నొచ్చుకుంటూ అడిగి, వాళ్ళ ఆయనని చూడడానికి రమ్మని పిలిస్తే ముక్తసరిగా ఆఁ అనింది వసంత. మనసులో, 'యీ అందగత్తెనే కాక, యీ అందగత్తె మొగుడి అందం కూడ ప్రత్యేకంగా వెళ్ళి చూడాలి గాబోలు' అని విరసంగా, హేళనగా నవ్వుకుంది వసంత. 'వసంతా నన్ను మరచి పోతావా? గుర్తుంచుకోవూ శాంతని?' ఆప్యాయంగా, అభిమానంగా చేయిపుచ్చుకుని శాంత అంటూంటే మౌనంగా తలూపింది, చేయిలాక్కుని. ఏమనలేక పోయింది.

శాంత అత్తవారింటికి వెళ్ళిపోయింది.

వసంత కాలేజీలో చేరింది. ఇంటర్ చదువుతూండగానే తండ్రిపోవడం, వసంతా వాళ్ళందరూ వాళ్ళ మేనమామగారి వూరు చేరడం అన్నీ జరిగేయి. తరువాత పరిస్థితులు మారి, వసంత గర్వం, అహంకారం అన్నీ చచ్చి...... యిలా ఆమె యీ యింట్లో అడుగుపెట్టడం.... మళ్ళీ యిన్నాళ్ళకి శాంత ఉనికి తెలియడం.....''— తల్చుకుంటున్నకొద్దీ వసంతకి, తన చిన్ననాటి ప్రవర్తన శాంతపట్ల ఎంత క్రూరంగా వుందో గుర్తువచ్చి మనసు వికలమవసాగింది.

తను అంత కింత యిప్పుడు అనుభవిస్తోంది. శాంతపడిన క్షోభ తనకిప్పుడు అర్థం అవుతూంది. ఎప్పుడో, ఏదో లోకంలో శిక్ష అనుభవించడం ఎందుకు? ... ఇక్కడే ... యిప్పుడే అనుభవిస్తోంది.. కావలసిందే తనకి యిలా!.....

"శాంతా! ఎప్పటి కక్షో యిలా తీర్చుకుంటున్నావా? చచ్చిపోయి కూడ సాధిస్తున్నావా? అందరిచేత నన్ను వెలేయించి, అందరికి నన్ను దూరం చేసి, అందరిచేత నిర్లక్ష్యం చేయించి... ప్రతీకారం తీర్చుకుంటున్నావా?....

"తప్పు... తప్పు... శాంతా, నీ గురించి అలా వూహించడం కూడ తప్పే! కక్ష, కోపం, పగ, ... యీ పదాలే నీలో తావులేదు.....

నా నేరానికి భగవంతుడే శిక్షించాడు నన్ను!"

శాంత సహృదయత, మంచితనంతోనే, ఆమె అందరికి అభిమానురాలై ప్రీతి పాత్రురాలైంది అన్న నిజం వసంత గుర్తించింది.

వసంత అంతరంతరంలో మిగిలిపోయిన అహంకారం అంతా ఆమె కన్నీటిలో కలిసి కరిగి పోగా పశ్చాత్తాప హృదయంతో శాంత క్షమను అర్థించింది చేతులెత్తి. ●



వారఫలం

13-1-1967 శుక్రవారం మొదలు
19-1-1967 గురువారం వరకు.

మేషం : వృత్తివ్యాపారాల్లో మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు యిప్పుడు ఫలించగలవు. వారాంతంలో అధిక వ్యయం జరగడం వలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణించగలదు. మిత్రులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు— ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

వృషభం : భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలకంటే మీరు స్వంతంగా చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా లాభించగలవు. ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. బంధుమిత్రులను కలుసుకొంటారు.

మిథునం : ఇప్పుడు మీరు జరిపే వ్యవహారాలు వెల్ల తాత్కాలికమైన లాభమే కాకుండా ముందు ముందు కూడా ఉపయోగం ఉంటుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. సజ్జనసాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా, నిర్లక్ష్యం చేయడం తగదు. దైవకార్యాలు నెరవేరతాయి.

కర్కాటకం : వారంప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో చికాకులు యేర్పడతాయి. తరువాత సర్దుకొంటాయి. కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. నూతన వ్యాపారాలు వారాంతంలో ఫలించగలవు. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాటివారితో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ కార్యక్రమాలు కొంచెం శ్రమమీద నెరవేరుతాయి. బంధువులకు సహాయం చేస్తారు.

సింహం : ఇంతవరకు అనుకూలంగా ఉన్న వ్యవహారాల్లోనే కొత్త సమస్యలు తలయెత్తవచ్చును. ముఖ్యమైన వ్యవహారాల భాగస్వాముల నిర్ణయానికి వదిలివేయడం మంచిది. ఉద్యోగంలో సాటివారితో బేధాభిప్రాయాలు వస్తాయి. ఆర్థిక వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. ప్రయాణాలు కొంచెం శ్రమమీద ఫలిస్తాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణించగలదు.

కన్య : ప్రయత్నించిన పనులకు ఆటంకాలు రావడం, అనుకొని వ్యవహారాలు నెరవేరడంవంటి సంఘటనలు జరుగుతాయి. వృత్తిలో కొత్తవారి పోటీని యెదుర్కోవలసి వస్తుంది. అధికారులవలన జరుగవలసిన వ్యవహారాలు శ్రమమీదనే నెరవేరతాయి. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

స్త్రీలకు— కుటుంబ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. ప్రయాణాలోచనలు చేస్తారు.

తుల : వృత్తివ్యాపారాల్లో ఆదాయ వ్యయాలు రెండూ పెరుగుతాయి. ఆర్థిక వ్యవహారాల్లో మెలగ మాటలకు లొంగిపోవడంవలన ముందుముందు యిబ్బంది కలుగుతుంది. ఉద్యోగంలో యితరులు చేసిన పొరపాట్లవల్ల మీరు శ్రమకు గురికాగలరు. సాహసముతో కూడిన వ్యవహారాలు వారంప్రారంభంలో లాభించగలవు.

స్త్రీలకు— ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

వృశ్చికం : కొన్ని వ్యవహారాల్లో అనుకోని శ్రమకు గురిఅయినా, దానికి తగిన ప్రతిఫలం లభించగలదు. సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి వస్తుంది. వ్యాపారంలో ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సజ్జనసాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

ధనస్సు : మీరు యెంతమంది గానో ఆశించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది. మీకు యిష్టంలేకపోయినా కొంతమంది మిత్రుల వ్యవహారాల్లో జోక్యం చేసుకోవలసి వస్తుంది. వృత్తిరీత్యా చేసే ప్రయాణాలు శ్రమమీద ఫలిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. అనుకూల వార్తలను వింటారు.

స్త్రీలకు— ఆరోగ్యం యిదివరకటి కంటే బాగా ఉంటుంది. విలాస వస్తువులు కొంటారు.

మకరం : వృత్తివ్యాపారాల్లో యిదివరకు యేవో కారణాలవలన ఆగిపోయిన వ్యవహారాలను యిప్పుడు లాభదాయకంగా పూర్తిచేయగలరు. సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి వస్తుంది. ఉద్యోగంలో అనుకూలమైన మార్పులు వస్తాయి. సాహిత్యకళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. మిత్రులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. బంధుమిత్రులను కలుసుకొంటారు.

కుంభం : వ్యాపారంలో కొత్తవారి పోటీని యెదుర్కోవలసి వస్తుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. భారీయెత్తున చేసే వ్యాపారాలు వాయిదా వేయడం మంచిది. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది. ప్రయాణాలు ఫలిస్తాయి.

స్త్రీలకు— ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

మీనం : ఇప్పుడు మీరు జరిపే వ్యవహారాల వల్ల తాత్కాలికమైన లాభమే కాకుండా ముమ్ముందుకూడా ఉపయోగం ఉంటుంది. వారం ప్రారంభంలో సొంత ముఠాలతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. నూతన విషయాలు తెల్సుకొంటారు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

—మహేష్

మాయమ్మ మెల్గా పుట్టింది

భూపతి రామారావు



చీకటిపడింది. పార్కులో 'లైట్లు' వెలిగేయి. రేడియో మోగుతూ వున్నది. సత్యనారాయణ ఏదో చెబుతున్నాడు. ఆ మాటలు నాకు ఈ చెవిలో దూరి ఆ చెవిలో నుంచి పోతున్నాయి. నా ఆలోచన ఇక్కడ లేదు.

మా ముందు నుంచి ఆంజనేయులూ, వసంతా నడిచి వెళ్లారు. మూలగా కూర్చుని ఉండటము వలన, వాళ్ళు మమ్మల్ని చూడలేదు. ఆంజనేయులు ఏదో చెబుతూ వున్నాడు. వసంత నవ్వుతున్నది. వాళ్ళిద్దరూ సంతోషంగా ఉన్నారు.

"ఏరా! నేను చెబుతున్నది నీ చెవుల పడిందా?" అని అడిగేడు సత్యనారాయణ హఠాత్తుగా.

"ఆ" అన్నాను ఆలోచనల్లో నుంచే.

"అయితే, ఏమంటావు ఆ సంగతి?" అన్నాడు నన్ను పరీక్ష చేస్తున్నట్టు.

"అట్లాగే." అన్నాను, తప్పించుకోవటానికి, ప్రయత్నం చేస్తూ.

"ఏమిటి, అట్లాగే?" సత్యనారాయణ వదిలి పెట్టలేదు.

"అదే. నువ్వు చెప్పిందానికి ఒప్పుకుంటున్నాను." అన్నాను.

సత్యనారాయణ పగలబడి నవ్వేడు. నేను తెల్ల బోయాను!

"నేను చెప్పలేదు. అడిగేను." అన్నాడు.

"ఏమి అడిగేవు?" అన్నాను. అతను నా సంగతి కనిపెట్టేడు.

"సర్లే. అందంతా మరొకసారి ఆలోచించు కుందాను. ప్రస్తుతం నీ 'ధ్యాస' మరోచోట ఉన్నది. ఇవాళ్టికి చాలించి వేద్దామా?" అన్నాడు సత్యనారాయణ. తల వూపాను.

ఇద్దరం లేచేము.

మాకు కొంచము అవతలగా కూర్చుని, మమ్మల్ని గమనించకుండానే మాట్లాడుకుంటూ వున్న వసంతా ఆంజనేయుల మాటలు ఇంకా వినిపిస్తూనే ఉన్నాయి

సత్యనారాయణ అన్నమాట నిజం. నా ధ్యాస ఇక్కడ లేదు. 'రూమ్'లో కూర్చుని ఉన్న నాగేశ్వర రావు చుట్టూ పరిభ్రమిస్తూ ఉన్నవి నా ఆలోచనలు. ఆ సాయంత్రము మా కోసం సత్యనారాయణ వచ్చే ముందు మా ఇద్దరికీ మధ్య కొంత గ్రంథము నడి చింది.

"అలా వెళ్ళి వద్దాము. లే" అన్న నా మాటలికి, "నేను రాను. మీరు వెళ్ళిరండి" అని సమాధానం చెప్పి బిగుసుకుపోయాడు నాగేశ్వరరావు. అతను మాతో రాలేదు. ఈరోజు అతని ధోరణి మరీ విప రీతంగా ఉన్నది.

దాదాపు అయిదు నెలలయింది అది జరిగి.

నేను ఆ రోజు కాలేజీ నుంచి ఆలస్యంగా వచ్చాను. నేను వచ్చేసరికి తల రెండుచేతుల మధ్యా పట్టుకుని కుర్చీలో కూర్చుని ఉన్నాడు నాగేశ్వరరావు.

"ఏమిటి సంగతి?" అని దగ్గరకు వెళ్లాను.

"ఇదిగో ఇది చూడు" అంటూ ఉత్తరాన్ని నా చేతుల్లో పెట్టాడు. నేను సందేహిస్తూ, దాన్ని టేబులు మీదికి విసిరేశాను.

"ఏమి రహస్యాలు లేవులే. చదువు." అన్నాడు నాగేశ్వరరావు.

"ఊహూ" అని అయిష్టత సూచించాను.

"అయితే. నన్ను చెప్పమంటావా?" అన్నాడు తలెత్తి. అతని కళ్ళు ఎర్రగా ఉన్నాయి. చెప్పమన్నట్టు తలాడించాను.

"మా నాన్నగారి దగ్గర నుంచి ఉత్తరం వచ్చింది." అన్నాడు.

"ఊహూ."

"పి. యూ. సీలో చదువుతున్నది. వసంత. నీకు తెలుసుగా!"

"ఊఁ."

"ఆ అమ్మాయి మా నాన్నగారికి బావమరిది కూతురవుతుందట! దూరపు చుట్టరికం. ఏదో విషయమయి మాటపట్టింపు వచ్చి మొన్నటి దాకా రాకపోకలు లేవట! మొన్న ఏదో పనిమీద మావూరు వచ్చాడట ఆయన. మా ఇంటికి వచ్చి మానాన్నని మాట్లాడించాడట. ఇద్దరూ పాతసంగతులు మరిచి పోయి మామూలుగా అయినారట! ఒకరోజు ఉండి వెళ్ళాడట ఆయన మా ఇంట్లో.

"ఆయనకి గుంటూరులో పెద్దవ్యాపారం ఉందిట! వసంత ఆయనకి ఒక్కతే కూతురట! మాటల మధ్య మా సంగతి కూడా వచ్చిందట. నేనూ, ఆఅమ్మాయీ ఈ వూళ్లోనే చదువు కొనసాగించటం ఇద్దరికీ ఆనందదాయకం అయిందట!

"అప్పుడే, ఆ ప్రస్తావన కూడా తెచ్చాడట ఆయన. వసంతని నాకిచ్చి పెళ్ళి చేయాలని తనకి ఉందన్నట్టు కూడా సూచించాడట! మా ఇద్దరికీ ఏమీ అభ్యంతరం లేదు. అయిన సంబంధము. కలిసి పోతుంది. నువ్వు ఆ అమ్మాయిని ఎరుగుదువా?" అని రాశారాయన అన్నాడు నాగేశ్వరరావు.

"ఇందులో అంత ఇదవ్వాల్సిందేమి ఉంది? నీకు ఇష్టం లేకపోతే ఆ సంగతి రాసెయ్యి." అన్నాను.

"ఇది ఇక్కడితో ఆగితే నువ్వన్నది 'కరెక్టే'. మానాన్న ఆవిధంగా రాశాడంటే ముప్పాతిక పని అయినట్టే. ఇంకా చూడు. ఒకటిరెండు రోజులలో మరొక ఉత్తరం వస్తుంది." అన్నాడు నాగేశ్వరరావు

అని ధోరణికి నాకు నవ్వు వచ్చింది.

అతనన్నట్టుగానే మరో వారంరోజులలో ఇంకొక ఉత్తరం వచ్చింది నాగేశ్వరరావుకి. 'వసంతతో పరిచయం చేసుకో. కావాలంటే డబ్బు పంపిస్తాను. కావాల్సినవన్నీ కొనుక్కుని ఆ అమ్మాయిని ఆకర్షించటానికి ప్రయత్నించు. రోజూ, బద్ధకించక గడ్డం గీసుకో.' అని రాశాడట ఆయన. అదంతా నాకు చెప్పి "ఇదేమి తగులాటమురా? నాకు ఏదయినా దారి చూపించలేవా?" అంటూ నాగేశ్వరరావు బిక్క మొహం వేశాడు.

"నేనొకమాట చెబుతాను. వింటావా?" అన్నాను.

"ఏమిటి?" నిస్పృహాయంగా నావైపు చూశాడు నాగేశ్వరరావు.

"వసంతలో ఏ లోపం చూసి నువ్వు నిరాకరిస్తున్నావు? కొంచెము రంగు తక్కువగాని చందమామ వంటి అమ్మాయి. మన మొహాలికి, అంతకంటె ఎక్కువ గొంతెమ్మ కోర్కెలు పెట్టుకోవటము, ఇంకా దేన్నో ఆశించడం తగునా? మీనాన్న రాసినట్టుగా ఇవాళ్టి నుంచే ఆ అమ్మాయిని ప్రేమించటం ప్రారంభించు." అన్నాను.

నా మాటలు పూర్తి కాకుండానే విరుచుకుని పడ్డాడు నాగేశ్వరరావు నా మీద.

"నువ్వు గనక సరిపోయింది. ఆనే ఇంకొకళ్ళయితే పళ్ళు రాలగొట్టేవాడిని." అంటూ రుసరుసలాడుతూ బయటికి వెళ్ళిపోయాడు. నేను తెల్లబోయాను. నాగేశ్వరరావుకి బాగా కోపం వచ్చింది. ఆ తర్వాత పది రోజుల వరకూ నాతో సరిగా మాట్లాడలేదు నాగేశ్వరరావు. ఒకనాడు తనే పలకరించాడు నన్ను. "ఒరేయ్! మరొక ఉత్తరం వచ్చింది." అన్నాడు మెరుస్తూన్న కళ్ళతో. ముభావంగానే ఉండిపోయాను చెవులప్పగించి. అంతకన్న ఏం చెయ్యాలో నాకు తోచలేదు. "మా ఇంటికి గుంటూరు నుంచి ఎవరో తెలిసిన వాళ్ళు వచ్చారట! మాటల సందర్భాన వాళ్ళ సంగతి వచ్చిందట. మా నాన్నగారు అడిగిన మీదట ఆయన చెప్పాడట! ప్రస్తుతం వసంత తండ్రి వ్యాపారం పెద్ద ఇదిగా లేదట! ఇదంతా 'గోల్‌మాల్'గా ఉంది. వాళ్ళకి మనం అనుకున్నంత ఆస్తిపాస్తులు ఉన్నవన్న సంగతి అనుమానాస్పదం. కనుక 'నువ్వు తొందర పడమాకు. మీ అమ్మ కూడా అట్లాగే అంది' అని రాశారాయన." అన్నాడు నాగేశ్వరరావు.

నేను మాట్లాడలేదు. ఆనాటి సంఘటన ఇంకా నాకు జ్ఞాపకం ఉంది. తిరిగి తనే అన్నాడు "ఈ పెద్ద వాళ్ళకి మతులు లేవు." నేను కొద్దిగా ఆశ్చర్యపడి ఏం? అన్నాను. నాగేశ్వరరావు కాసేపు మెదలకుండా వూరుకుని అన్నాడు. "అంతకుముందు ఆ అమ్మాయిని నేనూ పరీక్షగా చూడలేదు. ఈ గొడవ తరువాత నేను వసంతని ఆ దృష్టితో చూశాను. కొన్నాళ్ళగా గమనిస్తూ వున్నాను వసంతని.

"నువ్వు చెప్పిన మాట నిజమే. ఆవేశంలో నిన్ను ఏమో అన్నాను. అది పొరపాటే. నిజంగా వసంత నన్ను ఆకర్షించింది. ఆ కళ్ళలో ఏదో మెరుపున్నది. మొహంలో కళ ఉంది. నన్ను పిచ్చివాడిని చెయ్యగల ఆకర్షణ వసంతలో వుంది. ధైర్యం చేసి ఇవాళే, ఆ అమ్మాయితో మాటలు కలుపుదామనుకున్నాను. వసంత మీద ఇంతవరకూ నాకు ఉండిన అభిప్రాయం మారింది. కాని, ఇంతలోనే ఇది వచ్చింది. ఏం చెయ్యమంటావు?" అని అడిగేడు.

"ఏ కష్టం." అన్నాను ముభావంగా.

"నీకు కోపం వచ్చినట్టుంది నా మీద. నా పొరపాటుని క్షమించలేవా?" అన్నాడు.

"అదేం లేదు." అన్నాను నవ్వుతూ.

"అట్లా అయితే ఏం చెయ్యమంటావో చెప్పు." అని పట్టుకున్నాడు నన్ను.

"ప్రస్తుతానికి మెదలకుండా వూరుకో. మీవాళ్ళు ఇంకా పాత రోజులలోనే ఉన్నట్టున్నారు! అయితే నువ్వు మాత్రం ఆ అమ్మాయిని పరిచయం చేసుకుని ఆకర్షించటానికి ప్రయత్నించు. కొన్నాళ్ళు ఓపిక పడితే మరొక ఉత్తరం రావచ్చు." అని నవ్వాను.

ఆ తరువాత పదిహేను రోజులు ఏ గొడవా లేకుండానే జరిగింది. నాగేశ్వరరావు బాగా మారిపోయాడు. ఆ సాయంత్రం గదిలో కూర్చుని చదువుకుంటూవున్న నన్ను బయట్నించి వచ్చి కావిలించుకుని ఉక్కిరిబిక్కిరి చేశాడు నాగేశ్వరరావు అమాంతంగా. పైగా నవ్వుతూనే ఏడుస్తున్నాడనిపించింది నాకు.

"ఇదిగో. నువ్వన్నట్టుగానే ఉత్తరం వచ్చింది. చూడు. మా అమ్మా నాన్నా గుంటూరు వెళ్లేరట! పనిలో పనిని వాళ్ళఇంటికి కూడా వెళ్ళి అన్నీ స్వయంగా చూశారట! 'మనం విన్న మాటలు ఆధారం లేనివి. మీ మామగారి గురించి మనమే పొరపడ్డాము. ఆ పెద్దమనిషి చెప్పింది ఎవరో లేవదీసిన పుకార్లు ఆధారం చేసుకుని అట! మీ మామగారి ఆర్థిక పరిస్థితి చూసి మేము తృప్తిపడ్డాము. ఇక ఆలస్యం చెయ్యటం కూడదనిపించింది మా ఇద్దరికీ. అందుకే ఆ విషయం కదలేశాము, వాళ్ళతో. వాళ్ళూ ఎంతో సంతోషపడ్డారు. కాకపోతే ఆ అమ్మాయి దగ్గరనుంచి ఉత్తరమ్మొక్క రావాలట! ఈ రోజులు వేరు గదా ఈ కాలపు పిల్లలూ అట్లాంటి వాళ్లేనాయె. 'సరే' నన్నాము. నీకేమి తక్కువ? రాజాలాంటి మన సంబంధము వదులుకుంటే తిరిగి వాళ్ళకి దొరుకుతుందా? నీ సంగతి ఎందాకా వచ్చింది? ఆ అమ్మాయిని కలిశావా? 'ఆ సంగతి తెలుసునా ఆ పిల్లకి?' అని రాశాడు మానాన్న" అన్నాడు.

"ఇంకేం? బాగానే ఉందిగా." అన్నాను.

"కాని ఒకటే నాకు బాధగా ఉంది" అన్నాడు నాగేశ్వరరావు దీనంగా మొహంపెట్టి.

"మళ్లీ ఏమిటి?" అన్నాను ఆశ్చర్యపడుతూ.

"పి. యూ. సీ. లోనే ఉన్నాడు, అంజనేయులని సన్నగా ఆకర్షణీయంగాఉంటాడు. మొన్న 'స్టూడెంట్స్ యూనియన్ ఎలక్షన్స్‌లో' సెక్రటరీగా నిలబడ్డాడు తెలుసు గదా! వసంత అతనితో అంత తరుచుగా మాట్లాడటం నాకు నచ్చలేదు." అన్నాడు దిగులుగా.

"అంతలోనే ఏమయింది? మాట్లాడితే తరిగిపోతుందా?" అన్నాను ఆశ్చర్యపోతూ. నాగేశ్వరరావు మొహం అదోలా పెట్టి కూర్చున్నాడు.

"అన్నట్టు నీ సంగతి ఎంతవరకూ వచ్చింది?. వసంతా, నువ్వూ మాట్లాడటం నేనూ చాలాసార్లు గమనించాను. నువ్వు మాత్రం అతనికి ఎందులో తక్కువ? ఈమధ్య 'టెర్లిన్'లో మునుగుతున్నావు. 'బ్రిల్‌క్రీమ్' వాడుతున్నావు. 'బినాకా'నే 'ఇస్తెమాల్' చేస్తున్నావు. వంటికి మెరుగు వచ్చింది. మొహంలో కళ వచ్చింది." అన్నాను నవ్వుతూ. "వసంతని ఆకర్షించినట్టేనే" అన్నాను చివరికి.

వినుక్కుని అవతలికి పోయాడు నాగేశ్వరరావు. నా మాటలు అతనికి ఏమాత్రం ప్రోత్సాహం కలిగించలేదు. ఆ తరువాత అతను దిగులుపడుతూ వున్నట్టు కనిపించాడు. తిరిగి ఆ విషయం నా దగ్గర ప్రస్తావించలేదు అతను ఎప్పుడూ.

కానీ ఈ మధ్య నాగేశ్వరరావు ఏదో విషయమయి మధనపడుతూ వున్నట్టు మాత్రం నేను గమనించాను. సాయంత్రం నేనే నిలదీసి అడిగేను ఆసంగతి. కాని నాగేశ్వరరావు ఏమీ చెప్పలేదు. అందుకే, నాకు వసంతా, ఆంజనేయులూ పార్కులో కనబడినప్పుడు నాగేశ్వరరావు గుర్తుకి వచ్చాడు. అతని బాధకి ఆంజనేయులే కారణమా అన్న ఆలోచనా వచ్చింది.

సత్యనారాయణ ఏలూరు రోడ్డు సెంటరు వద్ద వేరే పని ఉందని విడిపోయాడు. నేను గబగబా అడుగులు వేశాను.

ఎందుకోగాని త్వరగా గదికి వెళ్ళమని నామనసు తొందర చేస్తున్నది. గబగబా నడిచాను. మా గది తలుపులు తీసే ఉన్నాయి. కాని నాగేశ్వరరావు కనబడలేదు. తలుపులు తీసే వుంచి అతను ఎక్కడికి వెళ్ళాడు? 'లైటు' మాత్రం పుజ్వలంగా వెలుగుతూ వుంది గదిలో.

నా మనస్సు ఆందోళన పడింది. ఏవో ఆలోచనలతో బుర్ర వేడెక్కింది. హఠాత్తుగా నా కళ్ళు టేబులు మీద, ఒత్తుగా పెట్టిన పుస్తకం కింద నుంచి, గాలికి రెపరెప లాడుతున్న కాగితం మీద పడ్డాయి.

'నాగేశ్వరరావు కేమయింది?' అన్న ఆందోళన అసలు నాకు ఇప్పుడు ఎందుకు కలగాలి? మరి ఇన్నాళ్ళ నుంచి ఒక్కసారి కూడా ఆ భయం నాకు కలగలేదు! ఆ కాగితం తీసి చూశాను.

అది ఉత్తరం. దాని మీద నాగేశ్వరరావు దస్తూరీ చూసి నేను భయపడ్డాను.

"ఒరేయ్! బాబూ!

ఇవాళతో నా దరిద్రం ఒదిలింది (?)

కావాలంటే దీనికి గుచ్చిన 'ఇన్లాండు లెటరు' చదువు, నీ వ్రతానికి ఈ ఒక్కసారి మాత్రం స్వస్తి చెప్పి.

—నాగేశ్వరరావు" అని ఉంది.

నా వేళ్ళు వణికాయి.

కంగారు పడుతూ ఆ కాగితానికి గుచ్చి ఉన్న ఉత్తరం చదివేను. చదవక తప్పలేదు మరి. అది వాళ్ళ నాన్నగారు నాగేశ్వరరావుకి రాసిన ఉత్తరం ఆవేళే అందినది. దాని సారాంశం ఇది:

'తాంబూలాలు పుచ్చుకుందాము రావాల్సిందని నాగేశ్వరరావు నాన్నగారు వాళ్ళకి ఉత్తరం రాశారట. 'మా అమ్మాయి ఇప్పుడు పెళ్ళి చేసుకోవటానికి ష్టపడటంలే దు. మరేమీ అనుకోకుండా, వేరే సంబంధాలు మాట్లాడుకోవలసింది. పిల్లలు ఇష్టపడనిదే మనము ఏమి చెయ్యగలము?'అన్న ధోరణిలో జవాబు వచ్చిందట!' పోనీలే. అయినా ఆ అమ్మాయి నలుపట గదా! నువ్వు మాత్రం శ్రద్ధగా చదవవలసింది.' అంటూ రాశాడాయన, ఆ అమ్మాయిని విమర్శిస్తూ.

వసంతకి నాగేశ్వరరావు నచ్చలేదా? అంజనేయులు ముందు, ఇతన్ని తీసివేసింది కాబోలు! నాగేశ్వరరావు కనబడకుండా పోవడానికి ఈ ఉత్తరమే కారణమా?

అతను సాహసముతో ఏమయినా, 'కాని పని' చెయ్యలేదు గదా?!

నా కాళ్ళు వణికాయి. అందుకే కాబోలు ఈమధ్యనే నాగేశ్వరరావు అట్లా అయిపోయాడు. అతను ఎక్క


డికి వెళ్ళాడు? నాగేశ్వరరావుని రక్షించాలి. కాని నేను ఏం చెయ్యను? ఎక్కడికెళ్ళను? గబగబా తలుపులు వేసి, తాళంలాగి చూశాను ఎందుకయినా మంచిదని.

వెనక్కితిరిగి, పరుగెత్తినట్టుగా అడుగులు వేశాను. ఎక్కడికో నాకే తెలీదు! తలెత్తి చూసిన

అడ్డ తిరిగిన కథ

నాకు ఆశ్చర్యం కలిగింది! నిలువు గ్రుడ్లు వేసుకుని నిలబడిపోయాను అట్లాగే!!

తలారా స్నానం చేసిన నాగేశ్వరరావు, అప్పుడే, ఇంటి వాళ్ళ బావి దగ్గర నుంచి వస్తూ, నన్ను చూసి నవ్వుతూ అన్నాడు. "ఏమిటి? అట్లా ఉన్నావు?" అని. "నువ్వు కూడా స్నానం కానివ్వు. రెండో ఆటకి పోదాము." అని తిరిగి అతనే అన్నాడు. మౌనంగా వెనక్కితిరిగాను. ●



వైజ్ఞానిక గాథావళి-88

మనోవ్యాధికి మందు

కథ

-రుస్తుం వకీల్-

-భాస్కర్.

రామన్, జగదీశచంద్రబసు, టి. ఎస్. వెంకటరామన్, పి. సి. రాయ్ అన్న భారతీయ వైజ్ఞానికులు అంతర్జాతీయ విఖ్యాతి నార్జించారు, ఘనమైన పరిశోధనలవల్ల గణాంక (statistics) శాస్త్రములో కూడా భారతీయులు గట్టి వారనిపించుకున్నారు. వీరందరి కంటె రుస్తుంజాల్ వకీల్ అదృష్టవంతుడు. ఆయన పరిశోధనలు ఒక మూలిక మీదనే, ముఖ్యంగా అవలోకనాలే, అయితే పాశ్చాత్య వైద్యప్రపంచాన్ని వేధిస్తున్న సమస్య 'నెత్తురు పోటు'వ్యాధికి సమయానికి తగిన మందును పట్టి చూపడంతో ఆయన వైజ్ఞానిక పరిశోధనలు ప్రపంచమంతటా ఖ్యాతి నార్జించాయి.

కలరా, ప్లేగు వంటి అంటువ్యాధులు శుచీ, మందులూ వల్లా, రొంప, స్ఫోటకమువంటివ్యాధులు యాంటీబయాటిక్ మందుల వల్లా అరికట్టబడిన తర్వాత భారతదేశములోనే సగటు ఆయుఃప్రమాణము ఇరవైల నుంచి నలభైలకి పెరిగింది. పాశ్చాత్యదేశాల మాట వేరే చెప్పడమేలా? నేడు అక్కడ మనుష్యుల్ని బాధిస్తున్న వ్యాధులు వృద్ధాప్యము, నెత్తురుపోటూ, అతిమూత్రమూ, గుండెవ్యాధులూను. ఇవి వయసు గడిచినవారికే ముఖ్యంగా వస్తాయీ, వ్యాధులనడము కంటె 'లోపాలు' అనడము సబబేమోనని పిస్తుంది సామాన్యులకు. పాశ్చాత్యదేశాల్లో గుండె జబ్బులూ మూత్రవ్యాధులూ—నెత్తురుపోటుతో సంబంధించినవి—తో ఎక్కువమంది చచ్చిపోతున్నారు. అక్కడి వైద్యులకు ఇదీ సమస్య. బొంబాయిలోని ఎడ్వర్డు రాజు స్మారక హాస్పిటలు 'గుండెశాఖ' లో పని చేస్తున్న రుస్తుంజాల్ వకీలుగారు చిరకాలంగా మనోవ్యాధులకూ నెత్తురుపోటు లక్షణాలకూ మందుగా వాడుతూన్న సర్పిల మూలిక (వేరు)ను పదేళ్లపాటు రోగుల మీద వాడి పరిశీలించి వైజ్ఞానికుల పద్ధతిలో, లెక్కలు రాసి ప్రచురించారు.

సర్పిల మూలికను బిళ్లబిళ్లలుగా అమ్ముతారూ, వాటి కషాయాన్ని సేవిస్తారు నెత్తురుపోటు లక్షణాలున్న రోగులు. 'నెత్తురు పోటు' అన్నమాట పాశ్చాత్య వైద్యవిధానము వాడుకలోనికి వచ్చిన తర్వాత అందిన మాట. అంతకుముందే ఆ రోగమూ పరంపరా

గత మూలికా వైద్యములూ ఉన్నవి కదా? ఆ లక్షణాలు

వాడేవారు సర్పిల. వకీలుగారు ఈ మూలిక శక్తిని లెక్కలు వేసి—కర్ణాకర్ణిగా కాదు— పరిశీలిద్దామని పూనుకున్నారు. క్వినైనును గురించిన పరిశోధనలూ ఇలాగే జరిగేయి. వైజ్ఞానిక వైద్యానికి ముందు అవలోకనము— అభిప్రాయము కాదు— తరవాత, పేర్పూ, సూత్రీకరణామూ. సర్పిల వేరు బిళ్లల నుండి తయారు చేసిన కషాయాలూ, మాత్రలూ బాగా వాడుకలో ఉండడము గుర్తించి వకీలుగారు దానిని పట్టేరు. ఉండడానికేమీ వందల కొద్దీ ఉన్నాయి మందులు, ఎవరిని అడిగినా ఏదో మందు చెప్తారు. వకీలుగారు తాము కూడా చాలామందులు వాడి, అనుభవము వల్ల సర్పిల శక్తిని గుర్తించారు. యాభయి మంది వైద్యులకు వారి అనుభవాన్ని వ్రాయమని ప్రశ్నల కార్డు పంపేరు. వారిలో నలుగురు తప్ప మిగిలినవారు సర్పిలకే అనుకూలంగా రాశారు.

'సర్పగంధి' 'సర్పిల' అన్నది పాకే తీగ. దాని వేరు గంధమూ, కషాయమూ (ఇదే ఈశ్వరవేరు కాబోలు)

సాము కాటి

ఎండబెట్టి

రోగుల కిచ్చి

ఎలాగ మారు

రక్తపు ఒ

సిస్టొలిక్, డయ

ఎంతమందికి ఎ

రెండూ తగ్గిన .

మందిలో రెండూ

అదో ఇదో బాగా త

మానివేసిన తర్వాత ఎన్న

సము కనబడుతూండింది

మందిలో పక్షము రోజుల ఎ


నెలరోజుల దాకానూ మందు ప్రభ

నెల్లాళ్లు వూరుకుని, మళ్లీ ఇస్తే

తాత్కాలికంగా నెత్తురుపోటు తగ్గి మళ్లీ వారికి మందు మళ్లీ పని చేసింది. మందు తిన్నవా ఆ మందు తిన్నందువల్ల విపరీత ఫలితాలేవీ రాలేదట.

అయితే, మత్తుగా వుండేదట ఈ మందు తిన్న వారికి, నిద్ర పోయేవారట ఎక్కువగా. ఈ రెండూ మనోవ్యాధులున్న వారికి మందులు గదా? సర్పిల మూలికి మందుని తీశారు వైద్యులు. మందు అన్నది నిర్ణీత రసాయనిక నిర్మాణమున్నది కావాలి. సర్పగంధి నుంచి విడతీసిన మందుని రిసర్పిన్ అన్నారూ అది మనో వ్యాధులకు కూడా మందు అన్నారు. దీనితో మనో వ్యాధులు—అపస్మారము, బుర్ర తిరుగుడూ, పిచ్చీ వంటి వాటికి మందులు వెతకడము ప్రారంభమైంది. ఇది మొన్న మొన్న, 1953 నుంచి! మందులు చాలా తయారయ్యాయి. ప్రకృతిలో దొరికేదాన్ని రసాయనికంగా స్ఫటికాకృతిలో—అనగా నిర్ణీతనిర్మాణము కలిగిన రూపంలో తయారు చేసి దానిని విశ్లేషించి, ఏ కూడలి (Chain) రోగనివారకమో చూచి, దానిని పెంచీ మార్చీ కొత్తమందులు తయారు చేస్తారు. ఈ మందులతో 'పిచ్చి' ఆస్పత్రులలో రద్దీ తగ్గుతున్నదట!

మనస్సును పట్టి ప్రభావితము చేసే మందులు 'మనోవైద్యా'నికి ప్రాతిపదికలూ, మనోపరిశీలన(!)కి సాధనాలు. ●




్తను ఆరోగ్యంగా నిగనిగ లాడేలాగు వుంచుతుంది

బ్రిల్‌క్రీమ్

సర్వోత్తమ హెర్-డ్రెస్సింగ్





కేవలం బ్రిల్ క్రీమ్ మాత్రమే!

- చక్కగా జుత్తు దువ్వుకొనడానికి సాయపడుతుంది. జుత్తు జిడ్డు కాదు. చెదరి పోదు.
- చాలా పొదుపు అయినది, ఒక్కసారి రాస్తే చాలు రోజంతా జుత్తు రేగదు.
- దీనిలో చేర్చిన అద్వితీయమైన మిశ్రమము మాడును పోషించి, జుత్తును బాగా పెంచుతుంది.
- మీ జుత్తు యొక్క సహజ రంగును బయలు పరచును.

మీరు కూడా బ్రిల్ క్రీమ్ ఉపయోగించడం మొదలు పెట్టండి


ప్రపంచమంతటా లక్షలాది మంది సొగసుకారులు ఉపయోగించేది.

మెదడుకి మేత



డాక్టర్ మహీధర నళినీమోహన్

గిరిపురం జమీందారుకి జబ్బు నానాటికి ఎక్కువై పోతోంది. తానిక ఎంతో కాలం బ్రతకనని అతడికి కూడా అర్థమై పోయింది. ఎంతకాలం నుంచో పిల్లల కోసం కలవరించిపోతున్న ఆ దంపతులకు త్వరలో ఓ పలుసు పుట్టబోతోంది. ఆ పాపను, ఎత్తుకుని ముద్దాడే అదృష్టం తనకు లేదని విచారించాడు జమీందారు. అంతలో ఏదో జ్ఞాపకంవచ్చి, వెంటనే వకీలును పిలిపించి, తన వీలునామా వ్రాయించాడు.



"మగపిల్లవాడు పుడితే నా ఎస్టేటులో రెండు వంతులు నా కుమారుడికీ, ఒకవంతు నా భార్యకూ చెందాలి. ఆడపిల్ల కనక పుడితే ఒకవంతు నా కూతురికీ, మూడువంతులు నా భార్యకూ చెందాలి."

ఇది జరిగిన కొద్దిరోజులకే జమీందారు చని పోయాడు. మరో రెండునెలలకి అతని భార్య ప్రసవించింది. కవలపిల్లలు పుట్టేరు! ఒక ఆడపిల్ల, ఒక మగ పిల్లాడూనూ.

ఇప్పుడు ఏం చెయ్యాలి? జమీందారు వ్రాసిన విల్లులో కవలపిల్లలు పుడితే ఏం చెయ్యాలో తెలుప లేదు. ఆ ముగ్గురికీ ఎస్టేటును ఏ విధంగా పంచడం న్యాయం?

దీనికి కోర్టు ఏమంటుందో నాకు తెలియదు కాని, జమీందారు తన విల్లులో ప్రకటించిన కోరికకు అనుగుణంగా పంపకాలు చేయడం కొంతవరకూ సాధ్యమే.

తన ఆస్తిని కొడుకుకీ, భార్యకీ 2:1 నిష్పత్తిలోనూ, కూతురికీ భార్యకీ 1:3 నిష్పత్తిలోనూ పంచాలనీ ఆ జమీందారు అభిమతంలా కనిపిస్తోంది. ఎస్టేటులో 6/10వవంతుకొడుకుకీ, 3/10వ వంతు భార్యకీ, 1/10వ వంతు కూతురికీ పంచితే, అతడు కోరిన నిష్పత్తిలో పంచినట్లే అవుతుంది. ఆ జమీందారు బ్రతికి ఉంటే ఇల్లాగే చేసి ఉండేవారేమో!

చిత్రమైన వీలునామా సమస్య మరొకటి ఉంది. దీనిని మీలో చాలామంది వినే ఉంటారు.

ఒక అరబ్బు వర్తకుడు చనిపోయే ముందు తన ఆస్తిలో సగం పెద్దకొడుక్కీ, మూడవవంతు రెండవ కొడుక్కీ, తొమ్మిదవ వంతు మూడవ కొడుక్కీ చెందాలని విల్లు వ్రాశాడు. ఆ వర్తకుడి దగ్గర మిగిలిన ఆస్తి అంతా ప్రోగు చేస్తే 17 గుర్రాలు మాత్రమే. ఆ విల్లులో ఉన్నట్లు పంచుకుంటే, మొదటికొడుక్కి $8\frac{1}{2}$ గుర్రాలు, రెండో కొడుక్కి 5 2/3 గుర్రాలు, మూడవకొడుక్కి 1 8/9 గుర్రాలు వస్తాయి. గుర్రంతో భాగాలు పంచుకోవడం ఎల్లా సాధ్యం? ఈ చిక్కు తెగడం ఎల్లా? ఆ వర్తకుడి కొడుకులు ముగ్గురూ కిందా మీదా పడ్డారు. తర్జన భర్జనలు చేశారు. ఈ చిక్కు విడే మార్గం కనబడక ఆ ఊరి పెద్ద సలహాను అడిగేరు.

ఆ ఊరి పెద్ద ఈ క్లిష్ట పరిస్థితిని అర్థం చేసుకున్నాడు. అంతలో మెరుపులా చక్కని ఊహ స్ఫురించింది. తాను ఎక్కివచ్చిన పంచకళ్యాణిని ఆ వర్తకుడి 17 గుర్రాలలోనూ కలిపేశాడు, మొత్తం 18 గుర్రాలనూ విల్లులో సూచించినట్లు పంచేశాడు. పెద్దకొడుక్కి 18 లో సగం 9 గుర్రాలు వచ్చాయి. రెండవవాడికి 18 లో 3 వ వంతు 6 గుర్రాలు వచ్చాయి. మూడవ వాడికి 18 లో 9 వ వంతు 2 గుర్రాలు వచ్చాయి. ఇంక ఒక్కగుర్రం మిగిలి పోయింది. అదే ఆ ఊరి పెద్ద ఎక్కివచ్చిన గుర్రం. తన గుర్రాన్ని తాను తీసుకుని ఆయన ఇంటికి వెళ్లి పోయాడు. ఆ వర్తకుడి కొడుకులకు ముగ్గురికీ అనుకున్న దానికంటె వాటా అధికంగానే వచ్చింది. మూడు గుర్రాలను తెగనరికి ముక్కలు పంచుకోవలసిన ఇబ్బంది తప్పిపోయింది. పైగా ఊరి పెద్దకు నష్టం ఏమీ రాలేదు. ఈ గారడీ చూచిన వారంతా ముక్కు మీద వేలు వేసుకున్నారు. అయితే, విల్లులో వ్రాసిన దానికన్న ఆ ముగ్గురు కొడుకులకీ అధికంగా వాటాలు ముట్టేయి కదా, ఆ అధికభాగం ఎక్కడి నుంచి వచ్చిందో చెప్పగలరా?


దీనికి ఒక్కటే సమాధానం. ఆ విల్లు వ్రాసిన వర్తకుడికి లెక్కలు సరిగ్గా రావు! తనకున్న ఆస్తినంతనూ పిల్లలకు వ్రాసి ఇవ్వలేదు అతడు. పిల్లలకు చెందవలసిన భాగాలు కూడితే $\frac{1}{2}$ + 1/3 + 1/9 = 17/18.

వస్తుంది. తన ఆస్తిలో 17/18 వ వంతు భాగాన్ని మాత్రమే వ్రాసి ఇచ్చాడు. మిగిలిన 1/18 వంతు భాగాన్ని ఏంచెయ్యాలో చెప్పలేదు. ఆ ముగ్గురు కొడుకులకూ అదనంగా వచ్చిన అశ్వ భాగాలు కూడితే అతని ఆస్తిలో 1/18 వ వంతు అవుతుంది అంటే, తండ్రి విల్లు వ్రాయడం మరిచిపోయిన భాగాన్నే ఆ ముగ్గురు కొడుకులూ పంచుకున్నారు. కొత్తగా ఎక్కడి నుంచీ రాలేదు.

ఇదే రకపు తమాషాను 17 గుర్రాలకు బదులు 19 గుర్రాలతో కూడా ఊహించవచ్చు. పంచుకోవలసిన భాగాలు $\frac{1}{2}$, $\frac{1}{4}$, 1/5. అప్పుడు కూడా మరో గుర్రాన్ని అదనంగా తెచ్చి, 20 గుర్రాలను చేస్తే ముగ్గురు కొడుకులకు 10, 5, 4 గుర్రాలువస్తాయి. అదనంగాతెచ్చిన గుర్రం మిగిలిపోతుంది. ఈవిల్లులో 9/20వ వంతు ఆస్తినిమాత్రమే పంచాలనిఉంది. మిగిలిన 1/20 వ వంతు ఆస్తిని ఏంచెయ్యాలో చెప్పలేదు.

ఇటువంటి సమస్యనే 23 గుర్రాలతో కూడా ఊహించవచ్చు. ముగ్గురు కొడుకులూ $\frac{1}{2}$,1/3,1/8 భాగాలు పంచుకోవాలి. ఈ విల్లులో 23/24 వ వంతు ఆస్తిని మాత్రమే పంచాలని ఉంది. వీటికి ఒక గుర్రాన్ని అదనంగా చేర్చి, ఆ పిల్లలకు 12, 8,3 గుర్రాలు పంచవచ్చు.


ఇటువంటి చిత్రమైన సంభవాలు ఇంకా ఉన్నాయేమో వెతకండి చూద్దాం. ●



కొత్తరకం హాట్ ప్లేట్

గృహిణి మునుపటిలా పొయ్యిదగ్గర కూర్చుని వంటొండుతూ పొగలో ఉక్కిరి బిక్కిరికానక్కర్లేకుండా అనేక విధాలైన సౌకర్యాలు వచ్చేశాయి. కిర్లోస్కర్ ఎక్సన్ అండ్ కంపెనీ సంస్థ ఇటీవల సరికొత్త వస్తువ్నొకదానిని గృహిణుల కందించింది. దానిపేరు హాట్ ప్లేట్. ఈ కంపెనీ ఉత్పత్తులలో హాకిన్స్ యు. పి. సి. పరికరం ప్రపంచఖ్యాతి సంపాయించివుంది. వంటగది ఎంత తక్కువ వస్తువులతోవుంటే అంత పరిశుభ్రంగా వుంటుంది. ఈ హాట్ప్లేట్ అందుకు సయుక్తంగా తయారు చేయడమే కాకుండా దీన్ని ఉపయోగించడం సులభం. లాభదాయకంకూడాను.

ఇందులో సింగిల్, డబుల్ హాట్ప్లేట్ల పరికరాలున్నాయి. అవి వరుసగా వెయ్యనుంచి రెండువేల ఐదువందల వాట్లజదాకా పనిచేస్తాయి. ఇవి తెలుపు, ఆకుపచ్చని రంగుల్లో లభిస్తున్నాయి.



అవీ - యివీ...

ఇండియన్ లైబ్రరీ అసోసియేషన్

ఢిల్లీలోని 'భారత గ్రంథాలయ సంస్థ' దాని పదిహేరవ 'భారత గ్రంథాలయ సమావేశం' డిశంబరు 26 నుండి 28 వరకు చండీఘర్‌లో ఏర్పాటు చేసింది. డా. ఎమ్.యస్. రంధావా (చండీఘర్ చీఫ్ కమీషనర్) ఈ సమావేశానికి ప్రారంభోపన్యాసం చేశారు. పంజాబ్ యూనివర్శిటి వైస్ ఛాన్సలర్ శ్రీ సూరజ్ భాన్ ఆహ్వాన ప్రసంగం చేశారు. ప్రభుత్వ గ్రంథాలయ సలహాదారు శ్రీ బి. యస్. కేశవన్ కూడా ఈ సమావేశంలో ప్రసంగించి వున్నారు. 'అంతర్ గ్రంథాలయ సహకారం', పాఠశాల గ్రంథాలయోద్ధరణ' అనే విషయాల మీద చర్చ జరిగింది. మొదటి చర్చకు మైసూరు విశ్వవిద్యాలయం గ్రంథాలయ విజ్ఞానశాఖ ప్రధానోద్యోగి శ్రీ యస్. కె. పాటిల్ అధ్యక్ష్యం వహించారు. రెండవ చర్చకు విద్యాశాఖకు ఇదివరలో ప్రభుత్వ సలహాదారుల్లో ఒకరైన శ్రీ సోహన్‌సింగ్ అధ్యక్ష్యం వహించారు.

విదేశాల నుండి, పరిశోధన, పరిశీలన, ప్రయోగాలకు కావలసిన విలువైన పుస్తకాలను రప్పించుకోవడంలోని ఇబ్బందుల గురించి, పుస్తకాలను ఇచ్చి పుచ్చుకోవడంలో దేశంలోని ఇతర సంస్థల సహకార పద్ధతి గురించి సమగ్రంగా చర్చించబడిన ఈ సమావేశానికి దేశంలో పలుతావుల నుండి సుమారు వంద మంది ప్రతినిధులు హాజరైనారు.

బృందావన్ ఫైన్ ఆర్ట్స్

మైలాపూర్‌లోని బృందావన్ ఫైన్‌ఆర్ట్స్ సంస్థ వార్షికోత్సవం డిశంబరు నెలలో జరిగింది. ఈ సందర్భంగా మూడురోజులపాటు కార్యక్రమం ఏర్పాటు చేశారు. మొదటిరోజు కుమారి డి. జానకి వీణా వాద్యం, సరస వినోదిని సమితి వారిచే ఒక తెలుగు నాటిక, గిరిజా కల్యాణం నృత్యనాటిక ప్రదర్శించారు. రెండవరోజు ఎ. లక్ష్మికుమారి గాత్రం, కుమారి పార్వతి భరతనాట్యం, కుమారి డి. జానకి వీణా వాద్యం ఏర్పాటు చేయబడింది. మూడవరోజు శ్రీమతి కె. లలితగారి శిష్యురాలు కుమారి యస్. కల్యాణి భరతనాట్యాభినయ ప్రదర్శనం ఏర్పాటు చేయబడింది.

దిగంబర కవితాసంపుటి

కవితాయుగంలో దిగంబరశకం గుర్తింపుకు వస్తున్నట్టు కనిపిస్తోంది. కొత్తరక్తాన్ని ఇంజెక్ట్ చెయ్యాలనే ఉద్దేశంతో నగ్నముని, నిఖిలేశ్వర్, జ్వాలాముఖి, చెరబండరాజు, భైరవయ్య,మహాస్వప్న ఆర్గురు కూడి 1965 మే నెలలో మొదటి సంపుటిని వెల్వరించారు. 66 డిశంబరులో 'దిగంబర కవులు సంపుటి—2'ను బిట్టబయలు చేశారు. ఇది దిగంబర కవితా ప్రచురణ. సెంట్రల్ పాయింట్ 510, ట్రూప్ బజార్, హైదరాబాద్—1.

బాలానందం

ఆంధ్రబాలానంద సంఘం (హైదరాబాదు) ప్రచురించిన 'సావనీర్' మా కార్యాలయం చేరింది. 1956 నుండి 1966 వరకు ఆంధ్ర బాలానందం కృషి ఈ సంచికలో ఇవ్వబడింది. బాలసాహిత్యం మీద పలువురి రచనలు ఎంతో ఆసక్తి జనకంగా వున్నాయి. కొత్త ఫక్కీలో వెలువరించిన ఈ సంచిక బహుముఖ సేవ చేస్తున్న ఆంధ్ర బాలానందసంఘం కృషికి దర్పణంగా వుండి, ప్రతివారిచేత చదివించేదిగా వుంది.

నేత-తెలుగు వారపత్రిక

హైదరాబాదు నుండి, హైదరాబాదు కేంద్ర చేనేత సహకార సంఘ అధ్వర్యాన, పదిహేను సంవత్సరముల నుండి నేత పత్రిక వెలువడుతోంది. ముఖ్యంగా చేనేత, సహకారోద్యమ ప్రచారానికి ఉద్దేశించబడి, ప్రస్తుతం పక్ష పత్రికగా వున్న "నేత" వచ్చే జనవరి నుండి వారపత్రికగా వెలువడనున్నది. గత అయిదు సంవత్సరాల నుండి యీ పత్రికకు శ్రీ పి. వి. రామ నర్సయ్య సంపాదకులుగా వున్నారు. —సికరాజు ●

ఎప్పుడూ అందంగా కనిపించాలి!



శ్రీమతి విద్యాకనకతంగం

[శ్రీమతి విద్యా కనకతంగం మద్రాసులో (రాయపేట) 'విద్యా బ్యూటీ క్లినిక్' అనే సంస్థ నడుపుతున్నారు. ఆమె లండన్, పారిస్, రోమ్ మొదలయిన నగరాలలో సౌందర్య పోషణలో తర్ఫీదు పొందారు. కొలంబోలో 9 సంవత్సరాలు 'బ్యూటీ క్లినిక్'లు రెండు నడిపారు. ఈ సంచికలో ఆమెని పరిచయం చేస్తున్నాము. తరువాతి సంచికలో కొన్నిటిలో ఆమె—సౌందర్య పోషణకి ఉపయోగకరంగాఉండే— వ్యాసాలు కొన్ని వేద్దామనుకుంటున్నాము.]

శ్రీమతి విద్య తమకి ఆంధ్రదేశంనుంచి చాలామంది స్త్రీలు ఉత్తరాలు రాస్తూ ఉంటారని చెప్పారు. రాసే వారందరూ సౌందర్యపోషణ గురించి, లేక సౌందర్యం గురించీ ప్రశ్నలు వేస్తూ ఉంటారు.

"పదహారేళ్ళనుంచి అరవయ్యేళ్ళ మధ్యవయస్సుండే ఆడవారందరూ తాము వీలయినంత అందంగా, ఆరోగ్యంగా కనిపించాలని అనుకోవటం సహజం. అలా అనుకోవాలి కూడా—" అన్నారు శ్రీమతి విద్య. "ఇది ఆధునిక కాలం—సన్నగా, పొందికగా ఉండటం నేటి సౌందర్య ప్రమాణాలకి అవసరం అయిపోయింది! చర్మం శుభ్రంగా ఉండాలి. సరయిన ఆహారం, తగిన వ్యాయామం, ఉచితమయిన సౌందర్య సాధనాలు (క్రీమ్, పవుడర్లవంటివి) ఉంటే ఏభయిసంవత్సరాల వనితలుకూడా చక్కటిచర్మ సౌందర్యాన్ని సాధించవచ్చు. కేశాలంకరణ, ప్రకాశనంతమయిన నేత్రద్వయం—వీటిని శ్రద్ధ వహిస్తే సాధించటం కష్టంకాదు."

తమ క్లినిక్‌లో శ్రీమతి విద్య అందంగా నడవటం కూడా నేర్పుతున్నామన్నారు. సరిగ్గా అలంకరించుకొనకపోతే "రంగులు పూసిన బొమ్మ"లాగా తయారయ్యే ప్రమాదం ఉందన్నారు! "వీలయినంత సుకుమారంగా మేకప్ వేసుకొనాలి. కేశాలంకరణ నిరాడంబరంగా ఉండాలి. దేహవర్ణానికి తగిన దుస్తులు ధరించాలి—" అని ఆమె చెప్పారు.

మరొక సంచికలో శ్రీమతి విద్య దేహ సౌందర్యానికి ఉపయోగకరంగా ఉండే వ్యాసం ఒకటి రాస్తారు. శ్రీమతి విద్య ప్రశ్నలకి సమాధానాలు ఇస్తారు. కావలసినవారు ఆమెకి నేరుగా రాయవచ్చు. తమ ఉత్తరాలతోబాటు స్వంత చిరునామా, తగుమాత్రం పోస్టేజి కవరు పంపితే ఆమె సమాధానాలు ఇవ్వటానికి ప్రయత్నిస్తారు.

ఈ క్రింద ఆమె కిచ్చిన ప్రశ్నలని సమాధానాలతో ప్రచురిస్తున్నాము—

1. "నాకు 26 సంవత్సరాలు. నా జుట్టు నెరిసిపోయింది"—శ్రీమతి టి. డి. పి. హైదరాబాదు.

సమాధానం—"మీ ఆరోగ్య పరిస్థితిలో లోటు ఉండవచ్చు. వీలయినన్ని పళ్ళు, ఆకుకూరలు తినటం మంచిది. 'బ్రువర్స్ ఈస్ట్' చికిత్స తీసుకొనటం మంచిది. మంచి మూలికలు కలిపిన తల నూనెతో శిరస్సుమీద చర్మాన్ని మర్దన చెయ్యండి. విశ్రాంతి కూడా అవసరం. ఈ వయస్సులో రంగులు పుయ్యటం సరికాదు!"

2. "నా చేతివేళ్ళ గోళ్ళు విరిగిపోతూఉన్నాయి. పాలిష్ వెయ్యటం కష్టంగా ఉంది. ఎలా?" —శ్రీమతి కె. పి. పి. గుంటూరు.

సమాధానం—"నారింజపళ్ళు, పాలు, నిమ్మరసం, మంచి గుణం ఇస్తాయి. గోళ్ళు గట్టిపడ్తాయి."

3. "నే నింకా కాలేజిలోనే ఉన్నప్పటికీ నా చేతులూ, కాళ్ళూ మీద చర్మం ముడతలు పడిపోతున్నది. దీనికి చికిత్స ఏమిటి?"—మిస్. ఎస్. ఓ. విజయవాడ.

సమాధానం—"ఈ భాగాలమీద చర్మంకూడా మొహంమీద చర్మం అంత ముఖ్యమయినదే! వైటమినులు కలిసిన క్రీమ్ రాసి చూడండి (ప్రతి రోజూ నిద్రకి ఉపక్రమించేముందు ఇటువంటి క్రీమ్‌ని బాగా మర్దన చెయ్యాలి. మర్నాడు స్నానం చేసేప్పుడు జిడ్డు ఎలాగూ వదిలిపోతుంది. మీరు మరీ సన్నగాఉంటే రోజూ కొంచెం వెన్న లేక నెయ్యి తీసుకోవచ్చుకాని కొద్దిగా లావుగా ఉన్నానరే. కొవ్వు పదార్థాలు పనికిరావు కాబట్టి, వాటికిదూరంగా ఉండటం మంచిది!"

ప్రశ్నలు శ్రీమతి విద్య, బాక్స్ నెం. 1000. కేరాఫ్ ఆంధ్రపత్రిక, మద్రాసు—1 కి పంపవచ్చు.

(ఉ. వి.)


మానవ సమాజంలోని దుష్ట శిష్ట శక్తుల
సంఘర్షణను చిత్రించే సాంఘిక చిత్రం!
వాహినీ వారి
రంగులరాట్నం
నిర్మాత-దర్శకుడు: బి. యన్. రెడ్డి
రచన: D.V. నరసరాజు. కెమెరా: రాజగోపాల్
కళ: శేఖర్. కూర్పు: మణి
సంగీతం: ఎ. రాజేశ్వరరావు, గోపాలం
ఆంధ్ర-సీడెడ్
విజయ రిలీజ్
తెలంగాణ
ఉషా ఫిలిమ్స్
మైసూర్
విజయ పిక్చర్స్ సర్క్యూట్

విద్యార్థినాయకులతో ఇంటర్వ్యూలు


బాసాని సుదర్శన్ రెడ్డి

స్వాతంత్ర్యానికి పూర్వం జరిగిన ఆందోళనల స్వరూప స్వభావాలు వేరు. ఈనాడు దేశవ్యాప్తంగా జరుగుతున్న అల్లర్లతత్వం వేరు. విద్యార్థిలోకంలో అసంతృప్తి ప్రబలినది. అందుకు మానవత్వపు విలువల పతనం ప్రధానహేతువుగా విద్యార్థినాయకులు పేర్కొంటున్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇతర రాష్ట్రాల్లోనూ విద్యార్థుల సమ్మెలు ప్రదర్శనలు ముమ్మరంగా సాగుతున్నాయి. రాజధానిలో గత నాలుగైదు వారాలుగా విద్యార్థుల అల్లర్లు పత్రికలకు పతాక శీర్షికలయ్యాయి. ఈసందర్భంగా నగరంలోని విద్యార్థులకు పరోక్షంగా నేమి, ప్రత్యక్షంగా నేమి, నాయకత్వం వహిస్తున్న విద్యార్థులను ఈవ్యాసకర్త కల్సుకొని అల్లర్ల గురించి చర్చించినప్పుడు కొన్ని ప్రధానమైన విషయాలు తెలుసు

లల హైద్రాబాదులో జరిగిన అల్లర్లకూ రాజకీయపార్టీలే కారణమనీ, సహేతుకమైన తమ కోరికలను సాధించుకోడానికై సాగిస్తున్న ఆందోళనలో రాజకీయపార్టీలు స్వంత ప్రయోజనంతో ప్రవేశించి విద్యార్థుల్లో చీలికలు తీసి అన్య మార్గాన నడిపించారని శ్రీ పుల్లారెడ్డి చెప్పారు. 'విద్యార్థులకు అకాడమిక్ సమస్యలంటూ చెప్పుకోదగ్గవేవీ లేవు. మామూలు సమస్యలు ఎప్పుడూ ఉంటాయి. అందువల్ల హైద్రాబాదులో విద్యార్థి అల్లర్లు మున్నెన్నడూ జరుగలేదు. ఇటీవల విశ్వవిద్యాలయ ప్రతిపత్తి పరిరక్షణకోసమే ఆందోళన జరిపాము. ఉన్నత విద్య నభ్యసిస్తున్న విద్యార్థులకు విశ్వవిద్యా

మీడియం చదివినవారి సంఖ్య బహుతక్కువ. తెలుగు బోధనాభాషగా చదివిన విద్యార్థులు ముఖ్యంగా ఆర్ట్సు తరగతుల్లో కొన్నిఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వారిలో అవ్యక్తమైన అసంతృప్తి నెలకొన్నది. ఇంగ్లీషు మీడియంనుండి వచ్చిన వారికి అధ్యాపకులకు సన్నిహిత సంబంధం ఉండే అవకాశం ఉంది. తెలుగు మీడియంనుండి వచ్చిన విద్యార్థులు తమ తమ భావాలను ఇంగ్లీషులో వ్యక్తపర్చుకోజాలరు. ఈఅసంతృప్తి బీజం పెరిగి పెద్దదై ఆందోళనకు దారితీసే స్థాయికి చేరుకుంటుంది. అందుకే కనీసం ఆర్ట్సువిషయాలకు తెలుగులో బోధన జరగాలి"అని శ్రీ పుల్లారెడ్డి చెప్పారు.


పూర్వం విద్యార్థులకు — అధ్యాపకులకుమధ్య ఉండిన ఆత్మీయత ఈనాడు కొరవడుతన్నదనీ,



జయపాల్ రెడ్డి



కేశవరావ్



వెంకటేశ్వరరావు

కోవడం జరిగింది. అధికారులూ—విద్యావేత్తలు ఈనాయకులు వెలిబుచ్చిన అభిప్రాయాలను సానుభూతి పూర్వకంగా పరిశీలించి, వాటి పరిష్కార నిమిత్తం సత్వర చర్యలు గైకొని పక్షంలో, పరిస్థితి మరింత విషమంగా ప్రమాదకరంగా పరిణమించే అవకాశముంది. ఈవిద్యార్థినాయకులు స్థానిక విద్యాసంస్థల గురించేకాదు, విద్యార్థి సమాజంలో తలెత్తుతున్న నిరాశ నిస్పృహలకు కారణాలను తెలియజేశారు. అల్లర్లను అరికట్టడానికి సూచనలు చేశారు.

విశ్వవిద్యాలయ ప్రతిపత్తి

శ్రీ బి. పుల్లారెడ్డి ఉస్మానియా ఆర్ట్సు,కామర్స్ కాలేజీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు. ప్రస్తుతం యమ్.ఏ. ఫైనల్‌లో ఉన్నారు. నైట్ కాలజీ చదువుతున్నారు. విద్యార్థుల అల్లర్లకు రాజకీయపార్టీలే బాధ్యత వహించాలని ఆయన అంటారు. పోత్నే ఇటీ

లయప్రతిపత్తితో సంబంధంఉంది. ఫలానావ్యక్తి కోసం ఈఅల్లర్లు జరిపామన్న ప్రసక్తిరాదు. సిద్ధాంతపరమైన మాపోరాటానికి విజయమూ లభించింది.' అని శ్రీ రెడ్డి అన్నారు. ఈఅల్లర్ల సందర్భంగా అసాంఘికశక్తులు కొన్నిఊరేగింపుల్లో పాల్గొని ఆస్తికి నష్టం కలిగించారని ఆయన చెప్పారు. దౌర్జన్యచర్యలకు విద్యార్థులు పూనుకోలేదని ఆయన స్పష్టంగా చెప్పారు. ఉక్కుఫ్యాక్టరీ ఆందోళనతో విద్యార్థులకు ఎలాంటి సంబందంలేదని, ఉస్మానియావిద్యార్థులెవ్వరూ ఈఆందోళనలో పాల్గొన లేదని శ్రీ పుల్లారెడ్డి చెప్పారు.

నైతిక విలువలు

తెలుగును బోధనా భాషగా మార్చాలన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తపరచారు. విశ్వవిద్యాలయాలలో ఎక్కువగా తెలుగుబోధనాభాషగా కృతార్థులైన వారే చేరుతున్నారు. ఉన్నత పాఠశాలల్లోఇంగ్లీషు

గురుభక్తి భావన మృగ్యము కావడానికి కారణాలున్నాయని శ్రీరెడ్డి అన్నారు. విద్యావిధానంలో లోపం ప్రధానంగా ప్రాథమిక విద్యాస్థాయిలోనే ఉందని ఆయన అన్నారు. "ప్రాథమిక స్థాయిలో విద్యాబోధన పద్ధతిలో చాలా లోపం ఉంది. విద్యార్థులకు క్రమశిక్షణ అలవడేదశ అది. అక్కడే నీతి నియమాలును, క్రమ శిక్షణను నేర్చుకోడానికి వీలయ్యే పరిస్థితులను కలిగించాలి." అని విద్యార్థి నాయకుడు ప్రస్తావించారు. నైతిక విలువల పరిపోషణకు కాలేజీల్లో విద్యాబోధన ఈనాడు జరుగవలసిన అవసరముందని శ్రీ పుల్లారెడ్డివ్యక్తపర్చారు.

అధికారుల వింతధోరణి: ప్రమాదకర పరిస్థితి

శ్రీ సి. హెచ్. వెంకటేశ్వరరావు బి ఇ. ఫైనల్ చదువుతున్నారు. నూతన సంవత్సరపు ఎన్ని

కలు ఈవ్యాసరచనకు కొద్దిరోజుల ముందే జరిగాయి. అప్పటివరకూ ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థిసంఘం అధ్యక్షుడుగా పనిచేశారు. ఈసంఘంలో తెలంగాణాలోని దాదాపు 58 కాలేజీలు యూనియన్లు సభ్యత్వం కల్గి ఉన్నాయి. ఆయన భారత విశ్వవిద్యాలయ విద్యార్థుల జాతీయ మండలి నియమించిన విద్యార్థి అల్లర్ల పరిశీలక సంఘానికి అధ్యక్షుడు కూడా.

...ఇంటర్వ్యూలు

"విద్యార్థులకు సంబంధించిన వివిధ సమ్మెలు, ప్రదర్శనలకు కాలేజీ లేదా విశ్వవిద్యాలయ అధికారులను కూడా నిందించవలసి వుంటుంది. ఒకప్రదర్శన జరపడానికి ముందు ఆమోదయోగ్యం కాని విద్యార్థుల డిమాండ్లను, ప్రదర్శన తర్వాత ఎట్లా ఆమోదిస్తారో నాకు అర్థం కాదు. అధికారులు అవలంబిస్తున్న ఈవైఖరే, దేశమంతటా జరుగుతున్న విద్యార్థి అల్లర్లకు దౌర్జన్యకర ప్రదర్శనలకు ప్రధానకారణం . హింసాత్మక చర్యలకుదిగితే తప్ప అధికారులు తమ కోర్కెలను ఆమోదించరన్న స్థితిని విద్యావర్గాలకు రుజువు పర్చారు. ఇది దేశమంతటా ప్రమాదకరమైన పరిస్థితికి దారితీస్తుందని" శ్రీ వెంకటేశ్వరరావు హెచ్చరించారు.

వివిధ విద్యార్థుల సమ్మెలకు రాజకీయనాయ

కులు కూడా బాధ్యత వహించవలసి వుందని శ్రీ వెంకటేశ్వరరావు కూడా అన్నారు. 'అయితే రాజకీయ నాయకుల జోక్యం విద్యార్థిసంఘాల కార్యవర్గంపై ఆధారపడి వుంటుంది. భవిష్యత్తులో రాజకీయాలనే తమ వృత్తిగా తీసుకో దలచిన విద్యార్థులు కాలేజీల్లో విద్యార్థి సంఘాలను ఆక్రమించుకుంటారు. ఆపైన విద్యార్థి సంఘాన్ని రాష్ట్ర రాజకీయాలతో గానీ, లేదా రాజకీయ నాయకులకు విద్యార్థి సంఘంతో ప్రమేయం కల్పిస్తారు.' అని ఆయన పేర్కొన్నారు.

ప్రిన్సిపాల్-నాయకుల కమిటీలు

యువ్వనంలో విద్యార్థులు కొందరు క్రమశిక్షణా రహితమైన చర్యలకు పాల్పడే ఆలోచన కలిగి ఉంటారని ఈ విద్యార్థి నాయకుడు ఏకీభవించారు. అయితే వయస్సులోనేమి, అనుభవంలో నేమి, పెద్దలైనవారు యువతరం వారిని నిందించడమే పనిగా పెట్టుకోక నిర్దిష్టమైన కొన్ని పరిష్కారాలను సూచించడానికి ప్రయత్నించాలని ఆయన చెప్పారు. శ్రీ వెంకటేశ్వరరావు ఈసందర్భంలో ఒకసూచన చేశారు. "కొందరు ప్రిన్సిపాళ్ళు, కొందరు విద్యార్థి నాయకులతో కూడిన కమిటీని ప్రతి విశ్వవిద్యాలయ్యానికి ఏర్పాటు చేయాలి. కాలేజి సంఘాల సహాయంతో ఈ కమిటీ విద్యార్థుల కోరికలను, బాధలను పర్యాప్తు చేసి పరిష్కరిస్తుంది. వాటిపరిష్కారానికై తీసుకొనవలసిన చర్యలను అధికారులకు ఈకమిటీ హితవుచేస్తుంది. ఈకమిటీ తీసుకునే నిర్ణయానికి విద్యార్థినాయకులుకూడా కట్టుబడి వుంటారు. బాధ్యత వహిస్తారు. వారి నిర్ణయాన్ని అమలు పర్చడంలో అధికారులకు సహకరిస్తారు. ఆందోళన జరపాలన్న భావనలువిద్యార్థుల్లో తలెత్తకుండా చేయడానికి ఇది ఉత్తమ మార్గం "అని ఆయన వివరించారు.

కాలేజీల్లో విద్యార్థుల సంఖ్యాబలం పెరుగుతున్నట్లే వారి సమస్యలూ పెరుగుతున్నాయి. రోజు రోజూ కొత్త కాలేజిలు తెరువడానికి బదులు ప్రస్తుతం పనిచేస్తున్న కాలేజీల్లో కనీస సౌకర్యాలు—క్రీడాస్థలి, గ్రంథాలయం పరిశోధనాలయం వంటివి కలిగించడం అత్యవసరమని శ్రీ వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రతి కాలేజీకి విద్యార్థి సంఘం ఉండవలసిన ఆవశ్యకత ఉందని చెప్పారు

విశ్వవిద్యాలయ ప్రతిపత్తి పరిరక్షణకోసం ఆందోళన చేయాలని ప్రతి విద్యార్థిలోనూ కలిగింది. రాజకీయాల వత్తిడికి విశ్వవిద్యాలయాలు తలొగ్గరాదన్న లక్ష్యంతో విద్యార్థులు ఇటీవల సమ్మెచేశారనీ రాజకీయ నాయకులు గానీ అధ్యాపకులు గానీ ఈ ఉద్యమానికి ప్రేరేపకులన్న మాట అసంబద్ధమూ, నిరాధారమూ, అర్థరహితమూ అని శ్రీ వెంకటేశ్వరరావు చెప్పారు. రాజకీయ పార్టీలు స్వప్రయోజనార్థం విద్యార్థుల ఆందోళనలో జోక్యం కలిగించుకున్నందుననే ఉద్యమం మరో రూపు దాల్చినదని చెప్పారు. ఉక్కుఫ్యాక్టరీ ఆందోళనతో విద్యార్థులకు ఎలాంటి సంబంధం ఉండరాదని అసలు రాజకీయ పరిజ్ఞానం అర్జించుకోడం వినా, రాజకీయాల్లో చురుకుగా విద్యార్థులు పాల్గొనరాదని విద్యార్థి నాయకుడు తెలిపారు. పదే, పదే పాఠ్యప్రణాళికలను, పరీక్షా నిబంధనలను మార్చడం విద్యార్థుల్లో మానసికాందోళన కలిగిస్తున్నదని ఆయన విమర్శించారు.

విద్యార్థి ఎన్నికల వరవడి

విద్యార్థి సంఘాలకు ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు రాజకీయ ఎన్నికల వరవడిలో ఉండడం వల్ల ఆయన విచారాన్ని ప్రకటించారు. అన్ని అర్హతలు కలిగిన బీద విద్యార్థి విద్యార్థిసంఘంలో ఒక పదవికి పోటీచేసి గెలువడం దుర్లభమవుతున్నదనీ భవిష్యత్తులో విద్యార్థిఎన్నికలు ఎలా పరిణమించనున్నాయో తాను వూహించుకోలేక పోతున్నానని శ్రీ వెంకటేశ్వరరావు చెప్పారు. ఈ ఎన్నికలకు అయ్యే వ్యయం విపరీతంగా పెరుగుతున్నది. అవలంబిస్తున్న పద్ధతులు రాజకీయ పార్టీల వరవడిలో సాగుతున్నాయి అని ఆయన చెప్పారు.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి విద్యార్థినాయకుల్లో ముఖ్యుడు. ఇంగ్లీషులో మంచివక్తగా పేరుపొందాడు. ఎమ్. ఏ ప్యాసయ్యారు. ప్రస్తుతం న్యాయశాస్త్రం చదువుతున్నారు. ఆయన లోగడ ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల సంఘం అధ్యక్షుడుగా పని చేశారు.

విద్యార్థుల అల్లర్లకు కారణాలు తెలుపుతూ, "ప్రస్తుతం మన భారతీయ సమాజం ఎదుర్కొంటున్న జాడ్యాలను నయం చేస్తే తప్ప విద్యార్థుల అల్లర్ల గురించిన సమస్యలను పరిష్కరించడం అసాధ్యం. యావత్ జాతిని ఆవహించి ఉన్న మన సంప్రదాయం, మన విలువలు పతనావస్థలో ఉన్నాయి. ఆ పతనావస్థను యువతరం గుర్తు చేస్తున్నది. ప్రతిఫలింపజేస్తున్నది." అని జయపాల్ రెడ్డి చెప్పారు.

ప్రదేశ్ కాంగ్రెసులో యువజనశాఖ నాయకుడూ అయిన శ్రీ రెడ్డి "విద్యార్థుల్లో సిన్‌కాన్షియస్‌గా ఈ ఆందోళనా దృక్పథం ఉంది. అంతరంగికంగా నిరాశా నిస్పృహ చిహ్నాలున్నాయి. అయితే వాటిని గురించి మామూలు విద్యార్థి ఆలోచించజాలడు. వాటిని కెలికితే మాత్రం ఉధృతరూపం దాల్చుతాడు. అన్ని వైపుల నుండి నిర్వాణతను విద్యార్థులు ఎదుర్కొంటున్నారు. మనదేశంలో ఆధ్యాత్మిక పరిపక్వతా భావన పరిసమాప్తమైందేమోనని భయం కలుగుతున్నదని" వలిబుచ్చాడు.

నిందాశీల వైఖరి

యువతరంవారికి ఈనాడు ఆదర్శప్రాయమైన దేశనాయకులు కావాలని చెపుతూ, "దురదృష్టం కొద్దీ ఈనాడు ఎవరూ లేరు. దేశంలోని యువకులను ఉత్తేజ పర్చ గలిగిన నాయకుడు ఒక్కడూ లేడు." అని శ్రీ జయపాల్‌రెడ్డి అన్నారు. విద్యావిధానం గోస భగాయిష్టంగా ఉందనీ, సృజనాత్మక శక్తిని విద్యార్థుల్లో పెంపొందించ డానికి ప్రయత్నం జరగడం లేదనీ, ఆయన తీవ్రంగా విమర్శించారు. యువతరం పాత తరం మధ్య అవగాహనలేకపోవడం వల్లనే విద్యార్థుల ఆందోళన చెందుతున్నారు. ఈనాడు విద్యార్థుల్లో సినిసిజమ్—నిరాశా నిర్లిప్తతా భావం—ప్రబలిందనీ, అధ్యాపకుల పట్ల గౌరవం లేక పోవడం అటువంటి గౌరవాన్ని పొందగలిగిన వారు అధ్యాపక వర్గాల్లో ఎక్కువ మంది లేరని పైగా అధ్యాపకుల్లోనూ ఈ సినిసిజమ్ పెరిగిపోయినందువల్ల— విద్యార్థుల అల్లర్లు ఆందోళన కొనసాగుతున్నాయని శ్రీ జయపాల్ రెడ్డి వివరించారు.

రాజకీయాల్లో విద్యార్థులు పాల్గొనవచ్చా? అన్న ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, "మన రాజకీయాల సిద్ధాంతాలను సంబంధించి నంతవరకూ విద్యార్థులు విజ్ఞతాయుతమైన, చురుకైన పాత్రను వహించాలని" చెప్పాడు. విద్యార్థుల్లో అత్యధిక సంఖ్యాకులు క్రమశిక్షణ కలవారేనని, వారిలో ఎలాంటి లోపమూ లేదనలేము కాని వారిని సృజనాత్మక కార్యకలాపాలవైపు మళ్ళించాల్సి వుందని శ్రీ జయపాల్‌రెడ్డి పేర్కొన్నారు.

శ్రీ కె. కేశవరావు ఎమ్. ఏ,. పట్టభద్రులు. ఉస్మానియా యూనివర్సిటీలో రిసెర్చి చేస్తున్నారు. విద్యార్థి నాయకుడుగా ప్రసిద్ధిపొందినారు. విద్యార్థుల అల్లర్ల గురించి మాట్లాడుతూ, "ఈనాటి తరంవారు పరిశీలన బరువుండ, అవగాహనపర్చుకోకుండా పెద్దలు ఏది అనుగ్రహిస్తే దాన్ని పరిగ్రహించే స్థితిలో లేరు. అవినీతికరమైన దాన్ని తిరస్కరిస్తారు" అంటూ విద్యావిధానాన్ని తీవ్రంగా విమర్శించారు.

భారత విశ్వవిద్యాలయ విద్యార్థుల జాతీయ మండలి ఉపాధ్యక్షుడుగా పని చేసిన శ్రీ కేశవరావు ఇంకా "సైన్సు, ప్రగతి లను మునుగులో మృగ్యమవుతున్న మానవత్వపు విలువల"పట్ల ప్రాధాన్యం ఇవ్వకపోవడం పట్ల గర్హించారు. ఈనాడు తరగతుల్లో జరిగే బోధనా కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొనే అవకాశం లేకుండా పోతోంది అని, ప్రొఫెసర్లు రావడం ఏదో చెప్పడం, వెళ్ళిపోవడమూ జరుగుతున్నది కానీ, విద్యార్థులు అధ్యాపకుల మధ్య నాటి అవినాభావ సంబంధం నేడు లేదని అన్నారు. దీనికి తోడుగా కొంత మంది లెక్చరర్ల వైఖరి—దివినుండి భువికి రాలేమన్న స్థితి కారణ మన్నాడు. విద్యార్థుల గురుభక్తిని పొందలేని గురువులు తయారవుతున్నారని ఆయన చెప్పారు

విద్యార్థుల వ్యక్తిత్వాన్ని అసంబద్ధంగా అభివృద్ధి పర్చడానికి ప్రస్తుత విద్యావిధానం కారణమని దానికితోడు విదేశీ భాషలో బోధన జరగడం విద్యార్థి వర్గంలో అసంతృప్తికి బాధ్యత వహిస్తున్నదని అన్నారు. విద్యార్థి సమ్మెల్లో రాజకీయ జోక్యం ఉందన్న విషయాన్ని ఆయన ఖండించాడు. ఉస్మానియా సమ్మె గురించి విద్యార్థులకు ఎలాంటి భావాలు లేవని, వాస్తవానికి ఈ ఆందోళన నాటకీయ పద్ధతిలో జరిగిందని చెప్పారు.. విశ్వవిద్యాలయ ప్రతిపత్తి పరిరక్షణ విషయమై ఆయన నిర్దిష్టమైన భావాన్ని చెప్పలేక పోయాడు. అయితే యీ సమ్మెలో మీరెట్లా ప్రధాన పాత్ర వహించారు? అని అడిగితే "అది వేరే విషయం. ఏమైనప్పటికీ నావైఖరి సుస్పష్టం— విద్యార్థి నాయకుడిగా ప్రవాహానికి ఎదురీదడం ఉచితం కాదు" అని ఆయన అన్నారు.

చరిత్రకారుని కష్టాలు

జాన్ ఫిట్జ్ జెరాల్డ్ కెన్నెడీ హత్య గురించి వాద వివాదాలు ఇంకా జరుగుతూనే ఉన్నాయి. కొందరు ఇప్పటికీ ఆస్వాల్డ్ కెన్నెడీని చంపాడని నమ్మటంలేదు. దీనివెనక ఏదో పెద్ద రహస్యం ఉందని వాదిస్తారు. ఇటువంటి అనుమానాలు మనుష్యులకి సహజమేకాని, హత్య చెయ్యబడ్డ వ్యక్తి అమితమయిన జనాభిమానాన్ని చూరగొన్నాడు కాబట్టి, రాజకీయాలలో ఏ విషయాన్ని ఎల్లా వాడుకొనవచ్చో చెప్పటం కష్టం కాబట్టి వాటిని దుర్వినియోగం చేసేవారూ లేకపోలేదు. వ్యక్తుల జీవితాలలోని లోతులని ముందు వెనుకల చూడకుండా వెతికి చూడటం నేటి పత్రికా వృత్తిలో ముఖ్యాంశాలలో ఒకటయి పోయింది.

అమెరికా అధ్యక్షుడుగా అశేషకీర్తిని సంపాదించుకున్న కెన్నెడీ మరణం తర్వాత దానిని వర్ణించే పుస్తకాలు చాలానే వచ్చాయికాని ఆయన కుటుంబం వారు చరిత్రలో స్థిరంగా నిలిచిపోయే గ్రంథాన్ని ఒకదాన్ని రాయించాలనుకున్నారు. శ్రీమతి జాక్వెలెయిన్ కెన్నెడీ, ఆమె మరది శ్రీ బాబీ కెన్నెడీ గ్రంథ రచయితగా శ్రీ విలియం మాంచెస్టర్‌ని ఎన్నుకున్నారు. ఇతని వయసు 44. పత్రికా విలేఖరిగా, అమెరికా నావికదళంలో 'మెరైన్'గా పని చేసిన ఇతను ఇంతకుముందు కొన్ని జీవిత చరిత్రలు, నవలలు రాశాడు. 1963—64 ప్రాంతంలో ప్రఖ్యాత జర్మన్ ఉక్కు కంపెనీ 'క్రుప్' గురించి పుస్తకం ఒకటి తయారు చేస్తున్నాడు.

(కెన్నెడీ కుటుంబంవారి కోరికని అంతకుముందు ఇద్దరు రచయితలు నిరాకరించారుట. వీరి నిరాకరణకి కారణం ఎక్కువగా కాపీరయిట్ విషయంలోనేనని 'టైమ్స్' పత్రిక రాసింది.) మాంచెస్టర్ క్రుప్ గ్రంథాన్ని వదిలి కెన్నెడీ హత్యకి సంబంధించిన వివరాలన్నిటినీ సమగ్రంగా సేకరించి పుస్తక రూపంలో వెలువరించడానికి తన సమ్మతాన్ని తెలిపాడు. ఇతని పుస్తకంకోసం శ్రీమతి జాక్వెలెయిన్ అదే వస్తువుమీద రాస్తున్న ఇతర రచయితలని తమ ఉద్యమాలని మానుకొనమని కూడా కోరిందిట.

మాంచెస్టర్‌ని 'తీవ్రమయిన మనిషి' అని వర్ణించారు. ఏ పనిలోనయినా మునిగిపోయే స్వభావం అతనిది. పుస్తకంకోసం వివరాల సేకరణ ప్రయత్నం అతనికి జీవితాశయం అయిపోయినట్లు పని చేశాడుట. రోజుకి 16 గంటలు, వారానికి 6 రోజులు చొప్పున. కెన్నెడీ కుటుంబం అతనికి అన్ని విధాలా తోడ్పడింది. శ్రీమతి కెన్నెడీ పది గంటల ఇంటర్వ్యూలు ఇచ్చింది. ఈ ఇంటర్వ్యూలలో ఎన్నో అతి అంతరంగికమయిన విషయాలు చెప్పింది. ఆమె మాత్రమేకాక మాంచెస్టర్ ఇంటర్వ్యూ చేసిన అసంఖ్యాక వ్యక్తులెందరోకూడా సాధారణంగా ఎవరికీ చెప్పని సంగతులు చెప్పారు. చివరికి ఈ ప్రయాస మాంచెస్టర్‌ని క్రుంగదీసింది. మానసికంగా దెబ్బతిని ఆస్పత్రిలో కొంతకాలం గడిపాడు. కొన్ని సమయాలలో అతను తన భార్య 'జూలియా'ని 'జాక్వెలీన్' అని పిలిచేవాడుట.

ఇది ఇలా ఉండగా, పుస్తకం ప్రచురణకి సంబంధించిన వివరాలు కొన్ని రచయిత, కెన్నెడీ కుటుంబం—ముఖ్యంగా జాక్వెలీన్, బాబీ కెన్నెడీలు—నిర్ణయించుకున్నారు. వ్రాత ప్రతి అంతా తాము చూసేట్లూ, దానినంతా తామే ఆమోదించేట్లూ, దానిలోని వస్తువు ఏదీ సినిమా, టెలివిషన్‌లకి ఇవ్వడానికి వీలుపడనట్లూ ఒక అంగీకారానికి వచ్చారు. కాని మాంచెస్టర్ పంపించిన వ్రాతప్రతులు తనని బాధ పెట్టగలవేమోననే భయంతో వారు చదివే పని ఇతరులు—ఆప్తులు—కొందరికి అంటగట్టారు. మాంచెస్టర్ రాసినదంతా ఉచితంగా లేదని వారికి అనిపించిందిట. అందుచేత మార్పులు కొన్ని చెయ్యమని సూచనలు చేశారు. ఈ తర్జన భర్జనలతో ఆలస్యం కొంత అయింది. మాంచెస్టర్ తన పుస్తకం అసలు వెలువడుతుందా అని బెంగ పెట్టుకున్నాడు. అతనిని సంతృప్తిపరచడానికి బాబీ, జాక్వెలీన్ కెన్నెడీలు పుస్తకం ప్రచురించవచ్చునని టెలిగ్రామ్ ఇచ్చారు.


మాంచెస్టర్ ఏజంటు డోనాల్డ్ కాంగ్‌డన్ పుస్తకం ప్రూఫ్‌లు కొన్ని పత్రికలకి చూపించి, ప్రచురణ హక్కుల వేలం వేయించాడు. చివరికి 'లుక్' అనే పత్రిక దాని ప్రచురణ హక్కులని సుమారు 50 లక్షల రూపాయలకి కొన్నది. విదేశాలలో కొన్ని పత్రికలు కూడా పెద్ద మొత్తాలకి ప్రచురణ హక్కులు కొన్నాయి. తన భర్త మరణాన్ని పెద్ద వ్యాపారంగా మార్చి వేస్తున్నారనే భయం, శ్రీమతి కెన్నెడీకి ఈ సమయంలో కలిగిందిట. 'లుక్' పత్రిక వారితో ప్రచురణముందు తన అనుమతి, ప్రచురింపబడే వస్తువుని తను మార్చే హక్కు ఇవ్వమని కోరినట్లు వార్తలు వెలువడ్డాయి. 'లుక్' పత్రికవారు దానికి అంగీకరించలేదుట. అంతేకాక, 'సెన్సార్‌షిప్'కి అంగీకరించని వారంతా బాబీ, జాక్వెలీన్ కెన్నెడీల టెలిగ్రామ్‌ని ఉదహరించారు. అది కేవలం మాంచెస్టర్‌ని ప్రోత్సహించడానికోసం అని వారంటారు. (అసలు ఈ పుస్తకం 1968 కి కాని వెలువడరాదనీ, లాభాలన్నీ కెన్నెడీ గ్రంథాలయానికి వెళ్లాలనీ—ఏవేవో అనుకున్నారు!)

వీటన్నిటికన్నా ముఖ్యమయిన సంగతి మరొకటి ఉంది. మాంచెస్టర్‌కి జాన్సన్ అంటే ఇష్టంలేదు కాబోలు తన పుస్తకంలో ఆయనని వట్టి మొరటు మనిషిగా చిత్రించాడుట. శ్రీమతి కెన్నెడీ, జాన్ కెన్నెడీలకి ఈ చిత్రీకరణ జాన్సన్‌పట్ల సానుభూతి పుట్టించి రాజకీయంగా బాబ్ కెన్నెడీకి హాని కలగవచ్చుననిమాత్రం భయపడుతున్నారని కొందరు ఊహిస్తారు. ఏది ఎలా ఉన్నప్పటికీ, కెన్నెడీ కుటుంబం వారు ప్రచురణ ఆపమని కోరగా ఎవరూ అంగీకరించలేదు. ఇక లాభం లేదనుకొని కాబోలు ఆమె ఒక దావా వేసింది—పుస్తకంలో "కొందరు వ్యక్తులు ప్రసక్తి వచ్చినప్పుడు "రచయిత "యదార్థంగా, నిష్పక్షపాతంగా ప్రవర్తించలేద"ని (జాన్సన్‌ని దృష్టిలో పెట్టుకుని) తను "వ్యక్తిగత దుఃఖాన్ని, ఆంతరంగిక ఆలోచనలని......" అప్రస్తుతంగా పుస్తకంలో వాడటం జరిగిందనీ, అందువల్ల పుస్తకం ప్రచురణ (ఏ రూపంలోనయినా సరే) ఆపివెయ్యాలనీ. ఇది రాసే సమయానికి దావా ఉపసంహరించుకొనవచ్చుననే వార్తలు వెలువడ్డాయి! ఈ సంఘటన పర్యవసానం ఏమిటో తెలుసుకొనటం కష్టం. కాని మనుష్యుల దుఃఖావేశాలని వ్యాపారంకోసం, రాజకీయాలలో లాభంకోసం వాడుకునే వారందరికీ అంతఃకరణాలని పరిశీలించుకునే అవకాశం కల్పించింది.

పై వ్యాసం రాసిన తర్వాత 'న్యూస్‌వీక్' పత్రిక శ్రీ మాంచెస్టర్, శ్రీమతి కెన్నెడీల మధ్య రాజీ కుదిరిందనీ, కొన్ని వాక్యాలు ఇక్కడా, అక్కడా తీసివెయ్యటం తప్ప పెద్ద మార్పేమీ జరగకుండా పత్రికలలో ప్రచురణ ప్రారంభం కాగలదనీ (దానికి 'లుక్' పత్రికవారు అంగీకరించారనీ), 'తాజా సమాచారం' ప్రకారం శ్రీ జాన్సన్ గురించి మాంచెస్టర్ వర్ణించిన సంఘటనలు అంత అసభ్యంగా లేవని తెలుస్తున్నదనీ ప్రచురించింది. ఇదంతా చూస్తే సభ్యత మాత్రమే కాక రాజకీయాలు కూడా ఈ హడావుడికి కారణం అనిపిస్తుంది....

—ఉ. వి.

ఓట్లకోసం పాట్లు -


నా మీద నమ్మకం లేక తీసుకెళుతున్నారు గానీ- మీకు గాక ఓటు మరెవరికి వేస్తాను?
మీకు జోరంగా వుందని బాధ పడనవసరంలేదు- నే తీసుకెళతాగా! బూత్ దగ్గరికి!
ముద్దుపెట్టుకోవలసిన పిల్లలు ఇంకా రెండొందల మంది మిగిలిపోయారు సార్!
మరి చెప్పవేమయ్యా! బయలుదేరు మరి పోదాం!
ఏమేవ్! నా ఓటు గనక నాకు వేస్తేవా- నాకు చంద్రహారం చేయిస్తా
రోగి మీ చుట్టమా?
కాదు- నా 'ఓటు' ఎలాగైనా సరే వాడ్ని బతికించండి!
మా అమ్మానాన్నా ఓట్లన్నీ మీకే వేయిస్తాం!

చిత్రలహరి

"మీరు నలుపు" అన్నాడు కృష్ణ. "నేను నల్లగా ఉండటం నాకెంత మంచో నీకేం తెలుసమ్మా!" అంది వాణిశ్రీ గారంగా, మారాం చేస్తూ. ఆమెకు మేకప్ చేస్తూ భద్రయ్యగారూ, కృష్ణపక్కనున్న నేనూ ఆసక్తిగా వాళ్ళ సంభాషణ వింటున్నాం. "ఏమిటమ్మా, ఆ మంచి?" అడిగాడు కృష్ణ, ఉత్సాహంగా. "మన సావిత్రి, జమున, దేవిక గార్లలాగ నేనెక్కడికివెళ్ళినా జనం చూచుట్టూ చేరరు. నే నసలు వాణిశ్రీనని అనుకోరు అక్కడ జనం సంగతి అటుంచి యిక్కడ పరిశ్రమలో వాళ్ళే నన్ను మామూలుగా బయట చూసినప్పుడు గుర్తుపట్టలేరు. ఓసారేమయిందో తెలుసునా?" అంటూ ఆగింది. "ఊఁ, ఏమయిందేమిటి?" అడిగాడు "కృష్ణవేణిలో నేను నటించిన చిత్రం వేస్తున్నారు చూసేందుకు వెళ్ళాను. థియేటర్ దగ్గర నా అభిమానులు చాలా మంది ఉన్నారు. వాళ్ళేవరూ నన్ను గుర్తుపట్టలేదు. ఆ చిత్రం పంపిణీ సంస్థకు చెందిన మానేజరు నన్ను లోపలికి వెళ్ళడానికి వీల్లేదన్నారు.' అది కాదండీ అంటూ నేను చెప్పబోతుండగా 'ఏదికాదు' అని వెళ్ళమన్నారు. అప్పుడు 'నేను వాణిశ్రీని' అన్నా. ఆయన కళ్ళజోడును సవరించుకుని "అలాగామ్మా, మరి ఆ మాట యింతదాకటి నుంచీ చెప్పవేం! పద, పద!" అంటూ లోపలికి పంపించారు... మరి, నల్లగా ఉండటం వల్ల ఎవ్వరూ గుర్తుపట్టక పోవడం నాకెంతో ఎడ్వాంటేజి, ఇంచక్క!" అంటూ అందంగా నవ్వింది వాణిశ్రీ.



"పార్వతీ శపథం"లో రాజశ్రీ

* * *

వాణిశ్రీ చెప్పినట్లు నిజానికి ఆమె నలుపుకాదు. చామనఛాయ రంగు. స్పోర్టివ్‌గా చాలా తమాషాగా మాట్లాడుతుంది. ఆమె కొద్దిపాటి నలుపే అయినా ఆ నలుపులో ఓ అందం ఓ సొగసు ఉన్నవి. ఇప్పుడు వాణిశ్రీ తమిళచిత్రాలలో నాయిక భూమికలు ధరిస్తున్నది మన నిర్మాతలు కూడ యిప్పుడు ఆమె ప్రతిభను గుర్తించి చక్కటి వేషాలను యిస్తున్నారు ప్రజ్ఞ ఉన్నవాళ్ళు ఒక్కసారిగా కాకపోయినా క్రమేపీ అయినా పైకి వస్తారన్న సత్యం వాణిశ్రీ విషయంలో రుజూ అవుతున్నది "కాంభోజరాజా కథ"లో వాణిశ్రీ యోజనగంధిగా నటిస్తున్నది. ఈ తరహా వేషాలలో యిది ఆమెకు మంచిభూమిక. పీనస్ పద్మిని కంబైన్స్ సాంఘికంలో కృష్ణ పక్కన నాయిక ఈ రెండు వేషాలూ యింతకు ముందు ఆమె పోషించిన వేషాల కన్న మంచివి



"భక్త ప్రహ్లాద"లో బేబీ రోజారమణి

* * *

పదండిముందుకుతో రష్యా వెళ్ళిన బృందానికి వాణీ ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటర్స్ వారు హోటల్ అశోక్‌లో డిసెంబరు 30 న రిసెప్షన్ యిచ్చారు నటీనటులు, నిర్మాతలు దర్శకులు ఫిలిం పరిశ్రమకు చెందిన



ఇద్దరు మొనగాళ్ళు'లో కృష్ణకుమారి

పలువురు ప్రముఖులు, పత్రికా ప్రతినిధులు ఈ అభినందన సభకు విచ్చేశారు. సాయంకాలం 7 గం లకు ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో ప్రారంభించబడిన ఈ సభకు శ్రీ ఎ. యల్. శ్రీనివాసన్ అధ్యక్షత వహించారు. ఘంటసాల ప్రార్థనానంతరం వాణి శ్రీ ఇవ్వు తరవాత శ్రీ ఆరుద్ర స్వాగతాభివందనాలు సమర్పించారు. శ్రీయుతులు డి. వి. యస్. రాజు శ్రీ శ్రీ ఉపన్యసించిన తర్వాత శ్రీమతి జమున, శ్రీయుతులు గుమ్మడి, వి. మధుసూదనరావులు తమ పర్యటనలోని అనుభవాలను వివరించారు. చివరన పదండి ముందుకు చిత్రాన్ని సమర్పించిన శ్రీ జగ్గయ్య మాట్లాడుతూ ఈ చిత్రం నిర్మించేప్పటి సాధక బాధకాలను, అప్పటి ఉత్సాహాన్ని వెల్లడించారు. శ్రీ ఆరుద్ర వందన సమర్పణతో సభ జయప్రదంగా ముగిసింది.

*　　　*　　　*

ఈ సభలో వెల్లడి అయిన ఆసక్తికరమైన



"రంగుల రాట్నం"లో మక్కన్

ఒక విషయం ఏమిటంటే శ్రీ జగ్గయ్యగారు పార్లమెంటు సీటుకు ఒంగోలు నుంచి కాంగ్రెసు తరఫున పోటీ చేస్తున్నారనేది. ఈ వార్త విని హర్షించని వారెవరూ ఉండరు. ఎందుకంటే శ్రీ జగ్గయ్య చక్కని నటుడేకాక, రాజకీయ పరిజ్ఞానం ఆయనలో పుష్కలంగా ఉంది. మిాదుమిక్కిలి విద్యాధికుడు. శ్రీ జగ్గయ్య ఎం. పి. అయితే మన చిత్ర పరిశ్రమకు ఎంతో మేలు జరుగుతుంది. వాగ్ధాటి గల వ్యక్తి. చైతన్యమూ, ఉత్సాహమూ ఉన్న యువకుడు. ఈ సందర్భంలో పరిశ్రమ అంతా జగ్గయ్య గారికి అండగా నిలిచి పని చేయవలసిన అవసరం ఎంతగానో ఉంది.

*　　　*　　　*

ధ్వన్యనుకరణములోను, బహు పాత్రాభినయములోను పేరు పొందిన శ్రీ వేణుమాధవ్ ప్రసిద్ధ హిందీ గాయక నటుడు సురేందర్‌తో కలిసి డిశంబర్ 2 న వెళ్ళి — ఫిజీ దీవులు, న్యూజిలాండ్, ఆస్ట్రే



"గోపాలుడు — భూపాలుడు"లో జయలలిత



"కాంభోజరాజు కథ"లో శోభన్‌బాబు

లియా దేశాలలో "ఒథెల్లో" మొదలైన నాటకాలలోని ముఖ్యమైన పాత్రలను, యితరమయిన అనేక ప్రదర్శనలను యిచ్చి డిశంబరు చివరివారంలో భారతదేశం తిరిగివచ్చారు. అక్కడి రేడియో కేంద్రం వారు ఇంటర్వ్యూ చేశారు. ఆయా దేశాల్లోని ప్రజలు శ్రీ వేణుమాధవ్ ప్రదర్శనలకు ముగ్ధులై "సర్ లారెన్స్ ఆలివియర్" లాగా నటించారని ప్రశంసించారు.

*　　　*　　　*

గతవారం కొత్త గాయకుడు యస్. పి. బాలసుబ్రహ్మణ్యం గురించి రాశాను. ఈ వారం మరొక నూతన గాయకుడు కె. బి. కె. మోహన్‌రాజు — అన్నపూర్ణావారి "పూలరంగడు" చిత్రానికి సుశీలతో యుగళగీతం పాడారు. మోహన్‌రాజు చిత్రాల్లో పాడటం ఇదే మొదటిసారి. శ్రీ దుక్కిపాటి మధుసూదనరావుగారు ఈ యువకుని కంఠస్వరం విని ముగ్ధులై "పూల రంగడు" చిత్రంలో తొలిసారిగా పాడే అవకాశం కల్పించారు. మధుసూదనరావుగారు

చిత్రలహరి

యీ చిత్రం ద్వారా ఒక కొత్తనటుణ్ణి కూడా పరిచయం చేస్తున్నారు అతని పేరు భానుప్రకాష్ రంగస్థలిపై విశేషమయిన అనుభవం గడించాడీ యువనటుడు. నాగేశ్వరరావు, జమున, గుమ్మడి, శోభన్‌బాబు, విజయనిర్మల, పద్మనాభం, చలం, గీతాంజలి, అల్లురామలింగయ్య, నాగయ్య, సూర్యకాంతం, మాలతి, రాధాకుమారి ముఖ్యభూమికలు పోషిస్తున్న "పూలరంగడు" చిత్రం యింతవరకు అయిదు ఎడిటెడ్ రీళ్ల చిత్రం తయారయింది కథ ముళ్లపూడి వెంకటరమణ, సంభాషణలు ముప్పాళ రంగనాయకమ్మ, గీతాలు సి నారాయణరెడ్డి, దాశరథి, కొసరాజు, సంగీతం రాజేశ్వరరావు, కెమెరా సెల్వరాజు, కూర్పు టి కృష్ణ, దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు. శ్రీ సారథి స్టూడియోలో తయారవుతున్నది.

*　　*　　*

మూడువారాల క్రితం యీ శీర్షికలో శ్రీమతి జి. వరలక్ష్మి "మూగజీవులు" చిత్రం నిర్మిస్తూ, దర్శకత్వం వహిస్తున్న విషయం కొంత పేర్కొనడం జరిగింది ఈ చిత్రానికి ఆమె దర్శకత్వం నెరవటమే గాక కథ, సంభాషణలూ కూడా ఆమే సమకూర్చుతున్నారు తమిళ నాటకరంగంలోను, తమిళ చిత్రరంగంలోను పేరు ప్రఖ్యాతులు సంపాయించుకుంటున్న 'సుందరరాజ్' అనే నటుణ్ణి శ్రీమతి వరలక్ష్మి తెలుగువారికి "మూగజీవులు" చిత్రం ద్వారా ఒక ముఖ్యభూమికలో పరిచయం చెస్తున్నది. ఇటీవల నేనామెను కలిసినపుడు మరొక విషయం చెప్పారు "ఈ చిత్రంలో ఫారిన్ లేడీ ఉంటుంది. ఇండియన్‌ని తీసుకొచ్చి ఫారిన్ లేడీ అని చూపించటం బాగుండదు అందుకని ఢిల్లీ లో ఉంటున్న ఒక అమెరికన్ కాబారెట్ డాన్సర్‌ని యిందులో ప్రవేశ పెడుతున్నాను" అని ఏడు రీళ్ల చిత్రం తయారయిన "మూగజీవులు" లో ప్రసన్నలక్ష్మి, రాజకుమార్ రమణారెడ్డి, ఛాయాదేవి, రాజ్ బాబు, నాగయ్యంతో పాటు వరలక్ష్మి కూడ ఒక ముఖ్యభూమిక ధరిస్తున్నది శివరాత్రికి యీ చిత్రం విడుదల చేయాలని ఆమె సంకల్పించారు.

—మోహన్ కుమార్




"ఆస్తిపరులు"లో నాగేశ్వరరావు, జయలలిత



"గోపాలుడు-భూపాలుడు"తో రామారావు, జయలలిత




బాల నటి బేబి పద్మిని


ఆంధ్ర ప్రేక్షక మహాశయులకు
సంక్రాంతి
కానుక
ఏ.వి.ఎమ్ ప్రొడక్షన్సు
భక్త
ప్రహ్లాద
AVM
PRODUCTIONS
ఈస్ట్మన్ కలర్
దర్శకత్వం: చిత్రపు నారాయణమూర్తి
రచన: డి.వి.నరసరాజు
సంగీతం: ఎస్.రాజేశ్వరరావు
నవయుగ రిలీజ్
ఛాయాగ్రహణం: విన్సెంట్ • కళ: ఏ.కె.శేఖర్


మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు అందజేయుచున్నాము

పూర్తిగా ఆధారపడుటకు
ఫిలిప్స్ కొనండి




ఎం.డబ్ల్యు.
ట్రాన్సిస్టర్
మాడల్
15RC069

రు. 125/-
ఎక్సైజు డ్యూటీతో (ఇతర పన్నులు అదనం)




5 వాల్వులు
3 బ్యాండ్లు
AC/DC
మాడల్:
B3CA47U

రు. 325/-
ఎక్సైజు డ్యూటీతో (ఇతర పన్నులు అదనం)



3 బ్యాండ్స్ ట్రాన్సిస్టర్
పోర్టబుల్
మాడల్
L4CA38T

రు. 485/-
ఎక్సైజు డ్యూటీతో (ఇతర పన్నులు అదనం)



మాడల్
B4CA57A
6 వాల్వులు
4బ్యాండ్లు AC
మాడల్
B4CA59T
ట్రాన్సిస్టర్

రు. 485/-
ఎక్సైజ్ డ్యూటీతో (ఇతర పన్నులు అదనం)

తూర్పు గోదావరి జిల్లాకు అనుమతిపొందిన ముఖ్య డీలర్లు:

నేషనల్ సౌండ్ ఇంజనీరింగ్ వర్క్సు

కాకినాడ : : రాజమండ్రి

ఫోన్ : 333 **ఫోన్ : 621**

—: సబ్ డీలర్లు :—

1. వర్మ ఎలెక్ట్రికల్స్, అమలాపురం.
2. మధు రేడియో హౌస్,
   కాకినాడ & రాజమండ్రి.
3. జి. వి. కే. మూర్తి & సన్స్, రాజోలు.
4. వెంకటేశ్వర యెలెక్ట్రానిక్స్, కొత్తపేట.
5. చౌదరి మ్యూజికల్స్, రామచంద్రాపురం.

పుస్తకాలు

నటనాలయం

('నాటకం' రచయిత: శ్రీమోదుకూరి జాన్సన్. పబ్లిషర్సు: సరళా పబ్లికేషన్సు, తెనాలి. పేజీ 82+26 ప్రదర్శనకాలం: 2 గంటలు. వెల: రూ. 2.00లు.)

కొన్ని నాటకాలు ప్రదర్శిస్తే బాగుంటాయి. చదవటానికి బాగుండవు. చదివితే బాగుందీ నాటకం.

ఒకతరగతి రచనలో కనిపించే లోపం— ఎస్సు లోపం. అదీ రచనలో లేదు.

ఏవో రెండుసంఘటనలు. సంఘర్షణలు వుండి ప్రయోగంలో అల్పవిజయం పొందేవాటికి దూరముగా వుందీనాటకం, ఒక ప్రయోజనంతో.

ఈ ఇతివృత్తంతో కొన్ని నాటికా నాటకాలు ఉన్నాయి. కాని ఈ రచయిత దీనిన్ని దర్శించిన పద్ధతిలో క్రొత్తదనం వుంది.

ప్రధానపాత్ర రాజారావు. ఈ పాత్రసృష్టి వెనుక పుస్తకాల్లు సినిమాలకు తీసిన కే. శే. రాజారావు స్మరణ పుట్టుకొస్తుంది అనిపిస్తుంది.

నాటకంలో కథ కే. శే. రాజారావు జీవితానికి వ్యాఖ్యానం అనిపించవచ్చు. రచయిత ఆత్మీయత ద్యోతకం కావచ్చు.

నటన జీవిత ధ్యేయంగా, ఉత్తమకళగా, ఆరాధ్యంగా భావించే ఒక వ్యక్తి జీవితంలో జరిగిన గృహచ్ఛిద్ర రచనలో ప్రధానాంశం.

నటనపూజగా, నటులు పూజారులుగా, నటనాలయం దేవాలయంగా భావించి, బతికినంతకాలం ఆనందం ఆకాంక్షించిన ఒక మహనీయ వ్యక్తి బాధల క్రోడీకరణ యీనాటకం.

ఈ నాటకంలో రచయిత అసందిగ్ధంగా వున్న విషయాలు రెండు. మొదటిది. నటుడు పాత్రలో లీనమయిపోయి, తన వ్యక్తిత్వం మరచిపోయి నటించటమా? లేక, నటుడు పాత్రలో లీనమయికూడా తన వ్యక్తిత్వం మరచిపోకుండా వుండటమా? నటుడయిన శ్రీ మోదుకూరి జాన్సన్ రచయితగా ఈ సందేహం నివృత్తి చేసుకోలేదు.

నటుడు తను ధరించిన పాత్రలో లీనమయిపోయి, ఆపాత్రలో జీవించినట్లు నటించాలి కానీ జీవించకూడదు. సంస్కృతాలంకారికులు జీవించినట్లు నటించమన్నారు కానీ జీవించమనలేదు.

ఈ అవ్యవస్థ మారినా నాటకం విలువ మారదు.

రెండు. రసం సామాజికపరమా? పాత్రగతమా? ఇదీ సందేహమే! ఇది ఈనాటిది కాదు.

సంస్కృతాంగ్ల నాటక లక్షణానుగుణంగా పరిశీలిస్తే రసం సామాజిక నిష్ఠమే! నాటకంలోని రసాను భూతి పొందేది ప్రేక్షకులుగాని పాత్రధారులు కారు.

నటుడు పాత్రలోని భావతీవ్రతకు ప్రభావితుడై, మనసా వాచా కర్మణా లొంగిపోతే, ఆనటుడు సమాజంలో వ్యక్తిగా జీవించలేక పిచ్చివాడయి పోతాడు.

రాజారావు, చిట్టిబాబు అలా పతనమయినవాళ్ళే!

రెండు విధాల జీవితాలు పరస్పర సంఘర్షణ రాకుండా జీవించగలిగితే నటుడు ఉత్తమ కళాకారుడవుతాడు. నటుడుగా జీవించాలి. వ్యక్తిగా జీవించాలి. వ్యక్తి నటుడులో ప్రవేశించినా కష్టమే! నటుడు వ్యక్తిలో ప్రవేశించినా నష్టమే!

ఏ కష్టనష్టాల తాకిడికి తట్టుకోలేక నట్మైన నటనపై తపస్సు, తపన, ఆరాధన కలవుకలవ ఇటు సహజంగా కానీ అటు పూర్తి అసహజంగా కానీ జీవించలేక త్రిశంకు స్వర్గంలో పిచ్చివాడయిన పాత్ర రాజారావు.

తన జీవితం కళకు అంకితం చేసుకొని, అంతా కళే, భూమ్మీద కళే అంటూ తేలనుకొన్న పాత్రచుట్టూ తిరిగిన పాత్రలు అన్నీ కళాత్మకంగా వున్నాయి. కళకంటే భిన్నమయిన జీవితం లిగిలున్నాయి. నటుడ జీవితం నే మహాప్రవాహంలో కలతరంగ్రా ప్రాంప్, అనుకొనేవంటే అంతర్వాహిని అనుకొంటే ఏమ్కు లేదు. ప్రవాహమంతా నటనే అనుకొంటే ప్రమాదం!

ఒకచిన్ని ప్రధాన పాత్రలో పెద్ద భావాలిప్పించన్ని రచయిత చూపించినా, రచయిత సాంఘిక లేనట్లు పక్క సానంలో గోచరమవుతుంది. కళ సహజ జీవితం జీవించింది. కృత్రిమత్వం లేదు ఏ పాత్రనయినా అసహజతా దోషంతో కొట్టిపారేయవచ్చుగనీ, నటకపాత్రకా అవకాశంలేదు.

నాటకంలో కథ కొంతవరకు కల్పనా జగద్విహారం చేస్తుంది. పాత్రలు ఊహాలోకంలోంచి ప్రభవించినట్లు కనిపిస్తాయి. నటనవల్ల విరహం కనిపిస్తుంది. వాస్తవతాస్పృహతో సహజ జీవితాలకు కవితా చిత్రణ 'నటనాలయం.'

నటన, (రచయిత: శ్రీ కొర్లపాటి శ్రీరామమూర్తి ఆంధ్ర యూనివర్సిటీలో ప్రదర్శితం. అప్పుడు శ్రీ మోదుకూరి జాన్సన్ 'లా' విద్యార్థి) ప్రభావం, 'నటనాలయం' పై పేరులోనూ నాటకంలో అంతర్నాటకాలు ప్రవేశపెట్టటంలోనూ, సంభాషణలలో కవిత్వ పద్ధతి ప్రవేశపెట్టటంలోనూ వుంది. అయితే 'నటన'లో అంతర్నాటకాలు కథకు సంబంధించినట్లుండవు, 'నటనాలయం'లో సంబంధించినట్లున్నాయి.

'మహో మొహంజదారో'లో (రచయిత: శ్రీ యస్. ఆర్. నంది) నటనా సామగ్రి లేకుండా నటించమనటం వుంది. (ఉదా: చెప్పుకుంటుక్కు పెన్ను లేకుండా చెక్కు వ్రాసి ఇవ్వటం వంటివి) ఇది నటులకు అగ్ని పరీక్ష. ఈ పద్ధతి 'నటనాలయం'లో గోచరమవుతుంది.

మాటతప్పకు (రచయిత: శ్రీ రావి వెంకటచలం)లో తండ్రీ కొడుకుల భావ సంఘర్షణ వంటిది రాఘవయ్య— రాజారావు సంభాషణలో గోచరమవుతుంది.

పుష్టిగా, ప్రభావం సరళా నాటభూషణం దృశ్యాలలో కనిపిస్తుంది.

ఈ నాటకాల ప్రభావం ఎక్కువగా కనిపించినా ప్రత్యేకత ప్రోగుచేసుకున్న నాటకం 'నటనాలయం.'

గాయకుడుగా నటుడుగా పలువురి పరిచయం కలిగివున్న శ్రీ మోదుకూరి జాన్సన్‌ని ఈ నాటకం రచయితగా పరిచయం చేస్తుంది.

నేటి నాటకం వులికి పుచ్చుకొన్న ఈ రచనా నటనకు అవకాశం ఇచ్చింది.

ఇప్పుడు వస్తున్న నాటకాలలో భాషను గూర్చి ఆలోచించనవసరం అంతగా లేదు. ఈ నాటకంలో ఆలోచించవచ్చు. ఇందులో గ్రాంధిక రచన వ్యావహారిక రచన ఉన్నాయి. వ్యవహార సాన్నిహిత్యం వల్ల వ్యావహారికం బాగుంది. గ్రాంధికంలో వ్యావహారికం వుంది. కొన్ని అపశబ్దాలు, తప్పు సమాసాలు ఉన్నాయి.

చంపటానికి వచ్చి వెళ్ళిన నాగభూషణం, విడిచిన భయాందోళనలు గుండె నిండా నిండిన సమయంలో

—SWASTIK

పుస్తకాలు

జగన్ వచ్చినప్పుడు. సులభ ఆవిధంగా మాట్లాడటం అసహజం. ఈ అల్పలోపం మినహాయించితే పాత్రల చిత్రణ హృద్యంగావుంది.

చిట్టిబాబు పాత్రమీద సామాజికులకు జాలీ, సానుభూతీ వుంటాయి. వూహాత్మకత తగ్గివుంటే రాజారావు పాత్ర హృదయాలు దోంగిలించేవి.

1965 ఆంధ్ర నాటక కళా పరిషత్ పోటీలలో ఈ నాటకం ఉత్తమ రచన.

ఒక తెగ రచనలలో 'నటనాలయం' నిర్వివాదంగా ఉత్తమం. చదటానికి బాగుంటుంది. ప్రదర్శించటానికి అంతకంటే బాగుంటుంది. ఫార్సులు మెలోడ్రామాలు ఎక్కువయిన ఈ కాలంలో ఆంధ్ర రంగస్థలానికి నాటకీయత కలిగిన ఈ 'నటనాలయ' మిగులుతుంది.

—మనోరాణి

త్రివర్గము

ద్రవిడ ప్రబంధమైన తిరుక్కురల్‌కు ఆంధ్రానువాదం. ముప్పయ్యెనిమిది అధ్యాయాలు గల ఈ ధర్మకాండంలోని పద్యాలు చక్కని అనువాదాలుగావున్నాయి. రచయిత: కవిభూషణ, శతావధాని, శ్రీ బందా రామయ్యపంతులు. 62 పేజీలున్న ఈ పుస్తకం వెల: ఒక రూపాయి. ప్రతులకు: బందా రామయ్యపంతులు, పేరాల (చీరాల), గుంటూరుజిల్లా.

రూపాయి విలువ

'రూపాయి విలువ తగ్గింపు, దారుణ ఫలితాలు' అనే ఈ వ్యాసంలో, శీర్షికలోని విషయాన్ని సమగ్రంగా చర్చించడం జరిగింది. రచన: శ్రీ గుజ్జుల ఎల్లమందారెడ్డి (యం. పి.). 30 పేజీల పుస్తకం వెల 25 పైసలు. ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి, హైదరాబాద్. ప్రతులకు: విశాలాంధ్ర ప్రచురణాలయం, ఏలూరురోడ్డు, విజయవాడ—2.

మంగళసూత్రం

నాటకం. దేశీ బుక్ డిస్ట్రిబ్యూటర్స్ ప్రచురణ కదా అని వెంటనే తెరచి చూస్తారు. ఈ నాటకాన్ని. సీతంరాజు వెంకటేశ్వరరావుగారి నవల 'సమర్పణ' బాగా వున్నదేమోగాని నాటక రూపంలో రక్తి కట్టలేదు. ఇప్పుడు నాటకాలలో రచనలో, ప్రదర్శనలో ఎన్నో కొత్తకొత్త మార్పులు వచ్చాయి. ఈ తరహా నాటకాలకు అలవాటుపడ్డవాళ్ళు, సమర్పణ చదవని వాళ్ళు ఈ నాటకం చదువుతారు. ఐదంకాలు, 144 పేజీలు గల పుస్తకం వెల రు. 2—25 పైలు. ప్రతులకు: దేశీ బుక్ డిస్ట్రిబ్యూటర్సు, శరత్ బిల్డింగ్స్, విజయవాడ—2.

నటుడు-శిల్పము

నటనలో పరిపూర్ణత సాధించుకోడానికి అంతగా ఉపయోగించకపోయినా, నటనలో మెరుగులు దిద్దడానికి ఈ పుస్తకం వినియోగపడుతుంది. ఆచరణ ద్వారా అనుభవాన్ని సంతరించుకున్న శ్రీ పాలెం రఘుపతి ఈ పుస్తక రచయిత. 72 పేజీల పుస్తకం వెల: రు. 1—50 పైసలు. నటనలో ఉత్సాహమున్న వారందరూ చదివి ప్రయోజనం పొందవచ్చు. ప్రతులకు: శ్రీరామా అండ్ కో, పుస్తకముల వ్యాపారము, వరంగల్.

ఏకాంతశయ్య

ఉన్న పాండిత్యాన్ని పుస్తక రూపంగా వెలువరించిన పద్యకావ్యమిది. రచయిత: విద్వాన్ నవులూరి మాలె కొండయ్యపంతులు. 32 పేజీలు గ్రంధం వెల ఒకరూపాయి. ప్రతులకు. విద్వాన్ నవులూరి మాలె కొండయ్యపంతులు, తెలుగు పండితుడు, 4/214 ఉస్మాన్ సాహెబ్‌పేట, నెల్లూరు—2.

ఇదిగో! సుఖమిచ్చుమార్గము

గోవధను నిషేధించడం ద్వారా ఇహపర సుఖాలు లభిస్తాయనే ప్రచార గ్రంధం ఇది. రచయిత: శ్రీ నిమ్మరాజు చినవెంకటేశ్వర్లు. 80 పేజీల పుస్తకం వెల: రు. 1—50 పైసలు. ప్రకాశకులు, జీవరక్షణ ప్రచారక గ్రంధమాల, అనంతవరము, నర్సరావుపేటతాలూకా, గుంటూరుజిల్లా.

సి రాజు ●

ప్రపంచ సుందరితో ఇంటర్వ్యూ

(33-వ పేజీ తరువాయి)

"ఇండియా పరిస్థితి ఏమాత్రమూ బాగా లేదు. కరువూ, జనాభా, ఎక్కువవటం. మనకి డబ్బు చాలా అవసరం" అంది.

రీటకిమాత్రం అంత డబ్బు కరువురాదు. ఎందుకంటారా, ఇంతక్రితం ప్రపంచ సుందరికి ఆ ఏడు 30,000 పవున్లు (నేటి విలువ 6 లక్షల రూపాయలపైగా, అప్పటి విలువ సుమారు 4 లక్షలు) వచ్చాయని 'మెక్కా' మనిషి చెప్పాడు. తన ఆర్జనలో ఎంత ధర్మమిస్తారని రీటాఫారియాని అడిగాను. సరయిన జవాబు ఇవ్వలేకపోయింది కాని తన "మిస్ ఇండియా" బహుమతి మొత్తంలో కొంత ఒక అనాధాశ్రయానికి ఇచ్చానని చెప్పింది. "నేను లండన్‌కి వచ్చినప్పుడు భారత ప్రభుత్వం నాకు సుమారు 60 రూపాయలు మంజూరు చేసింది" అంది చిరాకుగా.

చిరాకు ఎలా ఉన్నా ప్రపంచసుందరికి స్పష్టమయిన రాజకీయ అభిప్రాయ దురభిప్రాయాలు లేవు. 'మెక్కా'కి ఇది కొంతదాకా సంతోషకారణమే. ప్రపంచసుందరి తన పర్యటనలలో ఏదయినా సిద్ధాంత ప్రచారంచేస్తే వాళ్లకి ఇబ్బందిగానే ఉంటుంది. ఉదాహరణకి కమ్యూనిజం ప్రచారం చెయ్యటం మొదలుపెడ్తే? ఈ ప్రమాదం వారికి కొద్దిలోనే తప్పింది! రెండవ బహుమతి గెలుచుకున్న అమ్మాయి మిస్ యుగోస్లావియా......

ఇంతలో 'మెక్కా' మనిషి పొడిదగ్గు దగ్గి చేతి గడియారం చూసుకున్నాడు. ప్రపంచసుందరి సిల్కు వస్త్రాల రెపరెపలతో హంసలాగా మంచం మీదనుంచి లేచినుంచుంది. "ఈ బిరుదు గెల్చినంతమాత్రాన నేను మారలేదని మీరన్నా తప్పులేదు" అంది నాతో. "నే నెప్పటి అమ్మాయినే" అనేసి ఉజ్జ్వలమయిన చిరునవ్వుతో 'మెక్కా' మనిషితో భోజనానికి దిగిపోయింది. (ఫో. ప ఫీ)

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S.Sambhu Prasad.



విజయరాణి

అందమైన ముఖ వర్చస్సునకు
ఎక్కువ కాలం నిలిచే పరిమళమునకు

రెమీ ®

టాల్కమ్ పౌడరు

Manufacturers REMY PERFUMS PRIVATE LIMITED
263, Thambu Chetty St , Madras-1